# పాత నిబంధన గ్రంథముల పరిచయము

*Accept Jesus - Escape Hell*



రచయిత

బ్రదర్ టి.వి. వరప్రసాద్ రెడ్డి

పబ్లిషర్స్

**గాస్పెల్ అసెంబ్లీ పబ్లిష్డ్**

7-270, కోర్టు రోడ్,

అనంతపూర్ 515 001

# పాత నిబంధన గ్రంథముల పరిచయము

రచయిత

బ్రదర్ టి.వి. వరప్రసాద్ రెడ్డి

పబ్లిషర్స్

గాస్పెల్ అసెంబ్లి పబ్లిషడ్

7-270, కోర్టు రోడ్,

అనంతపూర్ 515 001

# పాత నిబంధన గ్రంథముల పరిచయము

ప్రింటింగ్ :

**18 మే, 2008**

కాపీలు :

**2000**

వెల :

**30/-**

**ప్రతులకు**

**బ్రదర్ టి.పి. వరప్రసాద్ రెడ్డి**
13-1-765, రెవెన్యూ కాలనీ,
అనంతపూర్ - 515 001.
ఫోన్ : 08554-275070, సెల్ : 94402 85883

**బ్రదర్ జి. రాజారావు**
పెదకాకాని, గుంటూరు.
సెల్ : 94408 39245.

**లోగోస్ బుక్ సెంటర్**
10/1, అరాండల్‌పేట, గుంటూరు-6.
ఫోన్ : 0863-2336927

**బ్రదర్ టి. రాజ్‌పాల్**
రాజమండ్రి - 6.
సెల్ : 98667 31059.

# విషయసూచిక


1. పాతనిబంధన గ్రంథముల పరిచయము ........................ 1
2. ఆదికాండ గ్రంథపరిచయము ........................ 8
3. నిర్గమ కాండ పరిచయము ........................ 12
4. లేవీయకాండ పరిచయము ........................ 15
5. సంఖ్యా కాండపరిచయము ........................ 21
6. ద్వితీయోపదేశకాండ పరిచయము ........................ 25
7. యెహోషువ గ్రంథ పరిచయము ........................ 28
8. న్యాయాధిపతుల గ్రంథ పరిచయము ........................ 32
9. రూతు గ్రంథ పరిచయము ........................ 34
10. సమూయేలు మొదటి గ్రంథ పరిచయము ........................ 37
11. సమూయేలు రెండవ గ్రంథ పరిచయము ........................ 40
12. రాజుల గ్రంథములు - దిన వృత్తాంత గ్రంథముల పరిచయము .. 43
13. రాజులు రెండవ గ్రంథ పరిచయము ........................ 46
14. దినవృత్తాంతములు మొదటి గ్రంథపరిచయము ........................ 48
15. దినవృత్తాంతములు రెండవ గ్రంథ పరిచయము ........................ 50
16. ఎజ్రా–నెహెమ్యా–ఎస్తేరు గ్రంథముల పరిచయము ........................ 61
17. యోబు గ్రంథపరిచయము ........................ 65
18. కీర్తనల గ్రంథ పరిచయము ........................ 70
19. సామెతల గ్రంథపరిచయము ........................ 74
20. ప్రసంగి గ్రంథపరిచయము ........................ 76
21. పరమగీత గ్రంథపరిచయము ........................ 78
22. ప్రవక్తల పెద్ద గ్రంథముల పరిచయము ........................ 83

23. యెషయా గ్రంథపరిచయము ........................................ 86
24. యిర్మీయా గ్రంథపరిచయము ........................................ 91
25. విలాపవాక్యముల గ్రంథ పరిచయము ........................................ 95
26. యెహెజ్కేలు గ్రంథ పరిచయము ........................................ 96
27. దానియేలు గ్రంథ పరిచయము ........................................ 100
28. ప్రవక్తల చిన్న గ్రంథముల పరిచయము. ........................................ 108
29. హోషేయ గ్రంథపరిచయము ........................................ 110
30. యోవేలు గ్రంథపరిచయము ........................................ 112
31. ఆమోసు గ్రంథ పరిచయము ........................................ 113
32. ఓబద్యా గ్రంథపరిచయము ........................................ 114
33. యోనా గ్రంథపరిచయము ........................................ 116
34. మీకా గ్రంథపరిచయము ........................................ 117
35. నహూము గ్రంథపరిచయము ........................................ 118
36. హబక్కూకు గ్రంథపరిచయము ........................................ 119
37. జెఫన్యా గ్రంథపరిచయము ........................................ 119
38. హగ్గయి గ్రంథ పరిచయము ........................................ 120
39. జెకర్యా గ్రంథ పరిచయము ........................................ 121
40. మలాకీ గ్రంథపరిచయము ........................................ 123

# పాతనిబంధన గ్రంథముల పరిచయము

ఆదికాండగ్రంథము 1:1,2లో "ఆది యందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను. భూమి నిరాకారము గాను శూన్యముగాను ఉండెను. చీకటి అగాధ జలములపై కమ్మి యుండెను" అని వ్రాయబడి ఉన్నది. యెషయా 45:18లో "నిరాకారముగా నుండునట్లు దేవుడు దానిని (భూమిని) సృజింపలేదు" నివాసముగా దానిని సృజించెను అని వుంది. పైవచనములను బట్టి భూమి ఆకాశములు ఎప్పుడు సృజించబడెనో చెప్పలేము. కొన్ని వేల ఏండ్లు లేదా కొన్ని కోట్ల సంవత్సరము లైనా కావచ్చును. నివాసస్థలముగా సృజించబడిన భూమి నిరాకారముగాను శూన్యము గాను ఎందుకు మారెనో చెప్పుటకు స్పష్టమైన ఆధారము లేదు. భూమి సృష్టి మానవ సృష్ఠికి ముందే దేవదూతలు సృజించబడిరి. దేవదూతల గూర్చి ఇలాగున వ్రాయబడినది.

దేవదూతలందరు ఆనందించి జయధ్వనులు చేసినపుడు భూమికి మూలరాతిని వేసిన వాడెవడు? (యోబు 38:4-7). అనగా భూమికి పునాదివేయకమునుపే దూతలు సృజించబడిరి. యెహె 28:13-16లో అభిషేకించబడిన కెరూబు అనగా ప్రధాన దూతయగు సాతాను సృజించబడిన దినము నుండి ప్రవర్తనలో యథార్థవంతుడని ఉన్నది. దేవునితోటయగు ఏదేనులో నివసించు సాతానును దేవుడు నియమించిన దినమున పిల్లనగ్రోవులు వాయించువారు సిద్ధమైరి. దీని భావము సాతాను మిగిలిన దూతలతో కలిసి వాయిద్యముల చేతదేవుని స్తుతిగానములతో ఆరాధన చేయుటకై నియమించబడెను. కాని పాపము చేసి నందున దేవుని పర్వతముపై ఉండకుండ సాతానును దేవుడు త్రోసివేసెను. యెషయా 14:12-15, లూకా 10:18 ప్రకారము నరకములో ఒక మూలకు త్రోయబడెను. కాని ప్రస్తుతము ఎఫెసీ 2:2 ప్రకారము వాయుమండల అధిపతిగానున్నాడు. ప్రకటన 12:4 ప్రకారము సాతాను పాపములో పడినపుడు దూతలలో మూడవ భాగమును తనతోపాటుఈడ్చి భూమిపై పడవేసెను. ప్రకటన 20:1 ప్రకారము యుగాంతమందు వేయిఏండ్లు అగాధములో నుండును. వేయిఏండ్ల పాలన చివరి 20:9-10 ప్రకారము అగ్ని గుండములో సాతాను, పాపము చేసినదూతలు వేయబడుదురు. దేవదూతలు పాపముచేయగా వారిని కటిక చీకటిలో నిత్యపాశములతో బంధించెనని యూదాపత్రిక 6వలో ఉంది. కనుక దేవదూతల పాపమును బట్టి నివాసస్థలముగా సృజించబడిన భూమి నిరాకారముగాను శూన్యముగాను చీకటిచేత కమ్మబడి మారిపోయినట్లు తలంచగలము. చీకటి పాపమునకు గుర్తు. ఎంతకాలము నిరాకారముగా నుండెనో ఖచ్చితముగా చెప్పుటకు ఆధారము లేదు. ఆది 1:4-31లో దేవుడు వెలుగు కమ్మని పలుకగా వెలుగుకల్గి, వెలుగును చీకటిని వేరుపరచగా ఒకదినమగుట, రెండవ దినమున ఆకాశవిశాలమును, మూడవ దినమున చెట్లను, నాల్గవదినమున జ్యోతులను, ఐదవదినమున పక్షులను జల చరములను, ఆరవ దినమున నరుని సృజించెను. ఆకాశవిశాల మందున్న జ్యోతులను గూర్చి శాస్త్రజ్ఞులు చెప్పు మాటలు గమనించతగినది. మానవునికి కనిపించిన ఆకాశవిశాలములో 3వేల కోట్ల, కోట్ల, కోట్ల నక్షత్రములు ఉన్నవి. వాటిపైనున్న

నక్షత్రములను ఇంకను కనుగొనవలసి ఉన్నది. మనకు పరిచయమైన ఆకాశ విశాలమునకు చేరుటకు వెలుగు వేగము (గంటకు 108 కోట్ల కి.మి) తో 360 కోట్ల సం॥ పట్టును. దీనిని బట్టి ఎంతగొప్ప ఆకాశమును సృజించెనో తలంచగలము. చెట్లు, పక్షులు, జలచరములు, జంతువులలో కొన్ని కోట్ల తెగలున్నవని శాస్త్రజ్ఞులు చెప్పుచున్నారు. కాని మానవజాతి ఒక్కటే. సమస్తమును మానవుని క్రింద ఉంచాడు. ఆది 1:28లో నరుని ఫలించి అభివృద్ధి పొందమన్నాడు. ఆది 2:7 దేవుడు నేల మంటితో నరుని నిర్మించి వాని నాసికారంధ్రములలో జీవవాయువును ఊదగానరుడు జీవాత్మ (జీవము+ఆత్మ) యాయెను. కనుక మానవుడు జీవము, ఆత్మ శరీరము కలవాడాయెను. (జీవమే ప్రాణము – మనస్సు). కనుక సృజించబడిన ఆదాము ప్రాణ, ఆత్మ, దేహములందు పవిత్రుడు. ఆది 2:15లో నరుని ఏదేనుతోటను సేద్యపరచి (హెబ్రీలో అబాద్) కాయమన్నాడు. అబాద్ అనగా ఆరాధించుట, ఆరాధించునట్లుచేయుట. ఆలాగైతే ఆత్మీయముగా ఆలోచించిన పవిత్రుడుగా సృజించబడిన ఆదాము ఫలించి తనసంతానముతో దేవునికి ఆరాధన జరిగించాలి. సాతాను పోగొట్టుకొనిన పనిని దేవుడు ఆదామునకిచ్చినట్లు తలంచగలము. దీనిని సహించలేని సాతాను ఆదాముచే పాపము చేయించాడు. సాతాను ప్రెరేపించగా మానవుడు పాపమును ఆహ్వానించాడు (రోమా 5:12). పండు తినుట ద్వారా పాపము శరీరమందు ప్రవేశించి శరీరమును ఏలినది. మనస్సు కుడా శరీరము అనుసరించి దేవునికి సంతోషమును కలిగించలేదు (రోమా 8:7-8వ).

మహిమగల దేవుడిచ్చిన స్తుతించు భాగ్యమును మానవుడు పోగొట్టుకొనునట్లు సాతాను చేసాడు. మానవులను ప్రేమించు దేవుడు ఆదాము పాపము చేయగా ఆదామును విడిచి పెట్టలేదు. దేవుడు తానే శరీరధారిగా పాపమును తీసివేయుటకు (I యోహాను 3:5) సాతాను క్రియలను లయపరుచుటకు (I యోహాను 3:8) దిగివచ్చి తన శరీరమందు మానవ పాపమునకు పరిహారము చేసి తిరిగితనను స్తుతించుపని మానవుని కప్పగించాడు. ఆత్మయైన దేవుని ఆరాధించువారి (మానవుల) కొరకు దేవుడు వెదకుచున్నాడని యోహాను 4:23లోను, స్తుతి యాగముచేయుమని కీర్తన 50:14లో ఉన్నది. రక్షించబడిన వారు భూలోకములో దేవుని స్తుతించుచున్నారు. నూతన భూమి నూతన యెరూషలేములో దీని సంపూర్ణ నెరవేర్పు చూతుము. ఆది 1:31లో దేవుడు ఆరవదినమున ఆదామును సృజించి ఏడవదినమున విశ్రమించెను. విశ్రాంతిదినము శనివారము కనుక ఆదాము శుక్రవారము సృజించబడెను. వేదాంతులు లెక్కించి ఆదాము క్రీ.పూ. 4004లో ఆగస్టు నెల 23వ తారీకు శుక్రవారము జన్మించెనని చెప్పుచున్నారు. ఇది ఖచ్చితమని చెప్పుటకు సంపూర్ణ ఆధారములేకున్నను ఆలాగు తలంచగలము. ఆలాగే క్రీస్తు జననము క్రీ.పూ.4సం॥ అనియు క్రీస్తు మరణము క్రీ.శ. 30 సం॥ ఏప్రెల్ నెల 7వ తారీకు శుక్రవారమని తలంతురు. నరులను సృజించినప్పటి నుండి క్రీస్తు జననము వరకు 4000 సంవత్సరములు. క్రీస్తు జననము నుండి నేటి వరకు సుమారు 2000 సంవత్సరములు. కనుక క్రీ.పూ 4000 సంవత్సరముల మానవ చరిత్రను బైబిల్ గ్రంథమందలి పాతనిబంధన గ్రంథము చూపించుచున్నది. సుమారు ప్రతి వేయి లేక ఐదువందల ఏండ్లకు ఏమి జరిగినదో క్రింది పట్టిక సూచించును.

# పాతనిబంధన యందలి ముఖ్య కాలములు

క్రమ సంఖ్య. రెఫరెన్సు విషయము క్రీ.పూ. సుమారు

## మొదటిభాగము

**1. ఆది1-5అ॥ఆదాము నుండి నోవహుపుట్టుక వరకు సుమారు 1000 సం॥4000-3000**

ఎ. ఆది1-5 అ. ఆదాము చరిత్ర-ఆదాము సృజించబడుట(4004 ఆగస్టు 23) 4000

**బి. ఆది 5 అ.** ఆదాము నుండి సుమారు 600 ఏండ్లకు హనోకు పుట్టుట3380 (3500)

**సి.** ఆది 5 అ. ఆదాము నుండి నోవహు పుట్టుక వరకు =1056సం॥ 2944 (3000)

9 తరములు = 130+105+90+70+65+162+65+187+182

## రెండవ భాగము

**2. ఆది6-10 అ. నోవహు పుట్టుక నుండి అబ్రహాము పుట్టుక వరకు** సుమారు1000 సం॥ సం॥ **3000-2000**

**10 తరములు :** 500+100+35+30+34+30+32+30+29+70=890 సం॥

ఎ. ఆది 5:32అ. ఆదాము నుండి షేము, హాము యాపేతుల జననము (1500సం॥) 2450 (2500)

ఆదాము నుండి 1600 ఏండ్లకు జలప్రళయము భూమిపైకివచ్చుట క్రీ.పూ. 2400

బి. వయస్సు లెక్కించునపుడు ప్రారంభ సం॥, జరుగుచున్న సం॥ కూడా లెక్కింతురు. కనుక ఆదాము నుండి నోవహు వరకు 8 సం. తగ్గను.ఆదాము నుండి అబ్రహాము వరకు 19 తరములకు 1946 సం॥లో 19సం॥లు తగ్గి 1927సం॥ అగును. ఇవి నెలకు 30 దినములు, సం॥360 దినములు గలవి అని ఆది7:17, 8:4-5 నుండి గమనించగలము. వీటిని సంవత్సరమునకు 365 దినములు గల గ్రెగేరియన్ కాలములోనికి మార్చిన 27సం॥లు తగ్గి 1900 సం॥లగును. కనుక అబ్రహాము క్రీ.పూ. సుమారు 2104 సంవత్సరమున జన్మించెనని గమనించాలి. **2100**

## మూడవ భాగము

**3. ఆది 11 అధ్యా. నుండి -అబ్రహాము నుండి దావీదు రాజుగు వరకు. సుమారు 1000సం॥**

**సమూయేలు గ్రంథము వరకు 2000-1000**

ఎ. ఆది11అధ్యా. ఆదాము నుండి సుమారు2000సం॥ అబ్రహాము పుట్టుట 2104 (2000)

బి. 1. (ఆది 21:4-5వ) ఇస్సాకు పుట్టుట 2004(2000)

2. (ఆది 25:7వ) అబ్రహాము మరణము........................... 1929

3. (ఆది 25:26వ) యాకోబు పుట్టుట......................... 1944

4. (ఆది 47:9వ) యాకోబు ఐగుప్తుకు వెళ్ళుట.(యోసేపువయసు39-40) ...... 1814

5. (ఆది 30:24వ) యోసేపు పుట్టుట ( గ్రెగేరియన్ సం॥లలో అబ్రహామునుండి 1854(1857)

యోసేపు వరకు 3 సం॥లు తగ్గను కనుక 1814+40+3=1854/1857)

6. (ఆది 37:2వ) యోసేపు 17సం॥వయస్సులో ఐగుప్తుకు వెళ్ళుట క్రీ.పూ. 1838/1840
7. (ఆది 15:14, అపో 7:6) 400 సం॥కు ఇశ్రాయేలీయులు ఐగుప్తును విడుచుట 1440
8. (ద్వితీ 34:7వ, అపో 13:18వ) ఇశ్రాయేలీయులు కనాను చేరుట. 1400
(మోషేకు 120 ఏండ్ల వయసులో)

**డి. (నిర్గ 2:1వ) ఆదాము నుండి సుమారు 2500 ఏండ్లకు మోషే పుట్టుట** 1520 (1500)

1. (నిర్గ 20 అ.) సీనాయి కొండపై ధర్మశాస్త్రము ఇవ్వబడుట 1440
2. (నిర్గ 12:37వ) ఐగుప్తు నుండి కనానుకు ప్రయాణ ప్రారంభమై నిర్గ 19-40 అ. ఏడు మాసములలో ప్రత్యక్ష గుడార నిర్మాణం 1440
3. (అపో 13:18వ) ఇశ్రాయేలీయులు 40 సం॥లో కనాను చేరుట 1400
4. (యెహో 1:24అ.) యెహోషువ దేశమును పంచిపెట్టుట 1400-1370
5. న్యాయాధిపతుల గ్రంథ కాలము (310 సం॥) 1370-1060
6. (1సమూ 25:1) సమూయేలు మరణం? 1020
7. సౌలు రాజు పాలన 1050-1010
8. దావీదు రాజగుట 1010

**గమనిక :** ఐగుప్తు నుండి ఇశ్రాయేలీయులు బయలు దేరినప్పటి నుంచి యూదుల సంవత్సరములు ప్రారంభమైనవి. ఇవి సంవత్సరమునకు 354 దినములు గల చంద్రమాన సంవత్సరములు. వీటిని గ్రెగేరియన్ సంవత్సరములోనికి మార్చినప్పుడు 31 యూదుల సంవత్సరములు 30 గ్రెగేరియన్ సంవత్సరములు అగును. సౌలు రాజు పాలన ప్రారంభము (1050) ముందు సంవత్సరములు సుమారు అని, సౌలు తదుపరి సంవత్సరములు ఖచ్చితమైనవని గమనించాలి.

## నాల్గవ భాగము

***4) సమూయేలు - రాజులు - దినవృత్తాంతాల గ్రంథములు, మలాకీ గ్రంథము - దావీదు రాజైన తరువాత నుండి క్రీస్తు జననము వరకు సుమారు 1000*** ***1000-0***

(1) II సమూ 5:4వ. ఆదాము నుండి సుమారు 3000 సంవత్సరములకు దావీదు 30 ఏండ్ల వయస్సులో రాజగుట 1010 (1000)
(2) I.సమూ 13:1వ. సౌలు రాజు అగుట. 1050
(3) (అపో 13:21వ) సౌలురాజు పాలించిన కాలము 1050-1010/1011
(4) (II సమూ 5:4వ) దావీదు 30 ఏండ్ల వయసులో రాజైపాలించుట. 1010-970 / 1011-972
(5) (1రాజు 4అ.) సొలొమోను రాజు పాలించిన కాలము క్రీ.పూ. 970-930/ 972-933
(6) (1రా6:1,38) సొలొమోను రాజుచే ఏడుసం॥ మందిర నిర్మాణం క్రీ.పూ. 967-960
(7) (1రా12:17-20) రాజ్యవిభజన క్రీ.పూ. 934/933
(8) (1రా 12 అ.-II రా 17 అ.) 19 మంది ఇశ్రాయేలు రాజులపాలన క్రీ.పూ. 934-721
(9) (II రా. 17:6వ) ఇశ్రాయేలు ప్రజలు రెండు విడతలుగా చెరకు వెళ్ళుట. 732,721

(10) (II దిన 10-36 అ.) 20 మంది యూదారాజుల పాలన 934-586
(11) (II దిన 36:6వ) యూదులు మూడు విడతలుగా బబులోను చెరకు వెళ్ళుట 606, 597, 586.
(12) (II దిన 36:19వ) యెరూషలేము మందిర నాశనము (జూలై9) 586
(13) (II దిన 36:21వ) యూదా ప్రజలు 70 ఏండ్లు బబులోను చెరలోనుండుట 606-536=70 సం॥
**(14) (ఎజ్రా 1 అ.) యూదులు బబులోను చెర నుండి విడుదల పొంది తిరిగివచ్చుట, (ఆదాము నుండి సుమారు 3500 సం॥) 536(500)**
(15) (ఎజ్రా 3:8వ) 20 సంవత్సరములలో మందిరము జెరుబ్బాబేలుచే నిర్మించబడుట 535-515.
(16) (ఎజ్రా 7:27వ) ఎజ్రాచే మందిరము అలంకరించబడుట 458
(17) (ఎస్తేరు గ్రంథము) అహష్వేరోషు రాజు పాలన 485-465
(18) (ఎస్తేరు 2:16వ) ఎస్తేరు రాణి యగుట 478
(19) (నెహెమ్యా 6:15వ) నెహెమ్యాచే 52 దినములలో యెరూషలేము పట్టణ ప్రాకార నిర్మాణము (మార్చి14-మే2) 445
(20) (మలాకీ గ్రంథము) మలాకీ గ్రంథ మందు యూదావారి జీవితాలు కట్టబడుట 397
ప్రపంచమును పాలించిన 7 రాజ్యములు- ఐగుప్తు పాలన 1800-1400 (I)
- అష్షూరు పాలన 900-606 (II)
(21) (దానియేలు గ్రంథం) బబులోనుపాలన (III) 606-536
(22) (దానియేలు గ్రంథం) పారశీకుల రాజ్యపాలన (IV) 536-330
(23) (దానియేలు గ్రంథం) గ్రీకులపాలన (V) 330-30
(24) (దానియేలు గ్రంథం) రోమీయుల పాలన (VI) క్రీ.పూ.30-క్రీ.శ. 480
(25) (యోహాను 2:20వ) హేరోదు రాజుచే మందిర నిర్మాణము క్రీ.పూ. 20 క్రీ.శ. 26
(26) మతపరమైన రోమాపాలన (VII) క్రీ.శ. 480-1800
(27) క్రీస్తు జననము క్రీ.పూ. 4
(28) క్రీస్తు మరణము (ఏప్రెల్ 7) క్రీ.శ. 30.

పై పట్టికలోని మొదటి భాగములో ఆదికాండము 1-5 అధ్యాయములలో ఆదాము నుండి నోవహు వరకు మొదటి వేయిఏండ్ల చరిత్ర కలదు. ( క్రీ.పూ. 4000-3000). రెండవ భాగములో నోవహు నుండి అబ్రహాము వరకు ఆది 6-10 అధ్యాయములలో రెండవ వేయి ఏండ్ల చరిత్ర కలదు. (క్రీ.పూ. 3000-2000), మూడవ భాగములలో ఆదికాండము 12-50 అధ్యాయములలో 500 ఏండ్ల చరిత్ర కలదు. నిర్గమ, లేవీ, సంఖ్యా, ద్వితీయ, యెహోషువ, న్యాయాధిపతులు, రూతు, సమూయేలు మొదటి గ్రంథము చివరి వరకు మరి 500 ఏండ్ల చరిత్ర కలదు. అనగా ఆదికాండము 12వ అధ్యాయము నుండి 1 సమూయేలు గ్రంథం చివరి వరకు అబ్రహాము నుండి దావీదు వరకు మూడవ 1000 ఏండ్ల చరిత్ర (క్రీ.పూ. 2000-1000) కలదు. నాల్గవ భాగములో సమూయేలు రెండవ గ్రంథము, రాజులు రెండు గ్రంథములు, దినవృత్తాంతములు రెండుగ్రంథములలో 500 ఏండ్ల చరిత్ర కలదు.

మలాకీ నుండి క్రీస్తు జననము వరకు 400 ఏండ్లు కనుక సమయేలు రెండవ గ్రంథమందు దావీదు పాలన మొదలు క్రీస్తు జననం వరకు నాలుగవ వేయి ఏండ్ల కాలము (క్రీ.పూ. 1000–క్రీ.శ.) పై నాలుగు భాగములలో సుమారు మధ్యకాలమున అనగా క్రీ.పూ.3500, 2500, 1500,500 ఏండ్లకు ఏమి జరిగినదో గమనించగలరు.

## బైబిలు గ్రంథమందలి కొన్ని కాలముల వివరము

ఎ. ఆది.15:14వ ఇశ్రాయేలీయులు అన్యులచే 400 ఏండ్లు శ్రమలు పొందుట
అపో 7:6వ అన్య దేశస్తులచే 400 ఏండ్లు బాధ పెట్టబడుట :

| | |
|---|---|
| యోసేపు ఐగుప్తుకు వెళ్ళుట = | క్రీ.పూ. 1840 |
| ఇశ్రాయేలీయులు ఐగుప్తు నుండి బయలుదేరి వచ్చుట. | క్రీ.పూ. 1440 |
| | 400 |

బి. (అపో 13:20) ఇంచు మించు 450 సం॥ ఐగుప్తులోను, ప్రయాణమందును దేవుడు వారిని సహించుట:

1. ఐగుప్తుకు యోసేపు వెళ్ళుట క్రీ.పూ. 1840
2. ఐగుప్తు నుండి కనానుకు క్రీ.పూ. 1400లో వచ్చి కనానులో శత్రువులను చంపుట క్రీ.పూ. 1396 ప్రారంభించి, యెహోషువ భూమిని పంచి పెట్టుట క్రీ.పూ. 1396–1370 మధ్య జరిగినది. కనుక 1840-1396= 445 సం॥లేదా సుమారు 450 సం॥

సి. (I.రాజు 6:1వ) ఐగుప్తు నుండి బయలుదేరి వచ్చిన 480 సం॥ మందిర నిర్మాణ ప్రారంభము

| | |
|---|---|
| :– ఐగుప్తు నుండి ప్రయాణ ప్రారంభం | 1440 |
| సొలొమోనురాజుచే మందిర నిర్మాణ ప్రారంభం | 967 |
| | 473 సంవత్సరములు |

480 యూదుల సంవత్సరములకు (సం॥నకు 360 దినాలు) సూర్యమాన సంవత్సరాలు 473 సంవత్సరములు

డి. నిర్గ 12:40 ఇశ్రాయేలీయులు (కనానులోను) ఐగుప్తులోను నివసించినకాలము 430 సం॥ (సెప్టజంటులోకనానని చేర్చబడినది) యాకోబుకు యోసేపు పుట్టిన తరువాత మందల కొరకై మామకు 6సం॥ కొలువుచేసి ప్రయాణమై కనానుకు వచ్చు మార్గమందు ఇశ్రాయేలుగా మార్చబడెను.అప్పుడు యోసేపుకు 6సం॥ వయస్సు. తరువాత కనానులో 17సం॥ వయస్సు వరకు ఉండెను. కనుక కానానులో 11 సం॥ ఉండెను. పిదప ఐగుప్తుకు వెళ్ళెను. 5ఏలో కనానులో 400 సం॥లు నివసించిరని చూచితిమి. కనుక కనానులోను ఐగుప్తులోను కలిసి 411సం॥ నివసించిరి. ఇవిగ్రిగేరియన్ సంవత్సరములు. యూదుల సంవత్సరములలో 14సం॥ పెరిగి 425 సం॥లగును. సుమారు 430 సం॥

## ఎస్తేరు గ్రంథ విభజన 2+3+2+3 = 10 అధ్యా.

అహష్వేరోషు క్రీ.పూ. 485లో రాజై 479లో **ఎస్తేరును రాణిగా ఎస్తేరు** <u>**గ్రంథము**</u> **మొదటి రెండు అధ్యాయములలో చేసుకున్నాడు. మూడవ అధ్యాయములో మంత్రి యైన హామాను కుట్రను బట్టి యూదులు చంపబడవలెనని రాజు ఆజ్ఞాపించగా** ఎస్తేరు **4,5 అధ్యాయములలో రాజకు మనవి చేసినది. 6,7 అధ్యాయములలో హామాను చంపబడెను. 8-10 అధ్యాయములలో యూదులు విడుదల పొందిరి. మొర్దెకై** <u>**ప్రధాని**</u> **మంత్రియై యూదుల క్షేమాన్ని విచారించాడు.** వివరములు ఎస్తేరు గ్రంథంలో చూడగలము.

గ్రంథకర్త : ఎస్తేరు ? - <u>మొర్దెకై</u> కాలము : క్రీ.పూ. **465**

**1) 1-2 అధ్యా. రాణియైన వష్తి పతనము-ఎస్తేరు ఔన్నత్యము.**

1 అధ్యా. రాణియైన వష్తిపతనము. 2. అధ్యా. ఎస్తేరు ఔన్నత్యము–మొర్దెకై నమ్మకత్వము.

**2) 3-5 అధ్యాయములు హామాను హెచ్చింపు, గర్వము - యూదులకు కలిగిన విపత్తు**

3. అధ్యా. హామాను హెచ్చింపు – హామాను ద్వారా యూదులు చంపబడవలెనన్న ఆజ్ఞ.

4. అధ్యా. మొర్దెకై తీర్మానము - ఎస్తేరు తీర్మానము.

5. అధ్యా. ఎస్తేరు రాజుకు మనవి చేయుట – హామాను గర్వము.

**3) 6-7 అధ్యా. హామాను పతనము - యూదుల విజయము**

6 అధ్యా. హామాను ఓటమి. 7 అధ్యా. హామాను ఉరితీయబడుట.

**4) 8-10 అధ్యా. మొర్దెకై ఔన్నత్యము - యూదుల విడుదల, విందు**

8 అధ్యా. రాజు ఉంగరమును పొందిన మొర్దెకై – యూదుల విడుదలను గూర్చి రాజుతాకీదు.

9 అధ్యా. యూదుల విజయ విందు – పూరీము పండుగు. 10 అధ్యా. మొర్దెకై ఘనత.

క్రీ.పూ. 445లో నెహెమ్యా అర్తహషస్త రాజాజ్ఞతో **యెరూషలేము పట్టణ ప్రాకారము నెహెమ్యా 1-3 అధ్యా కట్టనారంభింపచేశాడు.** ఆటంకముల మధ్య **పని 4-5 అధ్యాయములలో జరిగింది.** ఆరవ అధ్యాయములో **52 దినములలో ప్రాకారము కట్టి ముగించుటకు** దేవుడు కృపనిచ్చాడు. (నెహె6:15) నెహెమ్యా ద్వారా 7–8 అధ్యాయములలో ***పనివారిని నియమించి,*** అతని ప్రార్థన ద్వారా **9-10 అధ్యాయ ములలో** వారి **జీవితములు దిద్దాడు.** కొద్దికాలము అర్తహషస్త రాజు దగ్గరకు వెళ్ళిన నెహెమ్యా రెండవ సారి తిరిగి క్రీ.పూ.432లో యెరూషలేముకు వచ్చి క్రీ.పూ.424 వరకు ***అనేక సంగతులు 11-13 అధ్యాయములలో*** <u>**క్రమపరచెను.**</u> వీటి వివరములు <u>నెహెమ్యా</u> గ్రంథములో పొందుపరచబడ్డాయి. తర్వాత క్రీ.పూ. 396 వరకు <u>మలాకీ</u> ప్రవక్త ద్వారా ప్రజల జీవితములు కట్టబడెను. ఇంతటితో పాత నిబంధన పరిసమాప్తమగును. క్రీ.పూ. 300–30 గ్రీకులు ప్రపంచమును పాలించిరి. క్రీ.పూ. 30–క్రీ.శ. 480 రోమీయులు ప్రపంచమును పాలించిరి. క్రీ.శ. 480 నుండి నేటి వరకు మతపరమైన రోమావారి ప్రపంచపాలన జరుగుచున్నది. 4. క్రీ.పూ. 20 నుండి రాజైన హేరోదు క్రీ.శ. 26 వరకు 46 సంవత్సరములు యెరూషలేములో మందిరము నిర్మించి విశాల పరచాడు. (యోహాను 2:20వ) క్రీ.శ. 70లో తీతుఅను రోమా చక్రవర్తి దానిని నాశనము చేసేను. 5. క్రీ.శ. 30 నుండి నేటివరకు ఆత్మీయ మందిర నిర్మాణము సార్వత్రిక సంఘముగా కొనసాగుచున్నది. 6. యెహె 40–48 అధ్యాయాలలో ఉన్న మందిరము వెయిపండ్ల పాలనలో ఉండును. 7. ప్రకటన 21:22 లోనున్న నూతన యెరూషలేము మందిరం నిత్యకాలములో ఉండును.

ఇ. గలతీ 3:17. 430సం॥ తరువాత వచ్చిన ధర్మశాస్త్రము వాగ్దానమును నిరర్థకము చేయునంతగా స్థిరపచబడిన నిబంధనను కొట్టివేయదు. అబ్రహాముకు ఆది 15:21లోను, ఇస్సాకుకు ఆది 26:4లోను యాకోబుకు ఆది 28:14 వాగ్దానము చేయబడెను. అబ్రహాముకు ఒకే కుమారుడు ఇస్సాకుకు ఇద్దరే కనుక వాగ్దానము వారి కాలమునకాక యాకోబు పద్దనరాము మార్గమందున బేతేలులో నుండగా ఆది 28:14లో స్థిరపరచబడెను. మామకు 14 ఏండ్ల కొలువు పిదప యోసేపుపుట్టాడు. యోసేపు 17 సం॥ వయస్సులో ఐగుప్తుకు వెళ్ళాదు. తరువాత 400 సం॥ ధర్మశాస్త్రము ఇవ్వబడినందున వాగ్దానము స్థిరపరచబడిన 30+400 = 430 సం॥ ధర్మశాస్త్రము వచ్చినది.

## పాతనిబంధన గ్రంథముల విభజన

పాతనిబంధనగ్రంథమందలి 39 గ్రంథములను 5 భాగములుగా విభజించనగును.
(5+12+5+5+12)

1) పంచగ్రంథములు (ధర్మశాస్త్రము) - ఆదికాండమునుండి ద్వితీయ ఉపదేశకాండము వరకు

2) 12 చరిత్ర గ్రంథములు - యెహోషువా నుండి ఎస్తేరు వరకు

3) 5 పద్యగ్రంథములు - యోబునుండి పరమగీతము వరకు

4) 5 ప్రవక్తల పెద్ద గ్రంథాలు - యెషయా నుండి దానియేలు వరకు

5) 12 ప్రవక్తల చిన్న గ్రంథాలు - హోషేయా నుండి మలాకీ వరకు

ఆది కాండము నుండి ద్వితీయోపదేశము వరకు 5 గ్రంథములను ఒకే గ్రంథముగా క్రీ.పూ. 1400లో మోషే హెబ్రీ భాషలో వ్రాసి ధర్మశాస్త్రమను పేరు పెట్టెను. (ద్వితీయ 31:24). క్రీ.పూ. 285-245 మధ్య పాత నిబంధన గ్రంథము గ్రీకు భాషలోనికి 70 మంది శాస్త్రులచే అనువదించబడి సెప్టుజంటు అనువాద గ్రంథమని పిలువబడినది.

ఈ అనువాదము నందు ధర్మశాస్త్రము గ్రంథము 5 గ్రంథములుగా విభజించిరి.

1. ఆదికాండము
2. నిర్గమ కాండము
3. లేవీయ కాండము
4. సంఖ్యాకాండము
5. ద్వితీయోపదేశ కాండము అను పేరులు పెట్టిరి.

# ఆదికాండ గ్రంథపరిచయము

హెబ్రీ భాషలో ఈ గ్రంథము పేరు బెరెషెత్. గ్రీకు భాషలో జెనిసిస్ అనిరి. ఈ గ్రంథము ఆదియందు అని ప్రారంభించబడినది. ఆది యందలి సంగతుల గ్రంథము కనుక ఆదికాండము. ఆదికాండము 1,2 అధ్యాయములలో భూమ్యాకాశముల సృష్టి. వృక్షములు, జ్యోతులు, పక్షులు, జలచరములను, భూమ్యాకాశములను పుట్టించుట, మానవ సృష్టి ప్రారంభ వివరములు కలవు. 3వ అధ్యాయములో మానవులలో పాప ప్రారంభము 4వ. అధ్యాయములో హత్యల ప్రారంభము, కయీను, హేబెలుల చరిత్ర కలదు. అన్నిటి ప్రారంభము కల్గిన ఈగ్రంథము ఆదికాండము అనిరి. 5వ అధ్యాయములో ఆదాము నుండి నోవహు వరకు సుమారు 1000 ఏండ్ల కాలములోని ప్రముఖుల వివరములు కలవు. భక్తిపరుడైన హనోకు చరిత్రకలదు. 6–10 అధ్యాయములలో నోవహు 500 ఏండ్లకు షేము, హాము, యాపేతుఅను కుమారులను కనెను. 6–7 అధ్యాయములలో ప్రజల పాపమునుబట్టి నోవహుకు 600 ఏండ్ల వయసున్నపుడు జలప్రవాహము భూమిపైకి వచ్చి నోవహు కుటుంబమును తప్ప ప్రజలను అందరిని నాశనముచేసినది. తర్వాత 8వ అధ్యాయములో జలములు భూమిపై తగ్గిపోయినవి. 9–10 అధ్యాయములలో నోవహు ముగ్గురు కుమారుల ద్వారా భూలోకములోని వంశములు వృద్ధి చెందినవి. యాపేతు కుమారులు యూరప్ ఖండమునకు తదుపరి అమెరికా, ఆస్ట్రేలియా ఖండములకు వ్యాపించిరి. షేము కుమారులు ఆసియా ఖండమునకు, హాము కుమారులు ఆఫ్రికా ఖండమునకు వ్యాపించిరి. కనుక **1-5 అధ్యాయములు ఆదాము చరిత్ర**గాను **6-10 అధ్యాయములు నోవహు అతని కుమారులు చరిత్ర**గాను చూడగలము. నోవహు నుండి సుమారు వేయి ఏండ్లకు 11వ అధ్యాయములో అబ్రహాము పుట్టాడు. **11-25 అధ్యాయములో అబ్రహాము చరిత్ర** కలదు. అబ్రహాము కల్దీయుల దేశములోని ఊరు అను పట్టణమందుండి యితర దేవతలను పూజించుచుండగా (యెహో 24:2)మహిమ గల దేవుడు ప్రత్యక్షమై (అపో7:1వ) కనానుదేశమునకు రమ్మనిపిలిచాడు. 11వ. అధ్యాయము చివరలో తన తండ్రి తెరహును, భార్య శారాయిని, తమ్ముని కుమారుడు లోతును వెంటబెట్టుకొని కనానుకు బయలుదేరి హారాను మట్టుకు వచ్చి నివసించాడు. తండ్రి తెరహు చనిపోయాక ఆర్జించిన ఆస్థితో 12వ. అధ్యాయ ప్రారంభములో దేవుని పిలుపు మేరకు కనానుకు వచ్చాడు. అప్పుడు అబ్రహాముకు 75 ఏండ్లు. కనానులో కరవురాగా 12వ అధ్యాయములో ఐగుప్తుకు వెళ్లి మందలతోను దాసదాసీలతోను కనానుకు తిరిగి వచ్చాడు. అబ్రహాముతోనున్నలోతు 13వ అధ్యాయములో సొదొమ గొమొఱ్ఱలకు వెళ్లాడు. సొదొమరాజు మరియు లోతు కుటుంబము శత్రువులచే చెరపట్టబడగా 14వ అధ్యాయములో అబ్రహాము విడిపించాడు. 15వ అధ్యాయములో దేవుడు వాగ్దానము చేసినను, పిల్లలు కలుగనందున 16వ అధ్యాయములో భార్య అగు శారాయి ఐగుప్తు నుండి వచ్చిన దాసియగు హాగరును అబ్రహాముకు 85 ఏండ్లవయస్సులో భార్యగా ఇచ్చినది. హాగరు అబ్రహాముకు ఇష్మాయేలును కనినది. ఆదికాండము **16-25 అధ్యా యములలో ఇష్మాయేలు చరిత్ర** కలదు. ఆది 17వ

అధ్యాయములో ఇస్సాకును గూర్చిన వాగ్దానమివ్వబడినది. ఆది 18, 19, అధ్యాయాలలో లోతు ఆత్మీయపతనము, కుటుంబ వివరములు కలవు. ఆది 20వ అధ్యాయములో అబ్రహాము ఐగుప్తులోనున్న గెరారుకు వెళ్ళితిరిగి కనానుకు వచ్చాడు. ఆది 21 అధ్యాయములో అబ్రహాముకు నూరు ఏండ్ల వయసులో శారా ఇస్సాకును కనినది. ఆదికాండము **21-35 అధ్యా యములలో ఇస్సాకు చరిత్ర** కలదు. ఆది 22వ అధ్యా. దేవుడు ఇస్సాకును మోరియా పర్వతముపై బలి ఇమ్మని పరీక్షించగా అబ్రహాము బలిగా ఇచ్చాడు. 23వ అధ్యా. శారాచనిపోయినది. 24వ అధ్యాయములో ఇస్సాకు కు రిబ్కాతో వివాహము జరిగినది. ఈ గ్రంథమందు 24వ అధ్యాయము 67వచనములతో పెద్దది. వివాహము జీవితకాలములో పెద్ద సమస్య. 25వ అధ్యాయములో అబ్రహాము ఇష్మాయేలు చనిపోయిరి. ఇస్సాకుకు 60 ఏండ్ల వయసులో ఏశావు, యాకోబు అను ఇద్దరు కుమారులు పుట్టిరి. యాకోబు తన అన్నయగు ఏశావుకు చిక్కుడుకాయల కూరనిచ్చి, జేష్ఠత్వమును పొందాడు.ఆది **25-50 అధ్యాయములలో యాకోబు చరిత్ర** కలదు. 36 అధ్యాయములో ఏశావు సంతాన వివరములు కలవు. తండ్రి ఇస్సాకును, 27వ అధ్యాయములో యాకోబు, మోసగించి ఆశీర్వాదమును పొందగా ఏశావు, యాకోబును చంపకోరాడు. యాకోబు 28వ అధ్యాయములో పరారై మేనమామ యగు లాబాను దగ్గరకు వెళ్ళగోరి 29వ అధ్యాయములో హారాను చేరాడు. మామ కుమార్తెలైన లేయాను, రాహేలును, వారి దాసీలైన బిల్హాను, జిల్పాను పెళ్ళియాడాడు. ఆది 29-30వ అధ్యాయములలో వారికి 12 గురు కుమారులు ఒక కుమార్తె కలిగిరి. 1. రూబేను 2) షిమ్యోను 3) లేవీ 4) యూదా 5) దాను 6) నఫ్తాలి 7) గాదు 8) ఆషేరు 9) ఇశ్శాఖారు 10) జెబూలూను 11) యోసేపు 12) బెన్యామీను అనువారు కుమారులు. కుమార్తె దీనా. యాకోబుకు సుమారు 90 ఏండ్ల వయస్సులో యోసేపు పుట్టాడు. .**30-50 అధ్యాయములలో యాకోబు కుమారుల చరిత్ర** కలదు. మామ దగ్గర 20 ఏండ్లు నివసించిన తరువాత యాకోబు కుమారులందరితో 35వ అధ్యాయములో కనానుకు వచ్చి నివసించాడు. అరణ్యములో మందలను మేపుచున్న అన్నల దగ్గరకు యోసేపు ప్రేమతో రాగా 37వ అధ్యాయములో అన్నలు పగతో 20 తులముల వెండికి యోసేపును ఇష్మాయేలీయులకు అమ్మిరి. వారు యోసేపును ఐగుప్తులో బానిసగా, ఆది 37వ అధ్యాయములో అమ్మివేసిరి. **36-50 అధ్యా. ఐగుప్తులో యోసేపు చరిత్ర** కలదు. 39, 40 అధ్యాయములలో అనేక శ్రమలు తదుపరి యోసేపు ఐగుప్తులో రాజు అయ్యాడు. ఆది 41వ అధ్యాయములో యోసేపుకు 30 ఏండ్ల వయస్సులో వివాహముకాగా మనష్షే ఎఫ్రాయీములు పుట్టారు. **41-50 అధ్యాయములలో మనష్షే ఎఫ్రాయీముల చరిత్ర** కలదు. ప్రపంచమంత కరువు కలుగగా అన్నలు, తండ్రి యాకోబు 42-44 అధ్యాయములలో ఐగుప్తు నుండి ఆహారము తెచ్చుకొనిరి. అందరు ఆది 46వ అధ్యాయములో ఐగుప్తుకు వచ్చి నివసించారు. ఆది **46-50 అధ్యాయములలో ఐగుప్తులో యాకోబు అతని కుమారుల చరిత్ర** కలదు. ఆది 49, 50 అధ్యాయములలో యాకోబు, యోసేపు అందరు చనిపోయిరి. వివరములు ఆదికాండగ్రంథ విభజనలో కలవు. ప్రతి భాగములో అనగా ఇంచు మించు ప్రతి ఐదు అధ్యాయములలో

ఒక ప్రముఖుని జననము లేక ప్రయాణము ఉండుట గమనించగలరు. 12-25 అధ్యాయాలలో అబ్రహాము చరిత్రలో గల దేవుని వివిధ పేరులు, తాను కట్టించిన నాలుగు బలిపీఠములు గమనించగలరు. 26వ అధ్యాయములో ఇస్సాకు త్రవ్వించిన నాలుగు బావులను గమనించండి.

## ఆదికాండ విభజన

గ్రంథకర్త : మోషే (ద్వితీయ 31:24వ) కాలము : క్రీ.పూ.1440-1400

అధ్యాయాల విభజన

5+5+5+5+4+5+6+5+5+5=50 అధ్యాయము

### 1) 1-5 అధ్యాయములు ఆదాము చరిత్ర

1 అధ్యా. సృష్టిప్రారంభం - ఆదాము ప్రారంభం (27వ)
2 అధ్యా. ఆదాము ప్రారంభ వివరము (7వ)
3 అధ్యా. శోధన పాపము ప్రారంభం. (6,7వ)
4 అధ్యా. ఆదాము కుమారులు కయీను, హేబెలు-మొదటి హత్య (3,4,8వ)
5 అధ్యా. ఆదాము నుండి నోవహు వరకు వంశావళులు

### 2) 6-10 అధ్యాయములు నోవహు చరిత్ర

6 అధ్యా. పాపము - రానున్న ప్రళయము (5-7వ)
7 అధ్యా. ప్రచండ ప్రళయ వివరము (23వ)
8 అధ్యా. నీరు భూమిపై తగ్గిపోవుట-బలిఅర్పించిన నోవహు(20వ)
9 అధ్యా. ప్రళయము తదుపరి నోవహు జీవితము (20వ)
10 అధ్యా నోవహు కుమారుల వంశావళి.

### 3) 11-25 అధ్యాయములు అబ్రహాము చరిత్ర

11 అధ్యా బాబేలు గోపురము - షేము వంశములో అబ్రహాము ప్రారంభం (9,21వ)
12 అధ్యా అబ్రహాము దేవునిచే పిలువబడుట-విధేయుడై కనానుకు వెళ్ళుట (1-4వ)
13 అధ్యా అబ్రహాము, లోతులు వేరగుట-లోతుసొదొమలో నివసించుట(11-12వ)
14 అధ్యా అబ్రహాము, లోతును శత్రువుల నుండి విడిపించుట-దేవునిచే ఆశీర్వదించబడుట (16,19వ)
15 అధ్యా అభయమిచ్చు దేవుడు అబ్రహాముతో నిబంధన చేయుట (21వ)

### 4) 16-25 అధ్యాయములు ఇష్మాయేలు చరిత్ర

16 అధ్యా అబ్రహాముకు దాసీయగు హాగరుద్వారా ఇష్మాయేలు జననము (15వ)
17 అధ్యా అబ్రహాము మరియు ఇష్మాయేలు సున్నతి పొందుట (26వ)
18 అధ్యా సొదొమ గొమొర్రాపట్టణముల నాశనమునుగూర్చిన వర్తమానము (17వ)
19 అధ్యా లోతు నివసించిన సొదొమ గొమొర్రాల నాశనము (25వ)
20 అధ్యా అబ్రహాము - అబీమెలెకు (9,10వ)

### 5) 21-35 అధ్యాయములు ఇస్సాకు చరిత్ర

21 అధ్యా అబ్రహాముకు శారా ద్వారా ఇస్సాకు జననము - నిత్యుడైన దేవుడు (3,33వ)
22 అధ్యా అబ్రహాము ఇస్సాకును బలిగా అర్పించుట (14వ)
23 అధ్యా శారా మరణము (2,19వ)

24 అధ్యా ఇస్సాకుకు రిబ్కాకు వివాహము (67వ)
25 అధ్యా అబ్రహాము, ఇష్మాయేలు మరణించుట. ఇస్సాకుకు ఏశావు, యాకోబుల జననము.(8,17,26వ)

### 6) 25-50 అధ్యాయములు యాకోబు చరిత్ర

25 అధ్యా యాకోబు జననము (26వ) 26 అధ్యా ఇస్సాకు - అబీమెలెకు (31వ)
27 అధ్యా ఇస్సాకును మోసగించిన యాకోబు. ఏశావు, యాకోబును చంపచూచుట.(36వ)
28 అధ్యా యాకోబు పారిపోయి హారానువైపు ప్రయాణము చేయుట.
29 అధ్యా యాకోబు హారానులో మేనమామ లాబాను కుమార్తెలైన లేయాను మరియు రాహేలును వివాహమాడుట(23,28వ) లేయాకు నలుగురు పిల్లలు పుట్టుట.

### 7) 30-50 అధ్యాయములు యాకోబు కుమారుల చరిత్ర

31 అధ్యా యాకోబు హారాను నుండి కనానుకు ప్రయాణము.
32 అధ్యా మార్గ మధ్యమందు దేవునితో పోరాడి ఇశ్రాయేలుగా ఆశీర్వదించబడుట. (28వ)
33 అధ్యా యాకోబు అన్నయగు ఏశావును కలిసికొనుట (4వ)
34 అధ్యా యాకోబు కుమారులగు షిమ్యోను, లేవీలు దీనాను బట్టి హమోరును అతని కుమారుని చంపుట. (26వ)
35 అధ్యా బేత్లెహేములో బెన్యామీనునుకని రాహేలు మరణించుట- ఇస్సాకు మరణం.(18,29వ)

### 8) 36-50 అధ్యాయములు ఐగుప్తులో యోసేపు చరిత్ర

36 అధ్యా ఎదోము అనబడిన ఏశావు వంశావళి.
37 అధ్యా మిద్యానీయులకు, ఐగుప్తీయులకు అమ్మివేయబడిన యోసేపు(28వ)
38 అధ్యా యూదా పాపము (26వ)
39 అధ్యా ఐగుప్తులో యోసేపు పోతీఫరు ఇంటిలోను, చెరసాలలోను సఫలుడగుట.(5,23వ)
40 అధ్యా ఫరోయొక్క పానదాయకుడు, భక్ష్యకారుడు కలకనుట- యోసేపు ద్వారా భావము, నెరవేర్పు. (5వ)

### 9) 41-50 అధ్యాయములు మనష్షే - ఎఫ్రాయీముల చరిత్ర

41 అధ్యా ఫరోకలలు కనుట - యోసేపు భావము తెలుపుట- ఐగుప్తుకు అధిపతియైన యోసేపు - యోసేపు కుమారులైన మనష్షే, ఎఫ్రాయీములు. (1,25,51వ)
42 అధ్యా ఆహారము కొరకు ఐగుప్తుకు వచ్చిన యాకోబు కుమారులు (5వ)
43 అధ్యా ఆహారము కొరకు రెండవ మారు ఐగుప్తుకు వచ్చిన యాకోబు కుమారులు (15వ)
44 అధ్యా యోసేపు అన్నలతో సంభాషణ
45 అధ్యా యోసేపు అన్నలకు తన్ను తాను పరిచయము చేసికొనుట.(3వ)

### 10) 46 - 50 అధ్యాయములు ఐగుప్తులో యాకోబు చరిత్ర

46 అధ్యా ఐగుప్తుకు వచ్చిన యాకోబు, అతని సంతానము (27వ)
47 అధ్యా ఐగుప్తులో ఫరోను కలిసిన యాకోబు అతని సంతానము.(7వ)
48 అధ్యా యోసేపు కుమారులను దీవించిన యాకోబు (20వ)
49 అధ్యా యాకోబు తన కుమారులను దీవించుట, యాకోబు మరణము.(28,33వ)
50 అధ్యా యాకోబు సమాధి - యోసేపు మరణము.(14,26వ)

# నిర్గమ కాండ పరిచయము

ఈ గ్రంథము 1:1లో నున్న "పేరులు ఏవనగా" అని అర్థమిచ్చు వియల్లే షమోత్ అని హెబ్రీ బైబిల్‌లోను, ఎక్సోడస్ అని గ్రీకుబైబిలులోను, ఇంగ్లీషు బైబిలులోను పిలువబడుచున్నది. ఎక్ అనగా బయటకు, హోడస్ అనగా మార్గము, ఎక్సిట్ (EXIT) అను పదమునకు నిర్గమము అని అర్థము. ఐగుప్తు నుండి ఇశ్రాయేలీయులను బయటకు నడిపించిన గ్రంథము కనుక దీనిని నిర్గమ కాండము అనిరి. యోసేపు ఐగుప్తుకు క్రీ.పూ. 1840 లలో వచ్చినది మొదలు సుమారు 400 ఏండ్లకు అనగా క్రీ.పూ. 1440 లో యోసేపును ఎరుగని ఫరోరాజు ఐగుప్తును పాలించాడు. బహుగా వృద్ధినొందిన ఇశ్రాయేలీయులను మొదటి అధ్యాయములో శ్రమపెట్టాడు. ఇశ్రాయేలీయులు దేవునికి మొరపెట్టగా మోషే ద్వారా దేవుడు వారిని ఐగుప్తు దాస్యము నుండి విడిపించ నిశ్చయించాడు. రెండవ అధ్యాయములో మోషే పుట్టుట, రాజ గృహములో పెరిగి మిద్యానుకు పారిపోయి మిద్యాను యాజకుడైన రగూయేలు యిత్రో కుమార్తె అయిన సిప్పోరాను వివాహమాడి, మామ మందను 40 ఏండ్లు మేపుచుండెను. 80 ఏండ్ల వయస్సులో ఉన్న మోషేకు దేవుడు ప్రత్యక్షమై మూడవ అధ్యాయములో మోషేను ఫరోయొద్దకు వెళ్ళి ఇశ్రాయేలీయులను విడిపించు విషయము ఫరోతో మాటలాడుటకు సిద్దపరచాడు. కనానుకు ప్రజలను నడిపించుటకు **1-4 అధ్యాయములలో దేవుడు మోషేను సిద్దపరచాడు.** ఐగుప్తు దేశముపైకి పది తెగుళ్ళను దేవుడు పంపి ఫరో ఇశ్రాయేలీయులను కనానుకు పంపునట్లు **5-11 అధ్యాయములలో ఫరో రాజు హృదయమును సిద్ధపరచెను.** ఇశ్రాయేలీయులు ఐగుప్తుదేశ మందలి గోషేను ప్రాంతమందలి రామసేసు నుండి క్రీ.పూ. 1440లో బయలుదేరి **12-14 అధ్యాయములలో ఎర్రసముద్రము వరకు ప్రయాణము** చేసిరి. ఎర్రసముద్రము నుండి ప్రయాణమై **15-18 అధ్యాయాలలో హోరేబు అనబడిన సీనాయి పర్వతము వరకు ప్రయాణము** చేసిరి. **19-24 అధ్యాయములలో దేవుడు ధర్మశాస్త్రమును ఇచ్చెను.** అనగా 10 ఆజ్ఞలు కలిగిన రెండు రాతిపలకలను, నైతిక పరమైన ఆజ్ఞను19వ.అధ్యాయములో ఇచ్చాడు. 20-21వ అధ్యాయములలో సాంఘీక ఆజ్ఞలను, 22-24 అధ్యాయములలో సామాజిక అజ్ఞలను ఇచ్చాడు. **25-31 అధ్యాయములలో ప్రత్యక్ష గుడార నిర్మాణమును గూర్చిన వివరములు** తెలిపాడు. **32-34 అధ్యాయములలో రెండవ సారి ఆజ్ఞలను ఇచ్చాడు.** .32వ అధ్యాయములో రెండు రాతిపలకలను మోషే పగులగొట్టగా దేవుడు మోషేతో 33వ అధ్యాయములో మాటలాడి 34వ అధ్యాయములో పది ఆజ్ఞలను మోషే తయారు చేసిన రెండు రాతిపలకలపై మరల వ్రాసాడు. **35-40 అధ్యాయములలో ప్రత్యక్షగుడార నిర్మాణము,** యాజకుల ప్రతిష్ఠ, మందిర ప్రతిష్ఠ జరిగింది. వివరములు నిర్గమ కాండ విభజనలో కలవు.

### నిర్గమ కాండవిభజన

గ్రంథకర్త : మోషే (ద్వితీయ 31:24) కాలము : కీ.పూ. 1440-1400

అధ్యాయాల విభజన = 11+7+13+9=4+7+3+4+6+7+3+6= 40 అధ్యా.

1 -11అ. సిద్ధపాటు. 12-18అ. ప్రయాణము. 19-31అ. ఆజ్ఞలు 32-40 ప్రత్యక్ష గుడార నిర్మాణము

### 1) 1-4 అధ్యాయములు మోషే సిద్ధపాటు

1 అధ్యా ఐగుప్తులో అభివృద్ధి చెందిన ఇశ్రాయేలీయులు (7వ)
2 అధ్యా మోషే ఐగుప్తులో పుట్టి, రాజగృహములో పెరిగి, మిద్యానుకు పారిపోవుట.(9,15వ)
3 అధ్యా మిద్యానులో మండుచున్న పొదనుండి దేవుడు మోషేతోమాటలాడుట.(4వ)
4 అధ్యా ఇశ్రాయేలీయులను విడిపించుటకు ఐగుప్తుకు తిరిగి వచ్చుట.(18వ)

### 2) 5-11 అధ్యాయములు ఫరోసిద్ధపాటు

5 అధ్యా మోషే ఫరోను దర్శించుట - ఫరోమోషేను తృణీకరించుట.(3,4వ)
6 అధ్యా మోషే దేవుని సన్నిధిలో కనిపెట్టి ఇశ్రాయేలీయుల విడుదలను గూర్చిన దేవునిచిత్తమును స్థిరపరుచుకొనుట.(30వ)
7 అధ్యా మోషే ఫరో ఎదుట ఏటి నీళ్ళన్నియు రక్తముగా మారుట అను మొదటి సూచక క్రియ చేయుట (21వ)
8 అధ్యా మోషే ఫరో ఎదుట 1. కప్పలను 2. పేలను 3. ఈగలను రాచేయుట అను మరి మూడు సూచకక్రియలు చేయుట. (5,16,21వ)
9 అధ్యా మోషే ఫరో ఎదుట ఐదవదిగా తెగులు, ఆరవదిగా దద్దురులు, ఏడవదిగా వడగండ్లు రాలచేయుట.(3,9,18వ)
10 అధ్యా మోషే ఫరోఎదుట ఎనిమిదవదిగా మిడుతలు, తొమ్మిదవదిగా గాఢాంధ కారమును రాచేయుట.(13,22వ)
11 అధ్యా మోషే ఫరో ఎదుట దేశమంతయు తొలిచూలు పిల్లలు చచ్చుటయను పదియవ సూచకక్రియ చేయుట. (5వ)

### 3) 12-14 అధ్యాయములు ఎర్రసముద్రము వరకు ప్రయాణము

12 అధ్యా పస్కాపశువును వధించుట (రక్షణకుగురుతు 27వ)
13 అధ్యా ప్రతి తొలిచూలును ప్రతిష్టించుట-ఏడు దినములు పులియని రొట్టెలుతినుట (పవిత్ర జీవితము 6వ)
14 అధ్యా ఎర్రసముద్రము దాటుట (బాప్తిస్మము పొందుట29,30వ)

### 4) 15-18 అధ్యాయములు. ఎర్రసముద్రము నుండి సీనాయి వరకు ప్రయాణము

15 అధ్యా కీర్తనపాడుట (ఆరాధన-స్తుతించుట,1వ)
16 అధ్యా మన్నాను భుజించుట (రొట్టె విరుచుట 35వ)
17 అధ్యా బండలోని నీళ్ళుత్రాగుట (రసముపాత్ర త్రాగుట, 6వ) మోషే చేతులెత్తుట (ప్రార్థన, 11వ)
18 అధ్యా అధిపతులను ఏర్పరచుట ( పెద్దలు-సేవకుల నియామకము, 25వ)

### 5) 19-24 అధ్యా. సీనాయి పర్వతముపై మొదటిసారి దేవుడిచ్చిన ఆజ్ఞలు

**ఎ. 19-21 అధ్యా. నైతిక ఆజ్ఞలు,**

19 అధ్యా పరిశుద్ధతను గూర్చిన ఆజ్ఞ (10వ)
20 అధ్యా పది ఆజ్ఞలు (3,17వ)
21 అధ్యా సాంఘీక ఆజ్ఞలు

**బి. 22-24 అధ్యా. సామాజిక ఆజ్ఞలు**

22 అధ్యా అస్తులను గూర్చిన ఆజ్ఞలు,
23 అధ్యా న్యాయ విధులు
24 అధ్యా దేవుని నిబంధన

### 6) 25-31 అధ్యాయములు. ప్రత్యక్ష గుడార నిర్మాణమును గూర్చిన ఆజ్ఞలు

**ఎ) ప్రత్యక్ష గుడారములోని ఉపకరణముల నిర్మాణమును గూర్చిన ఆజ్ఞలు.**

25 అధ్యా మందసము (10వ) - బల్ల (23వ) దీపవృక్షమువాటి నిర్మాణమును గూర్చిన ఆజ్ఞలు
26 అధ్యా గుడార తెరలు (1వ) - మందిర పలకలను గూర్చిన ఆజ్ఞలు (15వ)
27 అధ్యా బలిపీఠము (1వ)-ఆవరణము (9వ) - దీపమును గూర్చిన ఆజ్ఞలు
28-29వ అధ్యా.యాజకులను గూర్చిన ఆజ్ఞలు
28 అధ్యా యాజకుల వస్త్రములను గూర్చిన ఆజ్ఞలు (2వ)
29 అధ్యా. యాజకులను ప్రతిష్ఠించుటను గూర్చిన ఆజ్ఞలు (21వ)
**30-31 అధ్యా. మిగిలిన వాటిని గూర్చిన ఆజ్ఞలు**
30 అధ్యా. ధూప వేదిక(1వ), గంగాళము(17వ) ధూప ద్రవ్యములను (22వ) గూర్చిన ఆజ్ఞ - ఆరాధించువారిని గూర్చిన ఆజ్ఞ (11-16వ)
31 అధ్యా పనిచేయు వారిని గూర్చిన ఆజ్ఞలు

### 7) 32-34 అధ్యా. సీనాయి పర్వతముపై రెండవసారి దేవుడిచ్చిన ఆజ్ఞలు

32 అధ్యా పది ఆజ్ఞలు గల రాతి పలకలను మోషేపగుల కొట్టుట (19వ)
33 అధ్యా మోషేతో దేవుడు మాటాలాడుట. (33వ)
34 అధ్యా దేవుడు రెండవసారి ఆజ్ఞలను పలకలపై వ్రాయుట. (28వ)

### 8) 35-40 అధ్యాయములు. ప్రత్యక్ష గుడార నిర్మాణము - ప్రతిష్ఠ

35 అధ్యా ఉపకరణములకు సామగ్రిని సమకూర్చి నిర్మాణము ప్రారంభించుట. (21వ)
36 అధ్యా మందిర తెరలు - పలకలను చేయుట (14,20వ)
37 అధ్యా మందసము, బల్ల, దీపవృక్షము, ధూపవేదికను చేయుట (1,17,25వ)
38 అధ్యా బలిపీఠము, గంగాళము, ఆవరణములను చేయుట (1,8,9వ)
39 అధ్యా యాజకుల వస్త్రములను చేయుట (1వ)
40 అధ్యా మందిర నిర్మాణ ముగింపు - ప్రతిష్ఠ (33వ)

12వ అ.లో విమోచించి 13అ.లో పవిత్రపరచి 14 అ.లో శత్రువు నుండి విడిపించి 16అ.లో ఆహారమిచ్చి 17అ.లో నీరు నిచ్చి 18అ.లో నాయకులనిచ్చి నడిపించాడు. దేవుడు జరిగించిన సమస్త విధానము ఎంతోగొప్పది. కాని 40 ఏండ్ల నిష్ఫల అరణ్య ప్రయాణము విశ్వాసుల నిష్ఫల జీవిత ప్రయాణమునకు గురుతు. **గమనిక :** 12-18అ.లోని అంశములన్నియు నేటి విశ్వాసులు / స్థానిక సంఘముల అనుభవములో ఉండాలి. 1. రక్షణ, 2. పవిత్రత, 3. బాప్తిస్మము, 4. ఆరాధన, 5. రొట్టె విరుచుట, 6. రసములో పాల్గొనుట, 7.ప్రార్థించుట, 8. పెద్దలు-సేవకులు నియమించబడుట 9. 19-24 అధ్యాయములలోని దేవుని ఆజ్ఞలు పాటించుట. 10. 25-40 అధ్యాయముల ప్రకారము సంఘములను నిర్మించుట లేక స్థాపించుట. అపో: 16:5లో వున్నట్లు సంఘములు స్థిరపడుట, లెక్కలకు విస్తరించుట ఉండాలి.

# లేవీయకాండ పరిచయము

ఈ గ్రంథము 1:1లో నున్న "యెహోవా పిలిచి" అను అర్థమిచ్చు 'ఇక్రా' అని హెబ్రీబైబిల్‌లో పిలువడినది. గ్రీకులో "లెవిటికస్" అని ఇంగ్లీషులో "లెవిటికస్" అని పిలువబడుచున్నది. ఇశ్రాయేలీయులు దేవునికి సమీపముగా నుండుటకు ప్రత్యక్ష గుడారములో యాజకులు, లేవీయులు బలులు అర్పణలు చేయాలి. పాప క్షమాపణ, పవిత్రతకు రక్తము చిందించి బలి అర్పించుట అవసరము. ఈ కార్యము లన్నింటిని లేవీయులు చేయవలెను. కనుక ఈ గ్రంథము లేవీయకాండము అనబడెను. **లేవీయకాండము 1-5 అధ్యా, 6-10 అధ్యాయాలలో, బలులు వాటి విధులు** వివరించబడినవి. యాజకుడు జనుల ఆరోగ్య విషయములు చూడాలి కనుక **11-15 అధ్యాయములలో, శరీర పవిత్రతను గూర్చిన విధులు కలవు. 17-22 అధ్యాయములలో ఆత్మీయ పరిశుద్ధత**ను గూర్చి **24-27 అధ్యాయములలో సామాజిక విధులు** కలవు. ప్రాయశ్చిత్తార్థ పండుగను గూర్చి 16వ అధ్యాయములోను, ఏడు పండుగలను గూర్చి 23వ అధ్యాయములోను చెప్పబడినవి. ఈ గ్రంథమందు పరిశుద్ధత అను పదము 77 పర్యాయములు, పవిత్రత అను పదము 57 పర్యాయములు, పాపము అను పదము 82 పర్యాయములు, అపవిత్రత అను పదములు 82 పర్యాయములు, బలి అను పదము 263 పర్యాయములు, రక్తము అను పదము 91 పర్యాయములు, ప్రాయశ్చిత్తము అను పదము 51 పర్యాయములు, ప్రతిష్ఠిత అను పదము 51 పర్యాయములు కలవు. ఈ గ్రంథమందు యెహోవా సన్నిధి అను పదము 50 పర్యాయములు కలదు. కనుక ఈ గ్రంథమందు 1-16 అధ్యాయములలో బలులద్వారా దేవుని యొద్దకు వచ్చుట, 17-27 అధ్యాయములలో దేవునితో నడుచుటను గూర్చి బోధించుచున్నవి. వివరములు లేవీయకాండ విభజనలో కలవు.

## లేవీయ కాండ విభజన

గ్రంథకర్త : మోషే (ద్వితీయ 31:24)   కాలము:క్రీ.పూ. 1440-1400

ముఖ్యాంశము :- పరిశుద్ధత (11:44వ)

అధ్యాయాల విభజన 5+5+5+1+6+1+4= 27అ.

### 1) 1-5 అధ్యాయములు. బలులు

**ఎ. 1-3 అధ్యా**

సువాసన గల బలులు

1వ అధ్యా  దహనబలి (9,13,17వ), 2వ అధ్యా. నైవేద్యము (3,9వ)

3వ అధ్యా  సమాధాన బలి

**బి. 4-5 అధ్యా**

సువాసనలేని బలులు

4వ అధ్యా  పాప పరిహారార్థ బలి 5వ అధ్యా. అపరాధ పరిహారార్థ బలి

# బలులు-విధులు (లేవీ 1-10 అధ్యా)

| వరస | బలులు | బలిచేయు విధము | ఆరాధకుని పని | యాజకుని పని |
|---|---|---|---|---|
| 1 | దహనబలి (సమర్పణ) | ఎద్దులేక పొట్టేలు లేక మేకపోతు లేక పావురపు పిల్లను లేక గువ్వ బలిగా అర్పించాలి. | ప్రత్యక్ష గుడారద్వారము దగ్గరకు తెచ్చి, దాని తలపై చేయ్యి నుంచి వధించాలి. చర్మమునొలిచి, అవయములు విడదీసి తలను కాళ్ళను కడిగి యాజకుని కివ్వాలి. | రక్తమును బలి పీఠము చుట్టు ప్రోక్షించాలి. అవయవములను, తలను, క్రొవ్వును, బలి పీఠము మీద నున్న అగ్ని పైగల కట్టెల మీద పేర్చి అంతయు దహించాలి. |
| 2 | నైవేద్యము (భక్తి) | గోధుమ పిండి లేక పొయ్యిలో కాల్చినది లేక కుండలో వండినది లేక ప్రథమ ఫలముల నైవేద్యము (పచ్చని వెన్నులలోని బియ్యము వేయించి విసరాలి) నూనె కలపాలి, సాంబ్రాణి వేయాలి ఉప్పు చేర్చాలి. పులుపుకాని తేనెకాని ఉండకూడదు. | యాజకుని యొద్దకు తేవాలి. | చారడు నైవేద్యము, సాంబ్రాణి అంతటిని బలిపీఠముపై దహించాలి. |
| 3 | సమాధాన బలి (సమాధానము) | గోవులు, గొర్రెలు, మేకలలోని మగ లేక ఆడువాటిని తీసుకోవాలి. | ప్రత్యక్ష గుడార ద్వారము దగ్గరకు తేవాలి. తలపై చెయ్యి నుంచి వధించి క్రొవ్వును వపను దహించాలి. | రక్తమును బలి పీఠము చుట్టూ ప్రోక్షించి కుడి జబ్బను దేవుని ఎదుట |
| 4 | పాప పరిహారార్థ బలి (పాప పరిహారము) | ఆరాధికుని సామర్థ్యము చొప్పున గోవులు, గొర్రెలు, మేకలలోని మగ లేక ఆడు వాటిని తీసుకొని రావాలి. | ప్రత్యక్ష గుడార ద్వారము దగ్గరకు తెచ్చిదాని తలపై చెయ్యి నుంచి వధించాలి. క్రొవ్వును, మూత్ర గ్రంథులను కాలేజము మీది వపను తీసి యాజకునికిచ్చి బలిపీఠముపై దహించాలి. | రక్తమును ఏడు మారులు అడ్డుతెర యెదుట ప్రోక్షించాలి. ధూపవేదిక కొమ్ములకు పూసి మిగిలిన దానిని బలి పీఠము క్రింద పోయాలి. |
| 5 | అపరాధ పరిహారార్థ బలి. (అపరాధ పరిహారము) | గొర్రెలేక మేక, రెండు తెల్ల గువ్వలు లేక రెండు పావురపు పిల్లలను తీసుకొని రావాలి. | పాప పరిహారార్థ బలి వలె చేయాలి. | పాప పరిహారార్థ బలి వలె చేయాలి. |

# బలులు-విధులు (లేవీ 1-10 అధ్యా)

| | దేవుని భాగము | యాజకుని భాగము | ఆరాధికుని భాగము | పోలిక | ఆత్మీయ పాఠము |
|---|---|---|---|---|---|
| | కాల్చిన దంత దేవుని భాగము | చర్మము (7:8) | ఏమియు లేదు. | ఆరాధికుడు దేవునికి సంపూర్తిగా సమర్పించు కొని ఆరాధించుట రోమా 12:1 | బలిపీఠమైన సిలువపై దేవునికి తన్నుతాను క్రీస్తు అర్పించుకొనుట. ఎఫెసీ 5:2 వ, హెబ్రీ 9:14వ, 13:10-12వ, |
| | బలి పీఠము పై కాలినది | నైవేద్య శేషమంత 6:14-18వ | ఏమియు లేదు. | ఆరాధికుడు తన సమస్త వ్యక్తిత్వమును, సేవను పూర్తిగా దేవునికిచ్చుట | గోధుమ గింజ క్రీస్తే. యోహాను 12:24వ కలువరిలో విసరబడెను. మనకు జీవాహార మాయెను. మెత్తనిపిండి క్రీస్తు పరిపూర్ణమానవత్వమును, తెల్లదనము నైతిక మహిమను సూచించును. భక్తి |
| | బలి పీఠము పై కాలినది | దేవుని సన్నిధిని అల్లాడించిన కుడి జబ్బ | మిగిలిన దంతయు కుటుంబముతో కలిసి సహవాసముగా గుడార ఆవరణ మందు భుజించాలి. ద్వితి 12:5-12వ | ఆరాధికుడు దేవునితో సమాధాన పడుట ఆరాధించుట | మన సమాధాన బలియైన క్రీస్తు రోమా 5: 1వ, కొలో 1:20వ, II కొరింథీ 5:20-21వ క్రీస్తు సమాధానము. కొలొ 3:15 |
| | యాజకుని దానిలో బలి పీఠము పై కాల్చిన దానిని గవిని వెలపట అగ్నితో దహించాలి. | ప్రధాని భాగములో, ప్రజల భాగములో కాల్చబడక మిగిలిన దంతయు యాజకునిది ఉడకబెట్టి గుడార ఆవరణములో తినాలి. లేవీ 6:24-29వ | ఏమిలేదు | ఆరాధికునికి కలిగిన పాప క్షమాపణ. | మన పాప పరిహారార్థ బలియైన క్రీస్తు. II కొరింథీ 5:21వ, 1పేతురు 2:24వ. క్రీస్తు ద్వారా పాప క్షమాపణ |
| | బలి పీఠము పై కాల్చబడినది. | కాల్చబడనిది యాజకుని దగును | అతి క్రమములో కలిగిన నష్టమునకు 5వ వంతును కలిపి ఇచ్చుకొనాలి. | ఆరాధికునికి కలిగిన అపరాధ పరిహారము. | మన అపరాధ పరిహారార్థ బలియైన క్రీస్తు. కొలొ 2:13వ II కొరింథీ 5: 19వ క్రీస్తు ద్వారా అపరాధ క్షమాపణ |

## 2) 6-10 అధ్యాయములు. బలులను గూర్చిన విధులు

**ఎ. 6–7 అధ్యా. బలులు అర్పించుట గూర్చిన విధులు**

6వ అధ్యా. దహనబలి, నైవేద్యము, పాప పరిహారార్థ బలిని గూర్చిన విధి.

7వ అధ్యా. అపరాధ పరిహారార్థబలి, సమాధాన బలిని గూర్చిన విధి

**బి. 8–10అధ్యా. బలి అర్పించు యాజకులను గూర్చిన విధులు**

8వ అధ్యా. యాజకులను ప్రతిష్ఠించుటను గూర్చిన విధి (50వ)

9వ అధ్యా. యాజకులను ప్రతిష్ఠించుటలో ఎనిమిదవ దినమును గూర్చిన విధి.(1వ)

10వ అధ్యా అన్యాగ్ని అర్పించి చనిపోయిన యాజకులు–యాజకులు విధులు.(2వ)

## 3) 11-15వ అధ్యాయములు. శరీర పవిత్రతను గూర్చిన విధులు

11వ అధ్యా తినదగినవి–తినకూడని వాటిన గూర్చిన విధి. (47వ)

12వ అధ్యా పిల్లలను కనిన స్త్రీని గూర్చి విధి (7వ)

13వ అధ్యా కుష్ఠరోగమును నిర్ణయించు దినమును గూర్చిన విధి (54వ)

14వ అధ్యా కుష్ఠరోగిని పవిత్రుడుగా నిర్ణయించుదినమును గూర్చిన విధి(57వ)

15వ అధ్యా స్రావము గల వారిని గూర్చిన విధులు. (32వ)

## 4) 16వ అధ్యా. ప్రాయశ్చిత్త దినమును గూర్చిన విధి (34వ)

## 5) 17-22 అధ్యా. ఆత్మీయ పరిశుద్ధతను గూర్చిన ఆజ్ఞలు

**ఎ) 17–20 అధ్యా. ప్రజల పరిశుద్ధతను గూర్చిన విధి**

17వ అధ్యా. బలి అర్పించు స్థలమును గూర్చి, రక్తమును గూర్చిన విధి

18వ అధ్యా. క్రమమైన వివాహ సంబంధములను గూర్చిన విధి

19వ అధ్యా అనుదిన జీవితమును గూర్చిన విధి.

20వ అధ్యా అనుదిన జీవితములో నేరములకు శిక్షను గూర్చిన విధి

**బి) 21–22 అధ్యా. యాజకుల, బలుల పరిశుద్ధతను గూర్చిన విధి**

21వ అధ్యా. యాజకుల, పరిశుద్ధతను గూర్చిన విధి

22వ అధ్యా. బలుల పరిశుద్ధతను గూర్చిన విధి.

## 6) 23 అధ్యా యములు. పండుగలు

## 7) 24-27 అధ్యాయములు. సామాజిక విధులు

24 అధ్యా ప్రత్యక్ష గుడార క్రమము, సామాజిక క్రమము, శిక్షల గూర్చిన విధి.

25 అధ్యా విశ్రాంతి సంవత్సరము, సునాద సంవత్సరమును గూర్చిన విధి.

26 అధ్యా ఆశీర్వాదములు, శాపములు, భూమిని గూర్చిన విధి.

27 అధ్యా మ్రొక్కుబడులు, దేవునికి ఇవ్వవలసిన భాగమును గూర్చిన విధి.

**1) పస్కాపండుగ :-** (లేవీ 23:4-5వ, నిర్గ 12:1-14వ. 1 కొరి 5:7వ)

మొదటి నెల (అబీబు-మార్చి, ఏప్రిల్) 14వ దినమున పస్కా పండుగ నిర్దోషమైన ఏడాది మగ పిల్లలు గొర్రెలలో నుండి గాని మేకలలో నుండి గాని మొదటి నెల దశమినాడు తీసుకొనాలి. పదునాల్గవ దినము వరకు పరీక్షించి సమాజపువారందరు ఆ దినము సాయం కాలమందు దాని చంపి దాని రక్తమును తమ యిండ్ల ద్వార బంధపు రెండు నిలువు కమ్ములపై చల్లి ఆ రాత్రియే అగ్ని చేత కాల్చబడిన ఆ మాంసమును పొంగని రొట్టెలతోను చేదు కూరలతో తమ ఇంటిలోనే తినవలెను. దాని కాళ్లను, ఆంత్రములను అగ్నితో కాల్చి తినాలి. 1 కొరింథీ 5:7వ ప్రకారము క్రీస్తు అను పస్కా పశువు వధించబడెను. క్రీస్తు 1 కొరింథీ 15:3వ ప్రకారము మన పాపముల నిమిత్తము మృతిపొందినందున పస్కా-పాపక్షమాపణ (విమోచన) కలిగినదని జ్ఞాపకము చేయును. పస్కాపండుగ గొప్పగాను, ఘనముగాను జరిగినది. 1) II దిన 30:26 రాజైన హిజ్కియా దినములలో జరిగినట్లు సొలోమోను దినముల నుండి మరియెన్నడు జరుగలేదు. 2) II రాజులు23:22 రాజైన యోషీయా దినములలో జరిగినట్లు న్యాయాధిపతుల దినముల నుండి మరియెన్నడు జరుగలేదు.

**2) పులియని రొట్టెల పండుగ** (పొంగని రొట్టెల పండుగ) :- (లేవీ 23:6-8వ. నిర్గమ 12:15-20వ, 1 కొరింథీ 5:8వ) మొదటి నెల 15వ దినము (విశ్రాంతి దినము) నుండి ఏడు దినములు అనగా 21 దినము వరకు పరిశుద్ధ సమాజముగా కూడి పులియని రొట్టెలతో పండుగ ఆచరించాలి. పులుపు పరిశుద్ధమైన వాటిలో కలువకూడదు (నిర్గ 12:15వ). పులుపు 1)I కొరింథీ 5:8 వచన ప్రకారము దుర్మార్గతను, దుష్టత్వమును, సూచించును. 2) లూకా 12:1- వేశధారణ 3) మత్తయి 16:12- తప్పుడు బోధ 4) గలతీ 5:8- సత్యమునకు అవిధేయతను సూచించును. పులుపు లేకపోవుట నిష్కాపట్యము, సత్యమును కలిగియుండుటను సూచించును. దీని భావము విమోచించబడినవారు పరిశుద్ధముగా సంపూర్ణకాలము (ఏడు దినములు - సంపూర్ణ దినములు) నడుచుకొనాలి.

**3) ప్రథమ ఫలముల పండుగ** (పనను అల్లాడించు పండుగ) :- (లేవీ 23:9-14వ 1 కొరింథీ 15:22-23వ) పులియని రొట్టెల పండుగ ప్రారంభమైన విశ్రాంతి దినమునకు మరుసటి దినము అనగా మొదటినెల 16వ దినమున ఆదివారమున ప్రథమ ఫలముల పండుగ. గోధుమ గింజ భూమిలో చనిపోయి నూతనమైన ఫలము ఫలించినట్లు పస్కాపండుగలో చనిపోయిన క్రీస్తు మూడవ దినమున అనగా ఆదివారము ఉదయమే లేచెను. దేవుని సన్నిధిలో ప్రథమ ఫలముగా ప్రత్యక్షమాయెను. యోహాను 20 అధ్యా, 1 కొరింథీ 15:22-33 వచన ప్రకారము మృతులలో నుండి లేచిన ప్రథమ ఫలమాయెను. 1 థెస్స 4:14-17వచనముల ప్రకారము క్రీస్తు నందు నిద్రించినవారు లేచి పునరుత్థానులగుదురు, ఆయనను కలిసికొందురు.

**4) పెంతెకోస్తు పండుగ** (వారముల పండుగ) :- (లేవీ 23:15-21వ, ద్వితీయ 16:9-12వ) ప్రథమ ఫలముల పండుగ దినమైన ఆదివారము మొదలు 50 దినములు లెక్కించి, 50వ దినమున అనగా సీవాను నెల ఆరవదినమున (మే-జూన్) పెంతెకోస్తు పండుగ జరుగును. మొదటి దినమున, 50వ దినమున మాత్రమే ఆ రెండు పండుగలు జరుగును. మొదటిది యవల కోతల దినము కాగా చివరిది గోధుమల కోతల దినముగానుండును. అపోస్తలుల కార్యములు 2:1-4వచనములలో దీని నెరవేర్పుగా క్రీస్తు మృతులలో నుండి లేచిన 50 వ దినమున పరిశుద్ధాత్మ భూలోకమునకు పంపబడెను. ఆ దినమున 3000 మంది రక్షించబడుట గోధుమల కోతల ద్వారా కలిగిన ఫలము యొక్క నెరవేర్పుగా నుండెను.

**5) బూరల పండుగ** (శృంగధ్వనుల పండుగ) :- (లేవీ 23:23-25వ మత్తయి 24:29-31వ) ఏడవ నెల (ఏతనీము, సెప్టెంబర్-అక్టోబర్ నెల) మొదటి దినమున బూరల నూదుట ద్వారా భూలోకమంతటిలో చెదిరియున్న ఇశ్రాయేలీయులు సమకూర్చబడుదురు. సంఖ్యా 10:1-10వ ప్రకారము బూరలు ఊదుట ద్వారా సేనలు తరలి వెళ్ళాలి. ప్రభువు క్రీస్తు రాకడలో సంఘము ఆకాశమండలమునకు వెళ్ళుట, రెండవదిగా చెదరి శిక్షలో నున్న ఇశ్రాయేలీయులు మత్తయి 24:31 ప్రకారము సమకూర్చబడుటను బూరల పండుగ సూచించును.

**6) ప్రాయశ్చిత్త దినపు పండుగ :-** (లేవీ 16వ అధ్యా) ఏడవ నెల (ఏతనీము నెల) పదియవదినమున ప్రాయశ్చిత్త దినము. క్రీస్తు ఆకాశమండలమునకు వచ్చిన తరువాత భూమిపైనున్న ఇశ్రాయేలీయులు కలిగిన శ్రమవలన సమకూర్చబడి తాము సిలువ వేసిన క్రీస్తును చూచి పశ్చాత్తాప పడుదురు. జెకర్యా 12:9-14 వచన ప్రకారము ఇశ్రాయేలీయులు దేవుని వైపు తిరిగి పశ్చాత్తాప పడుటను ఈ పండుగ సూచించును.

**7) పర్ణశాలల పండుగ :-** (లేవీ 23:33-36వ, ద్వితీయ 16:13-16)

ఏడవ నెల పదునైదవ దినము నుండి 22 వ దినము వరకు ఏడు దినములు జరుగును. బలుల నర్పించుచు పర్ణశాలలో ఏడు దినములు ఉండుట సంఘము వేయి ఏండ్లకాలములోను, తదుపరి సదాకాలము నూతన యెరూషలేములో క్రీస్తుతో నుండుటను ఆరాధించుటను సూచించును. నెహెమ్యా 8:17లో ఈ పండుగ జరిగినట్లు యెహోషువ దినములు మొదలుకొని మరియెన్నడు జరుగలేదు.

*చూపులు చుక్కల్లో వుంటే వుండనీ,*

*పాదాలు నేలమీదే ఉంచు.*

# సంఖ్యా కాండపరిచయము

హెబ్రీబాషలో ఈ గ్రంథమును బెమిడ్‌బర్ అనిరి. అరణ్యములో అని దీని భావము. కన్నడబాషలో అరణ్యకాండము అనిరి. గ్రీకు బైబులులో అరితమోయ్ అనిరి. ఇది మనవాడుకలో ఉన్న అరితమెటిక్స్ అను పదము. దీని భావము లెక్కలు ఇశ్రాయేలీయులు ఐగుప్తు నుండి బయలుదేరిన ఒక సంవత్సరము ఒకనెల గడిచిన తర్వాత దేవుడు వారిని సీనాయి పర్వతము నుండి ముందుకు సాగి వెళ్ళమన్నాడు. 20 ఏండ్లు మొదలుకొనిపై ప్రాయము గల వారి జన సంఖ్య ప్రయాణ ప్రారంభంలో 1-4 అధ్యాయములలో చేయించాడు. మరొకసారి 26-30 అధ్యాయములలో జనసంఖ్యలో చేయబడినవి. కనుక ఈగ్రంథము ఇంగ్లీషులో నంబర్స్ అని, తెలుగులో సంఖ్యా కాండము అని పిలువబడుచున్నది. సంఖ్యా మొదటి అధ్యాయములో గోత్రముల వరుసలలో జనసంఖ్యలు కలవు. సంఖ్యా రెండవ అధ్యాయములో ప్రత్యక్ష గుడారమను మందిరము చుట్టు దిగు క్రమములో వారి జనసంఖ్యను లెక్కకట్టించాడు. మూడు, నాలుగు అధ్యాయములలో లేవీయుల సంఖ్యను లెక్కించాడు. కనుక **1 - 4 అధ్యాయములలో సీనాయిలో మొదటిసారి జన సంఖ్యలు** చేసినట్లు చూడగలము. **5- 9 అధ్యాయములలో ప్రజలను లేవీయులను పవిత్ర పరుచుట**కలదు. 10వ అధ్యాయములో సీనాయి నుండి బయలుదేరి **10-14 అధ్యాయములో కాదేషుబర్నేయు వరకు చేసిన ప్రయాణ వివరములు** కలవు. గోత్రమునకు ఒక్కొక్కరి చొప్పున దేశమును వేగు చూచుటకై మోషే 12 మందిని పంపగా యూదా గోత్ర ప్రధానియగు కాలేబు, ఎఫ్రాయీము గోత్ర ప్రధానియగు యెహోషువలు తప్ప మిగిలిన 10 మంది చెడు వర్తమానము తెచ్చిరి. ప్రజలు పదిమారులు దేవుని శోధించినందున సంఖ్య 14:22వ, 23వ వారు కనానులో ప్రవేశించక మరణించు వరకు 40సం॥ అక్కడనే తిరుగుచు ఉందురని దేవుడు సెలవిచ్చెను. 20 ఏండ్లపై వయస్సు కలిగి లెక్కించబడిన వారందరు (కాలేబు యెహోషువలు తప్ప ) మరణించు వరకు $37^1/_2$ ఏండ్లు ప్రజలు **15-19 అధ్యాయములలో కాదేషు బర్నేయుచుట్టు వృథాగా పలు అరణ్యములలో ప్రయాణముచేసి** ప్రతిరోజు సగటున 100 మందిని పాతిపెట్టు చుండిరి. అందువలన అపవిత్రతనుండి పవిత్రులగు వివరములు 19వ అధ్యాయములో కలవు. ముందుగా 20 ఏండ్లలోపు వయస్సు కలిగినవారు ఈ $37^1/_2$ ఏండ్లలో పుట్టిన వారందరు కలిసి వారు ఐగుప్తు నుండి బయలుదేరిన 40వ సంవత్సరము మొదటి నెలలో 20వ అధ్యాయములో **కాదేషు నుండి బయలు దేరిరి. కాదేషు నుండి మోయాబు వరకు వెళ్ళిన వివరములు 20-25** అధ్యాయములలో కలవు. మోయాబు మైదానములో **జనుల సంఖ్యలు రెండవసారి లెక్కించిన వివరములు 26 -30** అధ్యాయములలో కలవు. **మోయబునుండి యోర్దాను వరకు ప్రయాణ వివరములు 31-36** అధ్యాయములలో కలవు. సంఖ్యాకాండ విభజనలో వీటి వివరములు చూడగలము.

# సంఖ్యా కాండము విభజన

గ్రంథకర్త:మోషే (ద్వితీయ 31:24) కాలము : క్రీ.పూ. 1440-1400

అధ్యాయముల విభజన 4+5+5+5+6+5+6=36 అధ్యాయములు

### 1) 1-4 అధ్యా. సీనాయిలో మొదటిసారి జన సంఖ్యలు చేయుట

1 అధ్యా. ఇశ్రాయేలీయుల గోత్రముల వారిగా జనసంఖ్య వివరములు (2వ)

2 అధ్యా. ఇశ్రాయేలీయులు గోత్రముల వారిగా ప్రత్యక్ష గుడారము చుట్టుదిగు క్రమము – సాగివెళ్ళు క్రమము. (34వ)

3 అధ్యా. లేవీయుల కుటుంబముల వారిగా జనసంఖ్యల వివరము (39వ)

4 అధ్యా. లేవీయుల కుటుంబముల వారిగా సేవ – సంఖ్యల మొత్తము (49వ)

### 2) 5-9 అధ్యా. పవిత్రత, ప్రతిష్ఠత గూర్చిన వివరములు

5 అధ్యా. ఇశ్రాయేలీయుల పవిత్రతను గూర్చిన వివరములు (2వ)

6 అధ్యా. ఇశ్రాయేలీయుల ప్రత్యేకతను గూర్చిన వివరములు (2వ)

7 అధ్యా. ఇశ్రాయేలీయుల ప్రతిష్ఠతను గూర్చిన వివరములు (1వ)

8 అధ్యా లేవీయులను ప్రత్యేకించుట-పవిత్రపరచుట (6వ)

9 అధ్యా పండుగలను ఆచరించుట (2వ) – ప్రయాణములో సాగివెళ్ళుట. (17వ)

### 3) 10-14 అధ్యా. సీనాయి నుండి కాదేషు వరకు ప్రయాణము

10 అధ్యా సీనాయి నుండి ప్రయాణ ప్రారంభ వివరము (11వ)

11 అధ్యా . మిశ్రిత జనము సణిగి మాంసాపేక్ష కనపరచుట (4వ)– దేవుడు పూరేడుల నిచ్చుట–తెగులుచే బాధించుట. (31–33వ)

12 అధ్యా. మోషేకు విరోధముగా సణిగిన అహరోను మిర్యాములు (1వ)

13 అధ్యా. కనాను దేశమును వేగుచూచుట-పదిగోత్రముల ప్రధానులు ఆదేశమును గూర్చిన చెడుసమాచారము చెప్పుట. (32వ)

14 అధ్యా. పదిమారులు దేవుని మాట వినక మోషే అహరోనులపై సణిగి, ఇశ్రాయేలీయులను కనానులో ప్రవేశపెట్టనని దేవుడు సెలవిచ్చుట. (22వ)

### 4) 15-19 అధ్యా కాదేషులో వృథా ప్రయాణము

15 అధ్యా. వివిధ బలుల నర్పించు విధము – నైవేద్యమును ఇతర బలులతో కలిసి అర్పించుట. (4వ)

16 అధ్యా. మోషే అహరోనులకు విరోధముగా జనులను ప్రోగుచేసిన కోరహు, దాతాను, అబీరాములను దేవుడు శిక్షించుట. (49వ)

17 అధ్యా. చిగిరించిన అహరోనుకర్ర ద్వారా దేవుడు లేవీ గోత్రమును ఎన్నుకొనుట (5,8వ)

18 అధ్యా. యాజకులకు, లేవీయులకు రావలసిన భాగములు (9,21వ)

19 అధ్యా. అపవిత్రత నుండి పవిత్రుడగుటను గూర్చినది.(19వ)

**5) 20-25 అధ్యా. కాదేషు నుండి మోయాబుకు ప్రయాణము**

20 అధ్యా. మిర్యాము మరణము (1వ)– మోషేపాపము (12వ) -ఎదోమీయులతో ఆటంకము – అహరోను మరణము (28వ)

21 అధ్యా. మోషే ఇత్తడి సర్పము నెత్తుట (9వ) -అమోరీయుల రాజును, బాషాను రాజును జయించుట. (26,35వ)

22 అధ్యా. బాలాకురాజు ఇశ్రాయేలీయులను శపించుమని ప్రవక్తయైన బిలామును శోధించుట. (6వ)

23 అధ్యా. బిలాము ఇశ్రాయేలీయులను దీవించుట (11,20వ)

24 అధ్యా. బిలాము పెయోరు శిఖరము నుండి మరొకసారి దీవించుట (9వ)

25 అధ్యా. మోయాబురాండ్రతో ఇశ్రాయేలీయుల వ్యభిచారము – 2400 మంది చనిపోవుట (9వ)

**6) 26-30 అధ్యా . మోయాబు మైదానంలో రెండవసారి జనసంఖ్యలు చేయుట**

26 అధ్యా. క్రొత్త తరము వారి సంఖ్యలు చేయబడుట (2వ)

27 అధ్యా. కుమారులులేని కుటుంబములలో కుమార్తెలకు స్వాస్థ్యములను గూర్చిన వివరములు – యెహోషువ నియామకము (8–11వ)

28 అధ్యా. బలులు – పండుగల గూర్చిన ఉపదేశము

29 అధ్యా బలుల పండుగల విధులను గూర్చిన వివరములు

30 అధ్యా మ్రొక్కు బడులు. (2వ)

**7) 31-36 అధ్యా. మోయాబు నుండి బయలుదేరుట-యోర్దానుకు ప్రయాణము.**

31 అధ్యా. మిద్యానీయులను, ఇశ్రాయేలీయులు జయించుట. (12వ)

32 అధ్యా. రూబేను, గాదు, మనష్షే అర్థగోత్రము వారు యోర్దాను అద్దరిని స్థిరపడుట

33 అధ్యా. ఐగుప్తు నుండి మోయాబు వరకు ప్రయాణ వివరములు

34 అధ్యా. కనాను సరిహద్దులు – స్వాస్థ్యమును పంచవలసిన గోత్ర పెద్దలు.

35 అధ్యా. 48 లేవీయులపురములు (2వ) – 6 ఆశ్రయపురములు (11వ)

36 అధ్యా. స్త్రీలు పొందు స్వాస్థ్యమును గూర్చిన వివరములు (11,12వ)

# ద్వితీయోపదేశకాండ పరిచయము

హెబ్రీ భాషలో ఈ గ్రంథమును ఎలాహద్బరీమ్ అనిరి. దీని అర్థము 1:1 చివరలోనున్న 'మాటలు ఇవే'. గ్రీకు బైబిలులోను, ఇంగ్లీషులోను డియోటరానమి అనిరి. దీని భావము రెండవసారి ఆజ్ఞలు. దీని అనుసరించి తెలుగులో ద్వితీయోపదేశ కాండము అనిరి. ఇశ్రాయేలీయులు ఐగుప్తు నుండి బయలుదేరిన 40వ సం॥ మొదటి నెల యందు కాదేషులో నుండగా త్రాగుటకు నీళ్ళు లేక మోషే అహరోనులకు విరోధముగా పోగైరి. అప్పుడు మోషే ద్రోహులారా మీరు త్రాగుటకు ఈ బండ నుండి నీళ్ళు రప్పించవలెనాయని రెండు మారులు బండను కొట్టెను. నీళ్లు బండ నుండి ప్రవహించగా ఇశ్రాయేలీయులు త్రాగిరి. కాని దేవుడు మోషే అహరోనులతో ఇశ్రాయేలీయుల ఎదుట దేవుని పరిశుద్ధతను వారు సన్మానించనందున వారిద్దరు కనానులో ప్రవేశింపకూడదని సెలవిచ్చెను. వివరములు సంఖ్యా 20:1-13వచనములలో కలవు. అహరోను హోరు కొండపై చనిపోయెను. మోషే ఇశ్రాయేలీయుల సర్వసమాజమును యొర్దానుకు తూర్పువైపున నున్న అరణ్యములో మోయాబు మైదానములో సమకూర్చి గతములోని విషయములన్నిటి రెండవ మారు ఉపదేశించెను. మొదటిసారి సంగతులను వినిన 20 ఏండ్లు పైబడినవారు సంఖ్యా 14:29-35వ ప్రకారము అరణ్యములో చనిపోయినందున మోషే క్రొత్తతరము వారికి రెండవసారి ఇచ్చిన ఉపదేశ వివరములు ద్వితీయ ఉపదేశ కాండగ్రంథమని పిలువబడెను. ఇందులో ముందుగా నిర్గమ, లేవీయ,సంఖ్యా కాండములలోని విషయములు ఎక్కువగా కనిపించును. వాటితోపాటు ఇతర విషయములు అనేకములు కలవు. ఈ గ్రంథములో మొదటి నాలుగు అధ్యాయములలో **గత ప్రయాణముల వివరములు**, 5 -11 అధ్యాయములలో **గత ఆజ్ఞల అనగా నిర్గమ కాండములో చెప్పబడిన ఆజ్ఞల వివరములు** కలవు. 12-18 అధ్యాయములలో **లేవీయ కాండములోని బలులు, పండుగల విషయముల ద్వితీయ ఉపదేశము** కలదు. **19-26 అధ్యాయములలో సాంఘిక, కుటుంబ, వ్యక్తిగత జీవితమును** గూర్చిన సంఖ్యా కాండములో చెప్పబడిన ఆజ్ఞలు వివరముగా చెప్పబడినవి. **27-34 అధ్యాయములలో మోషే చివరి హెచ్చరికలు, ఆశీర్వాదములు** కలవు. 31వ అధ్యాయములో మోషేకు బదులు యెహోషువ నియమింపబడెను. మోషే 34వ అధ్యాయములో చనిపోయెను. ధర్మశాస్త్ర గ్రంథమును మోషే సొంతముగా వ్రాయుట ముగించెనని ద్వితీయ 31:24లో చెప్ప బడినందున ఆదికాండము, నిర్గమకాండము, లేవీయకాండము, సంఖ్యాకాండము, ద్వితీయఉపదేశకాండ గ్రంథములు మోషేవ్రాసెనని తెలియుచున్నది.

## ద్వితీయోపదేశ కాండవిభజన

గ్రంథకర్త:మోషే (ద్వితీయ 31:24వ) కాలము క్రీ.పూ. 1440-1400

అధ్యాయాల విభజన : 4+7+7+8+8=34 అధ్యా

1) 1-4 అధ్యా **గత ప్రయాణముల వివరము**

1 అధ్యా హోరేబు నుండి కాదేషుబర్నేయ వరకు ప్రయాణ వివరములు

2 అధ్యా కాదేషు నుండి హెష్బోను వరకు ప్రయాణ వివరములు

3 అధ్యా హెష్బోను నుండి యొర్దాను తూర్పు దరివరకు ప్రయాణ వివరములు

4 అధ్యా మోయాబు మైదానములో దేవునికి విధేయత చూపవలెనన్న ఉపదేశము
2) 5-11 అధ్యా **ఆజ్ఞల గురించిన ద్వితీయ ఉపదేశము (నిర్గమకాండ ద్వితీయ ఉపదేశము)**
5 అధ్యా పది ఆజ్ఞల ఉపదేశము (నిర్గమ 19,20 అధ్యా.)
6 అధ్యా దేవుని ప్రేమించవలెనన్న ఆజ్ఞ (నిర్గమ 20:6వ)
7 అధ్యా కనానీయులను నిర్మూలము చేయవలెనన్న ఆజ్ఞ (నిర్గమ 23:30వ)
8 అధ్యా ఆజ్ఞలననుసరించిన ఆశీర్వాదము-లేని ఎడల శాపము (నిర్గ16,17అ)
9 అధ్యా మొదటిసారి నిబంధన పలకలు (నిర్గమ 32అ)
10 అధ్యా రెండవసారి నిబంధన పలకలు (నిర్గమ 34అ)
11 అధ్యా దేవుని ఆజ్ఞలను గైకొనవలెనన్న ఆజ్ఞ. (నిర్గమ 14అ)
3) 12-18 అధ్యా **బలులు, పండుగలను గూర్చిన ద్వితీయ ఉపదేశము (లేవీయకాండ ద్వితీయఉపదేశము)**
12 అధ్యా దేవుడు ఏర్పరచుకొను పరిశుద్ధ స్థలమును గూర్చిన ఉపదేశం(లేవీ1-10అ)
13 అధ్యా తప్పుడు ప్రవక్తలను గూర్చిన ఉపదేశము
14 అధ్యా తినకూడని వాటిని గూర్చి,దశమ భాగములను గూర్చిన ఉపదేశము (లేవీ11అ)
15 అధ్యా విశ్రాంతి సంవత్సరములను గూర్చిన ఉపదేశము (లేవీ25అ)
16 అధ్యా పండుగలను గూర్చి, న్యాయాధిపతులను ఏర్పరచుటను గూర్చిన ఉపదేశము. (లేవీ 16,23అ)
17 అధ్యా న్యాయాధిపతుల యొద్ద విచారించుటను గూర్చి, రాజును గూర్చిన ఉపదేశము.
18 అధ్యా లేవీయులను గూర్చి, సోదెగాండ్రను గూర్చి, ప్రవక్తలను గూర్చిన ఉపదేశము. (లేవీ 6అ)
4) 19-26 అధ్యా ***సామాజిక, కుటుంబ, వ్యక్తిగత నిబంధనల ఉపదేశము***.(సంఖ్యా కాండ ద్వితీయ ఉపదేశము)
19 అధ్యా ఆశ్రయపురములను గూర్చి, సాక్ష్యములను అంగీకరించుటను గూర్చిన ఉపదేశము.(సంఖ్యా35అ)
20 అధ్యా యుద్ధములను గూర్చిన ఉపదేశము
21 అధ్యా గ్రామము, కుటుంబములలోని అతిక్రమములను గూర్చిన ఉపదేశము.
22 అధ్యా అనుదిన జీవితమును గూర్చిన ఉపదేశము
23 అధ్యా సమాజములో చేరకూడని వాని గూర్చిన ఆజ్ఞ (సంఖ్యా 23-25అ)
24 అధ్యా వివాదములను గూర్చిన ఉపదేశము (సంఖ్యా 5:12వ)
25 అధ్యా వివాదములను గూర్చిన మరింత ఉపదేశము
26 అధ్యా దేవునికివ్వవలసిన భాగమును గూర్చిన ఉపదేశము.(సంఖ్యా 18అ)
5) 27-34 అధ్యా. **మోషే చివరి హెచ్చరికలు - ఆశీర్వాదములు**
27 అధ్యా దేవుడిచ్చిన ఆజ్ఞలను ఇశ్రాయేలీయులు పలుకవలెనన్న ఉపదేశము.
28 అధ్యా ఆశీర్వాదములు - శాపములను గూర్చిన ఉపదేశము
29 అధ్యా మోయాబులో దేవుడు చేసిన నిబంధన సారాంశము-అందులోని శాపములు
30 అధ్యా నిబంధనను అనుసరించవలెనన్న ఉపదేశము
31 అధ్యా యెహోషువను నాయకుడుగా నియమించుట
32 అధ్యా మోషే పలికిన కీర్తన. 33 అధ్యా మోషే ఇశ్రాయేలీయులను దీవించుట
34 అధ్యా మోషే మరణము.

## ఐగుప్తు నుండి కనాను చేరువరకు కాల వివరములు

| వ. సం. | రెఫరెన్సు | ప్రయాణము | ప్రయాణ కాలము | మొత్తము కాలము సం-నె-ది |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1. | నిర్గ12:7వ సంఖ్యా33:3వ | ఐగుప్తులో రామసేసు నుండి బయలు దేరుట | - | 1-1-15 |
| 2. | నిర్గమ19:1వ | రామసేసు నుండి సీనాయి అనబడిన హోరేబుకు చేరుట | 2నె | 1-3-15 |
| 3. | సంఖ్యా10:11వ | హోరేబులోనున్న కాలము , కాదేషుకు బయలు దేరుట. | 11నె 5ది | 2-2-20 |
| 4. | ద్వితి1:2వ | హోరేబు నుండి కాదేషుకు 11 రోజుల ప్రయాణం | 11ది | 2-3-01 |
| 5. | సంఖ్యా 11:20వ | కిబ్రోతు హత్తావాలో మాంసము తినుచు గడిపిన ఒకనెల | ఒకనెల | 2-4-01 |
| 6. | సంఖ్యా12:15వ | హజేరోతులో మిర్యాము కుష్ఠను బట్టి ఏడు దినములు నిలుచుట | 7ది | 2-4-8 |
| 7. | సంఖ్యా 13:25వ | కనాను వేగుచూచుట | 40ది | 2-5-18 |
| 8. | | కాదేషులో వృధా యైన కాలము | 37సం+6నె +12ది | 40-1-1 |
| 9. | సంఖ్యా 20:1-28వ | కాదేషు నుండి బయలు దేరుట | | 40-1-1 |
| 10. | యెహో4:19వ | ప్రయాణకాలము యోర్దాను దాటి గిల్గాలులో దిగుట | 1సం. 15ది | 41-1-15 |

### మోషే-ధర్మశాస్త్రము ..... యెహోషువ-క్రీస్తు

రోమా 8:2- ధర్మశాస్త్రము దేనిని చేయలేదో... దానిని దేవుడు (క్రీస్తు) చేసెను.

3:20-24-ధర్మశాస్త్రము వలన నీతిమంతులుకారు ... యేసు నందలి విశ్వాసము ద్వారా నీతిమంతులు అగుదురు.

8:20-ధర్మశాస్త్రము వలన పాపము అనగా ఎట్టిదో తెలియబడును... పాపనివారణచేయుటకు క్రీస్తు ప్రత్యక్షమాయెను. హెబ్రీ 9:26.

సంఖ్యా 14:23 కనానులో ప్రవేశము లేదు ... కనానులో ప్రవేశం యెహో1:6- పరలోక ప్రవేశం హెబ్రీ 9:24

## బైబిల్ గ్రంథము నందలి యుగములు

(యుగములు అనబడు AION అనుగ్రీకు పదమునకు "కాలము" అని అర్థము)

| యుగము | కాలము క్రీ.పూ. | రెఫరెన్సు |
|---|---|---|
| 1. నిష్కల్మషయుగము | –? | ఆది 1:28-3:6 |
| 2. మనస్సాక్షి యుగము | 4000–2350=1650సం॥ | |
| | (ఆదాము నుండి జల ప్రళయము వరకు) | ఆది 3:23-8:14 |
| 3. మానవపాలన యుగము | 2350–2020=320సం॥ | ఆది 8:20-11:9 |
| | (జలప్రళయము నుండి అబ్రహాము వరకు) | |
| 4. కుటుంబయాజకత్వయుగము | 2020–1440 సం॥ 580సం॥ | ఆది 12:1నిర్గ18 |
| | (అబ్రహాము నుండి మోషే వరకు) | |
| 5. ధర్మశాస్త్ర యుగము | 1440–క్రీ.శ.30=1470సం॥ | నిర్గ 19:8అపో2:1 |
| | (మోషే నుండి క్రీస్తు మరణము వరకు) | |
| 6. కృపాయుగము | క్రీ.శ.30–నేటివరకు =2000సం॥ | అపో2:1-ప్రక3:22 |
| | (సంఘకాలము) | |
| 7. తీర్పులయుగము | 7సంవత్సరముల శ్రమలు మహాశ్రమలు | ప్రక.4-19అ. |
| 8. నీతియుగము | =1000సం॥ | ప్రకటన20:4వ |
| | (క్రీస్తు వేయి ఏండ్లపాలన యుగములు) | |
| 9. నిత్యకాలయుగము | యుగయుగములు | ప్రక21-22అ |

## బైబిలునందలి ఏడు నిబంధనలు

| నిబంధన | చేయబడిన కాలముక్రీ.పూ. | రెఫరెన్సు |
|---|---|---|
| 1. ఏదేనులో నిబంధన | ? | ఆది 1:228వ |
| 2. ఆదాముతో నిబంధన | 4000 | ఆది 3:14వ |
| 3. నోవహుతో నిబంధన | 2350 | ఆది 8:20-9:7వ |
| 4. అబ్రహాముతో నిబంధన | 2020 | ఆది 12:1వ. అపో 7:8వ. |
| 5. మోషేతో నిబంధన–పాలస్తీనా నిబంధన | 1440–1400 | నిర్గ 19:25వ-ద్వితీ 30:3వ |
| 6. దావీదుతో నిబంధన | 1000 | 2 సమూ 7:16వ |
| 7. నూతన నిబంధన | క్రీ.శ.30 | హెబ్రీ 8:8వ |

# యెహోషువ గ్రంథ పరిచయము

మోషే చనిపోయిన తరువాత దేవుడు యెహోషువతో నీవు మరియు ఇశ్రాయేలు ప్రజలు యొర్దానునదిని దాటి పాలస్తీనాలో ప్రవేశించమని క్రీ.పూ. 1400 లలో సెలవిచ్చాడు. యెహోషువ గ్రంథము **1-5 అధ్యాయములలో పాలస్తీనాలో ప్రవేశించిరి.** యెహోషువ మరియు ప్రజలు 1అధ్యాయములో సిద్ధపడి 2వ అధ్యాయములో వేగులవారు రాహాబు యింటదిగి దేశమును వేగుచూచి 3వ అధ్యాయములో పాలస్తీనాకు ప్రయాణమై 4వ అధ్యాయములో యొర్దాను నీరు ఏకరాశిగా నిలువగా నదిని దాటి 5వ అధ్యాయములో పాలస్తీనాలో గిల్గాలులో ప్రవేశించిరి. **6-12 అధ్యాయాలలో పాలస్తీనాలోని పట్టణములను పట్టుకొనిరి.** 6-8 అధ్యాయాలలో కనాను దేశమందలి 3 మధ్య పట్టణములగు 1) యెరికో 2) హాయి, 3) బేతేలులను పట్టుకొనిరి. 9వ అధ్యాయములో యెహోవ సెలవు లేక గిబియోనీయులతో సంధిచేసుకొనిరి. రెండవ సమయేలు 21వ అధ్యాయములో గిబియోనీయులద్వారా సౌలు కుటుంబమునకు నష్టము కలిగెను. 9-10 అధ్యాయములలో దక్షిణ దేశమందలి 13 పట్టణములను / రాజ్యములను, 11వ అధ్యాయములో ఉత్తర దేశమందలి 15 పట్టణములను / రాజ్యములను పట్టుకొనిరి. 12వ అధ్యాయములో పట్టబడిన 31 పట్టణముల / రాజ్యముల వివరములు కలవు. **13-19 అధ్యాయములలో గోత్రముల వారిగా పాలస్తీనా పట్టణములు పంచి పెట్టబడెను.** లేవీయులకు ఏ స్వాస్థ్యము ఇవ్వబడలేదు. ముందుగా యెహోవా తానే వారికి స్వాస్థ్యమని సెలవిచ్చెను (13:33వ). యొర్దాను తూర్పుదరిని రూబేను, గాదు, మనష్షే అర్ధగోత్రములకు మోషే చెప్పినట్లు స్వాస్థ్యము 13వ అధ్యాయములో పంచి పెట్టబడెను. సంఖ్యా కాండములో 13అధ్యాయములో యూదా గోత్రము నుండి దేశమును వేగు చూచి మంచి సమాచారము తెచ్చిన కాలేబు 85 సం॥ల వయస్సు కలవాడై హెబ్రోను పట్టణమును కోరుకొనగా అతనికి హెబ్రోను స్వాస్థ్యముగా 14వ అధ్యాయములో ఇవ్వబడెను. 15వ అధ్యాయములో యూదా గోత్రమునకు, 16వ అధ్యాయములో ఎఫ్రాయిము గోత్రమునకు, 17వ అధ్యాయములో మనష్షే అర్ధగోత్రమునకు, 18వ అధ్యాయములో బెన్యామీను గోత్రమునకు స్వాస్థ్యములు పంచిపెట్టబడెను. మిగిలిన 6 గోత్రములకు 19వ అధ్యాయములో స్వాస్థ్యములు పంచి ఇవ్వబడెను. ప్రతి అధ్యాయములోను వారి స్వాస్థ్య సరిహద్దుల వివరములు చెప్పబడినది. చివరిదిగా యెహోషువకు తిమ్నత్సెరహు అను పట్టణమును స్వాస్థ్యముగా ఇశ్రాయేలీయులు ఇచ్చిరి. **20-24 అధ్యాయములలో పాలస్తీనాలోని ప్రత్యేకతలు** కలవు. 20వ అధ్యాయములో ఆశ్రయపురములు ప్రత్యేకించబడెను. తెలియకయే పొరపాటున ఒకని చంపిన నరహంతకుడు పారిపోయి ఆశ్రయ పురమును చేరి అక్కడి పెద్దలకు ఆసంగతి చెప్పిన యెడల వారు అతడు నివసించుటకు స్థలమిచ్చి కాపాడుదురు. యొర్దాను తూర్పువైపున మూడు, పడమటివైపున మూడు అందరికి అందుబాటులో నుండునట్లు తూర్పున 1) బేసెరు 2) రామోతు 3) గోలాను, పడమట 1) కెదెషు 2) షెకెము 3) హెబ్రోను అను ఆరు పురములు ప్రత్యేకించబడినవి. 21వ అధ్యాయములో లేవీయులు నివసించుటకు 48 పురములు

12 గోత్రముల వారి స్వాస్థ్యము నుండి ప్రత్యేకించి ఇవ్వబడెను. లేవీయులకు యెహోవాయే స్వాస్థ్యము కనుక వారికి ఏస్వాస్థ్యము ఇవ్వబడలేదు. యెహోవాకు అర్పించబడు హోమములే వారికి స్వాస్థ్యము 13:14, 33వ. కనుక స్వాస్థ్యము లేని లేవీయులు నివసించుటకు ఈ పురములు ఇవ్వబడినవి. 22వ అధ్యాయములో యోర్దాను తూర్పుదరిని ఉన్న రూబేను, గాదు, మనష్షే అర్ధగోత్రము వారి ($2^1/_2$ గోత్రముల) ప్రత్యేకత కలదు. 23-24 అధ్యాయములలో $9^1/_2$ గోత్రముల ప్రజలు చేయవలసిన సేవ కొరకైన ప్రత్యేకత, యెహోషువ కుటుంబ సేవకొరకైన ప్రత్యేకత (24:15) కలదు. పై సంగతులన్నియు దాదాపు 30/25 సం॥ కాలములో అనగా క్రీ.పూ. 1400-1370 /1375 వరకు జరిగినవి. యెహోషువ 110 ఏండ్ల వయసు కలవాడై మరణించాడు. అహరోను కుమారుడైన ఎలియాజరు 24:33లో మృతి పొంది పాతిపెట్టబడెను. యెహోషువ గ్రంథమును జయముల గ్రంథముగా తలంతురు. కాని (1) 13:13లో గెషూరీయుల దేశమును, మాయకాతీయుల దేశమును పట్టుకొనలేదు. (2) 15:63లో యెరూషలేములోని యెబూసీయులను తోలివేయలేదని ఉన్నది. (3) 16:10 గెజెరులోని కనానీయులను స్వాధీనపరచుకొనలేదు. (4) 17:12, 13వలో మనష్షేయులు స్వాధీన పరచుకొనని కనానీయుల వివరములు కలవు. (5) న్యాయాధిపతులు 1:21, 27-36వచనములలో వారి అపజయములను చదవండి. విశ్వాసులు తమ జీవితములో అపజయములు లేకుండునట్లు చూచుకొనవలెను.

## యెహోషువ గ్రంథవిభజన

**గ్రంథకర్త : యెహోషువ** **కాలము: క్రీ.పూ. 1400-1375/1370**

అధ్యాయముల విభజన 5+7+7+5=24 అధ్యాయములు

### 1) 1-5 అధ్యా పాలస్తీనా ప్రవేశము

| | |
|---|---|
| 1 అధ్యా | పాలస్తీనా ప్రవేశమునకు యెహోషువ మరియు ప్రజల సిద్ధపాటు (11.వ) |
| 2 అధ్యా | దేశమును వేగుచూచుట (1వ) |
| 3 అధ్యా | ప్రయాణ ప్రారంభము-యోర్దాను నడుమ యాజకులు నిలువబడగా ప్రజలు యోర్దాను దాటుట. (17.వ) |
| 4 అధ్యా | యాజకులు యోర్దానునదిని దాటుట (22వ) - యోర్దాను తిరిగి గట్ల మీద పారుట (18వ) |
| 5 అధ్యా | పాలస్తీనాలోని గిల్గాలు పట్టణములో ప్రవేశించుట.(9వ) |

### 2) 6-12 అధ్యా. పాలస్తీనాను పట్టుకొనుట (3-2-1౦)

<u>ఎ. 6-8 అధ్యా. 3 మధ్య దేశములను పట్టుకొనుట</u>

| | |
|---|---|
| 6 అధ్యా | యెరికో పట్టణమును పట్టుకొనుట (20వ) |
| 7 అధ్యా | హాయిలో ఓడిపోవుట - పాపముచే పట్టబడుట (13వ) |
| 8 అధ్యా | హాయి, బేతేలు పట్టణములను పట్టుకొనుట (21వ) |

బి. 9-10 అధ్యా. 13 దక్షిణదేశములను పట్టుకొనుట

9 అధ్యా మోసపోయి గిబియోనీయులతో సంధి చేసుకొనుట(14,15వ)

10 అధ్యా 13 దక్షణదేశములను పట్టుకొనుట (42వ)

సి. 11 అధ్యా 15 ఉత్తరదేశములను పట్టుకొనుట (23వ)

12 అధ్యా పట్టబడిన 31 పట్టణముల / రాజ్యముల వివరములు (24వ)

### 3) 13-19 అధ్యా పాలస్తీనాను పంచుకొనుట

13 అధ్యా యొర్దాను తూర్పుదరిని రూబేను, గాదు, మనష్షే అర్ధ గోత్రములకు స్వాస్థ్యము పంచుట (8వ)

14 అధ్యా కాలేబుకు స్వాస్థ్యము పంచుట (13వ)

15 అధ్యా యూదా గోత్రికులకు స్వాస్థ్యములు పంచుట.(20వ)

16 అధ్యా ఎఫ్రాయీము గోత్రికులకుస్వాస్థ్యము పంచుట (5వ)

17 అధ్యా మనష్షే అర్ధ గోత్రికులకు స్వాస్థ్యము పంచుట (1వ)

18 అధ్యా బెన్యామీను గోత్రికులకు స్వాస్థ్యము పంచుట (11వ)

19 అధ్యా మిగిలిన ఆరు గోత్రికులకు స్వాస్థ్యము పంచుట-ఇశ్రాయేలీయులు యెహోషువకు స్వాస్థ్య మిచ్చుట.(49వ)

### 4) 20-24 అధ్యా. పాలస్తీనాలోని ప్రత్యేకతలు.

20 అధ్యా 6 ఆశ్రయపురములను ప్రత్యేకించుట (9వ) (సంఖ్యా 35:10-34) (ద్వితీ 19:1-13)

21 అధ్యా లేవీయులకు 48 పురములను ప్రత్యేకించుట (41వ)(సంఖ్యా35, ద్వితీ 18)

22 అధ్యా యొర్దానుకు తూర్పువైపున నున్న $2^1/_2$ గోత్రికుల ప్రత్యేకత (29వ)

23 అధ్యా యొర్దానుకు పడమరవైపునున్న $9^1/_2$ గోత్రికుల ప్రత్యేకత (6-11వ)

24 అధ్యా యెహోషువ ప్రత్యేకత.(15వ) - ప్రజల ప్రత్యేకత (24వ)

***చేయగలననుకున్నావా? అయితే చేయగలవు !***
***లేననుకున్నావా ? ఖచ్చితంగా నీ వల్లకాదు***

## న్యాయాధిపతుల పట్టిక

| వరస నెం. | న్యాయాధిపతుల గ్రంథం రెఫరెన్సు | శత్రువు/సాదృశ్యము | దాస్యపు కాలము క్రీ.పూ. | రక్షకులు(పేరుకు అర్థము) | విశ్రాంతి కాలము క్రీ.పూ. | మొత్తము |
|---|---|---|---|---|---|---|
| 1. | 3:7-11వ | మెసపతోమియ/ విగ్రహాము | 1370-1363=8సం॥ | ఒత్నీయేలు-1 (దేవుని సింహం) | 1363-1324 = 40సం | 47సం॥ |
| 2. | 3:12-31వ | మోయాబు/లోకము | 1324-1307=18సం॥ | ఏహూదు-2 (ఐక్యత) | 1307-1228 = 80సం॥ | 97సం॥ |
| | | | | షమ్గరు-3 (దీనుడు) | | |
| 3. | 4:1-5:31వ | కనానీయులు/పాపము | 1257-1238=20సం॥ | దెబోరా - 4 (తేనెటీగా) | 1238-1199 = 40సం॥ | 59 సం॥ |
| | | | | బారాకు - 5(మెరుపు) | | |
| 4. | 6:1-8:32వ | మిద్యానీయులు/శరీరము | 1199-1193 = 7సం॥ | గిద్యోను - 6 (నరుకువాడు) | 1193 - 1154 = 40సం॥ | 46సం॥ |
| 5. | 8:33-10:5వ | అబీమెలెకు/సాతాను | 1154-1152 = 3సం॥ | తోలా-7(ఎర్రపు రంగు) | 1152 - 1108 = 45సం॥ | 47సం॥ |
| | | | | యాయీరు-8(వెలిగించుట) | (23+25 | |
| 6. | 10:11-12:15వ | అమ్మోనీయులు/లోకం | 1108-1091 = 18సం॥ | యెఫ్తా-9 (తెరువబడుట) | 1091 - 1061 = 31సం॥ | 48 సం॥ |
| | | | | ఇబ్సాను-10(సువాసన) | (6+7+10+8) | |
| | | | | ఏలోను-11(సింధూర వృక్షము) | | |
| | | | | అబ్దోను - 12 (దాసుడు) | | |
| 7. | 12:15-16:31 | ఫిలిష్తీయ/సాతాను | 1119-1080 = 40సం॥ | సమ్సోను - 13 | 1080-1061 = 20సం॥ | 59 సం॥ |
| | | | | ఏలీ - 14 | 1100-1060 = 40సం॥? | 403 సం॥ |
| | | | | సమూయేలు-15 | ? -1020? | |

గమనిక : న్యాయాధిపతుల గ్రంథమందు సమ్సోను వరకు 1370 నుండి 1060 వరకు 310 సం॥లు అగును. న్యాయాధిపతులు వేరు వేరు స్థలములో ఒకే కాలమందు వున్నందున వారి మొత్తము కాలము 403సం॥లు కాక 310 సం॥లు అని గమనించాలి. సమూయేలు గ్రంథమందున్న ఏలీ కూడా బహుశ ఈ కాలమునకు చెందినవాడే. ఏలీ, సమూయేలులు న్యాయాధిపతులని అపో 13:20లో చెప్పబడినది.

# న్యాయాధిపతుల గ్రంథ పరిచయము

యెహోషువ మరణించిన తరువాత యెహోషువ దినములను చూడని ప్రజలు దోషులై విగ్రహములను పూజించగా దేవుడు వారిని శత్రువుల చేతి కప్పగించాడు. వారు దేవునికి మొరపెట్టగా ఒత్నీయేలును రక్షకుడుగాను, న్యాయాధిపతి గాను ఇచ్చాడు. ఇశ్రాయేలీయులు మరల మరల దోషులు కాగా శత్రువుల చేతికప్పగించి మొరపెట్టునపుడు మరల న్యాయాధిపతుల ద్వారా విడిపించువాడు. **1-3 అధ్యాయములలో ఇశ్రాయేలీయులు దోషులగుట** కలదు. 3-16 అధ్యాయములలో **13 మంది న్యాయాధిపతుల ద్వారా కాపాడుట** కలదు. 17-21 అధ్యాయములలో ***రాజ లేని దినములని*** ప్రతి వాడు తన యిష్టానుసారముగా ప్రవర్తించిరని చెప్పబడినది. 17-18 అధ్యాయములలో **దానీయుల విగ్రహారాధన** 19-21 అద్యాయములలో **బెన్యామీనీయుల వ్యభిచార వివరములు** కలవు. పైన చెప్పబడిన విగ్రహారాధన / వ్యభిచారము ఇశ్రాయేలీయుల భక్తి హీనతను సూచించును. న్యాయాధిపతులందరు వేరు వేరు కాలములో నున్న వారు కారు. వేరు వేరు స్థలములలో కొందరు సమకాలికులుగా నుండిరి. న్యాయాధిపతుల పట్టికలోను గ్రంథ విభజనలో వివరములు కలవు. 13 మంది న్యాయాధిపతులతో కూడా సమూయేలు మొదటి గ్రంథమందున్న ఏలీ, సమూయేలులను ఆయన వారికి న్యాయాధిపతులనుగా దయచేసెనని అపోస్తలుల కార్యములు 13:20వ వచన మందున్నది. సమూయేలు న్యాయాధిపతులు ఏలిన కాలములోనే రూతు గ్రంథ చరిత్ర కూడా జరిగినది. యెహోషువ గ్రంథమును జయముల గ్రంథముగాను న్యాయాధిపతుల గ్రంథమును అపజయముల గ్రంథము గాను తలంతురు. న్యాయాధిపతుల గ్రంథములో క్రీ.పూ. 1370 -1060 వరకు సుమారు 310 సం॥ల చరిత్ర కలదు. చివరి న్యాయాధిపతియైన సమూయేలే దీని గ్రంథకర్త అని తలంచవచ్చును.

**శత్రువులు - వారి వివరములు - సాదృష్యము**

| | | |
|---|---|---|
| 1. కనానీయులు | - హాము సంతానం ( ఆది 9:25) | - పాపమునకు గుర్తు |
| 2. మిద్యానీయులు | - అబ్రహాము, కెతూరసంతానం (ఆది 25:1) | - శరీరమునకు గుర్తు |
| 3. అమాలేకీయులు | - ఏశావు సంతానము (ఆది 36:12) | - శరీరమునకు గుర్తు |
| 4. అమ్మోనీయులు | - లోతు సంతానము (ఆది 19:38) | - లోకమునకు గుర్తు |
| 5. మోయాబీయులు | - లోతు సంతానము (ఆది 19:38) | - లోకమునకు గుర్తు |
| 6. ఫిలిష్తీయులు | - హాము సంతానము (ఆది 10:14) | - సాతానుకు గుర్తు |

గమనిక :- పాపమునకు, శరీరమునకు, లోకమునకు, సాతానుకు లొంగినవారిని వాటికి సాదృష్యమైన శత్రువుల చేతికి దేవుడు అప్పగించును. 1) పాపమునకు చనిపోవుట (రోమా 6అ) 2) శరీరమునకు చనిపోవుట (రోమా 7అ) 3) లోకమునకు చనిపోవుట (రోమా8అ) లో ధ్యానించండి.

# న్యాయాధిపతుల గ్రంథ విభజన

గ్రంథకర్త :- సమూయేలు? కాలము : క్రీ.పూ. **1370 - 1060.**

అధ్యాయముల విభజన :- 3+13+2+3=21 అధ్యా.

**1) 1-3:7వ ఇశ్రాయేలీయులు దోషులగుట.**

1 అధ్యా. ఇశ్రాయేలీయుల అసంపూర్ణ జయము.

2 అధ్యా. ఇశ్రాయేలీయుల అవిధేయత, 3 అధ్యా. 1-7వ. ఇశ్రాయేలీయుల దోషము.

**2) 3:8-16 అధ్యా 13 మంది న్యాయాధిపతులు**

3 అధ్యా. 1) ఒత్నీయేలు, 2) ఏహూదు, 3) షమ్గరు అను ముగ్గురు న్యాయాధిపతులు

4 అధ్యా. నాల్గవ న్యాయాధిపతిని దెబోరా- ఐదవ వాడగు బారాకు

5 అధ్యా. దెబోరా, బారాకుల విజయ కీర్తన - దేశములో నెమ్మది

6-8 అధ్యా. ఆరవ న్యాయాధిపతి గిద్యోను

6 అధ్యా. గిద్యోనును దేవుడు పిలుచుట - సిద్ధపరచుట.

7 అధ్యా. గిద్యోను మిద్యాను వారిని జయించుట

8 అధ్యా గిద్యోను మిద్యానీయులను సంహరించుట

9 అధ్యా. ఏలికయగు అబీమెలెకు

10 అధ్యా ఏడవ న్యాయాధిపతియైన తోలా - ఎనిమిదవ న్యాయాధిపతి యైన యాయీరు.

11 అధ్యా. తొమ్మిదవ న్యాయాధిపతి యైన యెఫ్తా.

12 అధ్యా. పదియవ న్యాయాధిపతి యైన ఇబ్సాను - పదకొండవ న్యాయాధిపతి యైన ఏలోను - పండ్రెండవ న్యాయాధిపతి యైన అబ్దోను.

**13-16 అధ్యా. 13వ న్యాయాధిపతియైన సమ్సోను.**

13 అధ్యా. సమ్సోను జననము - దేవుని ఆత్మ చేత రేపబడుట.

14 అధ్యా. ఫిలిష్తీయురాలితో వివాహము - విడుదల.

15 అధ్యా. సమ్సోను ఫిలిష్తీయులను సంహరించుట.

16 అధ్యా. సమ్సోను కామము - కన్నులు కోల్పోవుట - కడపటి విజయము.

**3) 17-21 అధ్యా. రాజు లేని దినములు**

**17-18 అధ్యా. దానీయుల విగ్రహారాధన.**

17 అధ్యా. చెక్కబడిన పోత విగ్రహము.

18 అధ్యా. స్వాస్థ్యము పొందిన దానీయులు - విగ్రహారాధన.

**19-21 అధ్యా. బెన్యామీనీయుల వ్యభిచారము.**

19 అధ్యా. గిబియాలో బెన్యామీనీయుల పాపము

20 అధ్యా. ఇశ్రాయేలీయులకు బెన్యామీనీయులకు జరిగిన యుద్ధము

21 అధ్యా. బెన్యామీనీయులకు భార్యలను సమకూర్చుట.

# రూతు గ్రంథ పరిచయము

గ్రంథకర్త :- సమూయేలు                                   కాలము : క్రీ.పూ. **1100 - 1000**

(న్యాయాధిపతుల కాలము)

గ్రంథ పరిచయము :- యూదా వాడైన ఎలీమెలెకు బెత్లెహేములో కరువును బట్టి మోయాబు దేశమునకు తన భార్యయగు నయోమితోను, కుమారులగు మహ్లోను, కిల్యోనులతోను వచ్చాడు. ఎలీమెలెకు చనిపోయాక ఇరువురు కుమారులు మోయాబు రాండ్రగు రూతు, ఓర్పాలను పెళ్ళిచేసుకొనిరి. మోయాబీయురాలైన రూతు ఒకటవ అధ్యాయములో తన భర్తయగు మహ్లోను మరణించాక విధవరాలైనను యూదావారితో నుండుటకు మనస్సు కుదుర్చుకొని బేత్లెహేమునకు వచ్చుట, ఒకవ్యక్తి రక్షణకు, ప్రత్యేకతకు సాదృశ్యము. 2వ అధ్యాయములో రూతు, క్రీస్తుకు సాదృశ్యముగా నున్న బేత్లెహేమీయుడైన బోయజుపొలములో పనిచేసి ఫలము పొందుట-ప్రభువు పనిలో విశ్వాసి పాలు పంపులు పొంది ఫలముపొందుటకు సాదృశ్యము. 3వ అధ్యాయములో కళ్లములో బోయజు పాదములపైబడి వేడుకొని జవాబు పొందుట - పరీక్షలలో ప్రార్ధనతో పవిత్రతను కాపాడుకొనుటకు సాదృశ్యము. 4వ అధ్యాయములో బోయజును పెండ్లియాడుట - క్రీస్తు రెండవ రాకడలో క్రీస్తును ఆకాశమండల మందు పెండ్లియాడుటను, సదాకాలము క్రీస్తుతో నుండుటను సూచించును. ఈ గ్రంథము న్యాయాధిపతుల కాలమునకు చెందినది. దావీదు. వంశావళితో ముగియుచున్నందున చివరి న్యాయాధిపతియైన సమూయేలుచే వ్రాయబడినదని తలంతుము.

## రూతు గ్రంథవిభజన

1. అధ్యాయము 5+5+4+4+4=22వ.

**అంశము :- పాపక్షమాపణ - ప్రత్యేకత (రక్షణ, సహవాసము, బాప్తిస్మము, ప్రత్యేకత, నూతన సృష్టి 16,17వ)**

1-5వ. మోయాబులో నయోమి-రూతు 6-10వ. మనసు కుదిరిన నయోమి 11-14వ. మనసు కుదరని ఓర్పా. 15-18వ. మనసు కుదిరిన రూతు 19-22వ. మాటలు మారిన నయోమి-రూతులు

2. అధ్యాయము 7+9+7=3+4+7+2+7=23వ.

అంశము :- **రూతు యొక్క పని - ఫలము (17వ)**

1-7వ ఎ). 1-3వ : రూతు,నయోమిల సంభాషణ. (బి) 4-7వ. బోయజు పనివారల సంభాషణ. (సి) 8-14వ. బోయజు రూతుల సంభాషణ. (డి) 15-16వ రూతు విషయమై బోయజు ఆజ్ఞ (ఇ) 17-23వ రూతు నయోమిల సంభాషణ.

3 అధ్యాయము (9+9) = 4+5+5+4 = 18వ.
**అంశము : పరీక్ష - ప్రార్థన ద్వారా పవిత్రత.(10వ)**
1-4వ, 5-9వ. కళ్ళములో తూర్పార బట్టించు బోయజు. 10-14వ - బోయజు తీర్పు. 15-18వ - రూతు పొందిన ఫలము.

4 అధ్యాయము 6+6+5+4 = 21వ.
**అంశము : రూతు పెండ్లి - ఫలము. (13వ)**
1-6వ. విమోచించలేని బంధువు. 7-12వ. విమోచించిన బంధువు. 13-17వ. వివాహమాడిన బోయజు. 18-21వ. విమోచకుని వంశావళిలో చేర్చిన బోయజు.
**వివిధ ఫలములు**
**1) ఆత్మఫలము (గల 5:22)**
**2) వెలుగు ఫలము (ఎఫె 5:9)**
**3) నీతిఫలము (ఫిలి 1:11)**
**4) సువార్త ఫలము (కొలొ 1:6)**
**5) సత్కార్యాల ఫలము (కొలొ 1:11)**
**6) సేవా ఫలము (I తిమో 6:2)**
**7) జిహ్వా ఫలము (హెబ్రీ 13:15)**

| | | |
|---|---|---|
| 1. | అబీబు (Abib) | - మార్చి, ఏప్రియల్ (నిర్గ 13:14) |
| 2. | జీవో (Zioc) | - ఏప్రియల్, మే (1 రాజు 6:1) |
| 3. | సీవాను (Sivan) | - మే, జూన్ (ఎస్తె 8:7-9) |
| 4. | తమ్మూజు (Tammuz) | - జూన్, జూలై (జెక 8:19) |
| 5. | అబ్ (Ab) | - జూలై, ఆగష్టు (జెక 8:19) |
| 6. | ఎలాలు (Elue) | - ఆగష్టు, సెప్టెంబర్ (నెహె 6:15) |
| 7. | ఏతనీము (Ethanim) | - సెప్టెంబర్, అక్టోబర్ (1రాజు 8:2) |
| 8. | బూలు (Bul) | - అక్టోబర్, నవంబర్ (1రాజు 6:35) |
| 9. | కిస్లెవు (Chislef) | - నవంబర్, డిసెంబర్ (నెహె 1:1) |
| 10. | టెబేతు (Teneth) | - డిసెంబర్, జనవరి (ఎస్తె 2:16) |
| 11. | శెబాటు (Shebat) | - జనవరి, ఫిబ్రవరి (జెక 1:17) |
| 12. | అదారు (Adar) | - ఫిబ్రవరి, మార్చి (ఎజ్రా 6:15) |

# నాలుగు అధ్యాయములో రూతు యొక్క స్థితి

| వరస | విషయము | మొదటి అధ్యాయము | రెండవ అధ్యాయము | మూడవ అధ్యాయము | నాల్గవ అధ్యాయము |
|---|---|---|---|---|---|
| 1. | శరీర స్థితి | యవనురాలు | యవనురాలు (2:6) | యవనురాలు | యవనురాలు (4:10) |
| 2. | కుటుంబ స్థితి | విధవరాలు (1:5) | దీనురాలు (2:2) | సత్ ప్రవర్తనాపరురాలు (3:10) | ఇల్లాలు (4:13) |
| 3. | ఆర్థిక స్థితి | రిక్తురాలు (1:21) | పేదరాలు (2:2) | సంపాదకురాలు (3:15) | ధనికురాలు (4:11) ఆస్తిపరురాలు |
| 4. | సామాజిక స్థితి | అన్యురాలు | దాసురాలు (2:13) | యోగ్యురాలు (3:11) | ప్రియురాలు (4:10) |
| 5. | దేశీయ స్థితి | మోయాబీయురాలు (1:4) | పరదేశస్తురాలు (2:10) | పరదేశస్తురాలు | స్వదేశీయురాలు (4:13) |
| 6. | ఆత్మీయ స్థితి | ధన్యురాలు (1:16) | ఫలవంతురాలు (2:17) | పవిత్రురాలు (3:10) ప్రార్థనాపరురాలు (3:10) | స్థిరురాలు (పరలోకంలో) |
| 7. | నయోమితో సంబంధం | దయ చూపినది (1:18) | పనిలో సెలవు పొందినది (2:3-4) | ఆజ్ఞాపించినదంతయు చేసినది (3:6) | కుమారులకంటే ఎక్కువైనది (4:10) |
| 8. | బోయజుతో సంబంధం | బోయజుపురమైన బెత్లెహేముకు వచ్చుట (1:22) | బోయజు పొలములో పనిచేయుట (2:3) | బోయజు కళ్లములో ఉండుట (3:8) | బోయజు హృదయములో నుండుట (4:10) |
| 9. | యెహోవాతో సంబంధం | ముందుగా విరోధియైన యెహోవా (1:13) | తోడుగానున్న యెహోవా (2:4) | దీవించిన యెహోవా (3:10) | వర్థిల్లచేసిన యెహోవా(4:10) |
| | | యెహోవాను దేవుడుగా అంగీకరించుట (1:16) | ఫలమిచ్చు యెహోవా (2:12) | వాగ్దానమిచ్చిన యెహోవా (3:13) | గర్భఫలమిచ్చిన యెహోవా (4:10) |
| 10. | క్రీస్తుతో సంబంధం | రక్షణ - ప్రత్యేకత (1:16) (1:17) | పనిలో ముగింపు వరకు కొనసాగుట (2:23) | పరీక్షలలో ప్రభు పాదాలపై నుండుట (3:10) | వివాహము ద్వారా ఏకమగుట (4:10) |

# సమూయేలు మొదటి గ్రంథ పరిచయము

న్యాయాధిపతుల గ్రంథము రాజులేని దినములు అనుమాటతో న్యాయాధి. పతులు 17:6వ, 18:1వ, 19:1వ, 21:25వ.తో ముగించును. న్యాయాధిపతులలో చివరివాడైన **సమూయేలు చరిత్ర మొదటి సమూయేలు గ్రంథమందలి 1-7 అధ్యాయములలో** కనిపించును. 1వ అధ్యాయములో సమూయేలు కుటుంబ వివరములు కలవు. తల్లి హన్నా యాజకుడైన ఏలీ మందిర స్థంబము దగ్గర ఆసనముపై కూర్చునియుండగా యెహోవాకు ప్రార్థించి కుమారుని పొంది మందిరమునందు యెహోవాకు ప్రతిష్ఠించెను. రెండవ అధ్యాయములో హన్నా దేవుని స్తుతించి ఇంటికి వెళ్ళిపోయెను. సమూయేలు పెరిగి పెద్దవాడై మందిరమందు పరిచర్య చేయుచుండెను. యాజకులుగానున్న ఏలీ కుమారులు యెహోవాని ఎరుగని దుర్మార్గులు మూడవ అధ్యాయమందు దేవుని చేత పిలువబడి సమూయేలు ప్రవక్తగా స్థిరపడెను. 4వ అధ్యాయములో ఏలీ కుమారుల చెడుతనమును బట్టి ఫిలిష్తీయులతో యుద్ధమందు మందసము పట్టబడెను. ఏలీ, అతని కుమారులు మరణించిరి. ఐదవ అధ్యాయములో దేవుడు ఫిలిష్తీయులను మొత్తగా ఆరవ అధ్యాయములో మందసమును ఇశ్రాయేలీయుల మధ్యకు పంపిరి. ఇశ్రాయేలీయులు ఏడవ అధ్యాయములో ఫిలిష్తీయులను యుద్ధమందు జయించిరి. న్యాయాధిపతులుగా నున్న సమూయేలు కుమారుల ప్రవర్తన బాగుగాలేనందున ఇశ్రాయేలీయులు సకలజనుల మర్యాద చొప్పున రాజు కావలెనని సమూయేలుతో 8వ అధ్యాయములో కోరగా దేవుడు బెన్యామీను గోత్రీకుడైన కీషుకుమారుడగు సౌలును వారికి రాజుగా ఇచ్చాడు. కనుక **9-15 అధ్యాయములలో సౌలు రాజ చరిత్ర** కలదు. 9-12 అధ్యాయములలో **సౌలు దేవుని చేత అంగీకరించబడిన** వాడుగాను 13-15 అధ్యాయములలో **దేవుని చేత తృణీకరించబడిన** వాడుగాను ఉండెను. 16వ అధ్యాయములో దేవుడు సమూయేలు ద్వారా దావీదును రాజుగా అభిషేకించెను. **16-31వ అధ్యాయములలో దావీదు చరిత్రకలదు. 16-30 అధ్యాయములలో దావీదు జీవిత మందలి ఒక్కొక్క సం॥ జరిగిన సంగతులు ఒక్కొక్క అధ్యాయంలో నున్నట్లు ధ్యానించుట సహాయకరము 16-20 అధ్యాయములలో అభిషేకించబడి తండ్రి ఇంట, రాజ ఇంట ఉండెను. 16-17** అధ్యాయములలో **తండ్రి ఇంట** నుండి గొల్యాతును హతమార్చెను. 18వ అధ్యాయములో సహస్రాధిపతిగా నుండి దావీదు, రాజైన సౌలు కుమార్తె యగు మీకాలును వివాహమాడెను. **18-20 అధ్యాయములలో దావీదు, రాజైన సౌలు ఇంట** నుండెను. సౌలు దావీదును చంపతలంచగా 19వ అధ్యాయములో ఇంటిలో నుండి భార్య మీకాలు ద్వారా తప్పించుకొని పారిపోయెను. సౌలుకుమారుడైన యోనాతాను ద్వారా రాజు దావీదును చంపతలంచెనని 20 అధ్యాయములో దృఢపరచు కొని దావీదు అరణ్యమునకు పారిపోయాడు. **21-28వ అధ్యాయము వరకు దావీదు సౌలుచేతికి దొరకకుండా దేవుడు తప్పించాడు.** రెండు పర్యాయములు ఎన్గెదీ అరణ్యమందున్న గుహలో ఒకసారి 24వ అధ్యాయములోను, జీఫు అరణ్యములో 26వ అధ్యాయములో రెండవసారి సౌలు దావీదు చేతికి చిక్కాడు. సౌలు దేవునిచే అభిషేకించబడిన వాడైనందున దావీదు సౌలును చంపక

విడిచిపెట్టాడు. 23వ అధ్యాయములో దావీదు కెయీలా కాపురస్థులను రక్షించాడు. 25వ. అధ్యాయములో సమూయేలు మరణించాడు. అబీగయీలు సుబుద్ధి కలిగి మోరటువాడైన తన భర్తయగు నాబాలు చనిపోయాక దావీదును వివాహమాడెను. 30వ. అధ్యాయములో అమాలేకీయులు దోచుకొనిపోయిన సమస్తమును దావీదు రక్షించాడు. **27-31 అధ్యాయములలో ఫిలిష్తీయులతో యుద్ధమందు సౌలు అతని కుమారులు మరణించిరి.** సమూయేలు మొదటి గ్రంథవిభజన యందు వివరములు కలవు. I దిన29:27-30 వచనముల ప్రకారము సమూయేలు గ్రంథములు సమూయేలు, నాతాను, గాదులచే రచింపబడెను.

## సమూయేలు మొదటి గ్రంథ విభజన

గ్రంథకర్త. సమూయేలు నాతాను, గాదు. కాలము : క్రీ.పూ. 1050 -1010.

(1 సమూ 10:25) (1 దిన 29:29)

అధ్యాయాల విభజన 7+1+7+5+6+5= 31 అధ్యా.

**1) 1-7 అధ్యా. ఏలీ - సమూయేలు చరిత్ర.**

**ఎ. 1-3. అధ్యా.సమూయేలు పుట్టుట, పెరుగుట, ప్రవక్తగా స్థిరపడుట.**

1 అధ్యా. న్యాయాధిపతియైన ఏలీ-సమూయేలు జననము.(20వ)

2 అధ్యా. హన్నా స్తుతి - సమూయేలు బాల్యము, ఎదుగుట (21వ) ఏలీకుమారులు.

3 అధ్యా. సమూయేలు పిలువబడుట-ప్రవక్తగా స్థిరపరచుట. (20వ)

**బి.4-6 అధ్యాయములు మందసము**

4 అధ్యా. ఫిలిష్తీయులతో యుద్ధమందు ఓడిన ఇశ్రాయేలీయులు- మందసము ఫిలిష్తీయులచే పట్టబడుట.

5 అధ్యా. మందసము ఏడు నెలలు ఫిలిష్తీయుల దేశమందుండగా దేవుడు వారిని మొత్తుట.(12వ)

6 అధ్యా. మందసము ఇశ్రాయేలీయుల మధ్యకు తిరిగివచ్చుట.(13వ)

7 అధ్యా. ఇశ్రాయేలీయులను ఉజ్జీవింపచేసిన సమూయేలు - మందసము ఇశ్రాయేలీయుల మధ్య కిర్యాత్యారీములో 20 సం॥ ఉండుట.- ఫిలిష్తీయులపై ఇశ్రాయేలీయుల విజయము. (13వ)

**2) 8 అధ్యా. ఇశ్రాయేలీయులు రాజు కావలెనని కోరుట. (5వ)**

**3) 9-15 అధ్యా. సౌలు రాజ చరిత్ర**

**ఎ. 9-12 అధ్యా. రాజైన సౌలు దేవునిచేత అంగీకరించబడుట.**

9వ అధ్యా. సౌలును దేవుడు రాజుగా ఎన్నుకొనుట. (17వ)

10 అధ్యా. సౌలును దేవుడు రాజుగా అభిషేకించుట. (1వ)

11. అధ్యా. సౌలు రాజుగా పట్టాభిషేకము - బలపరచబడుట (15వ)

12 అధ్యా. సౌలు, హెచ్చించబడుట. (13వ)

**బి. 13-15 అధ్యా. రాజైన సౌలు దేవునిచేత తృణీకరింపబడుట**

13 అధ్యా. ఫిలిష్తీయులపై యుద్ధమునకు భయపడిన ప్రజలు - దేవుని కయిష్టమైన బలి అర్పించి దేవునిచే తృణీకరించబడిన సౌలు.(13వ)

14 అధ్యా. సౌలు చేసిన యుద్ధములు - సౌలు యొక్క అవివేక ప్రమాణము.(24వ)

15 అధ్యా. సౌలు రాజుగా నుండకుండ దేవుడు విసర్జించుట. (23వ)

**16-31 అధ్యా. దావీదు రాజు చరిత్ర**

***4) 16-20 అధ్యా. దావీదు రాజుగా అభిషేకించబడుట - 16,17 అధ్యా.తండ్రి యింట, 18-20 అధ్యా. రాజ యింట నుండుట.***

16 అధ్యా. దేవుడు కోరుకొనిన దావీదు రాజుగా అభిషేకించబడుట 13వ- రాజైన సౌలుకు పరిచర్యచేయుట. (21వ)

17 అధ్యా దావీదు తండ్రియింటనుండుట - గొల్యాతును హతమార్చుట. (50వ)

18 అధ్యా. దావీదు రాజైన సౌలుయింట నుండుట. సౌలు కుమార్తెను వివాహమాడుట. (27వ)

19 అధ్యా. సౌలు దావీదును చంపతలంచుట - యోనాతాను, మీకాలు, సమూయేలుల ద్వారా కాపాడబడుట. (12వ)

20 అధ్యా. దావీదు యోనాతాను ద్వారా తప్పించబడి పారిపోవుట. (42వ)

***21-26 అధ్యా. సౌలుచే దావీదు తరుమబడుట - చిక్కిన సౌలును చంపక విడిచిపెట్టుట.***

21 అధ్యా. యాజకుడైన అహీమెలెకు ద్వారా కాపాడబడిన దావీదు.(9వ)

22 అధ్యా. అదుల్లాము గుహలో దావీదు- దావీదును కాపాడిన యాజకులను సౌలు చంపుట (18వ)

23 అధ్యా. కెయీలాకాపురస్థులను రక్షించిన దావీదు (5వ)- జీపు అరణ్యములో దావీదు. (14వ)

24 అధ్యా. ఎన్గెదీగుహలో దావీదు సౌలును చంపక విడిచిపెట్టుట.(6వ)

25 అధ్యా. సమూయేలు మృతి (1వ) నాబాలు మృతి (38) దావీదు అబీగయీలును వివాహ మాడుట.(42వ)

26 అధ్యా రెండవసారి దావీదు సౌలును చంపక విడిచిపెట్టుట. (11వ)

***5) 27-31 అధ్యా. ఫిలిష్తీయులతో యుద్ధమందు మరణించిన సౌలు, అతని కుమారులు***

27 అధ్యా. దావీదు సిక్లగును సంపాదించుట(6వ)- గాతు రాజైన ఆకీషు నొద్దకు చేరుట. (2వ)

28 అధ్యా. రాజైన సౌలుకు తన అంతము తెలుపబడుట. (19వ)

29 అధ్యా. రాజైన ఆకీషు దావీదును యథార్థపరుడని సెలవిచ్చుట.(6వ)

30 అధ్యా. దావీదు అమాలేకీయులను జయించుట- సమస్తమును రక్షించుట.(19వ)

31 అధ్యా. సౌలు మరణము - దహనము.(12వ)

# సమూయేలు రెండవ గ్రంథ పరిచయము

సమూయేలు మొదటి గ్రంథము చివరలో సౌలురాజు మరణించెను. ఈ గ్రంథమందు 1వ. అధ్యాయములో మరణించిన సౌలు కొరకు దావీదుచే శోక గీతము వ్రాయబడెను. 2వ అధ్యాయములో యూదా వారి మీద దావీదు రాజై $7\frac{1}{2}$ ఏండ్లు హెబ్రోనులో నుండి పరిపాలించాడు. సౌలు కుమారుడగు ఇష్బోషెతు ఇశ్రాయేలు వారికి రాజై పాలించాడు. కాని సౌలు కుటుంబము నానాటికి నీరసిల్లినది. దావీదు కుటుంబము ప్రబలినది 4వ అధ్యాయములో ఇష్బోషెతు మరణించగా దావీదు ఇశ్రాయేలీయులపై 5వ అధ్యాయములో రాజై యెరూషలేము నుండి ఇశ్రాయేలీయుల అన్ని గోత్రముల వారిని 33 ఏండ్లు పాలించాడు. దావీదు పాలించిన మొత్తము కాలము 40 ఏండ్లు. 6-10 అధ్యాయములలో దావీదు అనేక మంది రాజులను ఓడించి జయమును సంపాదించాడు. అందుచేత **1-10 అధ్యాయములు దావీదు జయములు** అని చెప్పబడుచున్నవి. **1-5 అధ్యాయములు దావీదు రాజగుటలో జయములు** గాను, **6-10 అధ్యాయములు రాజ్యములను జయించిన విజయములుగా** విభజించవచ్చును. 11 అధ్యాయములో ఊరియా అను సైనికుని భార్యయైన బత్షెబతో శయనించి పాపము చేసెను. తప్పును కప్పిపుచ్చ ప్రయత్నించెను. ఊరియాను యుద్ధమందు చంపించెను. బత్షెబాను వివాహమాడగా 12వ అధ్యాయములో పుట్టిన బిడ్డ దేవునిచే మొత్తబడి చనిపోయెను. కాని దేవుడు యెహోవాకు ప్రియుడను అర్థము గల యదీద్యా అను పేరు గల సొలొమోనును అనుగ్రహించెను. 13వ అధ్యాయములో తన కుమార్తె తామారుతో, కుమారుడగు అమ్నోను శయనించెను. అబ్షాలోమను తామారు అన్నచే అమ్నోను చంపబడెను. అబ్షాలోము రాజైన దావీదుకు భయపడి పారిపోయెను. 14వ అధ్యాయములో అబ్షాలోము ఇంటికి వచ్చెను. కాని 15వ అధ్యాయములో తన్ను తాను రాజుగా ప్రకటించుకొనెను. దావీదు అబ్షాలోముచే తరుమబడి పారిపోవలసివచ్చెను. 16-17 అధ్యాయములలో దావీదు ఆయా స్థలములలో నుండెను. 18వ అధ్యాయములో అబ్షాలోము చనిపోయెను. 19వ అధ్యాయములో దావీదు దుఃఖించెను. 20వ అధ్యాయములో దావీదు వృద్ధాప్యమునకు వచ్చాడు. అందుచేత **11-20 అధ్యాయములు దావీదు అపజయములని** చెప్పబడుచున్నవి. **11-15 అధ్యాయములు నైతిక, కుటుంబ అపజయములని, 16-20 అధ్యాయములు రాజ్యసంబంధమైన అపజయములని** విభజించగలము. 22వ. అధ్యాయము సౌలు చేతినుండి దేవుడు కాపాడినపుడు దావీదు స్తుతించిన స్తుతిగీతము. 23వ అధ్యాయము దావీదు పలికిన దేవోక్తి-స్తుతిగీతము 24వ అధ్యాయములో దావీదు జనులను లెక్కించుట అను పాపము చేసి దేశమందు మూడు దినములు తెగులు రేగుట అను శిక్షపొందెను. మోరియా పర్వతముపై ఒర్నాను కళ్ళములో బలిపీఠము కట్టి దేవునికి బలి అర్పించగా తెగులు అను శిక్ష ఆగిపోయెను. **21-24 అధ్యాయములను దావీదు జయగీతములని** తలంచుచున్నాము. I దిన 29:29-30 ప్రకారము నాతాను, గాదులు గ్రంథకర్తలు.

## సమూయేలు రెండవ గ్రంథ విభజన

గ్రంథకర్త నాతాను, గాదు. (1దిన 29:29) కాలము క్రీ.పూ. 1010-970

గ్రంథవిభజన 10+10+4=5+5+5+5+4=24 అధ్యాయములు

**ఎ. 1-10 అధ్యా. దావీదు జయములు**

***1. 1-5 అధ్యాయములు దావీదు రాజగుటలో జయములు***

1 అధ్యా. సౌలు మరణవార్త - దావీదు శోకగీతము (11,17వ)

2 అధ్యా. దావీదు యూదా వారికి రాజగుట - సౌలు కుమారుడగు ఇష్బొషెతు ఇశ్రాయేలు వారికి రాజగుట.(4,10వ)

3 అధ్యా. ఇశ్రాయేలు వారి సైన్యాధిపతి యగు అబ్నేరు మరణం-దావీదు శోకగీతము.(30వ)

4 అధ్యా. సౌలుకుమారుడగు ఇష్బొషెతు మరణము-సైన్యాధిపతులగు రేకాబు, బయానాల మరణం (8,12వ)

5 అధ్యా. దావీదు 12 గోత్రములకు యెరూషలేములో రాజగుట.(3వ)

***2) 6-10 అధ్యా దావీదు రాజ్యములను జయించు విజయములు***

6 అధ్యా. దావీదు మందసమును తెచ్చుటలో విజయుడగుట (17వ)

7 అధ్యా. దావీదుతో దేవుడు చేసిన నిబంధన (16వ)

8 అధ్యా. దావీదు దేవుని కాపుదలతో ఏడు జనాంగములను జయించుట(12వ)

9 అధ్యా. దావీదు సౌలు కుటుంబీకుడగు మెఫీబోషెతుకు ఉపకారము చేయుట.(3వ)

10 అధ్యా. దావీదు మరొకసారి అమ్మోనీయులను, సిరియనులను ఓడించుట.(14వ)

**బి. 11-20 అధ్యా. దావీదు అపజయములు**

***3) 11-15 అధ్యా దావీదు నైతిక, కుటుంబ అపజయములు***

11 అధ్యా. దావీదు బత్షెబతో వ్యభిచరించుట- ఊరియాను చంపించుట.(4,17వ)

12 అధ్యా. పుట్టిన బిడ్డ మరణము - మరొకబిడ్డనిచ్చి దేవుడు దీవించుట.(18,24వ)

13 అధ్యా. దావీదు కుమారుడైన అమ్నోను పాపము - కుమారుడైన అబ్షాలోముచే అమ్నోను మరణము - అబ్షాలోము పారిపోవుట.(14,29.38వ)

14 అధ్యా. పారిపోయిన అబ్షాలోము తిరిగి వచ్చుట-రాజుతో సమాధాన పడుట.(23,33వ)

15 అధ్యా. అబ్షాలోము దావీదుపై తిరుగుబాటుచేయుట-దావీదు పారిపోవుట(13,14వ)

**4) 16-20 అధ్యా. దావీదు రాజ్యసంబంధమైన అపజయములు**

16 అధ్యా. దావీదును విడిచిన వారు - దూషించినవారు (5వ) - అబ్షాలోమును వెంబడించిన వారు. (19వ)

17 అధ్యా. అబ్షాలోము దావీదును తరుముట-అబ్షాలోముకు ఉపద్రవమును తలపెట్టిన దేవుడు (14వ)

18 అధ్యా. అబ్షాలోము మరణము (15వ)

19 అధ్యా. రాజు కుమారుని గూర్చి దుఃఖించుట-రాజ్యమునకు తిరిగివచ్చుట.(1,25వ)

20 అధ్యా. రాజ్యములోని తిరుగుబాటు.(1వ)

**5) 21-24 అధ్యా. దావీదు జయగీతములు - చివరి దినములు**

21 అధ్యా. శిక్షగా కరువు - దావీదు విజ్ఞాపన-దేవుని జవాబు (1వ)

22 అధ్యా. స్తోత్రగీతము (1వ) - శత్రువుల నుండి కాపాడిన కనికరించిన దేవుడు. (51వ)

23 అధ్యా. దావీదు గీతము- దావీదు బలాఢ్యుల కార్యములు.(1,8వ)

24 అధ్యా. జనులను లెక్కించిన దావీదు - శిక్షగా తెగులు (1,13వ)

***శరీరమునకును, ఆత్మకును కలిగిన సమస్త కల్మషము నుండి కడుగుకొనినవాడే పవిత్రుడు, పరలోకమునకు పాత్రుడు.***

# రాజుల గ్రంథములు - దిన వృత్తాంత గ్రంథముల పరిచయము

సమూయేలు రెండు గ్రంథములలో మొదటిదిగా సౌలు రాజు (క్రీ.పూ. 1050-1010) చరిత్రను, దావీదు రాజు (క్రీ.పూ. 1010-970) చరిత్రను చూచితివి. వీటి వివరములు దినవృత్తాంతములు మొదటి గ్రంథమందు కలవు. మూడవదిగా సొలొమోను రాజు క్రీ.పూ. 970 నుండి 930/934 వరకు పాలించెను.

## రాజులు మొదటి గ్రంథము

***సొలొమోను రాజ చరిత్ర రాజులు మొదటి గ్రంథము 1-11 అధ్యాయములలోను***, రెండవ దిన వృత్తాంత గ్రంథ మందలి మొదటి 9 అధ్యాయములలోను కలవు. తదుపరి రాజైన రెహబాము కాలమందు క్రీ.పూ. 934 / 933లో ఇశ్రాయేలీయులలోని 12 గోత్రముల వారు రెండు భాగములైరి. యూదా బెన్యామీను గోత్రములవారు యూదావారని పిలువబడి 20 మంది రాజులచే క్రీ.పూ. 933/934 నుండి క్రీ.పూ. 586 వరకు పాలించబడిరి. వీరిలో 8 మంది మంచివారు. 12 మంది చెడ్డవారు. మిగిలిన పది గోత్రముల ప్రజలు ఇశ్రాయేలు వారని పిలువబడి 19 మంది చెడ్డ రాజులచే క్రీ.పూ. 934 నుండి క్రీ.పూ. 721 వరకు పాలించబడి, క్రీ.పూ. 732, 721లో అష్షూరుకు చెరకు వెళ్లి నేటికిని తిరిగిరాలేదు. యూదావారిని కూడా దేవుడు మూడు విడతలుగా క్రీ.పూ. 606, 597,586లో బబులోనుకు చెరకు పంపెను. యూదా ఇశ్రాయేలు రాజుల పాలన వివరములు 2వ దిన వృత్తాంతగ్రంథము చివర అనుబంధములో కలవు. ***ఎనిమిది మంది ఇశ్రాయేలు రాజుల యొక్కయు నలుగురు యూదారాజుల యొక్కయు చరిత్ర రాజులు మొదటి గ్రంథము 12-22 అధ్యాయములందు కలదు.*** వివరములు రాజులు మొదటి గ్రంథ విభజనలో కలవు. 17-22 అధ్యాయములలో ప్రవక్తయైన ఏలీయా కాలచరిత్ర కలదు.

మిగిలిన ***11 మంది ఇశ్రాయేలు రాజుల యొక్కయు పదహారు మంది యూదారాజుల యొక్కయు చరిత్ర రాజులు రెండవ గ్రంథమందు*** కలదు. వీరి వివరములు మరియు ఏలీషా ప్రవక్త కాలము రాజులు రెండవ గ్రంథ విభజనలో కలవు. దినవృత్తాంతములు రెండవ గ్రంథమందు 10-36 అధ్యాయములలో 20 మంది యూదా రాజుల చరిత్ర కలదు. క్రీ.పూ. 586లో యెరూషలేము దేవాలయము పడగొట్టబడెను. యూదా వారు క్రీ.పూ. 536లో జెరుబ్బాబేలు నాయకత్వమున యెరూషలేముకు వచ్చి క్రీ.పూ. 535 నుండి క్రీ.పూ. 515 వరకు 21 ఏండ్లలో నాశనమైన దేవాలయమును కట్టిరి. క్రీ.పూ. 457లో ఎజ్రాచే మందిరము అలంకరించబడెను. క్రీ.పూ. 445లో నెహెమ్యాచే పడిపోయిన పట్టణ ప్రాకారము బాగుచేయబడెను. వీటి వివరములు ఎజ్రా,నెహెమ్యా

గ్రంథములలో కలవు. సొలొమోను క్రీ.పూ. 967 - 960 వరకు కట్టించి, క్రీ.పూ. 959లో మందిరమును ప్రతిష్ఠించినది మొదలు క్రీ.పూ. 516 వరకు 442 సం॥ యూదులు భూమికి విశ్రాంతి ఇవ్వలేదు. యూదులందరు క్రీ.పూ. 586లో చెరకు వెళ్ళగా క్రీ.పూ. 586 - 516 మధ్య (కొంత ప్రాంతములో 606-536 మధ్య) 70 ఏండ్లు భూమి విశ్రాంతి పొందినది.

పురాతన కాలమందలి బైబిలు నందు రెండు సమూయేలు గ్రంథములు ఒక గ్రంథముగాను, రెండు రాజులు గ్రంథములు ఒక గ్రంథము గాను, రెండు దినవృత్తాంతముల గ్రంథములు ఒక గ్రంథముగానున్నవి. క్రీ.పూ.285-247 మధ్య గ్రీకుల దక్షిణ రాజగు, టాలమి II ద్వారా గ్రీకు భాషలోనికి అనువదించబడిన సెప్టుజంట్ అనువాద మందు ఇవి రెండు సమూయేలు గ్రంథములు, రెండు రాజుల గ్రంథములు, రెండు దిన వృత్తాంతముల గ్రంథములుగా విభజించబడినవి. యిర్మీయా 52వ అధ్యాయము II రాజులు 24:18-25:30 ఒకటిగానున్నందున యిర్మీయాయే ఈ రెండు రాజుల గ్రంథములు వ్రాసెనని తలంతుము. II రాజులు 19,20 అధ్యాయములు మరియు యెషయా 37,38 అధ్యాయములు ఏకరీతిగా ఉన్నవి. కనుక ప్రవక్తలందరు వారి కాలమందలి రాజుల చరిత్రలు వ్రాసినట్లు తలంచగలము. యిర్మీయా వాటినన్నింటిని సమకూర్చెనని తలంచుచున్నాము.

## రాజులు మొదటి గ్రంథ విభజన

**గ్రంథకర్త :- యిర్మీయా?** **కాలము :- క్రీ.పూ. 626 - 586**

**గ్రంథ విభజన :-** 11+4+7=22 అధ్యా

1-11 ( 4+5+2) అ. రాజైన సొలొమోను చరిత్ర(రాజ్యము ఒకటిగా నున్న కాలము)

<u>సొలొమోను - రాజ్యము</u>

1 అధ్యా. సొలొమోను రాజగుట (45వ)

2. అధ్యా. సొలొమోను రాజ్య స్థిరత (46వ)

3. అధ్యా. సొలొమోను కివ్వబడిన వివేకము - ఘనత ఐశ్వర్యములు (12,13వ)

4. అధ్యా. సొలొమోను రాజ్యమందలి అధిపతులు (2వ)

<u>సొలొమోను - మందిరము, నగరము</u>

5. అధ్యా. సొలొమోను మందిరమునకు మ్రానులు సమకూర్చుట.(18వ)

6. అధ్యా. సొలొమోనుచే మందిర నిర్మాణము (38వ)

7. అధ్యా. సొలొమోను తన నగరులను నిర్మించుట. (1వ)

8. అధ్యా. సొలొమోను మందిరమును ప్రతిష్ఠించుట. (63వ)

9. అధ్యా. సొలొమోనుకు దేవుడు ప్రత్యక్షమై సెలవిచ్చుట. (2వ)

సొలొమోను చివర దినములు

10. అధ్యా. సొలొమోను - షేబదేశపు రాణి(13వ)

11. అధ్యా. సొలొమోను పాప ఫలితము.(11వ)

**2) 12-22 అధ్యాయములు నలుగురు యూదారాజులు-8 మంది ఇశ్రాయేలు రాజుల చరిత్ర (రాజ్యము రెండుగా విడిపోయిన కాలము)**

ఎ) 12-15 అధ్యా. ముగ్గురు యూదారాజుల చరిత్ర

12 అధ్యా. యూదారాజైన రెహబాము కాలమందు రాజ్యము రెండగుట. (24వ) యరోబాము 10 గోత్రముల ఇశ్రాయేలు ప్రజలను పాలించుట.

13 అధ్యా. యరోబాము పాప ఫలితము - యూదయ నుండి వచ్చిన ప్రవక్త పాప ఫలితము.(4,26వ)

14 అధ్యా. యరోబాము - రెహబాముల ముగింపు. (20,31వ)

15 అధ్యా. ఇద్దరు యూదారాజులు అబీయా, ఆసా-ఇద్దరు ఇశ్రాయేలు రాజులు నాదాబు, బయెషాలు.

**బి) 16-22 అధ్యా. యూదా మంచి రాజైన యెహోషాపాతు చరిత్ర-ఏలీయా చరిత్ర**

16 అధ్యా. ఏలా, జిమ్రీ, ఒమ్రీ అను ముగ్గురు ఇశ్రాయేలు రాజుల చరిత్ర -ఆహాబు ఇశ్రాయేలుపై రాజగుట

17 అధ్యా. ప్రవక్తయైన ఏలీయాకరువు కాలములో కాపాడబడుట - సారెపతు స్త్రీ.

18 అధ్యా. ప్రవక్తయైన ఏలీయాబయలు ప్రవక్తలను హతము చేయుట - యెహోవా బలిపీఠమును బాగు చేయుట. (30వ)

19 అధ్యా. ఏలీయా ఎలీషామీదతన దుప్పటి వేయుట. (19వ)

20 అధ్యా. ఇశ్రాయేలు రాజైన ఆహాబు సిరియనులను జయించుట

21 అధ్యా. నాబోతును చంపించిన యెజెబెలు-ఆహాబు మరణమును గూర్చిన ప్రవచనము.ట (21-24వ)

22 అధ్యా. ఇశ్రాయేలు రాజగు ఆహాబు మరణము, అతని కుమారుడు యెహోరాము రాజగుట - యూదారాజుగు యెహోషాపాతు.

**వాస్తవం పవిత్రం - వ్యాఖ్యానం స్వతంత్రం**

**వాక్యమే సత్యం**

# రాజులు రెండవ గ్రంథ పరిచయము

గ్రంథకర్త :- యిర్మీయా? కాలము క్రీ.పూ. **626-586**

గ్రంథవిభజన :- 8+9+8=25 అధ్యా

**రాజులు** రెండవ గ్రంథమందలి **1-8 అధ్యా. ప్రవక్తయైన ఎలీషా కాలచరిత్రకలదు.** 1వ. అధ్యా ఇశ్రాయేలు ఎనిమిదవ రాజైన అహజ్యా మరణము కలదు. 2వ అధ్యాఏలియా ఆరోహణముకాగా, దేవుని ఆత్మ ఎలీషాపై నిలుచుట కలదు. 3వ అధ్యాయములో ఎలీషా ద్వారా ఇశ్రాయేలు రాజుకు మోయాబీయులపై జయము కలిగెను. 4వ. అధ్యాయములో షూనేమీయురాలుకు ప్రవక్త ఎలీషా ప్రవచనం ద్వారా కుమారుడు అనుగ్రహించబడుట చనిపోయి బ్రతుకుట వివరములు కలవు. 5వ అధ్యా. ఇశ్రాయేలు దేశపు చిన్నదాని వలన సిరియాదేశ సైన్యాధి పతియైన నయమాను యొర్దాను నదిలోమునిగి స్వస్థత పొందెను. లోకాశలవలన గేహజీ కుష్ఠు కలిగెను. 6,7 అధ్యాయములలో ప్రవక్తయైన ఎలీషా ద్వారా జరిగిన ఆశ్చర్య కార్యములు రక్షణకలదు. 8వ అధ్యా. షూనేమీయురాలు పోగొట్టుకొనిన ఆస్తి ఇప్పించబడెను. ఇశ్రాయేలు తొమ్మిదవ రాజైన యెహోరాము చరిత్ర కలదు. **9-17వ అధ్యా. ఎనిమిది మంది యూదారాజులు-11మంది ఇశ్రాయేలు రాజుల చరిత్ర కలదు.** 15 అధ్యాయములో క్రీ.పూ. 732లో ఇశ్రాయేలు 18వ రాజైన పెకహుపాలనలో ఉత్తర ఇశ్రాయేలు ప్రజలు అష్షూరు చెరకు వెళ్ళిరి. 17వ. అధ్యాయములో క్రీ.పూ. 721లో ఇశ్రాయేలు 19వ రాజైన పెకహు కాలమందు దక్షిణ దేశ ప్రజలందరు అష్షూరుకు చెరకు వెళ్ళిరి. **18-25 అధ్యా. మిగిలిన ఎనిమిది మంది యూదా రాజుల చరిత్ర కలదు.** 25వ. అధ్యాయములో యెరూషలేము దేవాలయము పడగొట్టబడెను. యూదావారు బబులోను రాజుచే సంహరించబడి, మిగిలినవారు బబులోనుకు 70 ఏండ్ల కాలము చెరకు వెళ్ళిరి.

**1) 1-8 అధ్యా. ప్రవక్తయైన ఏలీషాకాలపు చరిత్ర**

- 1 అధ్యా. ప్రవక్తయైన ఏలీయా-ఇశ్రాయేలు ఎనిమిదవ రాజైన అహజ్యా.
- 2 అధ్యా. ప్రవక్తయైన ఏలీయా ఆరోహణము (11వ) -ఎలీషామీద ఆత్మ నిలుచుట. (15వ)
- 3 అధ్యా. ప్రవక్త ద్వారా మోయాబీయులపై జయము. (18వ)
- 4 అధ్యా. ప్రవక్తయైన ఎలీషా చేసిన అద్భుతములు.
- 5 అధ్యా. నయమాను స్వస్థత (14వ) - గేహజీకి కుష్ఠు.(27వ)
- 6 అధ్యా. ప్రవక్తయైన ఎలీషా చేసిన ఆశ్చర్యకార్యములు.
- 7 అధ్యా. ప్రవక్తయైన ఎలీషా ద్వారా కలిగిన రక్షణ.
- 8 అధ్యా. ప్రవక్తయైన ఎలీషా షూనేమీయురాలు - ఇశ్రాయేలు తొమ్మిదవ రాజైన యెహోరాము, యూదా 6వ.రాజైన అహజ్యా.

**౨) ౨-౧౭ అధ్యా. ఎనిమిది మంది యూదారాజులు-౧౧ మంది ఇశ్రాయేలు రాజుల చరిత్ర.**

8:16-24వ. యూదావారిని పాలించిన ఐదవ రాజగు యెహోరాము - యూదా వారిని పాలించిన ఆరవ రాజగు అహజ్యా.

9 అధ్యా. ఇశ్రాయేలీయులపై యెహు పదియవ రాజగుట.

10 అధ్యా. ఇశ్రాయేలు రాజగు యెహూ చర్యలు.

11 అధ్యా. అతల్యా ఏడవ రాణిగా యూదాను ఏలుట-మరణము. యూదాపై యోవాషు ఎనిమిదవ రాజగుట.

12 అధ్యా. యోవాషు రాజ్యపాలన - మందిరమును బాగు చేయుట.(14వ)

13 అధ్యా. ఇశ్రాయేలు పదకొండవ రాజగు యెహోయాహాజు, పండ్రెండవరాజు యెహోయాషు.

14 అధ్యా. యూదా పై తొమ్మిదవ రాజగు అమజ్యా - ఇశ్రాయేలు పండ్రెండవ రాజగు యెహోయాషు - పదమూడవ రాజగు యరోబాము.

15 అధ్యా. యూదా పదియవ రాజగు ఉజ్జియా, పదకొండవ రాజగు యోతాము - ఐదుగురు ఇశ్రాయేలు రాజులు.

16 అధ్యా. యూదాపై పండ్రెండవ రాజగు ఆహాజు.

17 అధ్యా. పదిగోత్రముల ఇశ్రాయేలు వారి పంతొమ్మిదవ రాజగు హోషేయ కాలములో అష్షూరు చెరకు వెళ్ళుట.

**౩) ౧౮-౨౫ అధ్యా. ఎనిమిది మంది యూదా రాజుల చరిత్ర**

18 అధ్యా. యూదా పదమూడవ రాజైన హిజ్కియాపాలన.

19 అధ్యా. హిజ్కియా ప్రార్థన - అష్షూరీయులపై జయము.

20 అధ్యా. హిజ్కియా మరణకరమైన రోగము బాగవుట-ఆత్మీయపతనము-మరణము.

21 అధ్యా. యూదా పదునాల్గవ రాజగు మనష్షే పదునైదవ రాజగు ఆమోను.

22 అధ్యా. యోషీయా మందిరమును బాగుచేయుట.

23 అధ్యా. యోషీయా దినములలో ఉజ్జీవము - యోషీయా మరణము - యూదా పదిహేడు, పదునెమిది రాజులగు యెహోయాహాజు, యెహోయాకీము.

24 అధ్యా. యూదా పంతొమ్మిది. ఇరువది రాజులగు యెహోయాకీను - సిద్కియా

25 అధ్యా. సిద్కియా చివరిదినములు - బబులోనుచెర.

*సహనం లేనివాడే పరమ దరిద్రుడు....*

# దినవృత్తాంతములు మొదటి గ్రంథపరిచయము

దినవృత్తాంతములు రెండు గ్రంథములు ముందుగా హెబ్రీభాషలో ఒకే గ్రంథముగా నుండి క్రీ.పూ. 285-247లో గ్రీకు భాషలోనికి అనువదించబడినపుడు రెండు గ్రంథములుగా చేయబడినవి. II దిన 36:22-23 వచనాలు, ఎజ్రా 1:1-3వ వచనాలు ఒకే రీతిగా ఉన్నందున ఎజ్రా దినవృత్తముల రెండు గ్రంథములు వ్రాసెనని తలంతుము. ఈ గ్రంథములలోని చరిత్ర, దేశచరిత్ర సంగతులు, దినచర్యలు కలిగినదైనందున వీటిని దినవృత్తాంతముల గ్రంథము అనిరి.దేవుని యందు భయభక్తులు కలిగి దేవుని దృష్టికి యదార్థముగా జీవించుటవలన కలుగు ఆశీర్వాదములు, ఆలాగులేని యెడల కలుగు నష్టములు / శ్రమలు ప్రాముఖ్యముగా ఈ గ్రంథములందు చూతుము. దినవృత్తాంతములు మొదటి గ్రంథమందు **1-11 అధ్యాయములలో ఆదామునుండి రాజైన సౌలు వరకు వంశావళులు** సౌలు మరణవివరములు కలవు. దావీదు యూదా, ఇశ్రాయేలు వారికి రాజై వివిధ రాజ్యములను జయించాడు. కిర్యాత్యారీము నుండి మందసమును యెరూషలేముకు తెచ్చాడు. **11-20 అధ్యాయములు రాజైన దావీదు - రాజ్యము, మందసము** అని విభజించవచ్చును. కిర్యాత్యారీములోనున్న మందసమును గిత్తీయుడైన ఓబేదెదోము ఇంటిలోనికి 13వ అధ్యాయములలో తీసుకొనిపోయిరి. 14వ అధ్యాయములో దావీదు ఫిలిష్తీయులపై జయమును పొందెను. 15 అధ్యాయములో మందసము యెరూషలేమునకు తేబడినది. 16వ అధ్యాయములో మందసమునకు గుడారము ఏర్పాటుచేయబడి స్తుతివిధానము ఏర్పరచబడెను. 17వ అధ్యాయములో మందిరమును దావీదు నిర్మించకోరగా దేవుడు సొలొమోను మందిరమును నిర్మించునని సెలవిచ్చెను. 18, 19, 20 అధ్యాయములలో మోయాబీయులు, అమ్మోనీయులు, ఫిలిష్తీయులు మొ॥ ఇతర రాజులపైన దావీదు జయమును పొందెను. దావీదు మందిరమును నిర్మించ తలపెట్టగా దేవుడు నాతాను ప్రవక్త ద్వారా సొలొమోను మందిరమును నిర్మించవలెనని చెప్పాడు. కనుక దావీదు మందిర నిర్మాణమునకు అవసరమైన సామాగ్రిని 22వ అధ్యాయములో సిద్ధపరచి పనివారిని 23-26 అధ్యాయములలో సమకూర్చి నిర్మాణమును గూర్చి కుమారుడైన సొలొమోనును 28వ అధ్యాయములో హెచ్చరించాడు. 29వ అధ్యాయములో మందిరమునకు [illegible]గుచేయబడిన వస్తువుల వివరములు కలవు. కనుక **21-29 అధ్యాయములలో దావీదు - మందిరము** ప్రముఖ్యాంశములు.

## దినవృత్తాంతములు మొదటిగ్రంథ విభజన

గ్రంథకర్త :- ఎజ్రా? కాలము : క్రీపూ. 4[illegible]

అధ్యాయముల విభజన 10+10+9=29వ అధ్యాయము

**1) 1-10వ. అధ్యాయములు ఆదామునుండి రాజైన దావీదు వరకు వంశావళులు**

1. అధ్యా. ఆదామునుండి యాకోబు వరకు వంశావళి.
2. అధ్యా. యాకోబు నుండి రాజైన దావీదు వరకు వంశావళి.

3. అధ్యా. దావీదు నుండి యూదుల బబులోను చెరవరకు వంశావళి.
4. అధ్యా. యూదా, షిమ్యోను గోత్రికుల వంశావళి.
5. అధ్యా. యోర్దానుకు తూర్పుననున్న రూబేను, గాదు, మనష్షే అర్ధ గోత్రీకుల వంశావళి.
6. అధ్యా. లేవీ గోత్రికుల వంశావళులు - పట్టణములు.
7. అధ్యా. ఇశ్రాయేలీయుల ఆరు గోత్రముల వంశావళి.
8. అధ్యా. బెన్యామీను గోత్రీకుల వంశావళి.
9. అధ్యా. బబులోను చెరవిమ్మట యెరూషలేము పట్టణములో నివసించిన వారు–సౌలు కుటుంబము.
10. అధ్యా. రాజైన సౌలు మరణము

**2) 11-20 అధ్యా. రాజైన దావీదు - రాజ్యము మందసము**

11. అధ్యా. దావీదు రాజగుట (3వ) –దావీదు పరాక్రమ శాలుల వివరములు (10వ)
12. అధ్యా. దావీదునకు సహాయము చేసినవారు (1వ)
13. అధ్యా. దావీదు మందసమును కీదోను కళ్లంనొద్దకు తెచ్చుట–ఉజ్జా మరణము (9వ)
14. అధ్యా. ఫిలిష్తీయులపై దావీదు జయము. (16వ)
15. అధ్యా. దావీదు మందసమును యెరూషలేముకు తెచ్చుట. (28వ)
16. అధ్యా. దావీదు మందసము కొరకు యెరూషలేములో చేసిన ఏర్పాటు. (4వ)
17. అధ్యా. మందిరము నిర్మించవలెనన్న దావీదు కోరిక–దావీదుతో దేవుడు నిబంధన చేయుట. (7వ)
18. అధ్యా. దావీదు మోయాబీయులను ఇతర రాజులను జయించుట. (2వ)
19. అధ్యా. దావీదు అమ్మోనీయులను ఇతర రాజులను జయించుట (9,19వ)
20. అధ్యా. దావీదు ఫిలిష్తీయులను ఇతర రాజులను జయించుట (4వ)

**3) 21-29 అధ్యా. రాజైన దావీదు - మందిరము**

21. అధ్యా. దావీదు జనసంఖ్య చేసి పాపముచేయుట. (8వ)
22. అధ్యా. దావీదు మందిరము కొరకు సామగ్రిని సిద్ధపరచుట. (14-16వ)
23. అధ్యా. దావీదు లేవీయులకు విధులను నిర్ణయించుట. (31వ)
24. అధ్యా. దావీదు యాజకులను నిర్ణయించుట.
25. అధ్యా. దావీదు గాయకులను, వాయిద్యములను వాయించు వారిని నిర్ణయించుట.
26. అధ్యా. దావీదు ద్వారపాలకులను, బొక్కసమును కాయువారిని న్యాయాధిపతులను నిర్ణయించుట.
27. అధ్యా. దావీదు యొక్క రాజ్యసంబంధమైన అధిపతులు.
28. అధ్యా. ప్రజలకు, సొలొమోనుకు దావీదు చివరి హెచ్చరిక.
29. అధ్యా. దావీదు, ప్రజలు మందిర నిర్మాణమునకు ప్రోగుచేయుట–దావీదు మరణము.

# దినవృత్తాంతములు రెండవ గ్రంథ పరిచయము

రాజైన దావీదు మరణించాక కుమారుడైన సొలొమోను రాజై దేవుని ఆజ్ఞ ప్రకారము యెరూషలేములో మందిరమును ఏడు సంవత్సరములలో నిర్మించాడు. **1-9 అధ్యా. సొలొమోను రాజు చరిత్ర** కలదు. 1వ. అధ్యాయములో సొలొమోనుకు దేవుడిచ్చిన జ్ఞాన సంపద వివరములు కలవు. 2వ అధ్యాయములో సొలొమోను సిద్ధపడి 3వ అధ్యాయములో మందిర నిర్మాణము ప్రారంభించాడు. 4వ అధ్యాయములో మందిరనిర్మాణము క్రీ.పూ.967-960మధ్య ముగించబడినవి. 5వ అధ్యాయములో మందసము మందిరములోనికి తేబడినది. 6-7 అధ్యాయములలో సొలొమోను ప్రార్థించి క్రీ.పూ. 959లో మందిరమును ప్రతిష్ఠించెను. 8వ అధ్యాయములో పట్టణములను, తన రాజనగరును 13 సంవత్సరములో కట్టించిన వివరములు కలవు. 9వ అధ్యాయములో సంపద వివరములు సొలొమోను చివరి దినములు మరణించిన సంగతులు కలవు. **10-20 అధ్యాయములో నలుగురు యూదారాజులు చరిత్ర** కలదు. **21-28 అధ్యాయములలో 8 మంది యూదారాజుల చరిత్ర** కలదు. ఈ భాగమందు ఒక్కొక్క అధ్యాయములో ఒక్కొక్క రాజు చరిత్ర ఉండుట గమనించగలము. **29-36 అధ్యాయములలో చివరి 8మంది యూదా రాజుల చరిత్ర** కలదు. 36అధ్యాయములో యూదులు బబులోను చెరకు మొదటి సారి క్రీస్తు పూర్వము 606లో యెహోయాకీము దినములలో వెళ్ళిరి. రెండవసారి క్రీ.పూ. 597లో యెహోయాకీను రాజు దినములలో వెళ్ళిరి. మూడవ సారి క్రీ.పూ. 586లో యూదా చివరి రాజైన సిద్కియా దినములలో వెళ్ళిరి. క్రీ.పూ. 606 నుండి 536 వరకు 70 సంవత్సరములు బబులోను చెరలో ఉండగా భూమికి 2వ దిన 36:21 ప్రకారము విశ్రాంతి లభించినది. క్రీ.పూ.536లో పారశీకరాజైన కోరేషు ద్వారా చెరనుండి విడుదల పొంది యెరూషలేముకు తిరిగివచ్చిరి.

## దినవృత్తాంతములు రెండవ గ్రంథ విభజన

గ్రంథకర్త :- ఎజ్రా? **కాలము : క్రీ.పూ.450?**

గ్రంథవిభజన : 9+11+8+8=36 అధ్యాయము

**1) 1-9 అధ్యాయములు సొలొమోను రాజ చరిత్ర**

1 అధ్యా. సొలొమోనుకు దేవుడిచ్చిన జ్ఞానము, ఐశ్వర్యము, సంపద.
2 అధ్యా. సొలొమోను సిద్ధపాటు– మందిరమునకు శ్రామనులను పనివారిని సమకూర్చుట.
3 అధ్యా. సొలొమోనుచే మందిర నిర్మాణము.
4 అధ్యా. సొలొమోను మందిరసామానులు సమకూర్చుట–నిర్మాణము ముగించుట.
5 అధ్యా. సొలొమోను మందసమును మందిరములోనికి తెచ్చుట.
6 అధ్యా. సొలొమోను మందిరములో చేసిన ప్రకటన, ప్రార్థన.
7 అధ్యా. సొలొమోను మందిరమును ప్రతిష్ఠించుట.
8 అధ్యా. సొలొమోను పట్టణములను కట్టించుట.
9 అధ్యా. సొలొమోను,షేబదేశపు రాణి– సొలొమోను సంపద, సొలొమోను మరణము

**2) 10-20 అధ్యాయములు రెహబాము, అబీయా, ఆసా, యెహోషా పాతు అను నలుగురు యూదారాజుల చరిత్ర**

10 అధ్యా. రెహబాము, రాజగుట-రాజ్యము రెండగుట.
11 అధ్యా. రెహబాము రాజ్యపాలన.
12 అధ్యా. రాజ్యపతనము-మరణము.
13 అధ్యా. రాజైన అబీయా చరిత్ర.

**బి) 14-16వ.అధ్యాయము <u>మంచి</u> రాజైన ఆసా.**

14 అధ్యా. రాజైన ఆసా జయ జీవితము.
15 అధ్యా. రాజైన ఆసా రాజ్యపాలన.
16 అధ్యా. రాజైన ఆసా అవిధేయత - ముగింపు.

**సి) 17-20వ. అధ్యాయము <u>మంచి</u> రాజైన యెహోషాపాతు చరిత్ర.**

17 అధ్యా. యెహోషాపాతు యొక్క భక్తి జీవితము.
18 అధ్యా. యెహోషాపాతు యొక్క భక్తిహీనత.
19 అధ్యా. యెహోషాపాతు పాలన.
20 అధ్యా. యెహోషాపాతు విజయము.

**3) 21-28 అధ్యాయము ఎనిమిది మంది యూదారాజుల చరిత్ర**

21 అధ్యా. చెడ్డరాజైన యెహోరాము చరిత్ర.
22 అధ్యా. చెడ్డరాజగు అహజ్యా చరిత్ర.
23 అధ్యా. చెడ్డ రాణియగు అతల్యా చరిత్ర.
24 అధ్యా. <u>మంచి</u> రాజగు యోవాషు చరిత్ర.
25 అధ్యా. <u>మంచి</u> రాజగు అమజ్యా చరిత్ర.
26 అధ్యా. <u>మంచి</u> రాజగు ఉజ్జియా చరిత్ర.
27 అధ్యా. <u>మంచి</u> రాజగు యోతాము చరిత్ర.
28 అధ్యా. చెడ్డ రాజగు ఆహాజు చరిత్ర.

**4) 29-36 అధ్యాయములు చివరి ఎనిమిది మంది యూదా రాజుల చరిత్ర**

**ఎ) 29-32 అధ్యాయములు <u>మంచి</u> రాజైన హిజ్కియా చరిత్ర.**

29 అధ్యా. హిజ్కియా మందిరమును పవిత్ర పరచుట.
30 అధ్యా. హిజ్కియా పస్కాను ఆచరించుట.
31 అధ్యా. హిజ్కియా ప్రభువుకిచ్చుట-పనిచేయుట.
32 అధ్యా. హిజ్కియా ప్రభువును ప్రార్థించి యూదా ప్రజలను కాపాడుట.
33 అధ్యా. యూదా చెడ్డ రాజులైన మనష్షే, ఆమోనుల చరిత్ర.

**బి) 34-35 అధ్యాయము యూదా <u>మంచి</u> రాజైన యోషీయా చరిత్ర.**

34 అధ్యా. యోషీయా పట్టణములను మందిరమును పవిత్రపరచుట
35 అధ్యా. యోషీయా పస్కా ఆచరించుట.
36 అధ్యా. యూదా చివరి నలుగురు చెడ్డరాజులైన, యెహోయాహాజు, యెహోయాకీము, యెహోయాకీను, సిద్కియాల చరిత్ర కలదు. యూదులు బబులోనులో 70 ఏండ్ల చెరలో నుండి విడుదలై తిరిగివచ్చి మందిరమును కట్టిరి.

# రాజులు దిన వృత్తాంతముల గ్రంథములు

### యూదా - ఇశ్రాయేలు రాజులు, ప్రవక్తల వివరములు

సౌలు క్రీ.పూ. 1050-1010 (40సం॥) - దావీదు 1010 -970 (40సం॥) సొలొమోను 970-930 (40సం॥) మొదటి దినవృత్తాంతములు 10+10+9=29అ.

(ఎ) 1-10అ. ఆదాము నుండి సౌలువరకు వంశావళులు (బి) 11-20అ దావీదు - రాజ్యము, మందసము (సి) 21-29 అ. దావీదు మందిరము

| వరుస నెం. | రెండవ దినవృత్తాంతము 9+11+8+8=36అ | 20 మంది యూదారాజులు | రాజుల గ్రంథము 11+11+=22అ (1రా) 9+8+8=25అ (2రా) | 19మంది ఇశ్రాయేలు రాజులు |
|---|---|---|---|---|
| ఎ. | 1-9=9అ | సొలొమోను చరిత్ర | 1-11అ (1రా) | --- |
| బి. | 10-20=11అ | నలుగురు యూదా రాజుల చరిత్ర | 12-22అ (1రా) | ఎనిమిది మంది ఇశ్రాయేలు రాజుల చరిత్ర |
| సి. | 21-28=8అ | ఎనిమిది మంది యూదా రాజుల చరిత్ర | 9+8అ(2రా) | (ఏలియా ప్రవక్త కాలము) |
| 1) | 21-22అ | ఇద్దరు యూదా రాజుల చరిత్ర | 1-9అ | ఇద్దరు ఇశ్రాయేలు రాజుల చరిత్ర (ఎలీషా ప్రవక్త కాలము) |
| 2) | 23-28అ | ఆరుగురు యూదా రాజుల చరిత్ర | 10-17అ | తొమ్మిది మంది ఇశ్రాయేలు రాజుల చరిత్ర |
| డి. | 29-36=8అ | ఎనిమిది యూదా రాజుల చరిత్ర | 18-25=8అ | --- |

గమనిక :- యూదుల సం॥మునకు 354 దినములు. మన వాడుకలో వున్న గ్రెగేరియన్ సంవత్సరమునక 365.25 దినములు కనుక యూదుల సంవత్సరమునకు 11 దినములు తక్కువగానుండును. కనుక 31 యూదుల సంవత్సరములకు 350 దినములు తక్కువగును. అనగా 31 యూదుల సంవత్సరములకు 30 గ్రెగేరియన్ సంవత్సరములు అగును. ఈ లెక్కలతో లెక్కించబడిన ఇంగ్లీషు సంవత్సరములు ఎక్కడెక్కడ ఎన్ని తగ్గించబడినవో బ్రాకెట్లులో వేయబడి అన్ని చుక్కలుగా చూపబడినవి. క్రీ.పూ. 106 సం॥ ప్రతి మూడు సంవత్సరములకు ఒక నెల ఎక్కువగాను, 19 సంవత్సరములలో మరోక నెల ఎక్కువగాను మొత్తము 7 నెలలు ఎక్కువగా లెక్కించుట ద్వారా యూదుల సంవత్సరము సవరించబడినవి. యూదుల పరిపాలన కాలమును లెక్కించునప్పుడు పాలన ప్రారంభించిన సంవత్సరమును, ముగించిన సంవత్సరమును, రెండింటిని లెక్కింతురు.

## (బి. 4 యూదారాజులు -8 మంది ఇశ్రాయేలు రాజులు)

| నెం | 2దిన వృత్తాంతములు 10-20 అధ్యా. | యూదారాజులు కాలము క్రీ.పూ. 934-586 | 1రా. గ్రంధము 12-22 అధ్యా. | ప్రవక్తలు | ఇశ్రాయేలు రాజుల పేర్లు క్రీ.పూ 934-721 | 1రా॥ గ్రంధము 12-22 అధ్యా. |
|---|---|---|---|---|---|---|
| 1. | 10-12 అధ్యా | రెహబాము (చె) | 12-14అధ్యా | | 1. యరోబాము (చె) | 12:15-15:24 |
| | | 934-917=17సం॥ | | | 934-913= 22 సం॥(934-913) | |
| | | (934-918) | | | 2. నాదాబు (చె) | |
| | 15:25-32 | 2. | 13-14 అధ్యా | అబీయా (చె) | | 15.1-8 అధ్యా |
| | | | | | 913-912=2సం॥ (913-912) | |
| | | 917-915=3సం॥ | | | 3. బయెషా (చె) | 16:1-7 |
| | | (918-916) | | | 912-889 = 24సం॥ (912-891) .. | |
| 3. | 15-16 అధ్యా. | ఆసా (మ) | | | 4. ఏలా (చె) | 16:8-14 |
| | | 915-875=41సం॥ | 15:9-24వ | | 5.889-888=2సం॥(891-890) | |
| | | (916-878) .. | | | 5.జిమ్రీ (చె) | 16:15-22 |
| | | | | | 888=7రోజులు (890) | |
| | | | | | 6. ఒమ్రీ (చె) | 16:23-28 |
| 4. | 17-20అ. | యెహోషాపాతు (మ) | 15-22అ | | 888-877=12సం॥(890-880) | |
| | | 875-851=25సం॥ | | ఏలియా | 7. ఆహాబు (చె) | 16:28-22:50 |
| | | (878-855) . | | 880-858 | 877-856=22సం॥(880-860) . | |
| | | | | | 8. అహాజ్య (చె) | 22:51-2వరా॥2అ |
| | | | | | 856-855=2సం॥ (860-859) . | |

## సి. (8మంది యూదా రాజులు - 11. మంది ఇశ్రాయేలు రాజులు)

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 5. | 21అ. | యెహోరాము (చె) | 2వ రాజులు | | 9. యెహోరాము (చె) | 3:17-9:24 |
| | | 851-844=8సం॥ | 8:16-24 | | 855-844=12సం॥(859-848) | |
| | | (855-848) | | ఎలీషా | 10. యెహు (చె) | 9:2-10:34 |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 6. | 22అ | అహజ్య (చె) | 8:25-9:27 | 858-809 | 844-817=28సం॥(848-822). | |
| | | 844(848)=1సం॥ | | | 11. యెహో యహాజు (చె) | 13:1-9 |
| 7. | 22-10 | అతల్యా (చె) | 11అ | | 817-803=15సం॥ 822-809). | |
| | 23-21అ | 844-839=6సం॥ | | | 12. యెహోయాషు (చె) | 13:10-14:22 |
| | | (848-843) | | | 803-788=16=సం॥(809-795). | |
| 8. | 24అ | యోవాషు (మ) | 12అ | యోనా | 13. యరోబాము (చె) | 14:23-15:7 |
| | | 839-800=40సం॥ | | 780 | 788-748=41సం॥(795-756). | |
| | | (843-806).. | | హోషేయ | 14.జెకర్యా (చె) | 15:8-12వ |
| 9. | 25అ | అమజ్యా (మ) | 14అ | 760-705 | 748,6నెలలు (756) | |
| | | 800-772=29సం॥ | | అమోసు | 15. షల్లూము (చె) | |
| 15:13-16వ | | | | | | |
| | | (806-779). | | 750 | 748,1నెల(756) | |
| | | | | మీకా | | |
| 10. | 26అ | ఉజ్జియా-అజర్యా (మ) | 5:1-31 | 750-725 | 16.మెనహేము (చె) | 15:17-22 |
| | | 787-736=52సం॥ | | యోవేలు | 748-739=10సం॥(756-747). | |
| | | (779-729)..? | | 750 | 17. పెకహ్యా (చె) | 15:23-26 |
| 11. | 27అ | యోతాము (మ)? | 15:30-38 | యెషయా | 739-738=2సం॥(747-746) | |
| | | 749-734=16సం॥ | | 750-690 | ఉత్తర ఇశ్రాయేలీయులు 732లో | |
| | | (743-728) | | | అష్షూరుకు మొదటసారి చెరకు వెళ్ళుట. | |
| 12. | 28అ | అహాజు (చె)? | 16అ | | 18. పెకహు (చె) | |
| 15:27-16అ | | | | | | |
| | | 741-726=16సం॥ | | | 748-730=20సం॥(746-728). | |
| | | (728-714). | | | 19. హోషేయ (చె) | 17:18-17అ |
| | | | | | 730-721=9సం॥ (728-721). | |

-- ఉజ్జియా, యోతాము, ఆహాజు-
పెకహుల పాలనలు తమ తండ్రుల పాలనతో కలిసినవి తలంతురు.
కాని బ్రాకెట్లులో చూపిబడిన పాలన కాలములలో ఉజ్జియా కుష్ఠురోగి కాగ కుమారుడైన
యోతాము ఒక్కడు మాత్రమే 14సం॥ తండ్రితో పాటు రాజుగా నుండెను.

దక్షిణ ఇశ్రాయేలీయులు 721లో అష్షూరుకు రెండవసారి చెరకు వెళ్ళుట.

# ఇశ్రాయేలు రాజుల చరిత్ర పటము (క్రీ.పూ.) అందరు చెడ్డవారు

| పేరు | అర్థము | పరిపాలన | వాక్యభాగము | ఆయా పరిపాలనలో జరిగిన ముఖ్యమైన సంఘటనలు |
|---|---|---|---|---|
| యెహు | ఆయన యెహోవా | 28 సం॥లు (848-822) | 2 రా 9:1-10:36 | ఆహాబు సంతతివారందరిని, బయలు పూజారులందరిని చంపెను. గాని యరోబాము స్థాపించిన దూడ పూజను అనుసరించెను. ఇశ్రాయేలీయుల దేశము చాలా మట్టుకు ఆరామీయుల పాలైనది. 10:33. |
| యెహోవాహాజు | యెహోవాపట్టుకొనును | 15 సం॥లు (822-809) | 2 రా 13:1-9 | ప్రజలు ఆరామీయులచే బాదింపబడిరి. గాని దేవుడు వారి యెడల ఆరామీయులను 3 సార్లు జయించెను. |
| యెహోయాము | యెహోవా ప్రాకుడు | 16 సం॥ (809-795) | 2 రా 13:10-25 | |
| యరోబాము ॥ | విస్తరణ - పోట్లాట | 41 సం॥లు (785-756) | 2 రా 14:23-29 | దేశమును చాలా అభివృద్ధి చేసి రాజ్యమును స్థిరపరచెను. శత్రువులమీద జయము పొంది మరల ఎప్పటివలె సరిహద్దులను ఏర్పరచెను. |
| జెకర్యా | యెహోవాస్మరించును | 6 నెలలు (756) | 2 రా 15:8-9 | అతడు చంపబడెను. |
| షల్లూము | ప్రతీకారము | 1 నెల (756) | 2 రా 15:10-15 | .... |
| మెనహేము | ఆదరణకర్త | 10 సం॥లు (756-747) | 2 రా 15:16-20 | అష్షూరీయులు ఇశ్రాయేలీయుల దేశముపై దండెత్తగా ఈ రాజు వారికి డబ్బు ఇచ్చినందున వారు తిరిగి వెళ్ళిరి. |
| పెకహ్యా | యెహోవా విముక్తి | 2 సం॥లు (747-746) | 2 రా 15:21-26 | .... |
| పెకహు | విముక్తి | 20 సం॥లు (746-728) | 2 రా 15:27-31 | అష్షూరీయులు మరల దండెత్తి ఆ దేశములోని అనేక గ్రామములు పాడుచేసి అనేకమందిని ఖైదీలుగా తీసికొనిపోయిరి. |
| హోషేయ | యెహోవా రక్షించును | 9 సం॥లు (728-721) | 2 రా 17:1-6 | ఇశ్రాయేలీ దేశము అష్షూరియులచే ఓడింపబడి వేర్వేరు జాతులవారు వచ్చి నివాసముచేసిరి. ఈ విధముగా వారు శేషించిన ఇశ్రాయేలీయులను వివాహమాడగా అక్కడ మిశ్రిత జనము ఉద్భవించెను. వారే సమరయులు. |

గమనిక : పాలన ప్రారంభము, ముగింపు సం॥ రెండింటిని పాలన కాలముగా లెక్కింతురు. యూదుల సంవత్సరమునకు 354 దినాలు. వీటిని మన వాడుకలోని ఇంగ్లీషు సం॥ చూచినపుడు ఎక్కడ ఎన్ని సం॥లు తగ్గినవో అన్ని దూరం చూపబడినవి.

# ఇశ్రాయేలు రాజుల చరిత్ర పటము (క్రీపూ.) అందరు చెడ్డవారు

| పేరు | అర్థము | పరిపాలన | వాక్యభాగము | ఆయా పరిపాలనలో జరిగిన ముఖ్యమైన సంఘటనలు |
|---|---|---|---|---|
| | | **యేక రాజ్యము**<br>॥ సమూ–। రాజు ।–॥అ.। దిన<br>**ఇశ్రాయేలు - 10 గోత్రములు** | | సౌలు–40 సం॥ దావీదు - 40 సం॥ సొలోమోను 40 సం॥<br>1050-1011 1011-972 972-933/934<br>అతడు 2 బంగారపు దూడలు చేసి, అవి యెహోవా వాహనములని చెప్పి, 10 గోత్రములను చెడుతనములోనికి నడిపించినాడు. యెరూషలేమునకు ఇశ్రాయేలీయులు పండుగలకు వెళ్ళకుండునట్లు దాను–బేతేలులో నూతన పూజాపద్ధతులు స్థాపించెను. తరచుగా ఇశ్రాయేలీయులకును యూదా వారికిని యుద్ధములు జరిగెను. |
| యరోబాము | విస్తరణ–పోట్లాట | 22 సం॥లు (934-913 | 1 రాజు 12:1-14:2<br>2 దినవృ 10:1-13:2 | |
| నాదాబు | దాతృత్వము | 2 సం॥లు (913-912) | 1 రాజు 15:25-27 | |
| బయెూషా | ధైర్యశాలి | 24 సం॥లు (912-891) | 1 రాజు 15:25-27 | |
| ఏలా | సింధూరవృక్షం | 2 సం॥లు (891-890) | 1 రాజు 16:8-10 | |
| జిమ్రి | కీర్తికెక్కినవాడు | 7 దినములు (890) | 1 రాజు 16:11-20 | |
| ఒమ్రి | యెహోవాదాసుడు | 12 సం॥లు (890-880) | 1 రాజు 16:22-29 | షోమ్రోను పట్టణమును కట్టించినవాడు తరువాత అది రాజధాని అయ్యెను తదుపరి అది సమరయ అని పిలువబడెను. |
| అహాబు | పెద్దతండ్రి | 22 సం॥లు (890-860) | 1 రాజు 16:28-22:41<br>1 రాజు 22:51-52 | అహాబుద్వార అన్యుల దేశపు బయలుదేవతపూజ దేశీయపూజగా స్థాపించబడినది. ఏలీయా దేవుని పక్షమున నిలిచెను సిరియా వారితో (అరామీయులతో) యుద్ధములు చేసెను. |
| అహజ్యా | యెహోవా స్థిరపరచును | 2 సం॥లు (860-859) | 2 రాజు 1:1-18 | మోయాబీయులు తిరుగుబాటు చేసిరి. షోమ్రోను సిరియా వారిచేత ముట్టడి చేయబడెను. రాజు వ్యాధిగ్రస్తుడుగా మరణించెను. |
| యెహోరాము | యెహోవా మహోన్నతుడు | 12 సం॥లు(859-848) | 2 రాజు 3:1-9,26 | ఎలీషా రాజుకు యుద్ధములో సలహాలు ఇచ్చెను. ప్రవక్తల ఆశ్రమమును నిర్వహించిన. సిరియన్ వారు ఇశ్రాయేలీయులను బాధించి తరచుగా పలు దిశలకు వారిని బానిసలుగా చెరగొనిపోయిరి. |

## యూదా రాజులు - 2 గోత్రములు (క్రీపూ.) మంచి రాజులు - మందిరము - గర్వము, రౌద్రము, మాట వినకు... గమనించండి.

| పేరు | అర్థము | పరిపాలన | వాక్యభాగము | ఆయా పరిపాలనలో జరిగిన ముఖ్యమైన సంఘటనలు |
|---|---|---|---|---|
| రెహబాము (చెడు) | జనులు విస్తరించుట | 17 సం॥లు (934-918) | ॥ దిన 10-12 అ | అతడు ఇశ్రాయేలీయుల మీద ఎక్కువ భారములు మోపగోరెను. కాబట్టి వారు తిరగబడి తమకు యరోబామును రాజుగా చేసికొని 10 గోత్రములు వారు వేరైపోయిరి. |
| అబీయా (చెడు) | యెహోవా నా తండ్రి | 3 సం॥లు (918-916) | ι రాజు15 అ, ॥ది 13-14అ | 10 గోత్రములపై యుద్ధము చేసి వారిని గెలిచెను. |
| ఆసా (మంచి) | వైద్యుడు | 41 సం॥లు (916-878) | ι రా 15:7-24 | యూదా వారిని హెచ్చరించి దేవుని మార్గములయందు నడిపించి విగ్రహములను దేవతాస్తంభములను తొలగించి దేవుని సంతోష పరిచెను. గాని తుదకు దేవుని విడిచి యుద్ధకాలమందు, రోగియైనప్పుడు అన్యుల సహాయము పొందెను. 15:8లో మందిర బలిపీఠమును మరలా కట్టించెను. 16:10లో రౌద్రము. |
| యెహోషాపాతు (మంచి) | యెహోవా న్యాయాధిపతి | 25 సం॥లు (878-855) | ॥దిన 7:1-20:37, 21 | దేశ ప్రజలను దేవుని మార్గములయందునడిపించెను. మందిరమందు బోధ నేర్పరచెను (17:7) చివరలో దుర్మార్గ ప్రవర్తన (20:25). |
| యెహోరాము (చెడు) | యెహోవా మహోన్నతుడు | 8 సం.లు (855-848) | ॥రా 8:16-24 | దుర్మార్గుడైన అహాబుతోసంధిచేసెను. మోయాబీయులమీద యుద్ధము చేసి దేవుని మీదనే ఆధారపడి జయము పొందెను. శత్రువులచేత బాధింపబడెను. వారు యెరూషలేములోని ఆస్తియంతటిని అతని కుమారులందరిని తీసికొనిపోయిరి. |
| అహజ్యా (చెడు) | యెహోవా స్థిరపరచువాడు | 1 సం. 848 | ॥ది 22:2-9 | |
| అతల్యా (చెడు) | యెహోవా బోధ-సహాయ | 6 సం.లు (848-843) | ॥ది 22:10-22:21 | రాజ కుమారులందరిని చంపి రాజ్యముఏలెను. |
| యోవాషు (మంచి) | యెహోవా ప్రాపకుడు | 40 సం.లు (843-806) | ॥ ది 22:10-24:21 | దేవుని మందిరమునకు మరమ్మత్తులు చేయించి ఆయన మార్గములయందు నడిచెను, గాని తుదకు దేవుని విడిచిపెట్టి విగ్రహములను పూజించి నందున శత్రువుల చేతికి అప్పగించబడెను. తరువాత చంపబడెను. మందిర ఆవరణములో ప్రవక్తను చంపించెను. 24:23. |
| అమజ్యా (మంచి) | యెహోవా శక్తిమంతుడు | 29 సం॥లు (806-779) | ι ది 25:1-28<br>ι ది 14:1-20 | ఇశ్రాయేలీయులు (10 గోత్రములు) దేవుని మందిరములోని బంగారమును, వెండిని షోమ్రోనుకు తీసికొనిపోయిరి. యుద్ధములు. గర్వము (25:18) |

# యూదా రాజులు - 2 గోత్రములు (క్రీ.పూ.)

| పేరు | అర్థము | పరిపాలన | వాక్యభాగము | ఆయా పరిపాలనలో జరిగిన ముఖ్యమైన సంఘటనలు |
|---|---|---|---|---|
| ఉజ్జియా (మంచి) | యెహోవా యొనాబలం | 52 సం. (779-729) | 2 దిన 26:1-23 | యెరూషలేము గుమ్మములు దిట్టపరచెను. (26:9) మనసులో గర్వించి 26:16 రౌద్రుడై 26:19 దేశమునకు అనేక విధములుగా అభివృద్ధితో నడిపించెను. గాని అతడు స్థిరపడిన తరువాత యాజకత్వము వహించగా కుష్ఠరోగి అయెను. |
| యోతాము (మంచి) | యెహోవా పరిపూర్ణుడు | 16 సం॥ (743-728) | 2 దిన 27:1-9,12,38 | మందిర ద్వారము కట్టించెను 27:13) |
| అహాజు (చెడు) | సొత్తుగలవాడు | 16 సం. (728-714) | 2 రా 16:1-22 | శత్రువులు దండెత్తగా అష్షూరీయుల సహాయము కోరెను. గాని వారతనిని ఎక్కువగా బాధించిరి. కేవలము విగ్రహారాధికుడు. |
| హిజ్కియా (మంచి) | యెహోవాబలము గలవాడు | 29 సం॥ (714-687) | 2 ది 29:1-32:33<br>2రా 18:1-20:2-1<br>యెషయా 36అ. 39అ | గొప్ప ఉజ్జీవము కల్గించెను. దేవుని మందిరము బాగుచేయించి తన ప్రార్థనా శక్తిని బట్టి ముట్టడి చేయుచున్న అష్షూరీయులను జయించి దేవుని ఆశీర్వాదము అన్నిటియందు పొందినవాడు. గర్వించి (32:25) |
| - | | | | |
| మనష్షె (చెడు) | మరచిపోవుట | 55 సం. (687-636) | 2 ది 33:1-20<br>2 రా 21:1-17 | చాల చెడ్డ క్రియలు జరిపించి, విగ్రహారాధన స్థాపించి దేవుని మాట తృణీకరించెను. చెరలో నుండగా పశ్చాత్తాపపడి విడుదల నొందెను. |
| ఆమోను (చెడు) | నమ్మకస్తుడు | 2 సం. (636-635) | 2 రా 21:18-22 | .... |
| యోషీయా (మంచి) | యెహోవా బాగుచేయుట | 31సం. (635-607) | 2 ది. 34:1-35:22<br>రా 22:1-23:30 | దేవుని మందిరము బాగుచేయుచుండగా గ్రంథపుచుట్టలు కనబడినవి. వాటిని చదివి వాటిలో నున్న ఆజ్ఞల ప్రకారము దేశమును నడిపించి గొప్ప ఉజ్జీవము కలుగజేసెను. (దేవుని మాట వినక (35:22). |
| యెహోయహాజు (చెడు) | యెహోవా పట్టుకొనును | 3 నెలలు 608/607 | 2 ది 36:1-7<br>2 రా 23:30-33 | ఐగుప్తు రాజు అతనిని బంధించి తన దేశమునకు తీసికొనిపోయెను. |
| యెహోయాకీము | యెహోవా స్థాపించును | 11 సం॥ 608/607-597 | 2 ది 36:5-23 | బాబెలు దేశమునకు నెబుకద్నెజరుచే చెరగొనిపోబడిన మొదటి జట్టులోని రాజకుమారులలో యితడునుకలడు. 597లో రెండవ చెర. |
| యెహోయాకీము | " | 3 నెలలు (597) | 2 రా 24:6-10 | |
| సిద్కియా | యెహోవా నీతి | 11 సం., (597-586) | 2 దిన 36:11-21 | సిద్కియా నెబుకద్నెజరు మీద తిరుగుబాటు చేసినందున యూదా వారందరు మూడవదిగా చెరగా కొనిపోబడి యెరూషలేము పూర్తిగా నాశనము చేయబడెను. |

బబులోనుకు చెరగా తీసికొనిపోబడుట 586 బి.సి / 597/606 చెర 70 సంవత్సరముల తరువాత శేషించిన వారు తిరిగి వచ్చుట 536.

## డి. ఎనిమిది మంది యూదారాజులు

| వరు నెం. | రెండవ దినవృత్తాంతము | 8 మంది యూదారాజులు | 2వ రాజుల గ్రంథము | -ప్రవక్తలు |
|---|---|---|---|---|
| 13. | 29-32అ | హిజ్కియా (మ)<br>726-697=29సం॥<br>(714-687) . | 18-20అ. | - |
| 14. | 33అ | మనష్షే (చె)<br>697-642=55సం॥<br>(687-636) ... | 21:1-18 | |
| 15 | 33:21-25అ | ఆమోను (చె)<br>641-640=2సం॥<br>(636-635) | 21:18-26 | - |
| 16. | 34-35అ | యోషీయా (మ)<br>639-608=31సం॥<br>(636-608) .. | 22:1-23:30 | నహూము<br>630 |
| 17. | 36:1-4 | యెహోయాహాజు (చె)<br>608(3నెలలు) | 23:31-35 | యిర్మియా<br>626-586 |
| 18. | 36:5-8 | యెహోయాకీము (చె)<br>608-597=11సం॥<br>క్రీ.పూ. 606బబూలోనుకు మొదటి చెర | 23:36-24:7 | జెఫన్యా<br>625-608<br>హబక్కూకు |
| 19. | 36:9-10అ | యెహోయాకీను (చె)<br>క్రీ.పూ. 597లో<br>బబులోను రెండవ చెర | 24:8-17 | 607 |
| 20. | 36-11-23అ | సిద్కియా (చె)<br>597-586=11సం॥<br>క్రీ.పూ. 586లో బబులోనుకు మూడవ చెర | 24:18-25 | యెహెజ్కేలు<br>592-572<br>దానియేలు<br>606-530. |

# ఎజ్రా-నెహెమ్యా-ఎస్తేరు గ్రంథముల పరిచయము

ముందుగా పాతనిబంధన గ్రంథ సంక్షిప్త వివరణ చూద్దాము. ఆదికాండము నందు ఆదాము నుండి యాకోబు కుమారుడైన యోసేపు వరకు వ్రాయబడింది. యాకోబు వంశావళి ఇశ్రాయేలీయులనుబడిరి. క్రీ.పూ. 1800-1400 వరకు ఐగుప్తువారు ప్రపంచమును పాలించిరి. మోషే నిర్గమకాండం మొదటిలో ఐగుప్తులో జన్మించాడు. ఆదాము నుండి మోషే పుట్టుక వరకు దాదాపు 2500 సంవత్సరములు (క్రీ.పూ. 4000-1440) దేవుడు మనస్సాక్షితోను, మానవ పాలనతోను, కుటుంబ పితరుల నాయకత్వంలో ప్రజలను నడిపించాడు.

తర్వాత నిర్గమకాండము నుండి ద్వితీయోపదేశకాండము వరకు క్రీ.పూ. 1440లో 80 ఏండ్ల వయసులో నున్న మోషే నాయకత్వంలో 40 ఏండ్లు (క్రీ.పూ. 1440-1400) దేవుడు తన ప్రజలను అరణ్యములో నడిపించాడు. 1. క్రీ.పూ. 1440 మొదటి సం॥ ఆరవనెల ప్రారంభము నుండి పన్రెండవనెల వరకు ఏడు నెలల కాలములో ప్రత్యక్ష గుడారము మోషే ద్వారా నిర్మించబడెను. యెహోషువ ద్వారా సుమారు 25-30 ఏండ్లు (1400-1370) కనాను దేశమును స్వతంత్రించు కొనునట్లు చేసాడు. తర్వాత సుమారు 310 సంవత్సరాలు న్యాయాధిపతుల గ్రంథంలోనున్న న్యాయాధిపతుల ద్వారాను, చివరి న్యాయాధిపతియైన సమూయేలు ద్వారాను సుమారు 350 ఏండ్లు (క్రీ.పూ. 1370-1020) తన ప్రజలను కాపాడాడు.

ప్రజల కోరికపై సౌలును రాజుగా చేసి 40 సంవత్సరాలు (క్రీ.పూ. 1050-1010) గిబియా నుండి పరిపాలించాడు. తదుపరి దావీదును ఎన్నుకొని 40 సంవత్సరాలు (క్రీ.పూ. 1010-970) హెబ్రోను, యెరూషలేము నుండి పాలించాడు. దావీదు పితరుల కుటుంబ చరిత్ర రూతు గ్రంథ మందు కలదు. పిమ్మట సొలొమోనును నియమించి మరి 40 సంవత్సరాలు (క్రీ.పూ.970-930) పరిపాలించాడు. 2. సొలొమోను తన పాలనలో నాల్గవ. సం॥ నుండి 11. సం॥ వరకు అనగా క్రీ.పూ. 967 – 960 వరకు ఏడేండ్లలో యెరూషలేములో మందిరమును కట్టాడు. క్రీ.పూ. 959లో ప్రతిష్ఠించాడు. సౌలు, దావీదుల పరిపాలనలు సమూయేలు రెండు గ్రంథాలలోను, సొలొమోను పాలన మొదటి రాజుల గ్రంథములో కలవు.

తర్వాత క్రీ.పూ. 930/933లో రాజ్యము రెండు భాగాలైంది. పైన ఉన్న 10 గోత్రముల ఇశ్రాయేలు వారిని షోమ్రోను, తిర్సాల నుండి 19మంది రాజుల ద్వారా 210 సంవత్సరాలు (క్రీ.పూ. 933-721) పాలించాడు. వీరందరు విగ్రహారాధికులై నందున యెషయా, హోషేయా, ఆమోసు, మీకాల ద్వారా ప్రవక్తల గ్రంథములందు హెచ్చరించాడు. అయినను మారు మనస్సు పొందనందున దేవుడు వీరిని క్రీ.పూ. 732, 721లలో రెండు విడతలుగా అష్షూరు చెరకు అప్పగించాడు. వీరు నేటికి తిరిగిరాలేదు. అవి అష్షూరీయులు ప్రపంచమును పాలించిన దినాలు (క్రీ.పూ.900-606)

క్రింద ఉన్న యూదా, బెన్యామీను రెండు గోత్రముల వారిని యెరూషలేము నుండి 20 మంది రాజుల ద్వారా సుమారు 350 సం॥ పరిపాలించాడు. వీరిలో 8 మంది మంచివారు. 12 మంది చెడ్డవారు. వీరి చెడుతనమును బట్టి వీరిని కూడా దేవుడు 70 ఏండ్లు (క్రీ.పూ.

606-536,) బబులోను చెరకు పంపాడు. ఆ 70 ఏండ్లు బబులోను వారు ప్రపంచమును పాలించిరి. సొలొమోను మందిరమును నిర్మించి, ప్రతిష్ఠించిన క్రీ.పూ. 959 నుండి క్రీ.పూ. 516 వరకు 442 సంవత్సరములలో 70 విశ్రాంతి సంవత్సరములు యూదులు బాకీపడి నందున క్రీ.పూ. 606 నుండి క్రీ.పూ. 536 వరకు (కొన్ని ప్రాంతాలలో 586-516 వరకు) భూమి విశ్రాంతిని పొందినది. ఇశ్రాయేలు, యూదా, పరిపాలనలు 1,2 రాజులు, 1,2 దినవృత్తాంతములందు కలవు.

యూదా వారిని కూడా మూడు దఫాలుగా (క్రీ.పూ. 606,597,586) బబులోనుకు చెరకు పంపాడు. మొదటి చెరలో (క్రీ.పూ. 606) ప్రముఖులైన దానియేలు, షద్రకు, మేషాకు, అబేద్నెగో ఉన్నారు. (దాని 1:1-7) రెండవ సారి చెరలో (597) అత్యంత ప్రముఖుడైన యెహెజ్కేలు ఉన్నాడు. (యెహె40:1) మూడవ విడత చెరలో (586) మందిరము, యెరూషలేము ప్రాకారము పడగొట్టబడ్డాయి. వీరి పాపాల గురించి, చెరల గురించి యెషయా, యిర్మీయా, విలాపవాక్యముల్లు, యెహెజ్కేలు, దానియేలు, యోవేలు, హబక్కూకు, జెఫన్యా ప్రవక్తల గ్రంథాలలో కలవు. పడిపోయిన మందిర నిర్మాణ వివరములు ఎజ్రా, హగ్గయి, జెకర్యా గ్రంథములందు కలవు. నెహెమ్యా గ్రంథమందు పట్టణ ప్రాకార నిర్మాణ వివరములు కలవు. బబులోను పాలన తరువాత మాదీయ పారశీకులు క్రీ.పూ. 536-330 వరకు ప్రపంచమును పాలించిరి. బబులోను చెర ముగిసిన పిదప క్రీ.పూ. 536లో జెరుబ్బాబేలు, యెహోషువల నాయకత్వంలో దాదాపు 50 వేల మంది యూదులను **ఎజ్రా 1-2 అధ్యాయములలో యెరూషలేముకు 1000 మైళ్ళు నడిపించాడు.** క్రీ.పూ. 535లో పారశీకరాజైన కోరేషు అజ్ఞాప్రకారము **మందిరము పునాది 3వ అధ్యాయములో వేయబడింది.** శత్రువుల వలన **నాల్గవ అధ్యాయములో పని ఆగింది.** 15 సంవత్సరముల తర్వాత క్రీ.పూ. 520లో హగ్గయి, జెకర్యాల ప్రోత్సాహంలో ఆగిన పనిని **ఐదవ అధ్యాయములో తిరిగి ప్రారంభించారు.**

3. క్రీ.పూ. 535-515 వరకు జెరుబ్బాబేలుచే 21 ఏండ్లు మందిరము నిర్మించబడింది. **6వ అధ్యాయములో మందిరము ప్రతిష్ఠించబడింది.** (ఎజ్రా 6:15)

క్రీ.పూ. 465లో అర్తహషస్త రాజయ్యాడు. ఇతని పరిపాలనలో క్రీ.పూ. 457లో ఎజ్రా 1756 మంది పనివారితో వచ్చి **ఎజ్రా ఏడవ అధ్యాయము నుండి ఎనిమిదవ అధ్యాయము వరకు మందిరమును అలంకరించి, పనివారలను నియమించుటకు** దేవుడు తోడ్పడ్డాడు. **9-10 అధ్యాయములలో ప్రార్థనతో యూదావారి జీవితములు దిద్దబడినవి.** మందిర నిర్మాణము జెరుబ్బాబేలు, యెహోషువల ద్వారా జరిగినది. మందిర అలంకరణ ఎజ్రాచే జరిగినది. వివరములు ఎజ్రా గ్రంథము నందు కలవు.

అహష్వేరోషు క్రీ.పూ. 485లో రాజై 479లో **ఎస్తేరును రాణిగా ఎస్తేరు గ్రంథము మొదటి రెండు అధ్యాయములలో చేసుకున్నాడు. మూడవ అధ్యాయములో మంత్రి యైన హామాను కుట్రను బట్టి యూదులు చంపబడవలెనని రాజు ఆజ్ఞాపించగా ఎస్తేరు 4,5 అధ్యాయములలో రాజుకు మనవి చేసినది. 6,7 అధ్యాయములలో హామాను చంపబడెను. 8-10 అధ్యాయములలో యూదులు విడుదల పొందిరి. మొర్దెకై ప్రధాని మంత్రియై యూదుల క్షేమాన్ని విచారించాడు.** వివరములు ఎస్తేరు గ్రంథంలో చూడగలము.

# ఎజ్రా గ్రంథవిభజన 6+7= 10అధ్యాయాలు

గ్రంథకర్త : ఎజ్రా                                        కాలం : **536-457 = 80 సం॥**

**ఎజ్రా అనగా సహాయం అని అర్థం. రోమా 8:26 ప్రకారం పరిశుద్ధాత్మకు గుర్తు.**

**విభజన**

1-6అ : **మందిరము కట్టుట.** 7-10 అ : **అలంకరణ** (దిద్దుబాటు)

***1-2 అ : యెరూషలేమునకు ప్రయాణం***

1అ. పనికి సిద్ధపాటు :- క్రీ.పూ. 536లో మందిరం కట్టవలెనని పారసీకుడగు కోరెషుకు దేవుడు ఆజ్ఞాపించగా ఉపకరణములను తీసుకుని యెహోషువ, జెరుబ్బాబెలుల నాయకత్వంలో 49, 897 మంది ప్రజలు బయలుదేరుట. (11వ)

2అ.పనికి **ప్రయాణము** :- యెరూషలేమునకు వెళ్ళినవారి వివరాలు, తెచ్చిన సామాగ్రి వివరాలు. (64వ)

3అ. పని ప్రారంభం :- బయలుదేరివచ్చిన వారు ముందుగా బలిపీఠమును కట్టి బలులనర్పించిరి. 20సం॥ పైగల లేవీయులందరిని పనికి నియమించి దేవున్ని స్తుతించుచూ మందిరం పునాదివేసిరి. (8వ)

***4-5అ.పనికి ఆటంకాలు***

4అ. ఆటంకముల మధ్య పని నిలిచిపోవుట :- విరోధులైన వారు అర్తహషస్త రాజుకు అబద్ధములు చెప్పి పని అగిపోవునట్లు చేయగా క్రీ.పూ. 535-520 వరకు 15 సం॥ పని ఆగిపోయెను. (24వ)

5అ.ఆటంకముల మధ్య పని మరలా ప్రారంభం :- క్రీ.పూ. 520లో హగ్గయి, జెకర్యాల పురికొల్పుతో 15 సం॥రాలు ఆగిన మందిరపుపని ప్రారంభం. (2వ)

**6 అ. పనిసమాప్తము :-** 6:15 వచనం ప్రకారం దర్యావేషు రాజు ఏలుబడియందు 6వ సం॥ అనగా క్రీ.పూ. 515 సం॥లో మందిరపు పని సమాప్తి చేయబడెను. ప్రతిష్ఠింపబడి పస్కాపండుగ పులియని రొట్టెల పండుగలు జరుపుకొనిరి.

***7-8 అ. పని, పనివారలు- అలంకరణ***

7 అ. పనివారల నియామకము :- ధర్మశాస్త్రమందు ప్రవీణత కలిగి పరిశోధించిన ఎజ్రాను దేవుడు నియమించి బబులోను నుండి అర్తహషస్త కాలంలో యెరూషలేమునకు పంపాడు. క్రీ.పూ. 457లో ఎజ్రా 1756 మంది పనివారలతో బయలు దేరి వచ్చి యాజకులను లేవీయులను ఉపదేశకులను సహాయకులైన నెతీనీయులను నియమించి మందిరం అలంకరించాడు. మందిరం కార్యక్రమ విధులు కూడా నియమించాడు. (27వ)

8అ. పనివారిని ప్రత్యేకించి పరికరములు అప్పగించుట :- యాజకులను మందిరం పరికరములు తీసుకుని యెరూషలేమునకు వచ్చి మందిరమునందుంచుట. (36వ)

***9. అ. ప్రార్థన*** :- ఎజ్రా యాజకులతోను, జనములతోను, కలిసి సమాజము యొక్క పవిత్రత కొరకై ప్రార్థించెను. (15వ)

***10అ. పవిత్రత-దిద్దుబాటు*** :- యూదా బెన్యామీనీయుల వారు, యాజకులు, లేవీయులు, గాయకులు ద్వారపాలకులు తమపాపము ఒప్పుకొనుచూ, జీవితములు దిద్దుకొనుట. (17వ)

# నెహెమ్యా గ్రంథవిభజన 6+7= 13 అధ్యాయాలు

గ్రంథకర్త : నెహెమ్యా కాలము : **445-425 = 20** సం॥

**నెహెమ్యా అనగా ఆదరణ అని అర్థం. యోహాను 14:26 ప్రకారము పరిశుద్ధాత్మకు గుర్తు.**

**విభజన**

1-6అ : యెరూషలేము ప్రాకారము కట్టుట 7-13అ : అలంకరణ (దిద్దుబాటు)

**1-2 అ : యెరూషలేమునకు ప్రయాణం**

**1అ. పనికి సిద్ధపాటు** :- పడిపోయిన ప్రాకారం గూర్చి వార్త విని ప్రార్థించి రాజుతో మనవి చేసి సిద్ధపడుట. (4వ)

**2అ. పనికి ప్రయాణము** :- రాజు యొక్క సెలవుతో యెరూషలేమునకు సామాగ్రితో ప్రయాణం. (9వ)

**3అ. పని ప్రారంభం :-** క్రీ.పూ. 445లో పట్టణ ప్రాకారాలను పలురకాలైన పనివారలతో కట్టుటకు ప్రారంభించుట. (1వ)

**4-5అ. పనికి ఆటంకాలు :-** 4అ. అటకంములు మధ్య పని కొనసాగుట :- శత్రువులైన సన్బల్లట్టు, టోబీయా, గేషెముద్వారా ఆటంకములు కలిగినను పని కొనసాగెను. (6వ)

5అ.స్వజనుల వలన ఆటంకాలు :- స్వజనులైన యూదుల వలన ఆటంకాలు కలిగినను మందిరం ప్రాకారపు పని కొనసాగెను. (16వ)

**6అ. పని సమాప్తము :-** 6:15 వచనం ప్రకారం 52 దినాలలో పని సమాప్తమాయెను.

**7-8అ. పని పనివారలు - అలంకరణ :-**

7అ. పనివారల నియామకము :- లేవీయులను, గాయకులను, పాలకులను నియమించి కోటకు అధిపతి అయిన హనానీ అధికారము క్రింద ఉండెను. (1వ)

8అ. పని వివరము :- ధర్మశాస్త్ర గ్రంథమును ఎజ్రా ఉ॥ నుండి మ॥ వరకు 13 మంది పనివారలతో చదివి వినిపించగా 13 మంది లేవీయులు తాత్పర్యము చెప్పిరి. యెహోషువ దినాలు మొదలుకొని ఎన్నడు జరుగనట్లు 7 దినములు పర్ణశాలల పండుగ జరిగెను. (17వ)

**9 అ. ప్రార్థన :-** నెహెమ్యా, జనులు, యాజకులతో కలసి ఉపవాసం ఉండి గోనెపట్ట కట్టుకొని పాపం ఒప్పుకొనుచూ దేవుని కార్యములు తలపోసుకొనుట.

**10 అ. పవిత్రత-దిద్దుబాటు :-** దేవుని మందిర కార్యక్రమ విషయాలలో యాజకులు, లేవీయులు, ద్వారపాలకులు గాయకులు అందరు కలసి స్థిరమైన నిబంధన చేసి వ్రాసుకుని ముద్రవేయుట.

11అ. అధికారులు పనివారలు యెరూషలేములోనే నివసించుటకై తీర్మానము చేసుకొనిరి. (1వ)

12అ. ప్రాకారములను క్రొత్త గీతములతో ప్రతిష్టించుకొనుట. (47వ)

13అ. క్రీ.పూ. 432లో నెహెమ్యా. అర్తహషస్త రాజును దర్శించి యెరూషలేముకు తిరిగివచ్చి మందిరంలోని యాజకుల, లేవీయుల పోషణ విషయమై దిద్దుబాటును క్రీ.పూ. 424 వరకు జరిగించెను. (13వ)

# యోబు గ్రంథపరిచయము

గ్రంథకర్త :- మోషే? కాలము :- క్రీ.పూ. 2000-1400

**ముఖ్య అంశము** :- విశ్వాసమునకు కలుగు పరీక్ష ఓర్పును పుట్టించును (యాకోబు 1:2) యోబు గ్రంథమందలి సంగతి యథార్థమైనగాథయా కాదా అని సందేహించువారు కలరు. యెహెజ్కెలు 14:14లో నోవహు, దానియేలు, యోబును ఈ ముగ్గురు అట్టి దేశములో ఉండినను అను వచనమును బట్టి యోబు చరిత్ర నిజముగా జరిగినదని, తెలిసికొనవలెను. క్రొత్త నిబంధన యందలి యాకోబు పత్రిక 5:11లో యోబు సహనమును గూర్చి వింటిరి, తెలిసికొంటిరి అనియున్నది. ధర్మశాస్త్రము, మందిరము అనబడు గుడారము, యూదుల ఆచారాలు, పండుగలు అను పదములు ఈ గ్రంథమందు లేనందున యోబు మోషే కంటే ముందు కాలమునకు చెందినవాడై యుండవచ్చును. యోబు ఊజు దేశవాసి ఆది 10:23లో ఊజు అనువ్యక్తి షేము సంతానమందు పుట్టినవాడు. ఆది 10:32లో నున్నట్లు వీరిలో నుండి జనములు భూమి మీద వ్యాపించెను. కనుక ఊజు సంతానము వ్యాపించిన ప్రాంతమే ఊజు దేశము. కనుక ఆది 7-8 అధ్యాయములలోని జలప్రళయము తరువాత, మోషే కంటె ముందు కాలమునకు చెందినవాడైనందున అబ్రహాము కాలమునకు కొంతముందు లేక వెనుక కాలమునకు చెందినవాడని అంగీకరించవచ్చును. పై కారణములను బట్టి మోషే ఈ గ్రంథమును వ్రాసెనని తలంచవచ్చును.

యోబు గ్రంథమందలి మొదటి రెండు అధ్యాయములలో 1:8, 2:3లో దేవుడు యోబును నాసేవకుడని పిలిచినందున యోబు దేవుని యందు విశ్వాసముంచిన వ్యక్తిగా చూచుచున్నాము. దేవుడు సాతానుతో యోబు **1) యథార్థ వర్తనుడు 2) న్యాయవంతుడు 3) దేవుని యందు భయభక్తులు కలవాడు 4) భూమి మీద చెడు తనమును విసర్జించినవాడు** అన్నాడు. కనుక యోబును ముందుగా సాతాను తన భార్య చేత శోధించాడు. యోబు 2:9లో తన భార్య యోబును యథార్థత వదలమని చెప్పినది. తరువాత 3-31 అధ్యాయములలో యోబు ముగ్గురు స్నేహితులగు 1) ఎలీఫజు 2) బిల్దదు 3) జోఫరు యోబుతో మూడు పర్యాయములు మాటలాడగా యోబు జవాబిచ్చాడు. 32-37 అధ్యాయములలో ఎలీహు అను దైవజనుడు మాటలాడుట కలదు. 38-42 అధ్యాయములలో దేవుడు యోబుకు ప్రత్యక్షమై మాటలాడి యోబును ఆశీర్వదించుట కలదు. ఈ భాగములందు. 1) యథార్థత, 2) న్యాయము 3) భయభక్తులు, 4) చెడుతనము, నీతి అను పదములు కనిపించును. యోబు గ్రంథమంతటిలో యథార్థత, న్యాయము భయభక్తులు, చెడుతనము లేకనీతి అను పదములు అనేక పర్యాయములు కనిపించుచున్నవి. కనుక దేవుడు ప్రస్తావించిన యోబు గుణములు విషయమై సాతాను యోబు భార్య ద్వారాను, స్నేహితుల ద్వారాను శోధించినట్లు గమనించగలము. 42:8లో నాసేవకుడైన యోబు యుక్తముగా పలికెను అన్నందున యోబు విషయము సాతాను సిగ్గుపడెను. దేవుడు యోబుకు రెండంతల ఆశీర్వాదమిచ్చాడు. యోబు అనుపేరుకు దేవుని తట్టు తిరుగువాడు అని అర్థము. శ్రమలు, బాధ, స్నేహితుల ద్వారా గలిబిలి అన్నిటిలో దేవుని తట్టు తిరిగెను. యోబు 1:21లో దేవుని స్తుతించుట, 42:6లో తన్నుతాను అసహ్యించుకొనుట దేవుని ఘనపరచుట, దేవుని తట్టు తిరుగుటను, యోబు యొక్క ఆత్మీయ ఎదుగుదలను తెలుపుచున్నది.

## యోబు గ్రంథ విభజన.

అధ్యాయములు 2+12+7+10+6+5=42 అధ్యా

1) 1-2 అధ్యా యోబును గూర్చి దేవుడిచ్చిన సాక్ష్యము - దేవుని సెలవుతో అపవాది యోబును శోధించుట.

2) 3-14అ. యోబు తన ముగ్గురు స్నేహితులతో మొదటిసారి ఉత్తర ప్రత్యుత్తరములు.

3) 15-21 అ. యోబు తన స్నేహితులతో రెండవసారి ఉత్తర ప్రత్యుత్తరములు.

4) 22-31అ. యోబు తన స్నేహితులతో మూడవసారి ఉత్తర ప్రత్యుత్తరములు.

5) 32-37 అ. ఎలీహు యోబు స్నేహితులతోను యోబుతోను మాటలాడుట.

6) 38-42 అ. దేవుడు యోబుకు తన్నుతాను ప్రత్యక్ష పరచుకొనుట-యోబును ఆశీర్వదించుట.

## <u>యోబు గ్రంథ విభజన</u>

అధ్యాయములు 2+12+7+5+5+6+5 = 42 అధ్యా.

**I 1-2 అధ్యా. యోబును గూర్చి దేవుడిచ్చిన సాక్ష్యము దేవుని సెలవుతోఅపవాది యోబును శోధించుట.**

1 అధ్యా : యోబును గూర్చిన పరిచయము (1-5వ) యోబును దేవుని సెలవుతో సాతాను మొదటిసారి శోధించుట యోబు యథార్థ పరుడుగా నుండుట (22వ).

2 అధ్యా : దేవుని సెలవు పొంది యోబును సాతాను రెండవసారి శోధన ప్రారంభించుట : యోబును ఆదరించుటకై ముగ్గురు స్నేహితులు వచ్చుట.

**II. 3-14 అధ్యా. యోబు ముగ్గురు స్నేహితులు యోబుతో మాటలాడుట-యోబు ప్రత్యుత్తరమిచ్చుట.**

3 అధ్యా : యోబు తన దుస్థితిని గూర్చి విలపించుట.

4 అధ్యా : స్నేహితుడైన ఎలీఫజు యోబుతో వినయము, పశ్చాత్తాపమును గూర్చి మొదటిసారి మాటలాడుట.

5 అధ్యా : ఎలీఫజు ఇంకనూ మాటలాడుట.

6 అధ్యా : యోబు ఎలీఫజుకు ప్రత్యుత్తరమిచ్చుట - తన బాధను గూర్చి ప్రశ్నించి, తనను గద్దింపక న్యాయముగా విచారించుడని కోరుకొనుట.

7. అధ్యా : యోబు ఇంకనూ ప్రత్యుత్తరమిచ్చుట.

8 అధ్యా : స్నేహితుడైన బిల్దదు యోబు యథార్థతను గూర్చి నిందించుచు మొదటిసారి యోబుతో మాటలాడుట.

9 అధ్యా : యోబు బిల్దదుకు దేవుని గొప్పతనమును గూర్చి ప్రత్యుత్తరమిచ్చుట.

10 అధ్యా : యోబు ఇంకనూ ప్రత్యుత్తరమిచ్చుట.

11 అధ్యా : స్నేహితుడైన జోఫరు యోబు దేవునితో సమాధాన పడవలెనని యోబుతో, మొదటిసారి మాటలాడుట.

12 అధ్యా : యోబు ప్రత్యుత్తరమిచ్చుట.

13 అధ్యా : ఇంకనూ ప్రత్యుత్తరమిచ్చుట.

14 అధ్యా : యోబు విమోచన కొరకే దేవునితో మాటలాడుట

**III, 15-21 అధ్యా. యోబు ముగ్గురు స్నేహితులు యోబుతో రెండవసారి మాటలాడుట - యోబు ప్రత్యుత్తరమిచ్చుట.**

15 అధ్యా : స్నేహితుడైన ఎలీఫజు యోబుతో రెండవసారి పూర్వికుల జ్ఞానమును తృణీకరించవద్దని మాటలాడుట.

16 అధ్యా : యోబు ఎలీఫజుకు ప్రత్యుత్తరమిచ్చుట - అసత్యనేరారోపణలకై దేవునికి మొరపెట్టుట.

17 అధ్యా : యోబు ఇంకనూ దేవునికి మొరపెట్టుట.

18 అధ్యా : స్నేహితుడైన బిల్దదు యోబుతో రెండవసారి మాటలాడుట.

19 అధ్యా : యోబు ప్రత్యుత్తరమిచ్చుట.

20 అధ్యా : స్నేహితుడైన జోఫరు యోబుతో రెండవసారి మాటలాడుట.

21 అధ్యా : యోబు ప్రత్యుత్తరమిచ్చుట.

**IV. 22-26 అధ్యా. యోబు మొదటి ఇద్దరు స్నేహితులు మాటలాడుట.**

22 అధ్యా : స్నేహితుడైన ఎలీఫజు యోబుతో మూడవసారి మాటలాడుట.

23 అధ్యా : యోబు ఎలీఫజుకు ప్రత్యుత్తరమిచ్చుట.

24 అధ్యా : యోబు ఇంకనూ ప్రత్యుత్తరమిచ్చుట.

25 అధ్యా : స్నేహితుడైన బిల్దదు యోబుతో మూడవసారి మాటలాడుట

26 అధ్యా : యోబు స్నేహితుడైన బిల్దదుకు జవాబిచ్చుట.

**V. 27-31 అధ్యా : యోబు రెండు ఉపమానముల ద్వారా ప్రత్యుత్తరమిచ్చుట.**

27 అధ్యా : యోబు యథార్థతను వదలనని ఉపమాన రీతిగా మాటలాడుట

28 అధ్యా : యోబు సృష్టిలోని విషయములను, జ్ఞానమును గూర్చి మాటలాడుట.

29 అధ్యా : యోబు తన గతకాలస్థితిని జ్ఞాపకము చేసికొనుట.

30 అధ్యా : తన ప్రస్తుత కాలశ్రమలను జ్ఞాపకము చేసికొనుట.

31 అధ్యా : యోబు దేవునితో చేసిన నిబంధన.

**VI. 32-37 అధ్యా. ఎలీహు, యోబు స్నేహితులతోను యోబుతోను మాటలాడుట.**

32 అధ్యా : ఎలీహు కోపముతో యోబు ముగ్గురు స్నేహితులతో మాటలాడుట

33 అధ్యా : దేవుడు బాధను శిక్షగా పంపగలడని ఎలీహు యోబుతో మాటలాడుట

34 అధ్యా : దేవుడు అన్యాయస్తుడు కాడని ఎలీహు యోబు యొక్క ముగ్గురు స్నేహితులకు చెప్పుట.

35 అధ్యా : దేవుడు అన్యాయస్తుడు కాడని ఎలీహు యోబుతో చెప్పుట.

36 అధ్యా : దేవుడు న్యాయము బలము కలవాడని ఎలీహు యోబుతో చెప్పుట.

37 అధ్యా : దేవుడు న్యాయము బలము కలవాడని ఎలీహు యోబుతో ప్రకృతిలోని ఉదాహరణలతో చెప్పుట.

**VII. 38-42 అధ్యా. దేవుడు యోబుకు తన్నుతాను ప్రత్యక్ష పరచుకొనుట - యోబును ఆశీర్వదించుట.**

38 అధ్యా : దేవుడు యోబుతో మాటలాడుట.

39 అధ్యా : దేవుడు యోబుతో ఇంకనూ మాటలాడుట.

40 అధ్యా : యెహోవా యోబు ఒకరితోనొకరు మాటలాడుట.

41 అధ్యా : దేవుడు యోబుతో మాటలాడుట.

42 అధ్యా : యోబు పశ్చాత్తాపపడుట-ఆశీర్వదించబడుట

# కీర్తనల గ్రంథము

| ప్రథమ స్కంధము | | | | | ద్వితీయ స్కంధము | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| కీర్తన | స్తుతి | ప్రార్థన | మెస్సీయ / రాజ్యపాలన | మిగిలినవి | కీర్తన | స్తుతి | ప్రార్థన | మెస్సీయ / రాజ్యపాలన | మిగిలినవి |
| 1 | | | | 1 గ్ర | 42,43 | 42,43 | | | |
| 2 | | | 2 (మె) | | 44 | | 44 | | |
| 3-7 | | 3-7 | | 3 డి.టి. | 45 | 45 | | 45 (మె) | |
| 8 | | | 8 (మె) | " 15-17 | 46 | | 46 | | |
| 9 | 9 | | | | 47,48 | | | 47,48 (రా) | |
| 10 | | 10 | | | 49 | | | | 49 బు |
| 11 | | | | 11 దు,నీ | 50,51 | | 50,51 | | 51 డి.టి. |
| 12 | | | | 12 గ్ర | 52 | 52 | | | డి.టి. |
| 13 | | 13 | | | 53 | | | | 53 (భ) |
| 14 | | | | 14 (భ) | 54 | 54 | | | డి.టి. |
| 15 | | | | 15 (వీ) | 55 | | 55 | | |
| 16 | | | 16 (మె) | | 56,57 | 56,57 | | | 57 డి.టి. |
| 17 | | 17 | | | 58 | | | | 58 (భ) |
| 18 | 18 | | | డి.టి. | 59,60 | | 59,60 | | 59,60 డి.టి. |
| 19 | | | | 19 (గ్ర) | 61 | 61 | | | |
| 20 | | 20 | | | 62 | | | | 62(భ) |
| 21 | 21 | | | | 63 | 63 | | | డి.టి. |
| 22-24 | | | 22-24 (మె) | | 64 | | 64 | | |
| 25 | | 25 | | | 65-68 | 65-68 | | 68 (మె) | |
| 26 | 26 | | | | 69-70 | | 70 | 69 (మె) | |
| 27-28 | | 27-28 | | | 71-72 | 71-72 | | 72 (మె) | |
| 29-30 | 29-30 | | | | | | | | |
| 31 | | | 31 (మె) | | | | | | |
| 32 | | 32 | | డి.టి. | | | | | |
| 33-35 | 33-35 | | 34 (మె) | | | | | | |
| 36 | | 36 | | | | | | | |
| 37 | | | | 37(నీ,భ) | | | | | |
| 38-39 | | 38-39 | | | | | | | |
| 40 | 40 | | 40 (మె) | | | | | | |
| 41 | | | 41 (మె) | | | | | 2 రా | |
| మొత్తము | 10 | 16 | 8 (మె) | 3 (గ్ర) | మొత్తము | 15 | 9 | 1 మె | 4 భ |
| | | | 2 (మె) | 4 (భ) | | | | 3 (మె) | |

# కీర్తనల గ్రంథము

| తృతీయ స్కంధము | | | | |
|---|---|---|---|---|
| కీర్తన | స్తుతి | ప్రార్థన | మెస్సీయ / రాజ్యపాలన | మిగిలినవి |
| 73,74 | | 73,74 | | |
| 75,76 | 75,76 | | | |
| 77 | | 77 | | |
| 78 | 78 | | | 78 (చ) |
| 79-81 | | 79-81 | | 80,81 చ |
| 82 | | | 82 (రా) | |
| 83 | | | | 83 చ |
| 84 | 84 | | | |
| 85 | | 85 | | |
| 86 | 86 | | | గ్రంథ |
| 87 | | | 87 (రా) | |
| 88 | | 88 | | |
| 89 | 89 | | 89 (మె) | |
| మొత్తము | 6 | 9 | 2 (రా) (1మె) | 4 చ |
| చతుర్థ స్కంధము | | | | |
| 90 | | 90 | | |
| 91 | | | 91 (మె) | |
| 92 | 92 | | | |
| 93-94 | | | 93-94 రా | |
| 95-96 | 95-96 | | 96 (రా) | |
| 97-99 | | | 97 మె | |
| | | | 98-99 రా | |
| 100 | 100 | | | |
| 101 | | 101 | | |
| 102 | (102) | | 102 మె | |
| 103-106 | 103-106 | | 104-106 చ | |
| మొత్తము | 8+(1) | (2) | (3మె)(5రా | 3 (చ) |

గ్ర – పరిశుద్ధ గ్రంథము; దు – దుష్టులు

భ – భక్తిహీనులు; బు – బుద్ధిహీనులు

నీ – నీతిమంతులు; రా – రాజ్యపాలన

చ – చరిత్ర; మె – మెస్సియా

| పంచమ స్కంధము | | | | |
|---|---|---|---|---|
| కీర్తన | స్తుతి | ప్రార్థన | మెస్సీయ / రాజ్యపాలన | మిగిలినవి |
| 107,108 | 107,108 | | | |
| 109,110 | | | 109,110 మె | |
| 111-117 | 111-117 | | | |
| 118-119 | (119) | | (118 మె) | 119 (గ్ర) |
| 120-134 | | | 120-134 (యాత్ర) | |
| 135-139 | 135-139 | | 129, 132 | (మె) |
| 140-143 | | 140-143 | | 142 డి.టి |
| 144-150 | 144-150 | | | |
| మొత్తము | 21+(1) | 4 | 3 మె/15యా | గ్ర |
| మొత్తము | 60 | 40 | 15/8/15/8 | 4 గ్ర |

కీర్తనల గ్రంథ విభజన

60 కీర్తనలు – స్తుతి కీర్తనలు

40 కీర్తనలు – ప్రార్థనా కీర్తనలు

15 కీర్తనలు – యాత్రా కీర్తనలు

15+8 కీర్తనలు – మెస్సియా కీర్తనలు

8 +1 కీర్తనలు – రారాజు రాజ్యపాలన

8 కీర్తనలు – దుష్టులు, బుద్ధిహీనులు, భక్తిహీనులు-నీతిమంతులు

4 కీర్తనలు – పరిశుద్ధ గ్రంథము

మందిర స్తుతి 30,84,121. 122, 132

మందిర ప్రతిష్ఠ 68.69,96,97

7 కీర్తనలు – చరిత్ర

వ్రాసినవారు

దావీదు – 73+3 (కీర్తన 2 / అ.పో. 4:26 కీర్తన 96+105/1దిన 16:23,8)

ఆసాపు – 12

కోరహుకుమారులు – 12

సొలమోను – 2; మోషే – 1 ఏతాను-1 (89)

అనాద కీర్తనలు – 47

శీర్షికను బట్టి విభజన

కీర్తన – 77, గీతము – గానము – 17

దైవధ్యానము – 13, అనుపదగీతము – 6

ఏమిలేనివి – 37

దావీదు జీవితమునకు సంబంధించినవి

3,7,18,32,34,51,52,54.57, 59,60,63,1420

# కీర్తనల గ్రంథ పరిచయము

వ్రాసినవారు : 1) దావీదు (73+3) 2) ఆసాపు (12) 3) కోరహుకుమారులు (12) 4) సొలొమోను (2) 5) మోషే (1) 6) ఏతాము (1) మొదలగువారు.

కాలము : క్రీ.పూ. 1440-540 = సుమారు 900సం॥.

కీర్తనల గ్రంథమును 1) హెబ్రీ బైబిల్‌లో "సెపర్ టెహిలిమ్" అనిరి. స్తుతుల గ్రంథము అని దాని భావము. స్తుతిఅనుపదము దాని అనుబంధ పదములగు సన్నుతి, స్తోత్రము, కీర్తి అను పదములు 226 పర్యాయములు కీర్తనల గ్రంథమందుకలవు.

2) గ్రీకు బైబిల్‌లో "సామోస్" అనిరి. వాయిద్యముల మీదపాడదగినది అని దీని అర్థము. (A Song on an instrument - Song to be sung accompanied Instruments). 3) ఇంగ్లీషు బైబిల్‌లో PSALMS అనిరి.

గ్రీకు బైబిల్‌లోని సామోస్ అను పదము (PSALMOS) క్రొత్త నిబంధనలో 7 పర్యాయములు కనిపించును.

1) లూకా 20:42. 2) లూకా 24:44. 3) అపో 1:20. 4) అపో 13:33. 5) I కొరి 14:26. 6) ఎఫెసి 5:19. 7) కొల 3:16. కనుక క్రొత్త నిబంధనలో కూడా వాయిద్యములతో పాటలు పాడుటను గూర్చిన ప్రస్థావనకలదని గుర్తించాలి.

సెలా అను పదము 71 పర్యాయములు కన్పించును. సెలా అనగా ఆగి ఆలోచించాలి. కనుక సెలాఅను పదములు కనిపించిన తరువాత ఆగాలి. అనగా ఒక అంశము అక్కడికి ముగించినదని తలంచవచ్చును.

**కీర్తనల గ్రంథమును కనీసము 7 రకములుగా విభజింపవచ్చును.**

**I. స్కంధములు**

1. ప్రథమస్కంధము 1-41 =41 కీర్తనలు. చెర ముందు యెరూషలేములో యూదుల చరిత్రతను గూర్చిన అంశము.
2. ద్వితీయస్కంధము : 42-72= 31కీర్తనలు. యెరూషలేము వెలుపటనున్న యూదుల చెర నుండి విమోచనమును గూర్చిన అంశము.
3. తృతీయ స్కంధము : 73-89 = 17 కీర్తనలు. విమోచించబడిన ఇశ్రాయేలీయుల పరిశుద్ధత సమకూర్పును గూర్చిన అంశము.
4. చతుర్ధ స్కంధము : 90-106 = 17 కీర్తనలు. ఇశ్రాయేలీయుల మధ్య యెహోవా సదాకాల ముండుట అను అంశము.
5. పంచమ స్కంధము : 107 - 150 = 44 కీర్తనలు. స్తుతులు, యాత్రలు, నీతిని అనుసరించుట, ప్రార్థనలు మొ॥ అంశములు.

II. పీఠికలో ఉన్న శీర్షిక ఆధారముగా విభజింపవచ్చును. (తెలుగులో కీర్తన అని ఉంటుంది)

1. కీర్తనలు Mizmor అనగా తంతి వాద్యములపై పాడదగినది. 77 కీర్తనలు ఉన్నాయి. 3-6; 8-9; 11-15; 18-29; 31; 34-51; 61-64; 69, 70;72-73; 77; 79-82; 84-86; 100;101;103; 109; 110; 120-134 138-141; 143-145.

2. దైవ ధ్యానములు Maschil 14 కీర్తనలు ఉన్నాయి.
32; 42-45; 52-55; 74;78; 88, 89; 142.

3. గీతము లేక గానము Shir అనగా సంతోషంతో పాడదగినవి అని అర్థము. 17 కీర్తనలు ఉన్నాయి.
7; 30; 40-49; 65-68; 75;76; 83; 87; 92; 98; 108.

4. అనుపద గీతము : Michtam. అనగా అపాయము నుండి ఆశ్చర్యకరముగా తప్పించబడిన వాడు చేసిన గానము 16,56-60=6 కీర్తనలుఉన్నాయి.

5. శీర్షికలో ఏమియు లేనివి : (36) 1,2; 10;17;33;71;90;91;93;97;99;102; 104-107; 11-119; 135-137; 146-150 వరకు.

6. జతలుగా ఉన్న కీర్తనలు. ఉదా : 1) 14-53 అధ్యా. 2) 60వ కీర్తన+57వ కీర్తన ఈ రెండూ 107 కీర్తనలో ఉంటాయి. 3) 40వ కీర్తలోని 13-17 వచనములు 70వ కీర్తనగా ఉన్నాయి.

III. వ్రాసిన వారి ఆధారముగా 1) దావీదు కీర్తనలు 73 స్పష్టముగాను +3 క్రొ.ని ఆధారముగాను +5 ముందున్న కీర్తన ఆధారముగాను చూడగలము. ఉదా : అపో. 4:26 రెండవ కీర్తన దావీదు వ్రాశాడు. ఉదా : 96వ కీర్తన. 105వ కీర్తన - 1 దిన 16:7, 145-150 కీర్తన దీనిలో దావీదు స్తుతి కీర్తన.
2 (అపో 4:26) 3-9, 11-32, 34-41, 51-65, (68-70)
86, 96, (I దిన 16:7.)
101, 103, 105 (I దిన 16:7,) 108-110; 122,124; 131, 135,
138-145, 146-150 (ముందున్న కీర్తన ఆధారముగా.)

2. ఆసాపు కీర్తనలు : - 12 కీర్తనలు. 50, 73-83

3. కోరహు కుమారులు : 11+1 = 12 కీర్తనలు
42,43,44-49, 84, 85, 87, 88

4. సొలొమోను కీర్తనలు : - 72, 127 = 2 కీర్తనలు.

5. మోషే కీర్తన :- (1)- 90వ కీర్తన.

6. ఏతాము కీర్తన (1) : - 89వ కీర్తన.

మిగిలినవి అనగా వ్రాసిన వారి పేర్లు తెలియనివి.

**అనాథ కీర్తనలు : 40**

IV. ధర్మశాస్త్ర గ్రంథాల ఆధారంగా

ఎ. 1-41 ప్రథమ స్కంధము. (ఆది కాండములో అంశములు)

1) 1.వ కీర్తన పాపియైన మానవునిపై దేవుని ఆశీర్వాదము. ఆది : 1,2. అధ్యా

2) 2-15 కీర్తనలు : మానవుని తిరుగుబాటు పడిపోవుట. ఆది 3-11 అధ్యా.

3) 16-41 కీర్తనలు : క్రీస్తుద్వారా రక్షణ నిరీక్షణ. ఆది 12-50 అధ్యా.

బి. 42-72 ద్వితీయ స్కందము. (నిర్గమ కాండము)

4. కీర్తన 42-43ఇశ్రాయేలీయుల శ్రమ-దేవునికి మొర. నిర్గ 1-3 అధ్యా.

5. కీర్తన 44-50 దేవుని బలమైన విమోచన. నిర్గ 4-15 అధ్యా.

6. కీర్తన 51-55 వెనుకబడుట శత్రువుతో పోరాటం తరచు ఓటమి. నిర్గ. 16-18 అధ్యా.

7. కీర్తన 56-72 విమోచన, కార్యసమాప్తి, దేవుని పాలన ప్రసన్నత. నిర్గ. 19-40 అధ్యా.

సి. 73-89 తృతీయ స్కంధము (లేవీయ కాండము)

8. కీర్త 73-83 దేవునికి మానవునికి ఉండవలసిన పవిత్ర సంబంధము. లేవి 1-7 అధ్యా.

9. కీర్త 84-89 విమోచించబడిన వారి నడత దేవుని యెడల సంబంధం. లేవి 8-27 అధ్యా.

డి. చతుర్ధ స్కంధము (సంఖ్యా కాండము)

10. కీర్తన 90. శ్రేష్టమైన దేశమునకు అరణ్యము గుండా యాత్ర. సంఖ్యా 1-8 అధ్యా.

11. కీర్తన 91-94. ముందు జీవితమును గూర్చిన హెచ్చరికలు. సంఖ్యా 9-14 అధ్యా.

12. కీర్తన 95-100. ముందున్న విశ్రాంతి. సంఖ్యా 15-26 అధ్యా.

13. కీర్తన 101-106. విశ్రాంతి ప్రవేశానికి షరతులు. సంఖ్యా 27-36 అధ్యా.

ఇ. పంచమ స్కంధము 107 150 కీర్తనలు.

107-119: స్తుతి కీర్తనలు

120-134 : యాత్రకీర్తనలు. 135 - 137: స్తుతి కీర్తనలు

138-143 ప్రార్థన. 144-150 స్తుతి.

హెబ్రీ బాష అక్షరాల వరుస కలవి

19,10,12,25,111,112,119,145 కీర్తనలు.

V. ఉదయ కాలపుస్తుతి / ప్రార్థన / ధ్యానము :-

1) 5 (3వ) 2) 22 (2వ), 3) 55 (17.వ), 4) 59 (16వ), 5) 88 (13వ) 6) 90

(14వ) 7) 92(3వ) 8) 108 (2వ), 9) 110 (3వ), 10) 119 (147,148వ), 11) 130 (6వ), 12) 143 (8వ)

6) రాత్రి కాలస్తుతి / ప్రార్థన / ధ్యానము :-

1) 4 (4వ), 2) (6వ) , 3) 16 (7వ), 4) 17 (3వ), 5) 22 (2వ), 6) 42 (3వ), 7) 63 (4వ), 8) 77 (2వ), 9) 88 (1వ), 10) 92 (2వ), 11) 119 (55, 148వ), 12) 134 (1వ)

**VI.** అంశముల వారిగా :- (వివరములకు పట్టిచూడండి).

1) స్తుతికీర్తనలు : 60 స్తుతికీర్తనలు

2) ప్రార్థన కీర్తనలు : 40 ప్రార్థనా కీర్తనలు

3) యాత్ర కీర్తనలు : 15 కీర్తనలు

4) మెస్సియా కీర్తనలు : 23=15+8 (ఇవి పై నున్న కీర్తనలలో కలిసియున్నవి)

5) రారాజు రాజ్యపాలన : 9=8+1 (ఒకటిపై కీర్తనలలో కలసి యున్నది)

6) దుష్టులు, బుద్ధిహీనులు, నీతిమంతులు : 8.

7) పరిశుద్ధ గ్రంథకీర్తనలు : 4.

8. చరిత్ర కీర్తనలు = 7) (పైనున్న కీర్తనలలో కలిసినవి)

మొత్తము కీర్తనలు = 60+40+15+15+8+8+4 = 150.

**VII.** వివిధ కాలములకు చెందినవి :-

1) ఇబ్బంది కాలము (40):- 3,4,5,6,7,11-14, 17,22,25-28, 31,34,35,39-41, 53-59, 61-64, 69-70, 109, 140 / 143.

2) తృప్తికాలము (40): 2,9,15,16,18,20-21, 23,24,29,30,32,36,37,52, 60,65,68,72,86,95,96,101,103,105,108,110,122,124,131, 133,138,139,144,145.

3) దావీదు జీవితములోని అపాయము - పాపమునకు సంబంధించినవి (15) :- 3,7,11,13,18,32,34,51,52,54,57,59,60,63,142.

***చేసిన దానిని చెప్పటం కంటే,***
***చెప్పినదానిని చేయటం చాలా కష్టం***

## సామెతలు - ప్రసంగి-పరమ గీతము

పరిశుద్ధ గ్రంథములో సొలొమోను విరచిత గ్రంథాలు మూడు పొందుపరచబడ్డాయి. అవి. 1. సామెతలు 2. ప్రసంగి 3. పరమగీతము. ప్రసంగి 12:9లో ప్రసంగి జ్ఞానియై ఉండి అనేక సామెతలను అనుక్రమ పరచెను అని వ్రాయబడి ఉండడము వల్ల సామెతల గ్రంథము వ్రాసిన తర్వాతనే ప్రసంగి గ్రంథము వ్రాయబడెను. పరమగీతము 6:8లో 60 మంది రాణులు, 80 మంది ఉపపత్నులు, లెక్కకు మించిన కన్యకలు కలరు అన్నాడు. ప్రసంగి 2:8లో బహు మంది ఉపపత్నులను ఉంచుకొంటిని అని భూతకాలములో చెప్పినందున పరమగీతము కూడా ప్రసంగి గ్రంథము కంటే ముందే వ్రాయబడినదని తెలుస్తున్నది. కనుక సొలొమోను యుక్త వయస్సు ప్రారంభములో సామెతలు, మధ్యవయసులో జీవితానుభవములో పరమగీతము, వృద్ధాప్యములో దైవజ్ఞాన సంపూర్ణ జీవితానుభవాన్ని మేళవించి ప్రసంగి గ్రంథము వ్రాసినట్లు తెలియుచున్నది.

## సామెతల గ్రంథపరిచయము

గ్రంథకర్త :- సొలొమోను. కాలము : క్రీ.పూ. **950**

సామెతల గ్రంథములోని.29 అధ్యాయములో 851 సామెతలు కలవు. 30 అధ్యాయంలోని 33 సామెతలు ఆగూరు పలికిన మాటలు. అయిననూ సొలొమోను సామెతలలో చేర్చబడినవి. 31 అధ్యా. లోని లెమూయేలు ఎవరో మనకు తెలియదు. ఒక వేళ సొలొమోను కావచ్చును. అతని తల్లి చెప్పిన సామెతలు 31వ అధ్యాయములో చేర్చబడినవి. మొత్తము 915 సామెతలు ఈ గ్రంథములో ఉన్నవి. I. రాజు 4:32 ప్రకారము సొలొమోను 3000 సామెతలు వ్రాశాడు. కానీ ఇందులో 915 మాత్రమే చెప్పబడినవి. జ్ఞానము అను పదము 143 పర్యాయములు కలదు. హృదయము అను పదము 58 పర్యాయములు, యెహోవాయందలి భయభక్తులు 17 పర్యాయములు కలవు.

విభజన 4+3+2+6+7+2+5+2=31వ అధ్యా.

**1-9 అధ్యా. తండ్రిగా యౌవ్వనులైన కుమారులను హెచ్చరించిన ఉపదేశములు (సామెతలు)**

"కుమారుడా" అనుపదము 22 పర్యాయములు ఈ భాగమందు కలదు.

I. 1-4 అధ్యా. జ్ఞానము కలిగించుటకైన ఉపదేశములు.

II. 5-7 అధ్యా. స్త్రీ సాంగత్యమును గూర్చిన ఉపదేశము

III. 8-9 అధ్యా. జ్ఞానము, బుద్ధిహీనత - స్త్రీలతో పోల్చబడినది.

**10-24అధ్యా. సొలొమోను సామెతలు**

IV. 10-15అధ్యా. నీతిమంతులు నిలుచుట - భక్తిహీనులు తొట్రిల్లుట

V. 16-22అధ్యా. జ్ఞానము, పాపము - వాటి ఫలములు

VI. 23-24 అధ్యా. జీవితకాల క్షేమమును గూర్చి.

VII. **25-29** జ్ఞానము యొక్క గుణములు

25-26 అధ్యా. అధిపతులు ప్రజలు, బుద్ధిహీనులు, వదరు బోతులను గూర్చి.

27 అధ్యా. స్వనీతి పరులు - బుద్ధిహీనులను గూర్చి

28-29 అధ్యా. తండ్రులు, దుష్ట పిలికలు, బుద్ధిహీనుల గూర్చి

**VIII. 30-31 అధ్యా. ఆగూరు పలికిన సామెతలు - లెమూయేలుకు తల్లి చెప్పిన సామెతలు.**

**అధ్యాయాల విభజన**

1 అధ్యా. జ్ఞానము యొక్క ప్రాముఖ్యత 2అ. తండ్రి యొక్క హితవును గూర్చిన ఉపదేశము

3 అధ్యా. జ్ఞానము యొక్క క్రమశిక్షణ గూర్చిన ఉపదేశము

4 అధ్యా. జీవిత విధానములో నడుచుకొనుటను గూర్చిన ఉపదేశము. 5అ. పరస్త్రీ - సొంతభార్య

6 అధ్యా. తలవని ఆపదలు-జారత్వమును గూర్చిన ఉపదేశము.

7 అధ్యా. జారత్వమును గూర్చిన ఉపదేశము. 8అ. జ్ఞానము గొప్ప స్త్రీగా పోల్చబడుట.

9 అధ్యా. జ్ఞానమను స్త్రీ - బుద్ధిహీనత అను స్త్రీ. 10అ. నీతిమంతులకు, భక్తిహీనులకు గల తేడాలు.

11 అధ్యా. నీతిమంతులు-భక్తిహీనులు-పొరుగువారు.

12 అధ్యా. నీతిమంతులు, భక్తిహీనులు వారి కుటుంబ జీవితాలు.

13 అధ్యా. జ్ఞానము గలవాడు, బుద్ధిహీనుడు - ధనవంతుడు, దరిద్రుడు

14 అధ్యా. జ్ఞానము స్తుతించబడుట - పాపము పరాభవమగుట. 15అ. నాలుక ఫలము.

16 అధ్యా. మానవతలంపులు - దేవుని తలంపులు 17అ. శాంతము యొక్క తృప్తి

18 అధ్యా. ఓర్పు - విశ్వాసమును కలిగియుండుట

19 అధ్యా. దీన హృదయము నందలి ఐశ్వర్యము. 20అ. వివిధ హెచ్చరికలు

21 అధ్యా. మార్గములను దేవుడు చక్కపరచుట 22అ. మంచిపేరు - జ్ఞానము

23 అధ్యా. తినుట - త్రాగుట 24. స్నేహము 25. రాజులు - ప్రజలు

26 అధ్యా. బుద్ధిహీనులు, సోమరులు 27అ. స్నేహితము -వ్యవసాయము

28 అధ్యా. సమాజములో పేదలు 29 అ. దుష్టులు-నీతిమంతులు

30 అధ్యా. జ్ఞానము 31అ. కుమారునికి తల్లి బోధ.

***మంచిపని హాయినిస్తుంది.***
***చెడ్డపని మనస్సును నొప్పిస్తుంది.***

# ప్రసంగి గ్రంథపరిచయము

గ్రంథకర్త : సొలొమోను (1:1,12) కాలము : క్రీ.పూ. 940-930

ముఖ్య ఉద్దేశ్యము : సూర్యుని క్రింద నరులు పడుచుండు పాటు అంతటవలన వారికి కలుగుచున్న లాభమేమి? జవాబు: లాభమేమియు లేదు, సమస్తము వ్యర్థమని తేల్చి చెప్పబడినది. కాని ప్రభువునందలి ప్రయాస వ్యర్థము కాదని 1కొ 15:58లో వ్రాయబడింది. ప్రసంగి గ్రంథములోని అనేక ఫలితముల సారాంశముగా దేవునియందు భయభక్తులు కలిగి ఉండుట. మానవ కోటికి విధి అని ప్రసంగి 12:13లో చెప్పబడినది.

ఈ గ్రంథము పేరు హెబ్రీ భాషలో 'కహలెత్' (KOHELETH) అన్నారు. అరబిక్ హిందీభాషలలో 'కహోనా' అంటే చెప్పుట, బోధించుట ప్రసంగించుట అని అర్థము. తెలుగులో ప్రసంగించుట అని, గ్రీకు, ఇంగ్లీషు భాషలలో ECCLESIASTES అని అన్నారు.

ఈ గ్రంథము పాతనిబంధన గ్రంథాల వరుసలు 21వది ఇందులో 12 అధ్యాయాలు 222 వచనములు కలవు. ఈ గ్రంథములో చాలాసార్లు కనిపించు పదములు.

1. వ్యర్థము - 34 సార్లు, 2. జ్ఞానము - 55, 3. సూర్యుడు -27 (ఇంగ్లీషు బైబిల్‌లో - 34), 4. మేలు - 20 (ఇంగ్లీషు బైబిల్ -22) 5. ప్రయాస-20+పాట్లు-2, 6. గాలికై చేసిన ప్రయత్నము -10, 7. లాభము-9, 8. భూమిమీద-7, 9. లోకమందు-2, 10. సూర్యునిక్రింద - 22+ ఆకాశము క్రింద-3+ భూమిమీద - 7 మొత్తం 34 సార్లు, 11. నేనుచూచితిని లేదా నాకు కనబడెను - 14, 12. నేను అనుకొంటిని-14, 13. నేను తెలుసుకొంటిని-14

ప్రసంగి గ్రంథములో 'దేవుడు' అను పదానికి మూలభాషలో 'సర్వశక్తి మంతుడు' అని అర్థమిచ్చు 'ఎలోహీం' అను పదము వాడబడింది. ఈ పదము 40 సార్లు కలదు. కాని యెహోవా అను పేరు ఒకసారి కూడా లేదు 34 పర్యాయములు వ్యర్థమని చెప్పబడిన గ్రంథమందు దేవుడు సర్వశక్తి మంతుడని 40 పర్యాయములు ప్రస్తావించడము వలన సర్వశక్తి గల దేవుని యందు భయభక్తులు కలిగి ఉండుట మానవులకు అత్యవసరమని నొక్కి వక్కాణించడమైంది.

ఇందులో 'విచారించి, వివేచించి, శోధించి, చూచి, పరిశీలించి, ఆలోచించి, యోచించి మనసునిలిపి, తెలుసుకొంటిని అని అనేకసార్లు ఉంది. కనుక గ్రంథకర్త అనేక పరిశోధనల, పరీక్షల, పరిశీలనల మూలమున తెలిసికొనిన ఫలితమే ఈ గ్రంథ సారాంశము. సూర్యుని క్రింది మనుష్యుల పనిపాటలను దేవుని జ్ఞానముతో కాక మనష్య జ్ఞానముతో విచారించి జరిపిన పరిశోధనల ఫలితమే ఈ గ్రంథసారాంశము. మనుష్య జ్ఞానముతో విచారించినా, చివరకు దేవుని యందలి భయభక్తులకు నడిపించడం గొప్ప విశేషము.

ఈ గ్రంథమందు అనేక పరిశోధనలు వాటి ఫలితములు కలవు గ్రంథ ప్రారంభంలో సూర్యుని క్రింద (దేవుని జ్ఞానముతో కాక) చేయు పన్నులన్నిటివలన లాభమేమి లేదు. సమస్తము వ్యర్థమని చెప్పి, చివరలో పరిశోధనల సారాంశముగా దేవుని యందు భయభక్తులు కలిగి ఉండి ఆయన కట్టడల ననుసరించి, నడచుచుండుటయే మానవ కోటికి విధియని తెలుపుచున్నాడు. (12:13). రోమా 8:20, 21 ప్రకారము సృష్టి వ్యర్థ పరచబడినందున దేవుని యందలి భయభక్తులే మానవుల అవసరమైన విధి అని మనము నేర్చుకొవాలి.

ప్రసంగి గ్రంథ అధ్యాయముల విభజన 6+6+= 2+2+2+2+2+2 =12

అధ్యాయములు వివరణ బ్రాకెట్లలోని సంఖ్యలు

**I.1-6 : సూర్యుని క్రింద జీవిత కాలవ్యర్థతలు**

1) 1-2 : వ్యర్థమైన జ్ఞానాభ్యాసము (1అ) వ్యర్థమైన ఇహలోక సంతోషము (2అ)

1 : సూర్యుని క్రింద వ్యర్థమైన పాట్లు (2,3వ), వ్యర్థమైన జ్ఞానాభ్యాసము (16వ)

2: ఇహలోక సంతోషము (4వ) సంపదలు (8వ) వ్యర్థము.

2) 3-4 వ్యర్థమైన జీవిత కాల ప్రయసములు (3అ) - అన్యయములు (4అ)

3) వ్యర్థమైన జీవితకాల ప్రయాసములు (2-8వ), దేవునియందలి భయభక్తులు (14వ) శ్రేష్టము.

4: సహవాస జీవిత అన్యాయములు (1వ)- సహవాస జీవితంలోని అసమానతలు. (13-16వ)

3) 5-6 : వ్యర్థమైన జీవితకాల ధనధాన్య సమృద్ధి (5అ) - అంత్యకాలస్థితి (6అ)

5: వ్యర్థమైన జీవితకాల ధనధాన్య సమృద్ధి (10వ)

6 : వ్యర్థమైన మానవుని ఘనత (2వ) - అంత్యకాలస్థితి. (12వ)

**II. 7-12 : సూర్యుని క్రింది వ్యర్థమైన జీవితకాలమునకు హెచ్చరికలు**

4) 7-8 : జీవితానికి మేలైనవి (7అ) - క్షేమము కలిగించేవి (8అ)

7 : జీవితకాలానికి మేలైన హెచ్చరికలు. (1-8వ)- జీవితానికి క్షేమము కలిగించు దైవభయము. (12వ)

5) 9-10 : జీవిత కాలమునకు జ్ఞాన సూక్తులు

9 : సూర్యుని క్రింద జీవితం జ్ఞానంలో, సంతోషంతో (9వ) గడుపుటకై హెచ్చరిక

10. సూర్యుని క్రింద జీవితంలో బుద్ధిహీనునికంటే జ్ఞానియేశ్రేష్టుడను హెచ్చరిక (1వ)

6) 11-12 జీవితంలో వివిధ దశలకు (11అ) కాలాంతమునకు హెచ్చరికలు (12అ)

11 జీవితంలో వివిధ దశలకు హెచ్చరికలు (9-10వ)

12 : జీవిత అంతమును గూర్చిన హెచ్చరికలు 3-7వ గ్రంథ సారాంశము. (13-14వ)

## సొలొమోను పరిశోధన ఫలితాలు

అధ్యాయము పరిశోధన విధము (బ్రాకెట్టులోని వచనములు) ఫలితము

1. జ్ఞానముచే విచారించుట (13) తెలిసికొంటిని 1:18-24
2. అనుభవము (3) యోచన (3), వివేచన (11) తెలిసికొంటిని 2:24-26
3. చూచుట (13,18) తెలిసికొంటిని. 3:12-14, 22.
4. యోచించుట (1) చూచుట (4) ॥ 4:16
5. చూచుట (13,18) అనుకొనుచున్నాను. 5:18, 19
6. చూచుట (1) ఆలోచించుట (3) అనుకొనుచున్నాను. 6:3
7. చూచుట (15,26-28) శోధించుట (23) కనుగొంటిని 7:29
8. యోచించుట (9) కనుకొంటిని 8:16 తెలిసెను. 8:9:17, అనుకొంటిని 8:4
9. ఆలోచించుట (11, 16) తెలియబడెను. 9:11, అనుకొంటిని 9:16
10. చూచితిని (5,7) తెలియబడెను. 10:20
11. ఎరుగుట (8) కనబడును. 11:1
12. ఆలోచన (9) తేలిన ఫలితము 12:13

# పరమగీత గ్రంథపరిచయము

గ్రంథకర్త : సొలొమోను                                                        కాలము : క్రీ.పూ. **950-940**

సొలొమోను యుక్తవయస్సు ప్రారంభములో దైవజ్ఞానముతో సామెతలు, మధ్య వయస్సులో జీవితానుభవముతో పరమగీతము, వృద్ధాప్యంలో దైవజ్ఞాన సంపూర్ణ జీవితానుభవ మేళవించి ప్రసంగి గ్రంథము వ్రాసినట్లు తెలుస్తోంది.

సొలొమోను 1000పైగా గీతాలు వ్రాశాడు (1రాజు.4:32) వీటన్నిటి కంటే పరమగీతము శ్రేష్ఠమైనది. ఇది ఒక రకమైన ప్రేమగీతము. పరమగీతము అంటే గీతములలో శ్రేష్ఠమైన గీతము, గీతాలకు గీతము అని అర్థము. అలాగే లోకములో ప్రభువులు అనబడేవారున్నారు. కాని ప్రభువులకు ప్రభువు, దేవాది దేవుడు యేసుక్రీస్తు ఒక్కడే.

ఈ గ్రంథములోని అందము, ఆకర్షణ, మధురము, మనోహరము మొదలగు ప్రేమపూరిత పదాలను మనకిచ్చు శ్రేష్ఠపూర్వక బహుమతులతో పోల్చవచ్చు. ఈ గ్రంథములో భాష కొన్నిసార్లు అశ్లీలముగా ఉన్నట్లు అనిపించినా ఇందులో సందేశాలు మన జీవితాలనెంతగానో ప్రభావితం చేస్తాయి.

ఈ గ్రంథంలో 8 అధ్యాయాలు 116 వచనాలు కలవు. ప్రియుడు అనే పదం 33 సార్లు, ప్రియురాలు అనే పదం 10 సార్లు వాడబడింది. ప్రియురాలు అను పదానికి అనుబంధంగా ప్రాణేశ్వరీ అనుపదం 7సార్లు, సహోదరి అని 6 సార్లు, సుందరి అని 11 సార్లు వాడబడింది.

ఈ గ్రంథాన్ని వ్యాఖ్యాన కర్తలు ఒక్కొక్కరు ఒక్కొక్క రీతిగా వ్యాఖ్యానిస్తారు. ప్రియుడు ప్రియురాలి సంబంధాన్ని కొందరు, దేవునికి ఇశ్రాయేలుకు కొందరు, క్రీస్తుకు సంఘానికి పోలుస్తారు. అనేకులు ప్రియుని సొలొమోనుతో పోలుస్తారు. ప్రియుడు మన ప్రభువైన యేసుక్రీస్తు, ప్రియురాలు ఆయన బిడ్డలమైన మనమే అనునది అందరి ధ్యానాంశమై ఉంది.

పరమగీతం ఒక నాటకంలాగా అనిపిస్తుంది. ఈ నాటకంలోని ప్రియుడు ఒక మంద కాపరి. అలాగే వేరొక ప్రియుడు కూడా కనిపిస్తున్నాడు. అతడు సొలొమోను. సొలొమోనే అసలైన ప్రియుడని యేసుక్రీస్తుకు సాదృశ్యంగా ఉన్నాడని అనేకులు అంటారు. సర్వసాధారణంగా అంగీకరిస్తారు. కాని సొలొమోను జీవితం చూస్తే ఆ ప్రియుడు సొలొమోను అనిగాని, సొలొమోను  యేసుకు సాదృశ్యం అనిగాని చెప్పలేము.

ఎందుకంటే ద్వితీ. 17:14-17 ప్రకారము ఇశ్రాయేలీయుల కోరిక చొప్పున దేవునిచే ఏర్పరచబడిన రాజు అనేక మందిని వివాహం చేసికొనకూడదు. ఇది దేవుని ఆజ్ఞ కాని సొలొమోనుకు 700 మంది భార్యలు, 300 మంది ఉపపత్నులు ఉన్నారు. ( I రాజు. 11:3) మొత్తం 1000 మంది భార్యలు. ధర్మశాస్త్రాన్ని మీరాడు. 40 సం॥ పాలనలో అనగా 14,400 రోజులలో 1000 మందిని సగటున 14 దినాలకొకరిని పెండ్లాడాడు. లోకాన్ని, శరీరాన్ని ప్రేమించాడు. అలాంటి సొలొమోనును యేసుప్రభువుతో పోల్చక, వేరొక ప్రియునితోను ఈ లోకపు ప్రియునితోను ఈ గ్రంథంలో పోల్చుట జరిగినది. ఈలాగు పోల్చుటలోకొన్ని పాఠములు నేర్చుకొనగలమని గమనించండి.

కాబట్టి ఈ వ్యాఖ్యానంలో ప్రియుడు అంటే సొలొమోను కాక మందల కాపరియైన ప్రియుడు అని గమనించండి. ఈ మందల కాపరియైన ప్రియుడు యేసుక్రీస్తుకు పోలికగా ఉన్నాడు. ప్రియురాలు ఆయనను నమ్మిన బిడ్డలకు పోలికగా భావించడం జరిగింది. ఆదాము, హేబెలు, హనోకు మొదలగు భక్తులు మొదలుకొని ప్రభువును నమ్మిన వారినందరిని ప్రియురాలితో పోల్చడం జరిగింది.

1 నుండి 4 అధ్యాయాలలో ప్రియుడు వచ్చినట్లుగా కనబడడం లేదు కాని 5:1లో వచ్చినట్లుగా చూడగలం. మొదటి 4 అధ్యాయాలు ప్రియుడు యేసు ఈ లోకానికి రాకముందు దినములు అని చెప్పవచ్చు. క్రీ.పూ. 4000 సం॥లలోని పాతనిబంధన గ్రంథములోని దేవుని బిడ్డలకు క్రీస్తుకు ఉన్న సంబంధము అని చెప్పవచ్చు. ప్రభువు ఈ లోకానికి రాకముందు పాత నిబంధన భక్తులకు యెహోవా వాక్కుగా యెహోవా దూతగా కన్పించేవాడు. దర్శనాలు స్వప్నాల ద్వారా దేవుడు మాట్లాడేవాడు.

4 అధ్యాయాలు 4000 సం॥లు అనుకుంటే ఒక్కొక్క అధ్యాయము 1000 సం॥ల కాలాన్ని సూచిస్తుంది. ఆ కాలంలోని భక్తులకు, ప్రభువుకు గల సంబంధాన్ని 1 నుండి 4 అధ్యాయాలలో ప్రియునికి, షూలమ్మీతీకి గల సంబంధంతో పోల్చవచ్చు. పరమ 5:1 లో నాఉద్యానవనమునకు నేను ఏతెంచితిని అనుట ప్రభువు మొదటి రాకడను సూచించును. ఉద్యానవనమునకు నేను ఏతెంచితిని అనుట ప్రభువు మొదట రాకడను సూచించును. ఉద్యానవనము సంఘము. 5,6 అధ్యాయాలు క్రీస్తు శకములోని 2000 ఏండ్ల సంఘకాలమును సూచించును. 6:13లో షూలమ్మీతీని రమ్ము రమ్ము అని పిలిచినట్లుగా ప్రకటన 4:1లో రమ్ము అనే పిలుపు విన్పిస్తుంది. ఈ పిలుపు మన ప్రభువైన యేసుక్రీస్తు రెండవ రాకడలోని పిలుపు. ఆయన సంఘాన్ని ఆకాశమండలానికి రమ్మని పిలుచుచున్నాడు.

1 థెస్స 4:16 ప్రకారం పిలుపు తర్వాత సంఘం ఎత్తబడుతుంది. ప్రభువు దేవుని బూరతో పిలుస్తాడు. దిగివస్తాడు. ఆయనకు మనవలె ప్రత్యేక బూరలు అవసరం లేదు. ఆయన స్వరమే ఆయన బూర (ప్రక. 1:10) ఆయన పిలుస్తున్నాడు. అంటే ప్రభువు యొక్క రెండవ రాకడ అని అర్థము 6వ అధ్యాయము చివర సంఘము ఎత్తబడుటకు సాదృశ్యముగా ఉంది. 7వ అధ్యాయము సంఘం ఎత్తబడిన తర్వాత ఆకాశమండలములో జరుగు విశ్వాసుల తీర్పు తదుపరి పరలోకం వెళ్ళుటకు సాదృశ్యంగా కనిపిస్తుంది.

7:1లో రాజకుమార పుత్రికా నీ పాదరక్షలతో నీ వెంత అందముగా నడుచుచున్నావు. అను మాటలో ఆకాశమండలంలో సంఘానికి జరుగు తీర్పును చూడవచ్చు. 7:11లో నా ప్రియుడాలెమ్ము రమ్ము మనము పల్లెలకు పోదము. గ్రామసీమలలో నివసించుట పరలోక నివాసానికి సాదృశ్యంగా ఉంది. 8:1 నుండి 8:4 వరకు వెయ్యేండ్ల పాలనను సూచిస్తుంది. 8:5 నుండి 8:7 వరకు నూతన యెరూషలేమను సంఘమైన పెండ్లికుమార్తె భూమి పైకి వచ్చుటను సూచిస్తుంది. 116 అను సంఖ్య వివాహములలో బహుకరణలకు సంబంధించినది. 116 వచనాలు గల ఈ గ్రంథమును పెండ్లికుమారుడైన క్రీస్తు సంఘమను పెండ్లికుమార్తెకిచ్చిన బహుమతి.

ప్రియుడు మందల కాపరిగా కనబడుచున్నాడు. (7) షూలమ్మీతి, షూలేము (షూనేము) పట్టణానికి చెందినది. (యెహో. 19:17) షూనేము అనగా విశ్రాంతి సమాధానము అని అర్థము. షూలమ్మీతీ అనగా విశ్రాంతి నొందిన వ్యక్తి అని అర్థము. మత్తయి 11:28లో దేవుడు మనకు ఇవ్వగోరిన అనుభవము ఇదే. రక్షింపబడిన తర్వాత దేవునితో ప్రభువుతో సంఘముతో సమాధానము కలిగి జీవించాలి. షూలమ్మీతీ అనే పేరుకు సంపూర్ణము, పరిపూర్ణము అనే అర్థము కూడా ఉన్నది. ప్రతి మనుష్యుని క్రీస్తునందు సంపూర్ణునిగా చేసి ఆయన ఎదుట నిలువబెట్టవలెనని (కొలస్సీ 1:28) పౌలు కోరిక. అలాగు పరిపూర్ణులుగా సంపూర్ణులుగా ఈ లోకంలో జీవించాలి.

రాజు అంతఃపురంలోనికి నన్ను చేర్చుకొనెను (1:4) అని షూలమ్మీతి అంటున్నది. షూలమ్మీతీ ఇక్కడ రాజు అంతఃపురంలో ఉన్నది. ద్రాక్షతోటకావలి కత్తె అయిన పల్లెటూరి షూలమ్మీతీ రాజు అంతఃపురానికి ఎందుకు వెళ్ళింది? ఎలా వెళ్ళింది? ద్రాక్షాపళ్ళు చిగురించాయో లేదో ఆ తోటలో ఉన్న దాడిమ వృక్షాలు పూత పట్టాయో లేదో చూచుటకు తన వృక్షోధ్యానమునకు వెళ్ళింది. (6:11) ఆ సమయంలో ఘనులైన వారి రథాలు ఎదురయ్యాయి. వారు రాజు అంతఃపురంలోనికి షూలమ్మీతీని తీసుకువెళ్ళారు. (6:2).

అంతఃపురంలో అనేకమంది కన్యకలున్నారు. ఆ రాజుకు అనేక మంది రాణులు కూడా ఉన్నారు. (6:8) ఆ రాజు సొలొమోనే! చూచుట చేత కన్ను తృప్తి పొందకున్నది అని చెప్పిన ఆయన (ప్రసంగి 1:8) తనకున్న రాణులు చాలనట్లు ఇతర కన్యకలను కూడా చూడడమే పనిగా ఎంచుకున్నాడు. ఈయన తన లెబానోను అరణ్యపు నగరుకు (1రా. 7:2) విహారానికై పోతూ వస్తూ ద్రాక్షతోటకావలికత్తెయైన షూలమ్మీతీని చూచాడు. నా హృదయాన్ని ఒకే చూపుతో వశపరచుకున్నావు. లెబానోను విడిచి నాతో రమ్మని ప్రేమను కుమ్మరించాడు. ఆమెను వర్ణించాడు. లెబానోను కంటే మించిన అమాన, శెనీరు, హెర్మోను పర్వతముల నగరుల (నేత్రాశ)కు ఆయన వర్ణనల (జీవపు డంబము) కు ఆమె లొంగిపోలేదు. చేసేది లేక తన పరివారంతో అంతఃపురములోనికి రప్పించుకొని బంధించాడు.

ఈ లోకాధికారియైన సాతాను కూడా ఈ లోకంలోని నేత్రాశ, శరీరాశ, జీవపు డంబముల ద్వారా విశ్వాసులను లోబరచుకొనుటకు పోరాడుచున్నాడు. వానితో సహవాసము చేయుటకు ఇష్టపడని మనలను మరోరకంగా లోక కార్యాలలో బంధించి ఉంచాడు. ఉద్యానవనాలు వీక్షిస్తూ ప్రియునికి దూరమై అంతఃపురంలో బంధీగా షూలమ్మీతి చిక్కింది. మనము మన ప్రియుడైన యేసుకు దూరమై ఈ లోక కార్యములలో నిమగ్నమై లోకాశలకు బంధీలుగా ఉండడం లేదా? చివరకు ఏడవ అధ్యాయములో షూలమ్మీతి తన ప్రియుని కలిసికొని ఏకమైనది.

పై విషయాలు మనసులో ఉంచుకొని, ఈ గ్రంథమును ధ్యానిద్దాం.

పరమగీతము గ్రంథ విభజన 4+2+2=8అ.

**1. 1-4 అధ్యాయములు : పాత నిబంధన కాలము**

**2. 5-6 అధ్యాయములు : సంఘకాలము**

3. 7-8 అధ్యాయములు : 1. ఆకాశమండలంలో సంఘానికి తీర్పుకాలము 2. వెయ్యేండ్ల కాలము 3. నిత్యకాలము (గా పోల్చిన విభజన)

1వ. అధ్యాయము

వచనముల విభజన - 8+8=16వ.

1. 1-8 వచనములు : ప్రియుడైన మందకాపరి - వేరు ప్రియుడైన సొలొమోనుతో రాజనగరులో షూలమ్మితీ-సొలొమోనుకు లొంగని షూలమ్మితీ (లోకాశలను జయించిన భక్తులకు పోలిక)
2. 9-16 వచనములు : భోజన బల్ల దగ్గర రాజైన సొలొమోనుతో షూలమ్మితీ తన ప్రియుడైన మందకాపరిపైనే మనస్సు (శరీరాశలను జయించిన భక్తులకు పోలిక)

2వ. అధ్యాయము

వచనముల విభజన - 7+7+3=17వ.

1. 1-7 వచనములు : ప్రియురాలు తనను గూర్చిన వర్ణన, ప్రియుడు ప్రియురాలిని గూర్చిన వర్ణన
2. 8-14 వచనములు : ప్రియుని స్వరము వినిన ప్రియురాలు, (యెహోవా వాక్కు ప్రత్యక్షమగుట)
3. 15-17 : షూలమ్మితి ఇంటివారు, తోటలు కాక ప్రియుని పైనే మనస్సుంచిన షూలమ్మితి.

3వ. అధ్యాయము

వచనముల విభజన - 5+6=11వ.

1. 1-5 వచనములు: పరుండి ప్రాణ ప్రియుని వెదకిన షూలమ్మితి. (దర్శనముల ద్వారా దేవుని వెదకినవారు)
2. 6-11వ వచనములు : రాజైన సొలొమోను ఘనతను లెక్కపెట్టని షూలమ్మితి. (రాజరికమును లెక్కచేయక ప్రభువును సేవించిన మోషేతో పోలిక)

4వ. అధ్యాయము

వచనముల విభజన - 6+5+5=16వ.

1. 1-6 వచనములు : ప్రియుడు ప్రియురాలిని గూర్చి పలుకుట (మన విషయమై ప్రభువు ఇచ్చు సాక్ష్యముతో పోలిక)
2. 7-11వ వచనములు: లెబానోను విడిచి సింహ వ్యాఘ్రములుండు గుహలపై పయనించిన షూలమ్మితీ. (బబులోను గ్రీకురాజుల కాలంలోని భక్తులకు పోలిక)
3. 12-16వ వచనములు: లెబానోను విడిచి సింహ వ్యాఘ్రగుహలపై పయనించిన షూలమ్మితీ. (బబులోను చెరకాలములోని భక్తులకు)

5వ. అధ్యాయము

వచనముల విభజన - 8+8=16వ.

1. 1-8 వచనములు : ఉద్యానవనానికి ఏతెంచిన ప్రియుడు - నిద్రించిన ప్రియురాలు (మొదటి రాకడలో ఈ లోకానికి వచ్చిన ప్రభువు - నిద్రించిన నులివెచ్చని సంఘమునకు పోలిక)

2. 9-16 : ప్రియుని సంపూర్ణముగా ఎరిగి వర్ణించిన ప్రియురాలు (చక్కని ఎదుగుదల గల సంఘానికి పోలిక)

6వ. అధ్యాయము

వచనముల విభజన - 3+4+6=13వ.

1. 1-3 వచనములు : యెరూషలేము కుమార్తెల ప్రశ్నలకు ప్రియురాలి జవాబు (సంఘ పరిచర్యకు పోలిక)

2. 4-7 వచనములు : ప్రియురాలిని వర్ణించిన ప్రియుడు (సంఘ విషయమై ప్రభువు ఇచ్చిన సాక్ష్యముతో పోలిక)

3. 8-13 వచనములు : ప్రియుని మాటలు - ప్రియురాలి మాటలు (సంఘ ప్రత్యేకత, పవిత్రత, ప్రకటన, ఫలములతో పోలిక)

7వ. అధ్యాయము

వచనముల విభజన - 6+3+4=13వ

1. 1-6 వచనములు : షూలమ్మితీ పై ప్రియుని తీర్పు (ఆకాశమండలంలో క్రీస్తు తీర్పుతో పోలిక)

2. 7-9 వచనములు : షూలమ్మితీ, ప్రియుని ఐక్యత (సంఘ ప్రత్యేకత, పవిత్రత, ప్రకటన, ఫలములతో పోలిక)

7వ. అధ్యాయము

వచనములు విభజన - 6+3+4=13వ

1. 1-6 వచనముల : షూలమ్మితీపై ప్రియుని తీర్పు (ఆకాశమండలంలో క్రీస్తు తీర్పుతో పోలిక)

2. 7-9 వచనములు : షూలమ్మితీ, ప్రియుని ఐక్యత (సంఘమును క్రీస్తు వివాహమాడుట - గొఱ్ఱెపిల్ల వివాహముతో పోలిక)

3. వచనములు : ప్రియునితో పల్లెలకు వెళ్ళుట (పరలోక పట్టణ ప్రవేశంతో పోలిక)

8వ. అధ్యాయము

వచనముల విభజన - 4+3+5+2=14వ.

1. 1-4 వచనములు : ప్రియునితో కలిసి తల్లియింట యుండుట. (భూమిపై వేయేండ్ల పాలనకు పోలిక)

2. 5-7 వచనములు : షూలమ్మితీ అరణ్య మార్గమున వచ్చుట (నూతన యెరూషలేము భూమిపైకి దిగివచ్చుటతో పోలిక)

3. 8-12 వచనములు : షూలమ్మితీ గతకాల చరిత్ర

4. 13-14 వచనములు : ముగింపు.

# ప్రవక్తల పెద్ద గ్రంథముల పరిచయము

యూదా ఇశ్రాయేలు వారికి మూల పురుషుడైన అబ్రహాము, కల్దీయుల దేశము (ప్రస్తుత ఇరాక్ దేశము) లోని ఊరు అను గ్రామమునకు చెందినవాడు. అబ్రహాము పితరులు యితర దేవతలను పూజించేవారు. (యెహోషువ 24:1-2). మహిమ గల దేవుడు అబ్రహామునకు ప్రత్యక్షమై నేను నీకు చూపించు దేశమునకు రమ్మనగా దేవుని యందు విశ్వాసముంచి క్రీ.పూ. 2075 సం॥ కనాను దేశమునకు వచ్చి నివసించాడు. (అపో 7:1-4వ). అబ్రహాము క్రీ.పూ. 2004 సం॥లో ఇస్సాకును, ఇస్సాకు క్రీ.పూ. 1944లో యాకోబును కనెను. యాకోబు 12 గురు కుమారులను ఒక కుమార్తెను కనెను. యాకోబు సంతానము ఇశ్రాయేలీయులుగా పిలువబడిరి, యాకోబు కుమారుడైన యోసేపు క్రీ.పూ. 1857లో పుట్టెను. క్రీ.పూ. 1836-40లో అన్నలు అమ్మి వేయగా ఐగుప్తుకు వెళ్ళెను. ఇశ్రాయేలు తన సంతానమైన 12 గోత్రముల వారితో క్రీ.పూ. 1814లో ఐగుప్తుకు వెళ్ళెను. ఇశ్రాయేలీయులు క్రీ.పూ. 1440లో మోషే నాయకత్వాన ఐగుప్తును విడచి క్రీ.పూ. 1400లో కనానుకు తిరిగివచ్చారు.

కనానులో అప్పుడు నివసించు ఏడుజాతుల వారిని సంహరించి యెహోషువ ద్వారా అ దేశమంతటిని దేవుడు 12 గోత్రముల ఇశ్రాయేలీయుల వారికి క్రీ.పూ. 1400-1370 వరకు పంచి పెట్టాడు (అపో. 13:20). అప్పటి నుండి అది ఇశ్రాయేలు దేశమని పిలువబడినది. యెరూషలేము నుండి క్రింది భాగము బెన్యామీను, యూదాగోత్రముల వారికి పంచిపెట్టబడెను. యెరూషలేము నుండి, పై నున్న భాగము ఉత్తర ఇశ్రాయేలు దేశమును మిగిలిన 10 గోత్రముల వారికి పంచిపెట్టబడెను. న్యాయాధిపతుల గ్రంథమందు క్రీ.పూ. 1370 నుండి 1060 వరకు సుమారు 310 యేండ్లు దేవుడు వారిని న్యాయాధిపతుల ద్వారా పాలించెను. తరువాత ప్రజల కోరికపై దేవుడు వారికి రాజుల నిచ్చాడు. ఇశ్రాయేలు 12 గోత్రముల వారిని సౌలు రాజు (క్రీ.పూ. 1050-1010) దావీదు రాజు (క్రీ.పూ. 1010-970), సొలోమోను రాజు (క్రీ.పూ. 970-930) పరిపాలించిన తదుపరి రాజైన రెహబాము కాలమందు రాజ్యము రెండు భాగములై యూదా, బెన్యామీను గోత్రాలవారు యూదావారని పిలవబడిరి. యూదా ప్రజలను 20 మంది రాజులు యెరూషలేము నుండి క్రీ.పూ. 930-586 వరకు పాలించిరి. వారిలో 8 మంది మంచివారు, 12 మంది చెడ్డవారు. మిగిలిన 10 గోత్రాల ప్రజలు ఇశ్రాయేలు వారని పిలువబడి 19 మంది రాజులచే షోమ్రోను, తిర్సాల నుండి క్రీ.పూ. 930-721 వరకు పాలించబడిరి. వారందరు చెడ్డవారు. అందుచేత వారు (క్రీ.పూ.732,721) లో అష్షూరు చెరకు వెళ్ళి నేటికి తిరిగిరాలేదు. ఇశ్రాయేలీయులు, యూదా రాజులు పాలించిన వివరములు దినవృత్తాంత గ్రంథము చివర అనుబంధములో కలవు. యూదా వారిని పాలించిన రాజుల వివరములు క్రింద ఇవ్వబడినవి. యూదుల సంవత్సరములు 350 దినములు కలవి. గ్రెగేరియన్ సంవత్సరాలు 365.25 దినములు కలవి. రాజుపాలించిన కాలము యూదుల సంవత్సరముల ప్రకారం లెక్కించబడినవి. వాటిని గ్రెగేరియన్ సంవత్సరములకు మార్చిన 31 యూదుల సంవత్సరముల 30 గ్రెగేరియన్

సంవత్సరముల అగును. దీని ప్రకారము పాలన కాలము తగ్గించబడి 6వ కాలములో చూపబడినవి. ఎన్ని సంవత్సరములు తగ్గించబడినవో అన్ని చుక్కలు చూపబడినవి

| రాజుపేరు క్ర.సం | | పాలించిన కాలము (సంవత్సరాలు) | పాలించిన సంవత్సరాలు క్రీ.పూ. | రాజు గుణము | తగ్గించబడిన పాలనాసం॥లు (చుక్కలగురుతులు) |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 1. | రెహబాము | (17) | (933-916) | చెడ్డవాడు | 934-918 |
| 2. | అబీయా | (03) | (916-914) | చెడ్డవాడు | 918-916 |
| 3. | ఆసా | (41) | (914-874) | మంచివాడు | 916-878.. |
| 4. | యెహోషాపాతు | (25) | (874-850) | మంచివాడు | 878-855. |
| 5. | యెహోరాము | (08) | (850-843) | చెడ్డవాడు | 855-848 |
| 6. | అహజ్యా | (01) | (843) | చెడ్డవాడు | 848 |
| 7. | అతల్యా | (06) | (843-837) | చెడ్డవాడు | 848-843 |
| 8. | యోవాషు | (40) | (837-798) | మంచివాడు | 843-806.. |
| 9. | అమజ్యా | (29) | (798-770) | మంచివాడు | 806-779. |
| 10. | ఉజ్జియా ○ | (52) | (787-736) | మంచివాడు | 779-729 |
| 11. | యోతాము○ | (16) | (749-734) | మంచివాడు | 743-728 |
| 12. | ఆహాజు ○ | (16) | (737-722) | చెడ్డవాడు | 728-714. |
| 13. | హిజ్కియా | (29) | (722-694) | మంచివాడు | 714-687. |
| 14. | మనష్షే | (55) | (694-640) | చెడ్డవాడు | 687-636... |
| 15. | ఆమోను | (02) | (640-639) | చెడ్డవాడు | 636-635 |
| 16. | యోషీయా | (31) | (639-608) | మంచివాడు | 635-606. |
| 17. | యెహోయాహాజు | (3నెలలు) | (608) | చెడ్డవాడు | 606 |
| 18. | యెహోయాకీము | (11) | (608-597) | చెడ్డవాడు | 606-596 |
| 19. | యెహోయాకీను | (3నెలలు) | (597) | చెడ్డవాడు | 596 |
| 20. | సిద్కియా | (11) | (597-586) | చెడ్డవాడు | 596-586 |

○ గమనిక : ఉజ్జియా, యోతాము, ఆహాజు రాజుల పాలనలను నాల్గవ కాలములో ఉన్నట్లు తమ తండ్రుల పాలన కాలములోనే ప్రారంభమైనట్లు తలంతురు. కాని 6వ కాలములో ఉజ్జియా కుష్ఠరోగి కాగా తన కుమారుడైన యోతాము మాత్రమే తండ్రితో పాటు 14 సంవత్సరములు రాజుగా ఉన్నాడు. యూదా వారిని పాలించిన రాజులలో 8 మంది మంచివారు మిగిలిన 12 మంది రాజులు, ప్రజలు చెడ్డవారైనందున దేవుడు వారిని క్రీ.పూ. 606, 597, 586లో మూడు విడతలుగా బబులోనుకు చెరకు పంపెను. సొలొమోను రాజు క్రీ.పూ. 967-960 వరకు యెరూషలేములో కట్టించి క్రీ.పూ. 959లో ప్రతిష్ఠించిన

మందిరము క్రీ.పూ. 586లో పడగొట్టబడెను. యెరూషలేము పట్టణము కాల్చబడెను. 70 ఏండ్ల పిదప క్రీ.పూ.536లో బబులోను నుండి యూదులు తిరిగి వచ్చిరి. క్రీ.పూ. 535-516 వరకు మందిరము నిర్మించబడి క్రీ.పూ. 457 ఎజ్రాచే అలంకరించబడినది. క్రీ.పూ. 445లో నెహెమ్యాచే పట్టణ ప్రకారము కట్టబడిన తరువాత క్రీ.పూ. 396 వరకు మలాకీ గ్రంథ రచనద్వారా ప్రజల జీవితములు కట్టబడినవి. యూదా వారు విగ్రహాములను పూజించిన కారణమున మరియు ధర్మశాస్త్రమును మీరిన కారణమున దేవుడు యెషయా ద్వారా క్రీ.పూ. 760 నుండి 700 వరకు 60 ఏండ్లు యిర్మీయా ద్వారా క్రీ.పూ. 626 నుండి 586 వరకు 40 ఏండ్లు బుద్ధి చెప్పినను వారు విననందున యూదావారిని క్రీ.పూ. 606లో రాజైన యెహోయాకీము దినములలో బబులోనుకు మొదటి విడతగా చెరకు పంపాడు. చెరకు వెళ్ళినవారిలో ప్రముఖులైన దానియేలు, షద్రకు, మేషాకు, అబేద్నెగోలు కలరు. యూదయలో మిగిలినవారు ఇంకను జీవితాలు దిద్దుకొనందున రెండవ విడతగా క్రీ.పూ. 597లో యెహోయాకీను రాజు దినాలలో యూదావారిని చెరకు బబులోనుకు పంపాడు. వీరిలో ప్రముఖుడైన యెహెజ్కేలు ద్వారా క్రీ.పూ. 592 నుండి 572 వరకు 20 ఏండ్లు బుద్ధి చెప్పారు. తదుపరి చివరి రాజైన సిద్కియా దినాలలో క్రీ.పూ. 586లో యూదా దేశము పతనమై యెరూషలేము పట్టణము, నాశనము కాగా యిర్మీయా విలపించిన గ్రంథము విలాపవాక్యములు. దేశములో మిగిలిన వారు యిర్మీయా యొద్దకు వెళ్ళి ప్రార్థించి దేవుని చిత్తమును తెలుపుమనికోరగా యిర్మీయా ప్రార్థించాడు. జవాబుగా దేవుడు మిగిలినవారు ఎక్కడకు వెళ్ళవద్దని యూదయలోనే ఉండవలెనని సెలవిచ్చాడు. కాని దేవుని మాట వినక మిగిలిన సామాన్యులు యిర్మీయాను వెంటబెట్టుకొని ఐగుప్తుకు వెళ్ళిరి. క్రీ.పూ. 606లోని మొదటి విడత చెర నుండి 70 ఏండ్లకు క్రీ.పూ. 536 పారశీకులు రాజైన కోరేషు దినాలలో చెర నుండి విడుదల పొంది యెరూషలేముకు తిరిగి వచ్చిరి. క్రీ.పూ. 606 నుండి 533 వరకు సుమారు 80 ఏండ్లు రాజనగరు నుండి దానియేలు ప్రవచించాడు. యెషయాదేవుని రక్షణను గూర్చి యిర్మీయా దేవుని తీర్పుల గూర్చి, యెహెజ్కేలు దేవుని ప్రభావము గూర్చి దానియేలు దేవుని మహిమను గూర్చి ప్రవచించిరి. క్రీ.పూ. 535-515 మధ్య యూదులు దేవాలయమును కట్టిరి. వివరములు ఎజ్రా గ్రంథమందు, హగ్గయి, జెకర్యా గ్రంథములందు గలవు. పాడైన పట్టణమును నెహెమ్యా కాలములో క్రీ.పూ. 445లో బాగు చేసిన వివరములు నెహెమ్యా గ్రంథమందు కలవు. యూదా ప్రజల జీవితములు కట్టబడుట మలాకీ గ్రంథమందు కలదు. యూదావారిని శిక్షించిన బబులోనీయులను వారికి సహకరించిన చుట్టునున్న శత్రుదేశాలగు 1) అష్షూరు 2) ఫిలిష్తీయ 3) మోయాబు 4) దమస్కు 5) కూషు, 6) ఐగుప్తు, 7) అరేబియాను దేవుడు తదుపరి శిక్షించాడు. దానియేలు 80 ఏండ్లు, యెషయా 60 ఏండ్లు, యిర్మీయా 40 ఏండ్లు యెహెజ్కెలు 20 ఏండ్లు ప్రవచించిరి.

# యెషయా గ్రంథపరిచయము

ముందుగా ప్రవక్తల పెద్ద గ్రంథముల పరిచయము చదవండి. యూదా వారి పాపమును గూర్చి, రానున్న శిక్షను గూర్చి, పశ్చాత్తాపపడమని సెలవిచ్చుచూ యెషయా క్రీ.పూ. 760 నుండి 700 వరకు ఉజ్జియా (779-729) యోతాము (743-728) ఆహాజు (728-714) హిజ్కియా (714-687) అను నలుగురు యూదారాజుల కాలములో ప్రవచించాడు. వీరిలో ఆహాజు చెడ్డరాజు. మిగిలిన ముగ్గురు యెహోవా దృష్టికి మంచివారు. యెషయా గ్రంథములోని 66 అధ్యాయాలను పరిశుద్ధ గ్రంథమందలి 66 పుస్తకాలతో పోల్చనగును. పాతనిబంధన గ్రంథమునకు పోలికగానున్న 39 అధ్యాయాలలో పాపమును గూర్చి, రానున్న శిక్షను గూర్చి పశ్చాత్తాప పడిన కలుగు విమోచన, లేని యెడల కలుగు శిక్షల వివరములు కలవు. క్రొత్త నిబంధనకు పోలికగా నున్న 40 నుండి 66 అధ్యాయాలలో విడుదల వివరము విమోచకుడైన క్రీస్తు ప్రాముఖ్య అంశములు. మొదటి 39 అధ్యాయాలను 4 భాగాలుగా I 1-12 అధ్యా. II. 13-23 అధ్యా III 24-35 IV 36-39 అధ్యాయాలుగా విభజింపనగును. మిగిలిన 27 అధ్యాయములను మూడు సమమైన భాగములుగా V 40-48 అధ్యా. VI 49-57 అధ్యా. VII 58-66 అధ్యాయాలుగా విభజించవచ్చును.(12+11+12+4+9+9+9=66)

I 1-12 అధ్యా. యూదాను గూర్చి యెరూషలేమును గూర్చిన దేవోక్తి :- ఇందులో యూదాప్రజల పాపములు, రానున్న తీర్పులు కలవు. యూదా రాజ్యముపై దండెత్తి వచ్చిన ఇశ్రాయేలు రాజుల చరిత్ర, సిరియా రాజుల చరిత్ర కూడ కలదు. ఇశ్రాయేలు వారిని చెరలో బాధించిన అష్షూరు రాజ్యపతన వివరములు కూడా కలవు.

**ఎ. 1-6 అధ్యాయాలు యూదా ప్రజలను గూర్చిన దేవోక్తులు**

1-4 అధ్యా. యూదా ప్రజల పాపములు రానున్న తీర్పులు

5 అధ్యా. ఇశ్రాయేలీయులపై దేవుని తీర్పును గూర్చిన ఉపమానము-యూదా వారి పాపమును బట్టి రానున్న తీర్పులు.

6 అధ్యా. యెషయా పరిచర్య కొరకు పిలువబడుట, నియమించబడుటను గూర్చిన వివరములు కలవు. ప్రవచనముగా 8-13వ వచనములలో యేసు పిలువబడుట-పంపబడుట కూడా చూడగలము.

**బి. 7-12 అధ్యా. యూదావాడైన మెస్సీయాను గూర్చిన దేవోక్తులు**

7 నుండి 12 అధ్యాయాలలో దాదాపు ప్రతి అధ్యాయములో మెస్సీయాను గూర్చిన భాగము గలదు. అందుచేత 7-12 అధ్యాయాలను మెస్సియా / ఇమ్మానుయేలు గ్రంథము అందురు. 7-10 అధ్యాయాలలో యూదా వారిని పాలించిన చెడ్డరాజైన ఆహాజు కాలములో ఇశ్రాయేలు రాజైన పెకహు సిరియా రాజైన రెజీను కలిసి యూదా పైకి దండెత్తివచ్చిరి. కాని వారిరువురు యూదాపై జయింపలేక ఓడిపోయి పాడైపోవుదురను విషయమును దేవుడు ముందుగానే 7వ అధ్యాయంలో సెలవిచ్చాడు. చివరకు ఇశ్రాయేలు రాజ్యము మరియు సిరియా రాజ్యము అష్షూరు ద్వారా పాడగునని, ఇశ్రాయేలువారు అష్షూరు చెరకు వెళ్ళుదురని యెషయాకు రెండవ వాడుగా జన్మించిన కుమారునికి పెట్టిన పేరును బట్టి 8 అధ్యా. ప్రారంభములో

దేవుడు సెలవిచ్చాడు. యెషయా రెండవ కుమారుని పేరు మహేరుషాలాల్‌హాష్‌బజ్. దాని అర్థము త్వరితముగ దోపుడగును, ఆతురముగ కొల్లపెట్టబడును.

తదుపరి అష్షూరు రాజు యూదాపైకి దండెత్తి వచ్చెను గాని యూదాపై జయమును పొందలేదని యూదావారు అష్షూరు రాజుకు భయపడక యెహోవా దేవునికే భయపడవలెనని యెహోవా కొరకు దిగులుపడవలెనని, దేవుని కొరకే కనిపెట్టుకొనవలెనని 8వ అధ్యాయములో సెలవిచ్చాడు. 7వ అధ్యాయములో క్రీస్తు పుట్టుక (7:4, 9:6), 8-10 అధ్యాయములో యేసుసేవా వివరములు కలవు. 11-12 అధ్యాయాలలో క్రీస్తు రెండవ రాకడ వేయిఏండ్ల పాలన వివరములు కలవు. 9,10 అధ్యాయాలలో మెస్సియా భాగముతో పాటు, ఇశ్రాయేలు వారి నాలుగు పాపాలు వారిని అష్షూరుకు పంపి విధించిన నాలుగు శిక్షలు కలవు. అష్షూరీయులు దండమై ఇశ్రాయేలీయులను అధికముగా శిక్షించినందున దేవుడు అష్షూరుకు విధించిన శిక్షల వివరములు 10 అధ్యాయములో కలవు. 11 అధ్యా. మెస్సియా రాబోవు వేయి ఏండ్ల రాజ్య వివరాలు కలవు. 12 అధ్యాయములో వేయి ఏండ్లకాల ఆనంద స్తుతిగానము.

II 13-23 అధ్యాయాలలో **ఇశ్రాయేలీయులకు కీడు చేసిన శత్రువులైన ఇతర దేశాలపై తగిన సమయమందు దేవుడు జరిగించిన తీర్పుల వివరములు** కలవు.

III 24-35 అధ్యాయాలు **శ్రమలు ఆశీర్వాదముల గ్రంథములు.** ఇశ్రాయేలీయులపై అంత్యకాలమందు దేవుడు ఏడేండ్లు జరిగించు తీర్పులు తదుపరి వేయి ఏండ్ల కాలములో ఇచ్చు ఆశీర్వాద వివరములు కలవు. దీనిని మరలా 24-27 అధ్యా. శ్రమల-ఆశీర్వాదాల చిన్న గ్రంథముగాను, 28-35 అధ్యా. శ్రమల - ఆశీర్వాదాల పెద్ద గ్రంథముగాను విభజించగలము. IV 36-39 అధ్యా. **హిజ్కియా రాజు కాలచరిత్ర వివరములు** గ్రంథ విభజనలో కలవు. క్రీ.పూ. 606, 597, 586లో మూడు విడతలుగా యూదులు బబులోను చెరకు వెళ్ళిరి. V 40-48 అధ్యా. **బబులోను చెరనుండి విమోచన** (శరీర విమోచన) VI 49-57 అధ్యా. **పాపపు చెరనుండి విమోచన** (ఆత్మీయ విమోచన) VII 58-66 అధ్యా. **ఇశ్రాయేలు విమోచన-సృష్టి విమోచన** (సార్వత్రిక విమోచన - క్రీస్తు నిత్యపాలన). గమనిక : ఈ గ్రంథమందు ఇశ్రాయేలు అనుపేరు 10 గోత్రముల ఇశ్రాయేలు ఉత్తర రాజ్యమును సూచించును కాని కొన్ని పర్యాయాలు 12 గోత్రముల వారిని కూడా సూచించును. యూదా బెన్యామీనువారు యూదారాజ్యమని దక్షిణ రాజ్యమనబడిరి. ఎఫ్రాయీము యోసేపు అను పేరులు పదిగోత్రముల ఇశ్రాయేలు వారిని సూచించును. షోమ్రోను / తిర్సా ఇశ్రాయేలు ఉత్తర దేశరాజధానులు. హెబ్రోను, యెరూషలేము యూదా, దక్షిణ దేశ రాజధానులు. దమస్కు సిరియాకు రాజధాని. నీనివె అష్షూరుకు రాజధాని. బబులోను పట్టణము బబులోను సామ్రాజ్యమునకు రాజధాని.

యెషయాను గూర్చిన పరిచయము :- యెషయాను పేరుకు యెహోవా రక్షకుడని అర్థము యెషయా భార్య ప్రవక్తి (8:3). వారికి ఇద్దరు కుమారులు. మొదటి వాడు షెయార్యా షూబు అనగా శేషము తిరిగి వచ్చునని అర్థము. యూదా ప్రజలు బబులోను చెరకు వెళ్ళినవారిలో శేషము తిరిగి వత్తురని దానిభావము. రెండవ కుమారుని పేరు మహేరు షాలాల్ హాష్‌బజ్.

దీని భావము త్వరగా దోపుడవును, ఆతురముగా కొల్లపెట్టబడును. పది గోత్రముల ఇశ్రాయేలీయుల వారు చెరకు వెళ్ళి తిరిగి అంతమువరకు రారని దీనిభావము. కనుక యెషయా, అయన భార్య, ఇరువురు కుమారులు యెహోవా వలని సూచనలని (8:18) గమనించగలము.

## యెషయా గ్రంథ విభజన

ఈ గ్రంథము పేరు హెబ్రీభాషలో Yeshayahu యెహోవా రక్షించును అనిఅర్థము

అధ్యాయాల విభజన :12+11+12+4=39 అధ్యా. 9+9+9=27. 39+27 = 66 అధ్యాయాలు

**I 1-12 అధ్యా. యూదాను గూర్చి యెరూషలేము గూర్చిన దేవోక్తి**

A. 1-6 అధ్యా. యూదా ప్రజలను గూర్చిన దేవోక్తి.

1. అధ్యా. యూదా ప్రస్తుత కాల స్థితిని గూర్చిన దేవోక్తి
2. అధ్యా. యూదా అంత్యకాలస్థితిని గూర్చిన దేవోక్తి.
3. అధ్యా. యూదాకు కలుగబోవు ప్రస్తుత కాల ఫలితమును గూర్చిన దేవోక్తి
4. అధ్యా. యూదాకు కలుగబోవు అంత్యకాల ఫలితమును గూర్చి దేవోక్తి
5. అధ్యా. ఇశ్రాయేలీయుల స్థితిని గూర్చిన ఉపమానము - యూదాకు కలుగబోవు శ్రమలు తీర్పులు గూర్చిన ఉపమానము.
6. అధ్యా. యెషయా పిలుపు - పంపబడుట- (యేసు పిలుపు-పంపబడుట)

B 7-12 అధ్యా. యూదావాడైన క్రీస్తును గూర్చిన దేవోక్తి (ఇమ్మానుయేలు గ్రంథము)

7 అధ్యా. ఇశ్రాయేలు సిరియాలు పాడగుట, యూదా స్థిరపరచబడుటను గూర్చిన దేవోక్తి - ఇమ్మానుయేలు పుట్టుకను గూర్చిన దేవోక్తి.

8 అధ్యా. ఇశ్రాయేలు - సిరియాల పతనము - ఇమ్మానుయేలు దేశపు ప్రస్తుత కాలస్థితిని గూర్చిన దేవోక్తి.

9. అధ్యా. మెస్సీయా వివరములు - ఇశ్రాయేలు వారి 4 పాపాలు, శిక్షలు.

10. అధ్యా. అష్షూరు రాజ్య పతనము

11. అధ్యా. ఇమ్మానుయేలు గుణములు - రాబోవు రాజ్యం - వెయ్యియేండ్ల రాజ్య కాలస్థితిని గూర్చిన దేవోక్తి.

12. అధ్యా. యూదాకు విమోచన బట్టి అనంద స్తుతి కీర్తన.

**II 13-23 అధ్యా. పొరుగు శత్రుదేశాలపై తీర్పును గూర్చిన దేవోక్తి.**

1. 13-14 అధ్యా. బబులోను అష్షూరు, ఫిలిష్తీయా గూర్చిన దేవోక్తి.
2. 15-16 అధ్యా. మోయాబును గూర్చిన దేవోక్తి.
3. 17 అధ్యా. దమస్కును గూర్చిన దేవోక్తి.
4. 18 అధ్యా. కూషును గూర్చిన (ఇతియోపియా) దేవోక్తి.
5. 19-20 అధ్యా. ఐగుప్తును గూర్చిన దేవోక్తి.
6. 21 అధ్యా. అడవి దేశము - బబులోను గూర్చి (21:10).
7. దూమాను గూర్చి (21:11-12వ).
8. అరేబియాను గూర్చి (21:13-17వ) న దేవోక్తులు.

9.22 అధ్యా. యెహోషాపాతు లోయ (యూదా) ను గూర్చిన దేవోక్తి.
10. 23 అధ్యా. తూరును గూర్చిన దేవోక్తి.
III 24-35 అధ్యా. అంత్యకాలములో ఏడేండ్ల శ్రమలు - వెయ్యియేండ్ల ఆశీర్వాదమును గూర్చిన దేవోక్తి.
A 24-27 అధ్యా. శ్రమలు - ఆశీర్వాదాల చిన్న గ్రంథము
24 అధ్యా. లోకమంతటికి తీర్పు. ఇశ్రాయేలీయులు శ్రమల కాలపుస్థితి
25 అధ్యా. ఆశ్రయుడై రక్షించు దేవుని హెచ్చించి స్తుతించు కీర్తన.
26 అధ్యా. విమోచించబడి దేవుని స్తుతించిన కీర్తన.
27 అధ్యా. సమకూర్చి కాపాడే దేవుని స్తుతించిన కీర్తన.
B. 28-35 అధ్యా. శ్రమలు - ఆశీర్వాదాల పెద్ద గ్రంథం
28 అధ్యా. ఇశ్రాయేలు పాపమును బట్టి శ్రమలు
29 అధ్యా. యెరూషలేము పట్టణమునకు యూదా వారికి పాపమును బట్టి శ్రమ - తదుపరి రక్షణ.
30. అధ్యా. యూదా పాపమును బట్టి శ్రమ - సమకూర్పు.
31. అధ్యా. యూదా వారి పాపమును బట్టి శ్రమ - దేవుని వైపు తిరిగి కాపాడబడుట.
32. అధ్యా. యూదా వారి పాపానికి శ్రమ - తదుపరి ఆశీర్వాదం.
33. అధ్యా. యూదా ఇశ్రాయేలు వారి విమోచన - శతృవుకు శిక్ష.
34. అధ్యా. లోకమంతటికి శ్రమ.
35. అధ్యా. వెయ్యియేండ్ల కాల కనాను దేశ ఆశీర్వాదము.
VI 36-39 అధ్యా. హిజ్కియా రాజు కాల చరిత్ర
A. 36-37 అధ్యా. వెనుకటి అష్షూరు చెరను చూపుట.
36 అధ్యా. హిజ్కియా రాజు యొక్క రాజ్య అవసరత.
37 అధ్యా. హిజ్కియా రాజ్య అవసరతలకై ప్రార్థన - జవాబు
B. 38-39 అధ్యా. ముందున్న బబులోను చెరను చూపుట.
38 అధ్యా. హిజ్కియా వ్యక్తిగత అవసరతలు ఆరోగ్యం కొరకైన ప్రార్థన - జవాబు - స్తుతి.
39 అధ్యా. గర్వించి ప్రార్థించక బబులోనీయులతో సంధి కుదుర్చుకొన్న హిజ్కియాకు రానున్న శిక్ష
V. 40-48 అధ్యా. బబులోను చెర నుండి విమోచన (శరీర విమోచన)
A. 40-42 అధ్యా. విమోచన కర్త
40 అధ్యా. ఓదార్చువాడైన విమోచకుడు.
41 అధ్యా. సహాయకుడైన విమోచకుడు
42 అధ్యా. సేవకుడైన విమోచకుడు
B. 43-45 అధ్యా. విమోచన క్రియ
43 అధ్యా. విమోచన
44 అధ్యా. విమోచించలేని విగ్రహాలు - క్రీస్తు విమోచన వివరము క్రియ
45 అధ్యా. కోరేషు ద్వారా నిత్యవిమోచన. - క్రీస్తు ద్వారా నిత్య విమోచన
C. 46-48 అధ్యా. విమోచన వివరము (బబులోనుకు శిక్ష - యూదాకు విమోచన).

46 అధ్యా. బబులోను కూలుట - సీయోను విమోచన
47 అధ్యా. బబులోను నాశనానికి నాలుగు కారణాలు.
48 అధ్యా. యూదా విమోచన వివరము
VI. 49-57 అధ్యా. **పాపపు శిక్ష నుండి రక్షణ. (ఆత్మీయ విమోచన)**
A. 49-51 అధ్యా. రక్షణ కర్త
49 అధ్యా. రక్షకుడు సేవకుడుగా పిలువబడుట
50 అధ్యా. రక్షకుడైన సేవకుని విధేయత (6వ)
51 అధ్యా. రక్షకుడు పిలుచుట (7వ).
B. 52-54 అధ్యా. రక్షణ క్రియ
52 అధ్యా. రక్షకుని సిద్ధపాటు 53 అధ్యా. రక్షకుని క్రియ
54 అధ్యా. రక్షకుని వాగ్దానము.
C. 55-57 అధ్యా. రక్షణ వివరము. (రక్షకుని ఆహ్వానం - ఆశీర్వాదము)
55. అధ్యా. రక్షకుని ఆహ్వానం
56. అధ్యా. రక్షకుని ఆహ్వానం - సోమరులకు గద్దింపు
57. అధ్యా. భక్తులు-భక్తిహీనులు వారి మార్గం - అంతం
VII. 58-66 అధ్యా. **ఇశ్రాయేలీయుల పాపమునకు తీర్పు - సమకూర్పు (సార్వత్రిక విమోచన)**
A. 58-60 అధ్యా. ఇశ్రాయేలీయుల విమోచన కర్త
58 అధ్యా. ప్రీతికరమైన ఉపవాసము
59 అధ్యా. పాపానికి పశ్చాత్తాపము - పరిహరించిన క్రీస్తు.
60 అధ్యా. క్రీస్తు వేయి ఏండ్ల రాజ్య మహిమ.
B. 61-63 అధ్యా. యెరూషలేము విమోచన క్రియ
61 అధ్యా. విమోచకుని రెండవ రాకడ
62 అధ్యా. యెరూషలేము మహిమగల విమోచన క్రియ
63. అధ్యా. శత్రువుకు శిక్ష - స్తుతి ప్రార్థన.
C. 64-66 అధ్యా. ఇశ్రాయేయుల విమోచన వివరము - (సృష్టి విమోచన)
64 అధ్యా. ఇశ్రాయేలీయులు విమోచనకై ప్రార్థన
65 అధ్యా. ఇశ్రాయేలీయులు విమోచన-వేయి ఏండ్ల కాలమును గూర్చి
66 అధ్యా. ఇశ్రాయేలీయులు విమోచన - సృష్టివిమోచన. వాగ్దానము.

ఇశ్రాయేలు పరిశుద్ధ దేవుడు అని ఈ గ్రంథమందు 26 పర్యాయములు కలదు.

1) 1:4 2) 5:19 3) 5:24 4) 10:20 5) 12:6 6)17:8 7) 29:19 8) 49:7 9) 30:11 10) 30:12 11) 30:15 12) 31:1 13) 37:23 14) 41:14 15) 41:16 16) 41:18 17) 43:3 18) 43:14 19) 43:15 20) 45:11 21) 47:4 22) 48:17 23) 49:7 24) 54:5 25) 60:9 26) 60:14.

# యిర్మీయా గ్రంథపరిచయము

గ్రంథకర్త : యిర్మీయా (36:2) లేఖికుడు : బారూకు (36:22)
కాలము : క్రీ.పూ. 626–586 (తదుపరి కొంతకాలము)
**గ్రంథ పరిచయము :** ప్రవక్తలపెద్ద గ్రంథముల పరిచయము చదువుము. యూదావారు యెహోవాను విడిచి విగ్రహాలను పూజించి నిబంధనను మీరి లేవీ 25:1-12, II దిన 36:21 ప్రకారము భూమికి విశ్రాంతిని పాటించనందున దేవుడు హెచ్చరించి తీర్పు తీర్చి, 70 ఏండ్లు శిక్షించెను. (యిర్మీయా 1:16).

క్రీ.పూ. 967-960లో సొలొమోను రాజు మందిరమును నిర్మించి 959లో ప్రతిష్ఠించినది మొదలు, యూదులు బబులోను చెరకువెళ్ళి చెరనుండి విడుదలై మందిరమును కట్టిముగించిన క్రీ.పూ. 516 వరకు 442 సంవత్సరాలు. ఈ కాలమున యూదులు విశ్రాంతి సంవత్సరాలు పాటించలేదు. ప్రతి ఏడవ సంవత్సరము, ప్రతి 50వ సంవత్సరము భూమికి విశ్రాంతి నివ్వాలి. (లేవీ 25:4,8-10) కనుక 50 సంవత్సరములకు 8 విశ్రాంతి సం॥లు. 442 సంవత్సరాలలోకు, 400సం॥లకు 64 విశ్రాంతి సంవత్సరములు + 42సంవత్సరములకు 6 విశ్రాంతి సం॥లు. మొత్తము 70సం॥లు భూమికి విశ్రాంతి నివ్వాలి. కాని భూమికి విశ్రాంతి నివ్వనందున క్రీ.పూ. 606లో యూదావారిని దేవుడు మొదట విడతగాను. 597 రెండవ విడతగాను, 586లో మూడవ విడతగాను చెరకు పంపి 70 ఏండ్ల కాలము 606-536 (కొన్ని ప్రాంతములలో 586-516) వరకు వారిని శిక్షించి భూమికి విశ్రాంతి నిచ్చారు. 70 ఏండ్లు చెర తీరిన తరువాత యెహోషువ జెరుబ్బాబేలుల నాయకత్వాన యెరూషలేముకు నడిపించి మందిరమును నిర్మింపజేసెను. మొదటి విడత చెరకు ముందు 20 ఏండ్ల నుండి (క్రీ.పూ. 626) మూడవ విడత చెరవరకు క్రీ.పూ. 586 వరకు తదుపరి కొంత కాలము మొత్తము 40 ఏండ్ల పైబడి యెహోవా వాక్కు 40 మారులు ప్రత్యక్షమగుట ద్వారా యిర్మీయా ప్రకటించాడు.

యెహోవా వాక్కు ప్రత్యక్షతలు ఈ గ్రంథమందు 40 ఉన్నను యెహోవా వాక్కు అనుపదము 182 పర్యాయములు, యెహోవా సెలవిచ్చుచున్నాడని 192 పర్యాయములు, హృదయము అను పదము 71 పర్యాయములు, ఖడ్గము అను పదము 68 పర్యాయములు కనిపించును.

**యిర్మీయాను గూర్చిన పరిచయము :-** యిర్మీయా బెన్యామీను దేశమందలి అనాతోతులో కాపురమున్న యాజకులలో ఒకడైన హిల్కీయా కుమారుడు అవివాహితుడు (16:1). ఐగుప్తులోరాళ్ళచేత కొట్టబడి చనిపోయెను (హెబ్రీ 11:37) పై పేరుల అర్థములు క్రింద చెప్పబడినవి. యిర్మీయా ప్రకటించిన కాలంలో రాజ్యపాలన చేసిన యూదా రాజులు (1) యోషీయా క్రీ.పూ. 639 - 608 (మంచి రాజు) (2) యెహోయాహాజు 608 (3నెలలు) (చెడ్డరాజు) (3) యెహోయాకీము 608-597 (చెడ్డరాజు) (4) యెహోయాకీను 597 (3నెలలు) (చెడ్డరాజు) (5) సిద్కియా 597-586 (చెడ్డరాజు)

(1) యోషీయా : యోహోవా బాగు చేయువాడు (2) యెహోయాహాజు = యెహోవా పట్టుకొనుట (3) యోహోయాకీము = యెహోవా స్థాపించును. (4) యెహోయాకీను = యెహోవాస్థాపించును (5) సిద్కియా = యెహోవా నీతి (6) బెన్యామీను = కుడిచేతి పుత్రుడు (7) అనాతోతు = యెహోవా జవాబిచ్చును. (8) హిల్కియా = యెహోవా నా స్వాస్థ్యము (9) యిర్మీయా = యెహోవా నియమించును.

మొదటి విడత చెరకు ముందు ఇరువది ఏండ్లకాలమున క్రీ.పూ. 626లో దేవుడు యిర్మీయాను మూడు పర్యాయాలు యెహోవా వాక్కు ప్రత్యక్షమగుట ద్వారా ప్రవక్తగా నియమించాడు. 1. వివరములు మొదటి అధ్యాయములో కలవు. (2) - (7) భాగములలో తదుపరి క్రీ.పూ. 626 నుండి 606 వరకు ఇరువది ఏండ్ల కాలములో యెహోవా వాక్కు 6 పర్యాయములు ప్రత్యక్షమగుట ద్వారా సెలవిచ్చాడు. ప్రతి ప్రకటనలో ప్రజల పాపాలు తెలుపుచూ, పశ్చాత్తాపపడమని, లేని యెడల శిక్షింతునని తెలుపుట చూడగలము. 2వ. అధ్యా. నుండి 20వ అధ్యాయము వరకు 19 అధ్యాయములలో 6 ప్రత్యక్షతలు / ప్రకటనల వివరములు కలవు. 21-39వ అధ్యాయము వరకు మొదటి విడత చెరనుండి మూడవ విడత చెర వరకు అనగా 606 నుండి 586 వరకు ఇరువది ఏండ్లలో 23 ప్రత్యక్షతల ద్వారా ప్రకటించాడు. (8) రాజ్యాధిపతులకు, మతాధిపతులకు 21-23 అధ్యాయాలలో ప్రకటించాడు. డెబ్బది ఏండ్ల బబులోను చెరను గూర్చి 24-29 అధ్యాయాలలో ప్రకటించాడు. చెరను గూర్చిన భాగములలో రెండు సూచనలు కలవు. (9) 24-26 అధ్యా. చెరను గూర్చి యెహోయాకీము, యెహోయాకీను రాజులకాలములో పండ్ల గంపసూచన ద్వారా (24 అధ్యా) ప్రకటించాడు. (10) 27-29 అధ్యా. సిద్కియా రాజుకాలంలో కొయ్యకాడి (27అధ్యా) ఇనుప కాడి (28అధ్యా) సూచనల ద్వారా ప్రకటించాడు. (11) 30-33 అధ్యాయాలలో 70 ఏండ్ల చెరపిదప కలుగు విడుదలను గూర్చి ప్రవక్త తన వెండినిచ్చి బంధువుల భూమినికొని విడిపించుట ద్వారా దేవుడు విడుదల నిచ్చునని (32అధ్యా) ప్రకటించాడు. (12) 34-36 అధ్యా. సిద్కియా, యెహోయాకీము రాజులపాలనలో వారి పాపములను గూర్చి ప్రకటించెను. (13) 37-39 అధ్యా. యెరూషలేము ముట్టడి వేయబడి పట్టబడు కాలమున యిర్మీయా చెరలో నుండి తెలిపిన ప్రకటనలు కలవు. (14) 40-44 అధ్యా. చెరకు పిదప మిగిలిన యూదులు యూదయలో నుండగను, తరువాత యిర్మీయాను వెంటబెట్టుకొని ఐగుప్తుకు వెళ్ళి, అక్కడనే ఉండగా తెలుపబడిన ప్రకటనలు 4 ప్రత్యక్షతలుగా కలవు. (15) 45వ అధ్యాయములో యిర్మీయా లేఖికుడగు బారూకుకు దేవుడిచ్చిన వర్తమానము కలదు.

(16) 46-51 అధ్యాయాలలో నాలుగు ప్రత్యక్షతల ద్వారా పొరుగు అన్యదేశములగు ఐగుప్తు, ఫిలిష్తీయ, మోయాబు, అమ్మోను, ఎదోము, దమస్కు కేదారు, హాసోరు, ఏలాము బబులోనులకు రాబోవు శిక్షలను గూర్చిన ప్రకటనలు కలవు. (17) 52వ అధ్యాయములలో యెరూషలేము పట్టబడుటను గూర్చియు చెరల వివరముల చరిత్రకలదు.

## యిర్మీయా గ్రంథ విభజన

అధ్యాయాల విభజన : 1+19+19+5+1+6+1= 52 అధ్యా.

వరుస సంఖ్య అధ్యాయము అంశము ప్రత్యక్షతలు

**I. 1) 1. అధ్యా. యిర్మీయాను ప్రవక్తగా నియమించుట(3 ప్రత్యక్షతలు) (6 ప్రత్యక్షతలు) (23 ప్రత్యక్షతలు)**

**II. 2) 2-20/19 అధ్యా. మొదటి విడత చెరకు ముందు క్రీ.పూ. 626-606** (20 ఏండ్లు) వరకు 6 ప్రకటనలు

బహిరంగ ప్రకటనతో కూడిన మొదటి ప్రత్యక్షత + సూచనలతో కూడిన 5 ప్రత్యక్షతలు 2) 2-6/5 అధ్యా. మొదట ప్రత్యక్షత - యెరూషలేము పట్టణములో 2 అధ్యా. జనుల నేరములు 3. అధ్యా. పశ్చాత్తాపము కై పిలుపు. 4. అధ్యా. తీర్పు 5 అధ్యా. పట్టణములోని పాపము. 6. అధ్యా. పట్టణములోని పాపముకై తీర్పు (3) 7-10/4. అధ్యా. రెండవ ప్రత్యక్షత-మందిర ద్వారము దగ్గర విలాపము అను సూచన (9:1) 7 అధ్యా. మార్గములోను క్రియలలోను తప్పిన యూదావారు. 8 అధ్యా. పశ్చాత్తాప పడనందున శిక్ష. 9 అధ్యా. పాపమును బట్టి కలుగు శిక్షకై విలాపము (1వ)

10 అధ్యా. విగ్రహారాధనయను పాపమును బట్టి కలుగు శిక్షణ వివరము

4) 11-13/3 అధ్యా. మూడవ ప్రత్యక్షత - <u>నడికట్టు సూచన.</u> (13:1వ)

11 అధ్యా. నిబంధన భంగము

12 అధ్యా. యూదావారు విసర్జించబడుట - 13అధ్యా. విస్తారమైన దోషమును బట్టి శిక్ష

5) 14-15/2 అధ్యా. నాల్గవ ప్రత్యక్షత - <u>కరువు సూచన.</u> (14:1వ)

14 అధ్యా. తమ ఇష్టప్రకారము తిరుగుటను బట్టి శిక్ష 15 అధ్యా. తప్పని శిక్ష

6) 16-17/2 అధ్యా. అయిదవ ప్రత్యక్షత - <u>అవివాహితుడైన ప్రవక్త సూచన.</u> (16:2వ)

16 అధ్యా. శిక్షను బట్టి దుఃఖము. 17 అధ్యా. విశ్రాంతి దినమును మరచుట.

7) 18-20/3 అధ్యా. ఆరవ ప్రత్యక్షత - <u>కుమ్మరి కూజా సూచన.</u> (18:1,3వ)

18 అధ్యా. కుమ్మరిచేతిలో సారిపై విడిపోయిన కుండ 19 అధ్యా. కుమ్మరి యొద్ద కూజకొని పగలుకొట్టుట.

20 అధ్యా. బబులోనుకు వెళ్ళుట - చనిపోవుట.

**III. 21-39/19 అధ్యా. మొదటి విడత చెర తరువాత యెరూషలేము నాశనము వరకు క్రీ.పూ. 606-586 (20 ఏండ్ల) వరకు**

8) 21-23/3 అధ్యా. రాజ్య అధిపతులకు - మతాధిపతులకు వర్తమానములు - ఒక ప్రత్యక్షత

21 అధ్యా. సిద్కియాకు ప్రకటన. 22 అధ్యా. యూదారాజులకు వర్తమానము. 23 అధ్యా. అపవిత్రులైన కాపరులు

24-29 అధ్యా. చెరను గూర్చిన గ్రంథం

(9) 24-26/3 అధ్యా. చెరను గూర్చి సిద్కియారాజు, యెహోయాకీను రాజుల కాలములో వర్తమానములు 3 ప్రత్యక్షతలు

24 అధ్యా. రెండుగంపల అంజూరపు చెట్ల సూచన. 25 అధ్యా. చెర 70 ఏండ్లు అను

వివరణ 26 అధ్యా. ప్రవక్తకు హింస.
(10) 27-29/3 అధ్యా. చెరను గూర్చి సిద్కియారాజు కాలములో వర్తమానములు 3 ప్రత్యక్షతలు
27 అధ్యా. కాడి పలుపులు సూచన ద్వారా చెరను గూర్చిన వర్తమానము.
28-29 అధ్యా. చెరను గూర్చి చెరలోని వారికి పంపిన పత్రిక
30-33 అధ్యా. విడుదలను గూర్చి గ్రంథం - ఆదరణ గ్రంథం.
11) 30-33/4 అధ్యా. విడుదలను గూర్చి సిద్కియారాజు కాలములో వాగ్దానములు - సూచనగా యిర్మీయాభూమిని కొనుట-నిబంధన విడుదల ప్రవచనములతో కూడినది. 8 ప్రత్యక్షతలు
30-31 అధ్యా. వాగ్దానము - నూతన నిబంధన
32 అధ్యా. విడుదలను గూర్చిన సూచనతో కూడిన వివరణ
33 అధ్యా. రాబోవు దావీదు రాజ్య ప్రవచనము
12) 34-36/3 అధ్యా. సిద్కియా రాజు చెరకు వెళ్ళుటను గూర్చి రేకాబీయుల విధేయత యెహోయాకీము రాజు అవిధేయతను గూర్చినది. 6 ప్రత్యక్షతలు
34 అధ్యా. యుద్ధకాలమున సిద్కియాకు వర్తమానము. 35 అధ్యా. దేవుని మాటలు వినిన రేకాబీయులు - వినని యూదావారు.
36 అధ్యా. దేవుని మాటవినక గ్రంథము కాల్చిన యెహోయాకీము
13) 37-39/3 అధ్యా. యెరూషలేము ముట్టడి వేయబడి పట్టబడిన కాలమున యిర్మీయా చెరలో నుండగా తెలుపబడిన ప్రకటనలు
37 అధ్యా. ఐగుప్తును ఆశ్రయించుట వ్యర్థము - కల్దీయులు చెరగొనుట ఖాయము.
38 అధ్యా. చెర తప్పదు
39 అధ్యా. రాజు, ప్రజలు, చెఱకు వెళ్ళుట - యిర్మీయా విడిపించబడుట.
**iv.** 14) **40-44/5 అధ్యా. చెరకు పిదప కాలము యూదయలోను తదుపరి ఐగుప్తులోను ఉండగా తెలుపబడిన ప్రకటనలు (4 ప్రత్యక్షతలు)**
40 అధ్యా. గెదల్యా అధిపతిగా నియమించబడుట. 41 అధ్యా. గెదల్యా చంపబడుట 42 అధ్యా. ఐగుప్తుకు వెళ్ళకూడదని దేవుడు సెలవిచ్చుట. 43 ప్రజలు యిర్మీయాతో కూడా ఐగుప్తుకు వెళ్ళుట. 44 అధ్యా. ఐగుప్తులో కలుగబోవు కీడును గూర్చి దేవుని సెలవు.
**v.** 15) 45/1 అధ్యా. **బారూకుకు వర్తమానము**
**vi.**16) 46-51/6 అధ్యా. **పొరుగు అన్యదేశాలకు ప్రకటనలు (4 ప్రత్యక్షతలు)**
46 అధ్యా.ఐగుప్తుకు (2 ప్రత్యక్షతలు)
47 అధ్యా. ఫిలిష్తీయులకు (1ప్రత్యక్షత)
48 అధ్యా. మోయాబుకు ప్రకటన. 49 అధ్యా. అమ్మోను, ఎదోము,. దమస్కు, కేదారు, హాసోరు, ఏలాముకు ప్రకటన.
50-51 అధ్యా. బబులోనుకు ప్రకటన (1 ప్రత్యక్షత)
**vii.** 17) 52/1 అధ్యా. **యెరూషలేము పట్టబడుట, చెరల వివరమును గూర్చిన చరిత్ర**
మొత్తము **(40 ప్రత్యక్షతలు)**

# విలాపవాక్యముల గ్రంథ పరిచయము

గ్రంథకర్త : యిర్మీయా　　　　కాలము :క్రీ.పూ. 586

గ్రంథ ఉద్దేశ్యము :- ముందుగా ప్రవక్తల పెద్ద గ్రంథ పరిచయము చదవండి. యూదావారి పాపమును బట్టి యెరూషలేము పట్టణము మరియు దేశము క్రీ.పూ. 586లో నాశనము కాగా ఈ గీతము భూస్థాపనకార్యమువంటిదిగా దుఃఖము చేత నిండియున్నది. యిర్మీయా 42:1-6 వచనాల ప్రకారము యిర్మీయా విలాపముతో దేవునికి మొరపెట్టిన వివరమే విలాపవాక్యములు. హెబ్రీభాషలో 22 అక్షరములు కలవు. 1,2,4 అధ్యాయాలలో ఒక్కొక్క అధ్యాయమందలి 22 వచనములు ఒక్కొక్క హెబ్రీ అక్షరముతో ప్రారంభించబడును. మూడవ అధ్యాయములో ప్రతి మూడు వచనములు ఒక్కొక్క హెబ్రీ అక్షరముతో ప్రారంభమగును. ఐదవ అధ్యాయములో ఈ క్రమము లేదు.

### గ్రంథవిభజన

1. 1వ అధ్యా.　యెరూషలేముకు కలిగిన నాశనమునకై విలాపము
2. 2వ. అధ్యా.　నాశన వివరము తెలుపుచూ ప్రార్థించుట.
3. 3వ. అధ్యా.　బాధను దేవుని వాత్సల్యతను జ్ఞాపకము చేసికొని ప్రార్థించుట.
4. 4వ. అధ్యా.　బాధపడు ప్రజల స్థితిని దేవుకి తెలుపుట.
5. 5వ. అధ్యా.　కృప కొరకు ప్రార్థించుట.

*దేవుడు లేనివాడును,*

*దయ లేనివాడును,*

*దీర్ఘశాంతము లేనివాడును,*

*ధనము లేనివాడును,*

*దరిద్రుడే కాదు - దండనకు పాత్రుడే.*

# యెహెజ్కేలు గ్రంథ పరిచయము

గ్రంథకర్త : యెహెజ్కేలు కాలము : క్రీ.పూ. **592-572**

గ్రంథ ఉద్దేశ్యము : ముందుగా ప్రవక్తల పెద్ద గ్రంథ పరిచయము చదవండి. యెహోవాను విడచి విగ్రహాలను యూదావారు పూజించి నిబంధనను మీరి విశ్రాంతి సంవత్సరాలను లేవీ 25:1-12 వచనాల ప్రకారము పాటించనందున దేవుడు హెచ్చరించి తీర్పు తీర్చి 70 ఏండ్లు బబులోనులో శిక్షించినట్లు రెండవ దినవృత్తాంతము 36:27లో చూచుచున్నాము. క్రీ.పూ. 967-960లో సొలొమోను రాజు మందిరమును నిర్మించి క్రీ.పూ. 959లో ప్రతిష్ఠించినది మొదలు క్రీ.పూ. 516 వరకు అనగా 442 సం॥రాలు విశ్రాంతి సంవత్సరాలు పాటించలేదు. (ప్రతి 7వ సం॥ ప్రతి 50వ సం॥ భూమికి విశ్రాంతి (లే.వీ॥25:4,8).
442సం॥ కాలానికి ప్రతి 50సం॥ 8 విశ్రాంతి సంవత్సరములు కనుక 400సం॥ 64 విశ్రాంతి సం॥. మిగిలిన 42 సం॥ 6 విశ్రాంతి సం॥లు. కనుక 442 సం॥లకు 64+6 = 70 విశ్రాంతి సంవత్సరాలు 606లో యూదావారిని దేవుడు మొదటి విడత గానూ, 597 రెండవ విడతగాను 586 మూడవ విడతగా చెరకు పంపి 70 ఏండ్ల కాలములో 606-536 వరకు వారిని శిక్షించి భూమికి విశ్రాంతి నిచ్చారు. కొన్ని ప్రాంతాలలో 586-516 వరకు భూమికి విశ్రాంతి ఇవ్వబడినది. మొదటి విడతగా చెరలో దానియేలు, షద్రకు, మేషాకు, అబెద్నెగోలు, రెండవ విడత చెరలో (597) యెహెజ్కేలు వెళ్ళిరి. 70 ఏండ్ల చెర తీరిన తర్వాత యెహోషువా, జెరుబ్బాబెలుల నాయకత్వాన సుమారు 50,000 మంది ప్రజలను యెరూషలేముకు నడిపించి మందిరమును నిర్మించెను. మొదటి విడత చెరకు ముందు 20 ఏండ్ల నుండి (క్రీ.పూ. 626) మూడవ విడత చెర వరకు క్రీ.పూ. 586 వరకు తదుపరి కొంతకాలము మొత్తము 40 ఏండ్ల పైబడి యిర్మీయా యూదయలోను ఐగుప్తులోను ఉండగ యెహోవా వాక్కు 40 మారులు ప్రత్యక్షమగుట ద్వారా ప్రకటించాడు.

అయిననూ యూదా వారిలో మార్పు రాలేదు. రెండవ విడత చెర నుండి 5వ సంవత్సరమున అనగా క్రీ.పూ. 592 నుండి క్రీ.పూ. 572 వరకు సుమారు 20 ఏండ్లు బబులోను చెరలో నున్న యెహెజ్కేలు ద్వారా 50 పర్యాయాలు యెహోవా వాక్కు ప్రత్యక్షమగుట ద్వారా ప్రకటించాడు. యెహెజ్కేలు ప్రకటనలు చివరివాడైన సిద్కియా రాజు పరిపాలించిన కాలంలో ఆరంభమయ్యాయి. ఈ గ్రంథములో 1-24వ అధ్యాయము వరకు సూచనలు, ప్రదర్శనల ద్వారా హెచ్చరించిన తదుపరి యూదావారు క్రీ.పూ. 586లో మూడవ విడత చెరకు వెళ్ళుటను గమనించగలము.

25-48 అధ్యాయాలలో అంత్యకాలములో జరుగబోవు సంగతులు కలవు. 25-32 అధ్యాయాలలో ఇశ్రాయేలీయుల చుట్టునున్న పొరుగు దేశాలపై దేవుని తీర్పులు కలవు. 33-39 అధ్యాయములలో అంత్యకాలమందు ఇశ్రాయేలీయుల పునరుద్ధరణ వారి ఔన్నత్యము కలదు. 40-48 అధ్యాయాలలో అంత్యకాలమందు వేయ్యియేండ్ల పాలనలోని యెరూషలేము మందిర వివరములు, క్రొత్త ఆరాధన క్రమము, ఇశ్రాయేలీయుల క్రొత్త స్వాస్థ్య వివరములు కలవు.

**యెహెజ్కేలును గూర్చిన పరిచయము :-** యెహెజ్కేలు బూజీ కుమారుడు, యాజక వంశమునకు చెందినవాడు. యెహెజ్కేలు క్రీ.పూ. 597లో చెరకు వెళ్ళి బబులోనులోని కేబారు నది దగ్గర తేలాబీబు అను స్థలంలో కాపురముండి (3:15) చెరలో నున్నను బానిసగా కాక తన ఇంట స్వతంత్రుడుగా ఉండెను (8:1)· తనతో కనులకు యింపైన భార్య నివసించుచుండగా (24:15) సూచనగా ఆమెను దేవుడు ఒక్క దెబ్బతో తీసివేతునని తాను అంగలార్చక, ఏడ్వక, కన్నీరు విడువక విలాపము చేయక నిశ్శబ్దముగా నిట్టూర్పు విడువవలెనని, జనుల ఆహారము భుజింపకూడదనియు, శిరోభూషణములు ధరించుకొని చెప్పులు తొడుగుకొని ప్రజలకు దేవుని వర్తమానము అందించవలెనని చెప్పగా అలాగే చేసెను.

లేవీయకాండము 21:1-3వ. లలో యాజకుని సమీప బంధువులు చనిపోయినపుడు తన్ను అపవిత్రపరచుకొనవచ్చును అను ఆజ్ఞ ఉన్ననూ యెహెజ్కేలుకు మాత్రము ప్రత్యేకముగా దేవుని చేత కనీసము దుఃఖమైనా పొందకూడదని సెలవియ్యబడింది. యెహెజ్కేలు 4:14 ప్రకారము బాల్యము నుండి తానెన్నడును అపవిత్రత నొందినవాడు కాదని తెలియబడుచున్నది.

యెహెజ్కేలు ఈ గ్రంథములో దేవుడైన యెహోవాకు సాదృశ్యంగా ఉన్నందున పాపమును బట్టి జీవితములు దిద్దుకొనని యూదా ప్రజలను యెరూషలేము పట్టణమును, యెరూషలేములోని దేవాలయమును దేవుడు నాశనము చేయును కానితాను దుఃఖపడడు అనుటకు సూచనగా యెహెజ్కేలు తన భార్యను కోల్పోయిననూ దుఃఖపడకూడదని సెలవిచ్చెను.

చెరకు వెళ్ళక యూదయలో నున్న వారి దగ్గర యిర్మీయా ప్రవచించుచుండగా చెరలోని రాజభవనములో దానియేలును, బబులోను చెరలో ప్రజల దగ్గర యెహెజ్కేలు ప్రవచించుచున్నారు.

భవనంలో దానియేలును, చెరలో ప్రజల దగ్గర నన్ను ప్రభువు పెట్టాడు అని యెహెజ్కేలు అనుకోలేదు. ఒక్కొక్కరి విధానం ప్రభువుదే! యెహెజ్కేలు సుమారు 20 సం॥రాలు (క్రీ.పూ. 592-572) ప్రవచించగా, యిర్మీయా 40 సం॥లు పైబడి (క్రీ.పూ. 626-586) యెషయా 60 సం॥ (క్రీ.పూ. 760-700) దానియేలు సుమారు 80 సం॥ (క్రీ.పూ. 606-530) ప్రవచించారు.

ఈ గ్రంథములో యెహెజ్కేలు, యెషయా గ్రంథము, ప్రకటన గ్రంథములవలెనే అంత్యకాలములోని సంభవాలను కూడా ప్రకటించుచున్నారు. యెషయా ప్రభువు పరిశుద్ధతను యెష 6:4లో చూచినట్లుగా, యెహెజ్కేలు ప్రభువు ప్రభావమును (యెహె. 1:28) చూచెను.

యెషయా దేవుని రక్షణ గూర్చి, యిర్మీయా దేవుని తీర్పును గూర్చి, దానియేలు దేవుని మహిమను గూర్చి మాట్లాడుచున్నారు. 10:18లో దేవుని మహిమపోవుట 43:2లో అంత్యకాలములో దేవుని మహిమ తిరిగివచ్చుట, అంత్యకాలములో భూలోక మందిరమును నింపుట చూడగలం.

ఈ గ్రంథమందు 50 సార్లు యెహోవా వాక్కు ప్రత్యక్షమై సంగతులు తెలుపజేయబడినవి. 131 సార్లు యెహోవా వాక్కు అనుపదము యెహోవాను నేను - నేను యెహోవాను - అను పదము 200 సార్లు, యెహోవా సెలవిచ్చుచున్నాడు అని 140 సార్లు, నరపుత్రుడా అని 93 సార్లు కన్పించును.

## గ్రంథ విభజన

ఈ గ్రంథమందు మొదటి 24 అధ్యాయాలు పాపమును బట్టి యెరూషలేము పట్టణము, దేవాలయము, దేశము నాశనమగుననియూ, తెలుపబడినది. 24వ అధ్యాయాల తర్వాత నాశనము జరిగినట్లుగా చూడగలము. 25-48 అధ్యాయంలో నాశనమునకు పిదప తెలుపబడిన ప్రవచనములు కలవు. 25-32 అధ్యా. యెరూషలేము చుట్టునున్న పొరుగుదేశాలపై తీర్పు, 33-39 అధ్యా. ఇశ్రాయేలీయుల అంత్యకాలము 40-48 అధ్యా. లో వేయ్యియేండ్ల కాలము గూర్చిన ప్రవచనాలు కలవు.

I. 1-24 అధ్యాయాల విభజన : (3+4+4+4+4+5) : 24 అధ్యా.

25-48 అధ్యాయాల విభజన : (4+4+3+4+4+5=24 అధ్యా.)

| వరుస అధ్యాయాలు | అంశము | ప్రత్యక్షతలు |
|---|---|---|
| (1) 1-3 అధ్యా. | **ప్రవక్త నియామకము.** | **2** |

1వ అధ్యా. సేవాజీవితాన్ని చూపుట. 2వ అధ్యా. సేవా జీవితాన్ని చెప్పుట. 3వ. సేవా జీవితానికి నియమించుట.

(2) 4-7 అధ్యా. **నాశనము గూర్చిన 4 సూచనలు - 4 శిక్షలు.** **2**

4-5 అధ్యా. నాశనమును గూర్చిన 4 సూచనలు.(1-3వ, 4-8వ, 9-13,5:1-4వ)

6-7 అధ్యా. 4 శిక్షలు. (6:1-10వ, 6:14వ, 7:1-13వ, 7:14-19వ)

(3) 8-11 అధ్యా. **నాశనము చేయదానికి కారణమైన 4 పాపములు. 4 శిక్షలు. 1**

8వ. అధ్యా. యూదావారి నాలుగు పాపాలు. (8:5-6వ, 7-12వ, 13-14వ, 15-16వ)

9వ. అధ్యా. మొదటి శిక్ష. 10వ అధ్యా. రెండవ శిక్ష 11 అధ్యా. మూడవ, నాల్గవ శిక్ష. (11:9వ, 11:23-24వ)

(4) 12-15 అధ్యా. **నాశనమును గూర్చి 4 ప్రదర్శనలు** **9**
(4 శిక్షలు) - 4 సామెతలు.

12వ అధ్యా రెండు ప్రదర్శనలు.(1-16వ, 17-20వ) 13వ. అధ్యా. మూడవ, నాల్గవ ప్రదర్శనలు. (13:1-12వ, 17-23వ) 14-15వ అధ్యా. నాలుగు సామెతలు.(14:1-11వ, 12-20వ, 21-23వ, 15:1-8వ)

(5) 16-19 అధ్యా. **4 ఉపమానాలు - సామెతలు** **4**

16వ అధ్యా. మొదటి ఉపమానం. 17వ. అధ్యా. రెండవ ఉపమానం. 18వ అధ్యా. మూడవ ఉపమానం. 19వ. అధ్యా. నాల్గవ ఉపమానం.

(6) 20-24 అధ్యా. **నాశనమును చిట్టచివరి దినములలో** **12**
**ఉపమానాలు, సూచనలు, ప్రదర్శనలు.**

20 అధ్యా. నాలుగు పాపములు. (1-9వ, 10-17వ, 18-26, 27-33వ)

21 అధ్యా. నాలుగు సూచనలు. (1-7వ, 8-17వ, 18-23, 24-27)

22వ. అధ్యా పాపమును గూర్చి నాలుగు ప్రకటనలు.

23వ. అధ్యా. ఉపమానము.

24వ. అధ్యా ఉపమానము - ప్రదర్శన.

II. 25-32 అధ్యాయాల విభజన : (4+4) = 8 అధ్యా.

25-32 అధ్యాయాలలో యెరూషలేము చుట్టూవున్న అన్యదేశములపై దేవుని తీర్పును గూర్చిన ప్రవచనము.

(7) 25-28 అధ్యా. **పొరుగు అన్యదేశములకు ప్రవచనము** 6

అమ్మోనీయులు (25:1-7వ) మోయాబీయులు (25:8-11వ) ఎదోమీయులు (25:12-14వ) ఫిలిష్తీయులు (25:15-17వ), 26,27,28 అధ్యాయాలలో తూరు అను దేశమును గూర్చి తీర్పులు ప్రవచించబడెను.

(8) 29-32 అధ్యా. **ఐగుప్తు దేశమునకు తీర్పు గూర్చిన ప్రవచనము** 7

III. 33-39 అధ్యా. 3+4=7 అధ్యా. ఇశ్రాయేలీయుల అంత్యకాల పునరుద్ధరణ.

(9) 33-35 అధ్యా. **కాపరులకు, ఎదోముకు ప్రవచనము** 4

33-34 అధ్యా. కాపరులను గూర్చి, 35 అధ్యా. ఎదోమును గూర్చిన తీర్పులు ప్రవచనము.

(10) 36-39 అధ్యా. **ఇశ్రాయేలీయుల సమకూర్పు-విజయము** 3

ఇశ్రాయేలీయుల సమకూర్పు (36-37 అధ్యా) గోగు మాగోగులతో యుద్ధం - ఇశ్రాయేలీయుల అంతిమ విజయం (38,39 అధ్యా)

IV. 40-48 అధ్యా. (4+5=9 అధ్యా) వెయ్యియేండ్ల కాలంలోని విషయాలు

(11) 40-43 అధ్యా. **క్రొత్త మందిరపు వివరాలు :**

40వ అధ్యా. మందిరము చుట్టు, ఆవరణ వివరములు

41 అధ్యా. మందిరము లోపల వివరములు.

42 అధ్యా. యాజకుల గదులు - ప్రతిష్ఠతమైన స్థలము.

43.అధ్యా. దేవుని మహిమ వచ్చుట - పరిశుద్ధతకొరకై పిలుపు (12)

44-48 అధ్యా. **క్రొత్త ఆరాధన క్రమము** (44-46)

-**క్రొత్త పవిత్ర స్వాస్థ్యము** (47, 48 అధ్యా)

44 అధ్యా. యాజకుల కట్టడలు - నిబంధనలు.

45అధ్యా. దేశము - విధులు.

46 అధ్యా. అధిపతి - యాజకుల జనుల ఆరాధనను గూర్చిన విధులు.

47 అధ్యా. క్రొత్తనది-భూమి.


48 అధ్యా. భూమి పంచిపెట్టబడుట - పట్టణ వివరము.

మొత్తము **50** ప్రత్యక్షతలు.

# దానియేలు గ్రంథ విభజన,+6 = అధ్యాయాలు


1-6 అధ్యా. అష్హూరు రాజుల పాలన కాల చరిత్ర. 7-12 అధ్యా. దానియేలుకు చూపబడిన ప్రవచనము.

| | | | | |
|---|---|---|---|---|
| 1 వ అధ్యాయము | దానియేలు చరిత్ర - పవిత్రునిగా వుండగోరిన దానియేలు | 1-10 వ 2+2+2+2 | పరీక్షలో జయము పొందిన దానియేలు | 11-21 వ 2+2+2-2 2+1 |
| 2 వ అధ్యాయము | నెబుకద్నెజరు రాజు ప్రతిమను గూర్చిన కల కని మరచుట | 1-24 వ 6-6-6 6 | రాజుకు కలను దాని భావమును చెప్పిన దానియేలు | 25-49 వ 6+6+7+6 |
| 3 వ అధ్యాయము | షద్రకు, మేషాకు, అబేద్నెగోలను అగ్నిగుండములో వేయుమనెనన్న రాజు ఆజ్ఞాపనము | 1-15 వ | అగ్ని గుండము నుండి రక్షించిన దేవుడు | 16-30 వ 3+3+3+3+3 |
| 4 వ అధ్యాయము | నెబుకద్నెజరు చెట్టును గూర్చిన కల | 1-18 వ 6-6+6 | భావము | 19-37 వ 6+6+7 |
| 5 వ అధ్యాయము | రాజైన బెల్షస్సరు విందు - గోడమీద వ్రాతలు `Ç Ç^Î=›~¡#„¬ | 1-16 4-4-4 | భావము | 17-31 వ 4+4+4+3 |
| 6 వ అధ్యాయము | [illegible] | 1-14 5+5 | సింహముల గుహనుండి రక్షించిన దేవుడు | 15-28 వ 5+5+4 |
| 7 వ అధ్యాయము | దానియేలు నాలుగు గొప్ప జంతువుల కల | 1-14 4-4 | దానియేలు నాలుగు రాజ్యముల భావము | 15-28 వ 4+4+4+2 |
| 8 వ అధ్యాయము | దానియేలు రెండు జంతువుల కల | 1-14 4+4 | దానియేలు రెండు రాజ్యముల భావము | 15-27 వ 4+4+4+1 |
| 9 వ అధ్యాయము | దానియేలు ప్రార్థనలో పాపము ఒప్పుకొనుట | 1-14 | ప్రార్థనలో దానియేలుకు తెలుపబడిన 70 వారముల ప్రవచనము - భావము | 15-27 వ 7+6 |
| 10 వ అధ్యాయము | క్రీస్తు మరియు దూతల గూర్చిన దర్శనము | 1-11 3+3 | వివరము | 12-21 వ 3+3+2+2 |
| 11 వ అధ్యాయము | గ్రీకుల రాజ్యముల వివరములు - ఉత్తర దక్షిణ రాజుల యుద్ధములు | 1-20 | అంటియొకస్ IV మరియు, క్రీస్తు విరోధిని గూర్చిన ప్రవచనము | 21-45 వ 15+10 |
| 12 వ అధ్యాయము | అంత్యకాలమును గూర్చిన దర్శనము - గ్రంథము ముద్రించబడుట | 1-4 | నిలుకడగా ఉండుటను గూర్చిన హెచ్చరిక | 5-13 వ 2+4 |











గమనిక :- ప్రతి అధ్యాయమును ఇంచుమించు [illegible]భాగములు చేయుట గమనించగలరు

# దానియేలు గ్రంథ పరిచయము

ముందుగా ప్రవక్తల పెద్ద గ్రంథముల పరిచయము చదవండి. ఇశ్రాయేలు 12 గోత్రముల వారిని సౌలు రాజు (క్రీ.పూ. 1050-1010) దావీదు రాజు (క్రీ.పూ. 1010-970), సొలొమోను రాజు (క్రీ.పూ. 970-930) పరిపాలించిన తదుపరి రాజైన రెహబాము కాలమందు రాజ్యము రెండు భాగములై యూదా, బెన్యామీను గోత్రాలవారు యూదావారని పిలవబడిరి. యూదా ప్రజలను 20 మంది రాజులు యెరూషలేము నుండి క్రీ.పూ. 930-586 వరకు పాలించిరి. వారిలో 8 మంది మంచివారు, 12 మంది చెడ్డవారు. మిగిలిన 10 గోత్రాల ప్రజలు ఇశ్రాయేలు వారని పిలువబడి 19 మంది రాజులచే షోమ్రోను, తిర్సాల నుండి క్రీ.పూ. 930-721 వరకు పాలించబడిరి. వారందరు చెడ్డవారు. అందుచేత వారు (క్రీ.పూ. 732,721) లో అష్షూరు చెరకు వెళ్ళి నేటికి తిరిగిరాలేదు. ఇశ్రాయేలీయులు, యూదా రాజులు పాలించిన వివరములు దినవృత్తాంత గ్రంథము చివర అనుబంధములో కలవు. యూదావారి పాపమును బట్టి క్రీ.పూ. 606-536 మధ్య 70 ఏండ్లు యూదా ప్రజలను బబులోను చెరకు దేవుడు పంపెను. యూదా వారిని పాలించిన ఇతర అన్య రాజులు వీరే 1). బబులోను (క్రీ.పూ 606-536) 2). మాదీయపారశీక (క్రీ.పూ. 536-330) 3). గ్రీకులు (క్రీ.పూ. 330-30) 4). రోమా (క్రీ.పూ. 30-నేటి వరకు) వారి వివరముల క్రింద ఇవ్వబడినవి.

**1) బబులోను సామ్రాజ్యమును పరిపాలించిన రాజులు (క్రీ.పూ. 606-536) :**

దానియేలు, షద్రకు, మేషాకు, అబేద్నెగోలు క్రీ.పూ. 606 లో బబులోనుకు చెరకు వెళ్ళిరి. బబులోను రాజులు దైవత్వ శక్తిని వీరి ద్వారా గుర్తించిరి. కనుక దైవత్వమును సూచించు బంగారుతో ఈ రాజ్యము దానియేలు. 2వ అధ్యా లోనున్న ప్రతిమలో చూపబడెను. పాలించబడిన రీతిని బట్టియు ఈ రాజ్యము బంగారువంటిదే.

| రాజులు | క్రీ.పూ.పాలించిన కాలము |
|---|---|
| 1). నెబుకద్నెజరు | 606 - 561 |
| 2). ఎవీల్మెరోదకు | 561 - 560 |
| 3). నెరిగ్లిసర్ | 559 - 556 |
| 4). లాబెషిమర్దుక్ | 556 |
| 5). నెబోనిడాస్ మరియు కుమారుడుబెల్షస్సరు | 556 - 536 |

**2) మాదియ-పారశీక సామ్రాజ్యము - పాలించిన రాజులు (క్రీ.పూ.536-330):**

యూదా ప్రజలు క్రీ.పూ. 536లో చెరనుండి తిరిగి వచ్చిరి. మాదీయ పారశీకుల రాజుల దినములలో క్రీ.పూ. 535 నుండి 515 వరకు యెరూషలేములో జెరుబ్బాబేలు, యెహోషువల ద్వారా మందిరము మరలా కట్టించబడెను. (మందిర విమోచన). క్రీ.పూ. 457లో ఎజ్రా చే మందిరము అలంకరించబడెను. క్రీ.పూ. 445 లో నెహెమ్యా కాలమున యెరూషలేము పట్టణ ప్రాకారము కట్టిరి.(పట్టణ విమోచన) క్రీ.పూ. 485-465 మధ్యయూదులు ఎస్తేరు ద్వారా సంహారము నుండి విమోచించబడిరి. (ప్రజల విమోచన).

మొర్దెకై ప్రధాన మంత్రిగా నుండి యూదులను కాపాడెను. క్రీ.పూ. 397 వరకు అనగా ప్రవక్త మలాకీ కాలము వరకు వారి జీవితాలు కట్టబడెను. అందువలన విమోచనకు గురుతుగా దానియేలు 2 అధ్యాయములోనున్న ప్రతిమలో ఈ రాజ్యము వెండిగా చూపబడినది.

**రాజులు - క్రీ.పూ. పాలించిన కాలము**

| | | | |
|---|---|---|---|
| 1) కోరెషు | 536-529 | 2) కేంబిసిన్ | 529-522 |
| 3). దర్యావేషు | 521-485 | 4) అహష్వేరోషు-I | 485-465 |
| 5) అర్తహషస్త-I | 465-425 | 6) అహష్వేరోషు-II | 424 |
| 7) దర్యావేషు-II | 424-405 | 8). అర్తహషస్త - III | 405-358 |
| 9) అర్తహషస్త-III | 358-338 | 10) అర్తహషస్త - IV | 338-335 |
| 11) దర్యావేషు-III | 335-330 | | |

**3). గ్రీకుల రాజ్యము (క్రీ.పూ. 330-30):**

అలెగ్జాండర్ 353లో పుట్టి క్రీ.పూ. 330-323 వరకు 7 యేండ్లు పరిపాలించి మరణించగా అతని నలుగురు సైన్యాధిపతులు 1) తూర్పు రాజ్యమును (ఆసియా) లిసిమెకస్ పాలించెను. (క్రీ.పూ.190లో ఉత్తర రాజ్యములో కలిసి పోయెను). 2.పడమర రాజ్యమును (థెస్సలోనిక), కస్సెందరు పాలించెను. (క్రీ.పూ.190లో ఉత్తర రాజ్యములో కలిసి పోయెను). 3) దక్షిణ రాజ్యమును (ఈజిప్టు) టాలమీలు పరిపాలించిరి. 4) ఉత్తర రాజ్యమును (సిరియా) సెల్యూకస్ - అంటియోకస్‌లు పాలించెను. అలెగ్జాండర్ కఠినుడు గనుక దానియేలు 2వ అధ్యాయములో గ్రీకుల రాజ్యము లోహములలో కఠినమైన ఇత్తడిగా చూపబడినది.

**దక్షిణ రాజ్యము (క్రీ.పూ 323-30)**

| | | | |
|---|---|---|---|
| 1) **I** టాలమి | 323 - 285 | 2) **II** టాలమి | 285 - 247 |
| 3) **III** టాలమి | 247 - 221 | 4) **IV** టాలమి | 221 - 203 |
| 5) **V** టాలమి | 203 - 182 | 6) **VI** టాలమి | 182 - 146 |
| 7) **VII** టాలమి | 146 | 8) **VIII** టాలమి | 169-164/146 - 116 |
| 9) **IX** టాలమి | 116 - 80 | 10) **X** టాలమి | 80 - 46 |
| 11) **XI** టాలమి | 46 - 30 (క్లియోపాత్ర) | | |

**ఉత్తర రాజ్యము (క్రీ.పూ 312-130-60)**

**ఆరుగురు సెల్యూకస్‌లు ఏడుగురు అంటియోకస్‌లు**

| | | | |
|---|---|---|---|
| 1) **I** సెల్యూకస్ | 312 - 280 | 2) **I** అంటియోకస్ | 280 - 261 |
| 3)**II** అంటియోకస్ | 261 - 246 | 4) **II** సెల్యూకస్ | 246 - 225 |
| 5)**III** సెల్యూకస్ | 225 - 223 | 6) **III** అంటియోకస్ | 223 - 187 |
| 7) **IV** సెల్యూకస్ | 187 - 176 | 8) **IV** అంటియోకస్ | 175 - 164 |
| 9) **V** అంటియోకస్ | 163 - 161 | 10) **V** సెల్యూకస్ | 161 - 146 |

| | |
|---|---|
| 11) **VI** ఆంటియోకస్ 146 - 143 | 12) **VI** సెల్యూకస్ 143 - 139 |
| 13) **VII** ఆంటియోకస్ 139 - 130 | రాజ్యము 130-60 మధ్య రోమా సైన్యాధిపతి యగు పాంపేద్వారా పతనమై రోమీయుల వశమగుట. 130 - 60 |

**4) రోమా రాజ్యము (క్రీ.పూ.30-నేటి వరకు):** క్రూరులైన రోమీయులు అన్ని లోహములను సాగగొట్టు ఇనుముగా 2వ అధ్యాయములో చూపబడిరి. వీరు యూదులను తదుపరి క్రైస్తవులను బహుగా హింసించిరి. క్రీ.పూ.30 నుండి క్రీస్తు జీవించిన దినములలోను పిదప క్రీ.శ.395 వరకు రోమీయులు పరిపాలించిన తరువాత తూర్పు, పడమరలు విడిపోయి తూర్పు రోమారాజ్యము క్రీ.శ. 395-1453 వరకు పాలించెను. పడమర రాజ్యము బార్బేరియన్ల వల్ల క్రీ.శ. 476లో పతనమై క్రీ.శ. 480 తర్వాత మత పరమైన రోమా రాజ్యముగా మారి నేటికిని ప్రపంచమును పాలించుచున్నది.

## దానియేలు గ్రంథము

**గ్రంథకర్త : దానియేలు (8:1)** — **కాలము : క్రీ.పూ. 606-530**

దానియేలు గ్రంథములో లూకా 21:24లో చెప్పబడిన అన్యజనుల కాల వివరములు కలవు. దేవుడు ఇశ్రాయేలును తన జనాంగముగా చేసికొని భూమి మధ్యవారి నుంచి, వారి మధ్య తన సింహాసనము నుంచి, యూదావారిని రాజులుగా దానిపై కూర్చుండబెట్టెను. (1 దిన. 29:23) యూదా రాజులు, ప్రజలు పాపము చేసినందున వారిని పరిపాలన కేంద్రముగా నుంచక క్రీ.పూ. 606 నుండి అన్యజనులకు ప్రపంచ పరిపాలన బాధ్యతనప్పగించెను. వివరములు యెషయా, యిర్మియా గ్రంథములలో కలవు. లేఖనముల ప్రకారము మరలా క్రీస్తు యుగయుగములు పాలించవలసిన దినములు ముందున్నవి. ఈ రెండు పాలనల మధ్య అన్యజనులకు ప్రపంచ పాలన నప్పగించిన కాలమే అన్యజనుల కాలము. ఈ కాలములోని ప్రపంచ చరిత్రయే దానియేలు గ్రంథచరిత్ర. అన్యజనులలో (1) బబులోను వారి పాలన క్రీ.పూ.606-536 (2) మాదీయ పారశీకుల పాలన క్రీ.పూ. 536-330 (3) గ్రీకుల పాలన క్రీ.పూ. 330-30 (4) రోమీయుల పాలన క్రీ.పూ. 30 - క్రీ.శ.480. (5) మతపరమైన రోమా రాజ్యపాలన (క్రీ.శ.480-ప్రభువు రాకడవరకు) కలవు. ఈ కాలములో అన్యజనులు తమ కప్పగించబడిన పరిపాలన ఏ రీతిగా కొనసాగించిరో రెండవదిగా ఈ కాలములో యూదా ప్రజల చరిత్ర వివరములు దానియేలు గ్రంథ సారాంశముగా చూడగలము. అన్యులు పాలించినను ఈ గ్రంథమందు పరలోకపు దేవుడు, పరలోకపు రాజు, పరలోకమందున్న దేవుడు రాజ్యములను అన్యరాజులకు అప్పగించెనని చదువుచున్నాము. ఈ గ్రంథమందునెరవేరిన ప్రవచన సారాంశమును ముందుగా అర్థము చేసికొనుట గ్రంథ ధ్యానమునకు సహాయకరము. యూదావారి పాపమును

బట్టి దేవుడు వారిని బబులోనుకు మూడు విడతలుగా చెరకు పంపెను. మొదటి విడత (క్రీ.పూ.606)లో బబులోను చెరకు వెళ్ళిన దానియేలు షద్రకు,మేషాకు, అబేద్నెగోలకు రాజు కల్దీయుల విద్యను, భాషను నేర్పించి పరీక్షించాడు. వీరు తన రాజ్యమందుండు వారికంటే 10 అంతల శ్రేష్ఠులని మొదటి అధ్యాయములో తెలియబడెను. బబులోనును 5 గురు రాజులు (1) నెబుకద్నెజరు క్రీ.పూ.606-561 వరకు (2) ఎవీల్మెరోదేకు క్రీ.పూ. 561-560 వరకు (3) నెరిగ్లిసర్ క్రీ.పూ.559-556 వరకు (4) లాబెషి మర్దుక్ క్రీ.పూ.556 (5) నెబోనిదాస్ మరియు అతని కుమారుడు బెల్షస్సరు క్రీ.పూ. 556-536 వరకు పాలించిరి. నెబుకద్నెజరుపాలనలో దానియేలు, షద్రకు, మేషాకు, అబెద్నెగోలు పరీక్షంచబడుట, హెచ్చించబడుట 1-4 అధ్యా. లో కలవు. బెల్షస్సరు పాలనలో దానియేలు హెచ్చింపబడుట 5వ అధ్యా. లో వివరించబడినవి.

5వ అధ్యాయము చివర బబులోను సామ్రాజ్యము మాదీయుడగు దర్యావేషచే క్రీ.పూ.536లో పతనమాయెను. మాదీయ పారశీకులు 536లో ప్రపంచ అధికారమును పొందిరి. పారశీక రాజగు కోరెషు క్రీ.పూ. 536 నుండి 529 వరకు పాలించెను. 6వ అధ్యాయములో దానియేలు సింహముల గుహలో ఆశ్చర్యకరముగా కాపాడబడిన వివరములు కలవు. పారశీకుడగు కోరెషు కాలములో మూడవ సంవత్సరము వరకు అనగా క్రీ.పూ. 533 వరకు ఆ తరువాతను దానియేలు ప్రవచించినట్లు దానియేలు 10:1 వచనములో కనబడును. దానియేలు క్రీ.పూ. 606-533 వరకు ఆ తరువాత అనగా 74 ఏండ్లు పైబడి రమారమి 80 ఏండ్లు ప్రవచించినట్లు చూడగలము.

మొదటి రాజ్యమగు <u>బబులోను రాజ్యము</u> అన్ని భూలోక రాజ్యములలో శ్రేష్టమైనందున రెండవ అధ్యాయములో బంగారు శిరస్సుగాను, ఏడవ అధ్యాయములో సింహముగాను (మృగరాజు) చూపబడెను. రెండవ రాజ్యమగు <u>మాదీయ పారశీక రాజ్యము</u> రెండవ అధ్యాయములో వెండిగాను, ఏడవ అధ్యాయములో ఎలుగుబంటి గాను, ఎనిమిదియవ అధ్యాయములో పొట్టేలుగాను చూపబడెను. మూడవ రాజ్యమగు <u>గ్రీకుల రాజ్యము</u> రెండవ అధ్యాయములో ఇత్తడిగాను, ఏడవ అధ్యాయములో రెక్కలు గలచిరుతగాను, ఎనిమిదవ అధ్యాయములో బొచ్చుగల మేకపోతుగాను, చూపబడెను. చిరుతపులి నాలుగు రెక్కలు, మేకపోతునాలుగు కొమ్ములు అలెగ్జాండర్ తరువాత అతని రాజ్యమును విభాగించి పరిపాలించిన నలుగురు రాజులను, నాలుగు రాజ్యములను సూచించెను. అందులో రెండు రాజ్యములు ముఖ్యము. ఒకటి సెల్యూకస్, అంటియోకస్ అనుపేరులుగల 13 మంది రాజులచే అంతియోకయ పట్టణము నుండి పాలించిన రాజ్యము. వీరు ఉత్తరరాజులు అని దానియేలు 11వ అధ్యాయములో పిలువబడిరి. మరొక రాజ్యము అలెగ్జాండ్రియా

నుండి టాలమిలని పిలువబడు 11 మంది రాజులచే పాలించిన రాజ్యము. వీరు దక్షిణ రాజులని దానియేలు 11వ అధ్యాయములో పిలువబడిరి. వారి మధ్య జరిగిన యుద్ధ వివరములు 11వ అధ్యాయము 5-35 వచనములలో కలవు. నాల్గవ రాజ్యమగు రోమా రాజ్యము రెండవ అధ్యాయములో ఇనుముగాను, ఏడవ అధ్యాయములో ఘోరమైన మృగముగాను చూపబడెను. ఇందులోనే ఐదవ రాజ్యము అగు మతపర్రమైన రోమా రాజ్యము కూడా కలదు. రెండవ అధ్యాయములో పాదముల పదిౖవేలులు, ఏడవ అధ్యాయములోని ఘోర మృగమునకున్న పది కొమ్ములు, యుగాంత మందుండు పది రాజ్యముల కూటమిని సూచించుచున్నది. తొమ్మిదోవ అధ్యాయములో దానియేలు ప్రార్థించెను. ప్రార్థనకు జవాబుగా దేవుడు డెబ్బైవారముల దర్శనమును, దానిభావమును తెలుపెను. యూదుడైన దానియేలుకు నీజనమునకు అని 9వ అధ్యాయము 25వ వచనములో చెప్పబడినందున ప్రస్తుత సంఘ కాల వివరములు అనగా క్రీ.శ. 30-ప్రభువురాకడ వరకు ఈగ్రంథమందులేవు. కనుక యుగాంతమందలి ఏడేండ్ల శ్రమల కాలమందుండు ఈ పది రాజ్యముల కూటమి తేటగా కనబడును. 9వ అధ్యాయములో యూదా జనాంగమునకు యుగాంతమందు జరుగ బోవు వివరములను వరుసగా గమనించుట సహాయకరము.

1. ప్రభువైన యేసు ఆకాశమండలమునకు దిగివచ్చుట.

2. సంఘము ఆకాశమండలమునకెత్తబడి ప్రభువుచే ఏడేండ్ల కాలము తీర్పు తీర్చబడి బహుమానములు పొందుట 3. ఈ ఏడేండ్ల కాలము భూమిపై మిగిలిన యూదులను అన్యులను క్రీస్తు విరోధి పాలించుట 4. మొదటి $3^1/_2$ సం॥లు లేక 42 నెలలు లేక 1260 దినములు లేక అర్ధవారము క్రీస్తు విరోధి యూదులతో నిబంధన చేసి కొనును ఇది శ్రమల కాలము (ప్రకటన 4-11అధ్యా) 5. తరువాత నిబంధనభంగ పరచి తనను హెచ్చించుకొని యెరూషలేము దేవాలయమునందలి బలిపీఠమును అపవిత్రపరచి బలిని నైవేద్యమును నిలిపివేసితానే దేవుడనని ప్రకటించుకొని $3^1/_2$ ఏండ్లు (రెండవ అర్థవారము) పూజించబడగోరును. ఇది మహాశ్రమల కాలము (ప్రక. 12-18అధ్యా). (దానియేలు 9:27) నాశనకరమైన హేయవస్తువు పరిశుద్ధ స్థలములో నిలుచుట అని దానియేలు 9:27వ వచనములోను మత్తయి 24:15వ, **II** థెస్స 2:3-4 వచనములోను చెప్పబడిన డెబ్బదివారముల ప్రవచన నెరవేర్పుఇదియే. ఇదియే ఏడేండ్లశ్రమల మహాశ్రమలకాలము. (ప్రక. 4-18 అధ్యా). ఆకాశమండలమందు క్రీస్తు ఈ ఏడేండ్లు తన పరిశుద్ధులతో నుండి వారిని తీర్పు తీర్చి బహుమానములిచ్చిన పిదప ప్రకటన 19:1-10వ ప్రకారము సంఘమను కన్యను వివాహమాడి భూలోకమునకు ఒలీవలకొండపైకి దిగి వచ్చును. క్రీస్తు విరోధికి భయపడిన యూదులు దాగియుండగా క్రీస్తు విరోధిని, అబద్ధ ప్రవక్తను పట్టుకొని క్రీస్తు

అగ్నిగుండములో వేయును (ప్రకటన 19:20). కడమ వారిని అనగా క్రీస్తు విరోధిని అనుసరించిన వారిని తన నోటినుండి వచ్చు ఖడ్గముచే సంహరించును. తరువాత సాతాను అగాధములో బంధింపబడగా భూమి మీద వేయి ఏండ్లపాలన జరుగును. తరువాత సాతాను, పాపము చేసిన దూతలు తీర్పు తీర్చబడి అగ్ని గుండములో వేయబడుదురు. (ప్రక. 20:10). అటు తరువాత అవిశ్వాసులు తీర్పు తీర్చబడి అగ్నిగుండములో వేయబడుదురు. (ప్రక. 20:10-15) నూతన యెరూషలేము పట్టణము (అలంకరించబడిన సంఘము) భూమిపైకి దిగిరాగా అందులో క్రీస్తు తానే ఉండి నిత్యకాలపాలన జరిపించును. (ప్రకటన 20-22 అధ్యాయము) క్రీస్తు విరోధిముందుగా చెప్పబడిన పది రాజ్యముల కూటమిలోని 10మంది రాజులలో నుండియే ముగ్గురిని పెరికివేసి వచ్చునని దానియేలు 7:8వ వచనములోనున్నది. కనుక క్రీస్తు విరోధి రోమారాజ్య సంబంధమైనవాడుగా నుండును. ఎనిమిదవ అధ్యాయములో గ్రీకుల రాజ్యమును సూచించు మేకపోతు నాలుగు కొమ్ములలో ఒక కొమ్ము నుండి (అంటియోకస్‌లను దక్షిణ రాజులు) చిన్న కొమ్ము మొలిచిన వివరములు 8:9-14వచనములలోను, 8:22-26వ వచనములలోను కలవు. ఈ చిన్న కొమ్ము క్రీస్తు విరోధి గనుక క్రీస్తు విరోధి గ్రీకుల గుణములను కూడా కలిగియుండును. క్రీస్తు విరోధి యూదులలో నుండి వచ్చునని తలంచగలము. పై భాగములను బట్టి క్రీస్తు విరోధి రోమారాజ్యమునకు గ్రీకుల రాజ్యమునకు (సిరియాకు) కూడా చెందిన యూదుడైయుండును. క్రీస్తు విరోధి ప్రవచనము అంత్యకాలములో నెరవేరుననితలంచితిమి. కాని ప్రవచనమునకు సమీపనెరవేర్పు కూడా యుండును. ఈ ప్రవచన సమీప నెరవేర్పుగా క్రీ.పూ. 167-164 మధ్య అంటియోకస్ ఎపిఫనెస్ అను అంతియోకయ పట్టణము నుండి పాలించిన ఉత్తరరాజు ప్రవర్తించుట దానియేలు 11 :21-35 వచనములలో చూతుము. అంత్యకాలమందలి క్రీస్తు విరోధిపాలన దానియేలు 11:35-45వచనములలో చెప్పబడినది. అలాగే దానియేలు 11:6-20 వచనములలో ఉత్తర దక్షిణ రాజుల యుద్ధములు కలవు.యుగాంతమందలి విషయములు 12వ అధ్యాయములో కలవు.

**ప్రవర్తనలేని పలుకు పలుపురుకు ప్రమాదం**
**అదే వేషదారణ.**

# ప్రవక్తల చిన్న గ్రంథముల పరిచయము.

ఇశ్రాయేలు 12 గోత్రముల వారిని దావీదు రాజు (క్రీ.పూ. 1010-970), సొలొమోను రాజు (970-930) పరిపాలించిన తదుపరి రాజైన రెహబాము కాలమందు రాజ్యము రెండు భాగములై యూదా, బెన్యామీను గోత్రాలవారు యూదావారని పిలవబడిరి. యూదా ప్రజలను 20 మంది రాజులు క్రీ.పూ. 930-586 వరకు పాలించిరి. వారిలో 8 మంది మంచివారు, 12 మంది చెడ్డవారు. మిగిలిన 10 గోత్రాల ప్రజలు ఇశ్రాయేలు వారిని పిలువబడి 19 మంది రాజులచే క్రీ.పూ. 930-721 వరకు పాలించబడిరి. వారందరు చెడ్డవారు.

ఇశ్రాయేలు రాజులు, ప్రజలు చెడ్డవారై విగ్రహములను పూజించినందున దేవుడు 10 గోత్రముల ఇశ్రాయేలు వారిని క్రీ.పూ. 732-721లో అష్షూరు చెరకు పంపెను. వారు నేటికి తిరిగి రాలేదు. యూదా వారి రాజులలో 8 మంది మంచివారు. మిగిలినవారు, ప్రజలు చెడ్డవారైనందున వారిని క్రీ.పూ. 606, 597, 586లో మూడు విడతలుగా బబులోనుకు చెరకు పంపెను. సొలొమోను రాజు క్రీ.పూ. 967-960 వరకు కట్టించి 959లో ప్రతిష్ఠించిన మందిరము పడగొట్టబడెను. యెరూషలేము పట్టణము కాల్చబడెను. 70 ఏండ్ల పిదప బబులోను నుండి తిరిగి వచ్చిన యూదా వారు అన్యరాజులచే పరిపాలించబడిరి.

మాదీయ పారశీకుల రాజుల దినములలో క్రీ.పూ. 535 నుండి 515 వరకు జెరుబ్బాబేలు, యెహోషువల కాలమున మందిరమును కట్టిరి. క్రీ.పూ. 457లో మందిరము ఎజ్రాకాలమున అలంకరించిరి. క్రీ.పూ. 445లో యెరూషలేము పట్టణ ప్రకారము నెహెమ్యాకాలమున కట్టిరి. క్రీ.పూ. 397 వరకు ప్రవక్త మలాకీ కాలము వరకు యుదా వారి జీవితాలు కట్టబడెను.

## ప్రవక్తల చిన్న గ్రంథాల వివరము

ప్రవక్తల చిన్న గ్రంథములు

మొదటి భాగము

| వ.సం. | గ్రంథము | ఎవరి కొరకు | ఎప్పుడుక్రీ.పూ. | వివరము. |
|---|---|---|---|---|
| 1. | హోషేయ | ఇశ్రాయేలు | 760-735 | 10 గోత్రముల ఇశ్రాయేలు చెరకు వెళ్ళక మునుపు |
| 2. | ఆమోసు | ఇశ్రాయేలు | 750 | |
| 3. | మీకా | ఇశ్రాయేలు | 750-735 | |

రెండవ భాగము

| | | | | |
|---|---|---|---|---|
| 4. | యోవేలు | యూదా | 750 | యూదావారు బబులోను చెరకు వెళ్ళక మునుపు |
| 5. | హబక్కూకు | యూదా | 607 | |
| 6. | జెఫన్యా | యూదా | 625-608 | |

మూడవ భాగము

| | | | |
|---|---|---|---|
| 7. హగ్గయి | యూదా | 520 | యూదావారు బబులోను చెఱనుండి వచ్చినతరువాత |
| 8. జెకర్యా | యూదా | 607 | |
| 9. మలాకీ | యూదా | 625-608 | |

నాల్గవ భాగము

| | | | |
|---|---|---|---|
| 10. ఓబద్యా | ఎదోము | 582 | ఎదోమీయులకు - వారి నాశనమును గూర్చినది |
| 11. యోనా | నీనెవె | 780 | అష్షూరీయులకు - వారి నాశనమును గూర్చినది. |
| 12. నహూము | నీనెవె | 630 | |

పై పట్టికలో 12 ప్రవక్తల చిన్న గ్రంథముల 3+3+3+3 అను నాలుగు భాగములుగా చేయబడినవి. రెండవ భాగము నందలి యోవేలు, హబక్కూకు, జెఫన్యా అను మూడు గ్రంథములలో యూదావారు బబులోను చెరకు వెళ్ళక ముందు వారి పాపమును చూపుచూ, పశ్చాత్తాపపడుమని హెచ్చరించుచూ, లేని యెడల శిక్షింతునని తెలిపెను. మూడవ భాగము నందలి మూడు గ్రంథములగు హగ్గయి, జెకర్యా, మలాకీ గ్రంథములలో చెరనుండి ,తిరిగి వచ్చిన యూదావారు మందిరము కట్టనారంభించిరి. (ఎజ్రా 4:24) మందిర నిర్మాణమునకై ప్రోత్సహించుచూ అంత్యకాలములో యూదావారిని ఆశీర్వదించు విధమును హగ్గయి, జెకర్యాలు తమ గ్రంథములందు తెలిపారు. మలాకీ గ్రంథమందు వారి జీవితములను దిద్దుటను గూర్చిన వివరములు కలవు.

మొదటి భాగములోని హోషేయ, ఆమోసు, మీకా గ్రంథములందు పది గోత్రముల ఇశ్రాయేలు వారి పాపములు, రానున్న శిక్షలను తెలుపుతూ అంత్య కాలమందలి ఆశీర్వాదములు, రానున్న మెస్సియా మొదటి రాకడ, రెండవ రాకడ, విమోచన, పాలన వివరములు కూడా తెలుపబడెను. మీకా గ్రంథమందు యెరూషలేమును (యూదా) గూర్చిన వర్తమానము కూడా కలదు.

నాల్గవ భాగమందు ఇశ్రాయేలు, యూదావారిని హింసించిన శత్రువులను శిక్షించుటలో సహకరించిన ఎదోమీయులను నాశనము చేతునని ఓబద్యా ద్వారా గ్రంథమందు తెలిపెను. ఇశ్రాయేలును అష్షూరుకు చెరకు పంపక ముందు వారిని దిద్దుటను గూర్చిన వివరములు యోనా గ్రంథములో వ్రాయించెను. తాత్కాలికముగా నీనెవెవారు మారుమనస్సు పొందిననూ తదుపరి కఠినులై తమ దగ్గరకు చెరకు వచ్చిన ఇశ్రాయేలీయులను కష్టపెట్టినందున అష్షూరును శిక్షించెదనని నహూము గ్రంథము ద్వారా తెలిపెను.

ఎదోమీయులు : వీరు యాకోబు సహోదరుడైన ఏశావు సంతానము. ఇశ్రాయేలీయులకు బంధువులైనను ఎల్లప్పుడు శత్రువులుగా నుండిరి.

మోయాబీయులు, అమ్మోనీయులు : లోతు, అబ్రహాము సహోదరుని కుమారుడు. లోతు తన కుమార్తెలతో శయనించగా వారికి మోయాబు, బెన్నమ్మి అను ఇరువురు కుమారులు జన్మించిరి. వీరు వరుసగా మోయాబీయులకు, అమ్మోనీయులకు మూల పురుషులు. వీరు ఇశ్రాయేలీయులకు బంధువులైనను ఎల్లప్పుడు శత్రువులుగా నుండిరి.

# హోషేయ గ్రంథపరిచయము

గ్రంథకర్త : హోషేయ  కాలము : క్రీ.పూ. 760-700

**ముఖ్య అంశము :** ఇశ్రాయేలీయుల పాపములు (1-7 అధ్యా.) దేవుని శిక్ష-ప్రేమ-సమకూర్పు (8-14 అధ్యా.)

**గ్రంథ ఉద్దేశ్యము :** ముందుగ ప్రవక్తల పెద్ద గ్రంథముల పరిచయము, ప్రవక్తల చిన్న గ్రంథముల పరిచయము చదవండి. హోషేయ బేరి కుమారుడు. యెహోవా రక్షకుడని అర్థము గల పేరు గలవాడు. పేరుకు తగినట్లు అంత్య కాలములో ఇశ్రాయేలుకు కలుగు రక్షణను గూర్చి ప్రకటించెను. ఇశ్రాయేలు వారు విగ్రహారాధికులై పాపులైనందుకు సూచనగా ప్రవక్తను - గోమెరు అను వ్యభిచారినిని పెండ్లాడమని, పుట్టిన బిడ్డలలో ఒకరికి యెజ్రెయేలు అనగా దేవుడు విత్తును మరొకరికి లోరూహామా అనగా జాలినొందనిది - మరొకరికి లోఅమ్మీ అనగా నా జనులు కారను పేరు పెట్టమనెను. ప్రవక్త భార్య ప్రవక్తను విడిచి వ్యభిచారిణిగా నుండగా ప్రవక్తను వెళ్ళి దబ్బిచ్చి కొని ఆమెను ప్రేమించి, నిబంధన చేసుకొనుమని చెప్పగా ప్రవక్త అలాగే చేసెను.

**ప్రవచన నెరవేర్పు :** ఇశ్రాయేలు యెహోవాను విడిచి విగ్రహాలను పూజించినందున అనేక దినములు రాజు లేకుండా వారొక రాజ్యముగా నుండక చెదరి ప్రస్తుతము వరకు ఉన్నారు. అంత్యకాలమున ఇశ్రాయేలును దేవుడు ప్రేమించగా ఇశ్రాయేలు దేవునివైపు పశ్చాత్తాపముతో తిరిగి దేవుని కృపను పొందుదురు. దేవుడు వారితో నిబంధన చేసి వారి మధ్య విగ్రహారాధన తీసివేసి పవిత్ర పరచుట ఈ గ్రంథ మందలి ముఖ్య అంశములు. హోషేయ ప్రవక్త, ఉజ్జియా, యోతాము, ఆహాజు, హిజ్కియా అను యూదా రాజుల క  ములో ప్రవచించెను.

అధ్యాయాల విభజన : 3+4+3+4=14 అధ్యా.

ఎ) 1-7 అధ్యా. ఇశ్రాయేలీయుల పాపములు

**I. 1-3 అధ్యాయములు : ఇశ్రాయేలీయుల పాపములు - ప్రవక్త జీవితము ద్వార బోధ.**

1. అధ్యా : హోషేయ ముగ్గురు పిల్లల పేర్ల ద్వారా ఇశ్రాయేలు పాపము, రానున్న శిక్షను చూపుట - ఇశ్రాయేలు పునరుద్ధరణ గూర్చిన వాగ్దానము.
2. అధ్యా. హోషేయ భార్య జీవితము నుండి అపనమ్మకమును బట్టి రానున్న తీర్పు చూపుట-ఇశ్రాయేలుకు రానున్న ఆశీర్వాదమును గూర్చిన ప్రవచనము.
3. అధ్యా : హోషేయ తన భార్యను తిరిగి తెచ్చుకొనుట ద్వారా ఇశ్రాయేలును దేవుడు చేర్చుకొనునని చూపుట.

**II. 4-7 అధ్యాయములు : ఇశ్రాయేలీయుల పాపములు.**

4 అధ్యా : దేవుని మరచి విగ్రహారాధికులై పాపములు చేయుట. (6వ)

5 అధ్యా : అపవిత్రత అను పాపము (3వ)

6 అధ్యా. : భక్తి నిలువకపోవుట అను పాపము (4వ).

7 అధ్యా. : అన్యజనులతో కలిసిపోవుట అను పాపము (8వ)

బి. 8-14 అధ్యా. దేవుని శిక్ష-ప్రేమ-సమకూర్పు

III. 8-10 అధ్యాయములు : **దేవుని శిక్షలు.**

8 అధ్యా : శిక్షను గూర్చిన మొదటి హెచ్చరిక-శ్రమ వచ్చునన్న హెచ్చరిక.

9 అధ్యా : శిక్షను గూర్చిన రెండవ హెచ్చరిక - సంతోషింపవలదన్న హెచ్చరిక.

10 అధ్యా : ఇశ్రాయేలు పాపము - రానున్న శిక్షను చూపు 3 ఉపమానములు. 1) ద్రాక్షచెట్టు, 2) దేవునికి భయపడని రాజులేని ప్రజలు, 3) నూర్పు నందు అభ్యాసము గల పెయ్య.

IV. 11-14 అధ్యాయములు : **అవిధేయులైనను ఇశ్రాయేలు పట్ల దేవుని ప్రేమను చూపు 3 ఉపమానములు (11-13 అధ్యాయములు) - అంత్యకాల సమకూర్పు** (14 అధ్యాయము)

11 అధ్యా : బాలుడైన ఇశ్రాయేలును గూర్చిన ఉపమానము

12 అధ్యా : గాలిని మేయువాడైన ఎఫ్రాయీమును గూర్చిన ఉపమానము.

13 అధ్యా : ఉదయమున కనపడు మేఘము - పెందలకడనే గతించు ప్రాతఃకాలపు మంచువలె, చచ్చినవాడైన ఎఫ్రాయీమును గూర్చిన ఉపమానము.

14 అధ్యా : ఇశ్రాయేలీయుల అంత్యకాల సమకూర్పు

***సాధనకు శ్రద్ధ...***

***సేవకు సామర్థ్యం...***

***సేవకునికి సుగుణం...***

***ఎంతో అవసరం.***

# యోవేలు గ్రంథపరిచయము

గ్రంథకర్త : యోవేలు కాలము : క్రీ.పూ. **750**

**ముఖ్య అంశము :** యూదావారి పాపమును బట్టి రానున్న శిక్ష (1:1-2:17) - వాగ్దానము చేయబడిన విడుదల (2:18-3:21)

**గ్రంథ ఉద్దేశ్యము :** ముందుగా ప్రవక్తల పెద్ద గ్రంథముల పరిచయము,చిన్న గ్రంథముల పరిచయము చదవండి. యోవేలు పెతూయేలు కుమారుడు. యెహోవా దేవుడను అర్థమిచ్చు పేరు గలవాడు. యూదావారికి పాపమును బట్టి రానున్న శిక్ష అనగా బబులోను చెరకు వెళ్ళి, మాదీయ పారశీకుల క్రింద, గ్రీకుల క్రింద, రోమీయుల క్రింద నుందురని దేవుడు 1:1 నుండి 2:17 వరకు సెలవిచ్చుచున్నాడు. తదుపరి విడుదల కలుగునున్న వాగ్దానమును గూర్చి 2:18 నుండి చివరి వరకు సెలవిచ్చుచున్నాడు.

అధ్యాయాల విభజన : 1+1+1=3అ.

1 అధ్యా : **పాపమును బట్టి రానున్న శిక్ష.**

2. అధ్యా : **శత్రువు ద్వారా కలుగు నాశనము - వాగ్దానము చేయబడిన విడుదల.**

3 అధ్యా : **అన్యజనులపై దేవుని తీర్పు - యూదుల సమకూర్పు ఆశీర్వాదము.**

*కక్షలు లేక . కలతలు లేక,*
*కలహము మాని*
*కూర్మితో (ఐక్యతతో) నుండుట*
*క్రీస్తు యేసు తార్పర్యము*

# ఆమోసు గ్రంథ పరిచయము

గ్రంథకర్త : ఆమోసు కాలము : క్రీ.పూ. 750
**ముఖ్య అంశము :** దోషమును బట్టి శిక్ష (1:3)
**గ్రంథ ఉద్దేశ్యము :** ముందుగా ప్రవక్తల పెద్ద గ్రంథముల పరిచయము, చిన్న గ్రంథముల పరిచయము చదవండి. ఆమోసు అను పేరునకు 'భారము భరించువాడు' అని అర్థము. ఆమోసు పసులకాపరియై సామాన్య కుటుంబమునకు చెందినవాడు. ప్రవక్తను కానని చెప్పుచున్నాడు. 1) మొదటి రెండు అధ్యాయాలలో పొరుగు దేశాలపై, యూదా, ఇశ్రాయేలులో ఉన్న పాపమును బట్టి రానున్న శిక్షలను తెలుపుచున్నాడు. 2) వాటినిగూర్చిన వివరమైన వర్తమానములను 3-6 అధ్యాయాలలో చెప్పుచున్నాడు. 3) 7-9 అధ్యాయాలలో రానున్న శిక్షను గూర్చి ఆమోసు కలిగిన ఐదు దర్శనములను వివరించుచున్నాడు. ఆమోసు యూదా రాజైన ఉజ్జియా దినములలో ప్రవచించెను.
**అధ్యాయాల విభజన :** 2+4+3=9 అధ్యా.

1. 1-2 అధ్యా : **పొరుగు దేశాలపై, యూదా, ఇశ్రాయేలీయులపై రానున్న దేవుని శిక్ష.**
I. అధ్యా : పొరుగుదేశాలపై రానున్న దేవుని శిక్ష.
1. అధ్యా : యూదా ఇశ్రాయేలీయులపై రానున్న దేవుని శిక్ష.
II. 3-6 అధ్యాయములు : **పాపమును బట్టి శిక్ష - ఆలకించవలసిన నాలుగు వర్తమానములు.**
3. అధ్యా : రానున్న తీర్పుల గూర్చి ఆలకించవలసిన వర్తమానము.
4 అధ్యా : పాపమును రానున్న శిక్షలను చూచి దేవుని వైపు తిరుగుటకైన ఆహ్వానము
5 అధ్యా : యెహోవాను వెదకవలసిన అవసరతను గూర్చి ఆలకించవలసిన వర్తమానము.
6 అధ్యా : ఇశ్రాయేలీయుల పెద్దలకు రానున్న శ్రమల గూర్చి విచారించ వలసిన వర్తమానము.
III. 7-9 అధ్యాయములు : **శిక్షను గూర్చిన ఐదు దర్శనములు.**
7 అధ్యా : మిడుతలు, అగ్ని, మట్టపు గుండును గూర్చిన మూడు దర్శనముల ద్వారా ఇశ్రాయేలు వారికి రానున్న శిక్షలు
8 అధ్యా : వేసవికాలపు పండ్ల గంపను గూర్చిన నాల్గవ దర్శనము.
9 అధ్యా : బలిపీఠముపై నిలిచిన యెహోవాను గూర్చిన ఐదవ దర్శనము.

**ఏ మనిషికైనా అతని బుద్ధి నాశనం చేస్తుంది కాని అతని శత్రువులు కాదు**

# ఓబద్యా గ్రంథపరిచయము

గ్రంథకర్త : ఓబద్యా　　　　　　　　　　　　　　　　　కాలము : క్రీ.పూ. 582

**ముఖ్య అంశము :** ఏదోమీయుల నాశనము

**గ్రంథ ఉద్దేశ్యము :** ముందుగా ప్రవక్తల పెద్ద గ్రంథముల పరిచయము, చిన్న గ్రంథముల పరిచయము చదవండి. ఓబద్యా అను పేరుకు 'యెహోవా దాసుడు' అని అర్థము. ఎదోమీయులు ఏశావు సంతానము. ఎదోము యాకోబుకు సహోదరుడు. కాని ఇశ్రాయేలుకు ఎల్లపుడు శత్రువులుగా ఎదోమీయులు ఉండిరి. యెరూషలేము పాడుకాగా సంతోషించిరని శత్రువుకు పాడుచేయుటలో సహకరించిరని వ్రాయబడినది. అందుకై దేవుడు ఎదోమును నాశనము చేతునని చెప్పుచున్నాడు. దీని నెరవేర్పుగా క్రీ.శ. 1000 సంవత్సరమున అరబీయులు ఎదోము పట్టణమును పట్టుకొని ఎదోమీయులనందరిని బలవంతముగా మహమ్మదీయులుగా మార్చి తమలో కలుపుకొనిరి. ఇప్పుడున్న జోర్డన్ వారు వీరేనని తలంచగలము. ఏశావు ఆహారమును ప్రేమించి ఆత్మీయ ఆశీర్వాదమును నిర్లక్ష్యపెట్టినందున ఆత్మకు విరోధముగా పోరాడు శరీరమునకు సాదృశ్యము. ఆత్మీయ ఆశీర్వాదమునకై శరీరము నలిగి పోవుట అవసరమని ఈ గ్రంథము చెప్పుచున్నది.

1వ అధ్యాము 8+6+7=21వ.

**అంశము :** ఎదోమీయులు పాపమును బట్టి శిక్షింపబడుట (1-8వ) - నిర్మూలమగుట (9-14) - ఇశ్రాయేలీయుల ఔన్నత్యము (15-21వ).

**విభజన :**

1-8వ : ఎదోమీయుల ఏడు పాపములు - రానున్న ఏడు శిక్షలు : ఏడు పాపములు : 1) గర్వము (3వ), 2) పడద్రోయగలవాడెవడని అనుకొనుట, (3వ), 3) చెడిపోయిన వారు (5వ), 4) ధనాపేక్ష (6వ), 5) బలత్కరించబడుట (7వ), 6) నాశనమగుట, 7) హతులై నిర్మూలమగుట (9మ).

9-14వ : ఎదోమీయులు నిర్మూలమగుటకు కారణములు : 1) యాకోబు సంతతికి బలత్కారము చేయుట (10వ). 2) పగవాడై నిలుచుట (11వ). 3) ఆస్తిని పట్టుకొనిపోయిన వారితో ఏకీభవించుట (11వ). 5) యూదావారి నాశనము చూచి సంతోషించుట (12వ). 6) సహోదరుని శ్రమానుభవ దినమున ఆనందించుట (12వ).

ఎదోమీయులకు తగనివి (12-14వ) : 1) యూదావారి శ్రమానుభవ దినమున ఆనందమొంద తగదు. 2) యూదావారి నాశన దీనస్థితిని చూచి సంతోషింప తగదు. 3) ఆపద దినమున యూదావారి ఆస్తి పట్టుకొన తగదు. 5) యూదావారిలో తప్పించుకొనిన వారిని సంహరించుటకు అడ్డత్రోవలలో నిలువ తగదు. 6) శ్రమ దినమున శేషించిన వారిని శత్రువులకు అప్పగింపతగదు.

15-21వ : ఎదోమీయుల నాశనము - ఇశ్రాయేలీయుల ఔన్నత్యము :

ఎదోమీయుల నాశనము :

1) యెహోవా దినము అన్యజనులందరి మీదికి వచ్చును (15వ).

2) యూదావారికి ఎదోమీయులు చేసినట్లే వారికి చేయబడును (15వ).

3) ఎదోమీయులు చేసినవి వారి నెత్తి మీదికి వచ్చును. (15వ).

4) అన్యజనులందరు నిత్యము త్రాగుదురు. (16వ).

5) ఇక ఏమియు మిగులకుండా త్రాగుదురు (16వ.)

6) ఏశావు సంతతి వారు కొయ్య కాలు వలె నుందురు (18వ).

7) యోసేపు సంతతివారు ఏశావు సంతతి వారిని ఎవరు తప్పించు కొనకుండా కాల్చుదురు. (18వ).

ఇశ్రాయేలీయుల ఔన్నత్యము :

1) యాకోబు సంతతి వారు తమ స్వాస్థ్యము సంపాదించుకొందురు (17వ).

2) ఏశావు పర్వతమును స్వతంత్రించుకొందురు. (19వ).

3) ఎఫ్రాయిామీయుల యొక్కయు, షోమ్రోను వారి యొక్కయు భూములు స్వతంత్రించు కొందురు (19వ).

4) బెన్యామీనీయులు గిలాదు దేశమును స్వతంత్రించుకొందురు. (19వ).

5) కనానీయుల దేశమును స్వతంత్రించుకొందురు (20వ).

6) దక్షిణ దేశపు పట్టణములను పట్టుకొందురు (20వ). రక్షకులు సీయోను కొండమీద పుట్టుదురు.

***అందరిలో కన్పించాలి అంటే***
***అన్నింటిలో ఓడిపోతావు.***
***అందరిలో అల్పుడను అంటే***
***అన్నింటిలో గెలుస్తావు.***

# యోనా గ్రంథపరిచయము

గ్రంథకర్త : యోనా                                   కాలము : క్రీ.పూ. 780

**ముఖ్య అంశము :** యోనా పట్ల, యూదుల పట్ల, అన్యజనుల పట్ల వున్న దేవుని కృప.

**గ్రంథ ఉద్దేశ్యము :** ముందుగా ప్రవక్తల పెద్ద గ్రంథముల పరిచయము, చిన్న గ్రంథముల పరిచయము చదవండి. యోనా జీవితము నందు ఇశ్రాయేలీయుల చరిత్రను చూడగలము. ఇందులో విశ్వాసులమైన మనకును పాఠమున్నది.

1) ఇశ్రాయేలీయులు లోకమునకు సాక్షులుగా నుండాలి. (యోనా నీనెవెకు ప్రకటించుటకు పంపబడ్డాడు.

2) కాని దేవుని కృపను లోకమునకు తెలుపుటకు యోనావలె ఆసక్తి లేనివారుగా నున్నారు. కనుక లోకములో చెదరగొట్టబడిరి. (యోనా సముద్రములో వేయబడుట). లోకములో వారు జీర్ణమైపోక (చేప యోనాను జీర్ణించుకొనకపోవుట) ఒక దినమున లోకములో నున్న ప్రజల నుండి బయటకు ఒక జనాంగముగా వచ్చెదరు (చేప కక్కివేయుట). ప్రపంచ మంతటికి ఆశీర్వాదమును తెచ్చు ప్రజలుగా నుందురు. (నీనెవెలో యోనా ప్రకటించి మారుమనస్సుకు వారిని నడిపించుట నాశనము నుండి తప్పించుట). విశ్వాసులు నశించు ఆత్మల పట్ల భారము లేక జీవించుటను కూడా చూడగలము. తమ ఉద్దేశముల నెరవేర్పును ఆత్మల సంపాదన కన్నా ప్రాముఖ్యముగా ఎంచుకొందురను సత్యము ఇందు కలదు.

అధ్యాయాల విభజన : 1+1+1+1=4అ.

1. అధ్యా : **విధేయుడు కాని యోనా -పారిపోయిన యోనా**
2. అధ్యా : పశ్చాత్తాపపడిన యోనా - ప్రార్థించిన యోనా.
3. అధ్యా : **విధేయుడైన యోనా** - ప్రకటించిన యోనా.
4. అధ్యా : **విసికి కోపించిన యోనా** - పశ్చాత్తాపపడని యోనా.

***సాక్ష్యము చెప్పనివారు,***

***సాకులు చెప్పేవారు,***

***సొంత పనులు చూసుకొనేవారు,***

***వారే సోమరులు***

# మీకా గ్రంథపరిచయము

గ్రంథకర్త : మీకా కాలము : క్రీ.పూ. 750-735

**ముఖ్య అంశము :** పాపమును బట్టి రానున్న శిక్షలు - నిరీక్షణయైన దేవుని గూర్చిన మూడు ప్రకటనలు

**గ్రంథ ఉద్దేశ్యము :** ముందుగా ప్రవక్తల పెద్ద గ్రంథముల పరిచయము, చిన్న గ్రంథముల పరిచయము చదవండి. మీకా లేక మీకాయా అను పేరుకు 'యెహోవాను పోలినవాడెవడు? అని అర్థము. పది గోత్రముల ఇశ్రాయేలు వారు, రెండు గోత్రముల యూదావారు పాపము చేసినందున దేవుడు వారిని శిక్షించి తదుపరి యూదా వారిని విమోచించి సమకూర్చెను. ఈ గ్రంథమందు 1) వారి పాపము, 2) రానున్న తీర్పు, 3) సమకూర్పు ముఖ్య అంశములు. ప్రవక్తయైన మీకా యోతాము, అహాజు, హిజ్కియా అను యూదా రాజుల కాలములో ప్రకటించాడు. యూదా గోత్ర స్వాస్థ్యమునందున్న మోరష్తీయ అను గ్రామమునకు చెందినవాడు. ఈ గ్రంథమందల్లి ప్రవచనములు ముఖ్యముగా ఇశ్రాయేలు వారికి చెందినవైనను, యూదా ప్రజలకును ఇందు ప్రవచనము కలదు. క్రీస్తు బేత్లెహేములో పుట్టుటను గూర్చిన ప్రవచనము 5:2లో కలదు. ఇశ్రాయేలు వారి పాపమును బట్టి కలుగు అష్షూరు చెర, యూదా వారి పాపమును బట్టి కలుగు బబులోను చెర, అంత్యకాల ఇశ్రాయేలీయుల సమకూర్పు, క్రీస్తు రెండు రాకడలు, భూమి మీదికి దిగి వచ్చుట, వేయి ఏండ్ల పాలన ఈ గ్రంథమందు క్లుప్తముగా ప్రవచింపబడినవి.

అధ్యాయాల విభజన : 2+3+2=7 అధ్యా.

I. 1-2 అధ్యాయములు : **మొదటి ప్రకటన - సకల జనులకు**

1 అధ్యా : సకల జనులపై పాపమును బట్టి రానున్న శిక్ష

2 అధ్యా : ఇశ్రాయేలుకు రానున్న శ్రమలు.

II. 3-5 అధ్యాయములు : **రెండవ ప్రకటన - ప్రధానులకు, అధిపతులకు.**

3 అధ్యా : అధిపతులకు ప్రధానులకు పాపమును బట్టి గద్దింపులు.

4 అధ్యా : రానున్న మెస్సియా రాజ్యము

5 అధ్యా : పరిపూర్ణుడైన మెస్సియా.

III. 6-7 అధ్యాయములు : **మూడవ ప్రకటన - తన ప్రజలకు.**

6 అధ్యా : నమ్మకమైన దేవుడు - వ్యాజ్యమాడు దేవుడు.

7 అధ్యా : నిరీక్షణయైన దేవుడు.

# నహూము గ్రంథపరిచయము

గ్రంథకర్త : నహూము	కాలము : క్రీ.పూ. 630

**ముఖ్య అంశము :** నీనెవె పట్టణము నాశనము - యూదాకు కలుగు విమోచనను బట్టి ఆదరణ

**గ్రంథ ఉద్దేశ్యము :** ముందుగ ప్రవక్తల పెద్ద గ్రంథముల పరిచయము, చిన్న గ్రంథముల పరిచయము చదవండి. నీనెవె పట్టణము యొక్క నాశనమును వివరించుటకు వ్రాయబడెను. నీనెవె పాపము చాలా భయంకరమైనది. ఒకప్పుడు నీనెవె పాపమును బట్టి దేవుడు నాశనము చేయతలంచగా యోనా ప్రకటన ద్వారా వారు మార్చబడిన కారణమున దేవుడు ఆ పట్టణమును నాశనము చేయక కాపాడెను. యోనా తరువాత ఇంచుమించు 100 సంవత్సరాలకు నీనెవె గర్వించి నరహత్య, వ్యభిచారము, చిల్లంగితనము మొదలగు భయంకర పాపములలో జీవించుచు ఒకప్పుడు రక్షించిన దేవుని మరచి విగ్రహారాధికులైన కారణంగా ఈ భయంకర శిక్ష వారికి సంభవించినది. ఎవనికి ఎక్కువగా ఇయ్యబడెనో వానియొద్ద ఎక్కువగా తీయజూతురు. (లూకా 12:48). అనేక పట్టణములను దేశములను నాశనము చేసిన ఈ నీనెవెకు సమూల నాశనము విధించబడెను. నీనెవె పట్టణము అష్షూరు దేశమునకు రాజధాని. అష్షూరు రాజైన సన్హెరీబు గర్వించి యెహోవా దేవుని యిట్లు తూలనాడెను. II. రాజులు 19వ అధ్యాయములో యెరూషలేము అష్షూరు రాజు చేతికి అప్పగింపబడదని చెప్పి నీవు నమ్ముకొనియున్న నీ దేవుని చేత మోసపోకుము అని హిజ్కియాకు కబురంపెను. దానికి బదులుగా దేవుడు ప్రవక్తయైన యెషయా ద్వారా హిజ్కియాకు వర్తమానము పంపెను. సన్హెరీబు భయపెట్టినది హిజ్కియాను కాదు యెహోవా దేవునినే అనుచు సన్హెరీబును సంబోధించుచు నీవు ఎవనిని తిరస్కరించితివి? ఎవనిని దూషించితివి? ఇశ్రాయేలీయుల పరిశుద్ధ దేవునినే గదా! అని వర్తమానము పంపెను. ఆ రాత్రియే యెహోవా దూత బయలుదేరి అష్షూరు దండుపేటలో జొచ్చి ఒక లక్షయెనుబది అయిదు వేలమందిని (1,85,000) హతము చేసెను. దీని తర్వాత సన్హెరీబు తిరిగి నీనెవెకు పోయెను. ఆనీనెవెకు కలుగు పతనమును గూర్చి నహూము ప్రవచనమును వ్రాసెను. విత్తినదానినే నీనెవె కోసికొనెను. ఇది దేవుని కట్టడ. నహూము అను పేరుకు 'ఆదరణ' అని అర్థము. పేరుకు తగినట్లు వారికి కలుగు ఆదరణను నహూము ప్రవచించెను.

అధ్యాయాల విభజన : 1+1+1= 3అ.

| | |
|---|---|
| 1 అధ్యా : | **నీనెవె నాశనమును గూర్చిన ప్రవచనము.** |
| 2 అధ్యా : | **నీనెవె నాశన వివరము** |
| 3 అధ్యా : | **నీనెవె నాశన కారణములు.** |

## హబక్కూకు గ్రంథపరిచయము

గ్రంథకర్త : హబక్కూకు — కాలము : క్రీ.పూ. 607

**ముఖ్య అంశము :** యూదా పట్ల, బబులోనీయుల పట్ల దేవుని తీర్పుల గూర్చి ప్రవక్త ప్రార్థన – దేవుని జవాబు–దేవుని స్తుతించుట.

**గ్రంథ ఉద్దేశ్యము :** ముందుగా ప్రవక్తల పెద్ద గ్రంథముల పరిచయము, చిన్న గ్రంథముల పరిచయము చదవండి. హబక్కూకు అను పేరుకు 'హత్తుకొనుట' అని అర్థము. యూదా వారు బబులోను చెర తరువాత మరియు అంత్య మందు ప్రభువును హత్తుకొని స్తుతించుటకు సూచించును.

అధ్యాయాల విభజన : 1+1+1= 3అ.

1 అధ్యా : **యూదా ప్రజల పాపమునకై ప్రవక్త ప్రార్థన – జవాబు – కల్దీయుల దుర్మార్గతకై ప్రవక్త ప్రార్థన.**

2 అధ్యా : **కల్దీయుల దుర్మార్గతకై ప్రవక్త ప్రార్థనకు జవాబుగా కల్దీయులపై రానున్న ఏడు శ్రమలు.**

3 అధ్యా : దేవుని మహిమ ప్రభావములను బట్టి ఆయన కార్యములను బట్టి దేవుని స్తుతించుట.

## జెఫన్యా గ్రంథపరిచయము

గ్రంథకర్త : జెఫన్యా — కాలము : క్రీ.పూ. 626–608

**ముఖ్య అంశము :** యూదావారి పాపములు – రానున్న శిక్ష – విడుదల

**గ్రంథ ఉద్దేశ్యము :** ముందుగా ప్రవక్తల పెద్ద గ్రంథముల పరిచయము, చిన్న గ్రంథముల పరిచయము చదవండి. జెఫన్యా అను పేరుకు 'యెహోవా దాచును' అను అర్థము ప్రకారము 2:3లో ఉగ్రత దినమున వారిని దాచుదునని దేవుడు సెలవిచ్చాడు. యూదారాజగు యోషీయా దినములలో జెఫన్యా ప్రకటించాడు. యూదావారి పాపములు, రానున్న శిక్ష, కలుగబోవు విమోచన, గ్రంథ సారాంశము.

అధ్యాయాల విభజన :

1 అధ్యా : యూదాపై దేవుని తీర్పును గూర్చిన హెచ్చరిక.

2 అధ్యా : శత్రువులైన అన్యజనులపై దేవుని తీర్పును గూర్చిన హెచ్చరిక.

3 అధ్యా : యెరూషలేము పట్టణమునకు రానున్న శ్రమ – ప్రభువు దినమును గూర్చిన హెచ్చరిక.

# హగ్గయి గ్రంథ పరిచయము

గ్రంథకర్త : హగ్గయి కాలము : క్రీ.పూ. 520

**ముఖ్య అంశము :** ముందుగా ప్రవక్తల పెద్ద గ్రంథముల పరిచయము, చిన్న గ్రంథముల పరిచయము చదవండి. యెరూషలేములోని మందిర నిర్మాణము గూర్చిన నాల్గు యెహోవా వాక్కు ప్రత్యక్షతలు. పారశీకరాజగు దర్యావేషు ఏలుబడియందు రెండవ సంవత్సరమందు ప్రకటించెను.

**గ్రంథ ఉద్దేశ్యము :** హగ్గయి అను పేరునకు 'పండుగ' అని అర్థము. యూదావారి పాపమును బట్టి ప్రజలు బబులోను చెరకు వెళ్ళుట మాత్రమే కాక క్రీ.పూ. 586లో యెరూషలేము దేవాలయము పట్టణము నాశనమాయెను. జెరుబ్బాబేలు, యెహోషువల నాయకత్వమున సుమారు 50 వేల ప్రజలు క్రీ.పూ. 536లో తిరిగి వచ్చిరి. క్రీ.పూ. 535లో మందిర నిర్మాణము ప్రారంభమై వెంటనే ఆగిపోయెను. కాని తమ యిండ్లు కట్టుకొనిరి.

**1. నాయకులను, ప్రజలను నిర్మాణముకై దేవుడు పురికొల్పుట (1:1-15)**

**2. యెహోవా ప్రజలతో నున్నాడని ఆదరించుచు, కడవరి మందిర మహిమ మొదటి మందిర మహిమను మించునని దేవుడు సెలవిచ్చుట (2:1-9).**

**3. యెహోవా ఆశీర్వాదమును గూర్చిన వర్తమానము (2:10-19) 4. ముందున్న మహిమను గూర్చిన వర్తమానము. (2:20-23).**

అధ్యాయాల విభజన :

I. 1:1-11వ. : యెహోవా వాక్కు మొదటి ప్రత్యక్షత - దేవుని మందిర నిర్మాణ అవసరతను గూర్చినది.

II. 1:12-15వ. : ప్రజల విధేయత.

III. 2:1-9వ. : రెండవ ప్రత్యక్షత - పని జరిగించుటకు ధైర్యము తెచ్చుకొనవలెనన్న హెచ్చరిక

IV. 2:10-19వ. : మూడవ ప్రత్యక్షత - పరిశుద్ధతను గూర్చి స్థిరతను గూర్చినది.

V. 2:20-23వ. : నాల్గవ ప్రత్యక్షత - భవిష్యత్తును గూర్చిన హెచ్చరిక.

*సద్వాక్యమందు నిలిచి ఉండేవారు*
*సత్కార్యములందు సఫలులగుదురు*

# జెకర్యా గ్రంథ పరిచయము

గ్రంథకర్త : జెకర్యా కాలము : క్రీ.పూ. **520-518**

**ముఖ్య అంశము :** మందిరము కట్టబడుట - మెస్సియా రాకడల గూర్చిన ప్రవచనములు

**గ్రంథ ఉద్దేశ్యము :** ముందుగా ప్రవక్తల పెద్ద గ్రంథముల పరిచయము, చిన్న గ్రంథముల పరిచయము చదవండి. బబులోను చెరనుండి తిరిగి వచ్చిన యూదులు జెరుబ్బాబేలు, యెహోషువల నాయకత్వమున యెరూషలేము దేవాలయమును క్రీ.పూ. 535లో కట్టుటకు ప్రారంభించి ఆపివేసిరి. హగ్గయి, జెకర్యాలు ప్రోత్సహించగా (ఎజ్రా 5:1) తిరుగా ప్రారంభించిరి. ఈ కాలములో జెకర్యాకు కలిగిన 10 దర్శనముల ద్వారా దేవుని కృపను, తీర్పులను గూర్చిమొదటి 6 అధ్యాయాలలో బోధించెను. 7-8 అధ్యాయములందు యూదావారి నాలుగు ఉపవాసములను గూర్చిన ప్రశ్నల నాలుగు జవాబులు కలవు. చివరి 6 అధ్యాయాలలో మెస్సియా రెండు రాకడలు 9-11 అధ్యా. మొదటి రాకడ, 12-14 అధ్యా రెండవ రాకడను చూతుము. మొదటి రాకడలోని 1) యెరూషలేము ప్రవేశమును (9:9), 2) వెండి రూకలకు అమ్మబడుటను (11:13), చూతుము. 3) రెండవ రాకడలో ఒలీవల కొండపైకి వచ్చుటను (14:4) 4) వేయి ఏండ్ల పాలనను (14:9) వివరించెను. ఇందలి అనేక ప్రవచనములు అంత్య కాలమునకు చెందినవి. జెకర్యా బెరక్యా కుమారుడు. తన పేరుకు 'యెహోవా చూచుకొనునను' అర్థము గలవాడు. పారశీక రాజగు దర్యావేషు ఏలుబడి యందు రెండవ సంవత్సరము నుండి నాలుగవ సంవత్సరము వరకు ప్రకటించెను.

అధ్యాయాల విభజన : 6+2+6=14 అధ్యా.

I. 1-6 అధ్యాయములు : **దేవుని కృప - తీర్పుల గూర్చిన 10 దర్శనములు.**

A. 1-4 అధ్యాయములు : దేవుని కృపను గూర్చిన 7 దర్శనములు.

1\. అధ్యా : 1) గొంజిచెట్ల మధ్యనున్న మనుష్యులు - గుర్రములు,
2) నాలుగు కొమ్ములు,. 3) నలుగురు కంసాలుల దర్శనము.

2 అధ్యా : 4) కొలనూలు పట్టుకొనిన ఒకని గూర్చిన దర్శనము.

3 అధ్యా : 5) యెహోవా దూత ఎదుట నున్న యెహోషువను గూర్చినదర్శనము.
6) యెహోషువ ఎదుట నున్న రాయి, ఏడు నేత్రముల గూర్చిన దర్శనము.

4 అధ్యా. : 7) సువర్ణ దీప స్థంభము, రెండు ఒలీవ చెట్లను గూర్చిన దర్శనము.

B. 5-6 అధ్యాయములు : దేవుని తీర్పు గూర్చిన 3 దర్శనములు

5 అధ్యా : 8) ఎగిరిపోవు పుస్తకము, 9) కొలతూము అందులో కూర్చున్న స్త్రీని గూర్చిన దర్శనములు.

6\. అధ్యా : 10) నాలుగు రథములను గూర్చిన దర్శనము.

II. 7-8 అధ్యాయములు : నాలుగు ఉపవాసములను గూర్చిన ప్రశ్నకు నాలుగు జవాబులు

7 అధ్యా : 1) అవిధేయతను (1-7వ) బట్టియే, 2) నాశనము (8-14వ). 8 అధ్యా : 3) దేవుడు రోషము కలిగి (1-6వ). జనులను రక్షించి (7-12వ.) ఆశీర్వదించును (13-17వ). 4) ఉపవాసములు పండుగలగును.

III. 9-14 అధ్యాయములు : ప్రభువు రెండు రాకడలు, యూదా విమోచన, శత్రునాశనమును గూర్చిన రెండు దేవోక్తులు.

A. 9-11 అధ్యా :ప్రభువు మొదటి రాకడలోని విషయాలను వివరించు మొదటి దేవోక్తి.

9 అధ్యా. పొరుగు దేశాలపై తీర్పులు (1-9)వ) - మెస్సియా రెండు రాకడలు, విమోచన (10-17వ)

10 అధ్యా : విమోచకుడు (1-4వ) - విమోచన (5-8వ) - సమకూర్పు విస్తరణ (9-12).

11 అధ్యా : మందకాపరి మెస్సియా తృణీకరించబడుట (1-14వ) - పనికిమాలిన కాపరులు (15-17వ)

C. 12-14 అధ్యా : ప్రభువు రెండవ రాకడలోని విషయాలను వివరించు రెండవ దేవోక్తి

12 అధ్యా : మెస్సియా రాకడ - విమోచన

13 అధ్యా : మెస్సియా కొట్టబడుట.

14 అధ్యా : మెస్సియా విజయము.

***తప్పను కప్పకొని పెద్దలుగా సాగుట,***

***వారిని ఖండింపక పోవుట,***

***పైగా వారితో కలిసి పనిచేయుట***

***వింత విచారం !***

# మలాకీ గ్రంథపరిచయము

గ్రంథకర్త : మలాకీ                                                                    కాలము : క్రీ.పూ. 397

**ముఖ్య అంశము :** మార్గము తప్పిన ప్రజలు-రానున్న తీర్పులు – మెస్సియా రెండు రాకడలు.

**గ్రంథ ఉద్దేశ్యము :** ముందుగ ప్రవక్తల పెద్ద గ్రంథముల పరిచయము, ప్రవక్తల చిన్న గ్రంథాల పరిచయము చదవండి. మలాకీ అను పేరుకు 'నా దూత' అని అర్థము. యెహోవా దూతగా రానున్న మెస్సియాను సూచించును. ఈ గ్రంథమందు బబులోను చెరనుండి తిరిగి వచ్చిన ప్రజల, యాజకుల జీవితములు పాత నిబంధనలో చివరిసారిగా దిద్దబడుటను చూడగలము.

అధ్యాయాల విభజన : 1+1+1+1=4అ.

1 అధ్యా : **దేవుని ప్రేమను గుర్తించుటలో దారితప్పిన ప్రజలు, యాజకులు**

2. అధ్యా : **దేవుని ఆజ్ఞలు అనుసరించుటలో దారితప్పిన ప్రజలు - యాజకులు**

3. అధ్యా : **దారితప్పిన వారి కొరకై రెండు రాకడలలో రానున్న ప్రభువు.**

4. అధ్యా : **రెండు రకముల ప్రజలకు మెస్సియా రెండవ రాకడలో జరుగు తీర్పులు.**

***ఒకే ఒక జీవితం !***

***అంతలోనే అంతం !!***

***యేసుకు చేసే సమస్తం !!!***

***నిలుస్తుంది నిత్యం !!!!***

## మా ఇతర ప్రచురణలు

| | | |
|---|---|---|
| 1. | సంఘ చరిత్ర | 10-00 |
| 2. | రూతు గ్రంథం | 10-00 |
| 3. | ఇశ్రాయేలు దేశము | 10-00 |
| 4. | దానియేలు గ్రంథం | 15-00 |
| 5. | విశ్వాసవీరులైన సైలాస్ ఫాక్స్, అగ్రిప్ప, హింఢ్లీబార్డ్, జార్జి ముల్లర్ | 15-00 |
| 6. | పరమగీతము | 15-00 |
| 7. | ప్రవక్తల చిన్న గ్రంథముల పరిచయము | 20-00 |
| 8. | పత్రికలలో పరిశుద్ధాత్ముని ప్రస్తావన | 20-00 |
| 9. | పౌలు పత్రికల పరిచయము | 40-00 |
| 10. | ప్రసంగి గ్రంథ పరిచయం | 10-00 |
| 11. | ఎస్తేరు గ్రంథ ధ్యానము (కెజియా వరప్రసాద్‌రెడ్డి) | 25-00 |

# పరిశుద్ధ గ్రంథ పరిచయము

| వ.సం. | అంశము | పాత నిబంధన | క్రొత్త నిబంధన | మొత్తము గ్రంథము |
|---|---|---|---|---|
| 1. | గ్రంథములు | 39 | 27 | 66 |
| 2. | అధ్యాయములు | 929 | 260 | 1189 |
| 3. | వచనములు | 23214 | 7959 | 31173 |
| 4. | పదములు (ఇంగ్లీష్ బైబిల్లో) | 592439 | 181253 | 773692 |
| 5. | అక్షరములు (ఇంగ్లీష్ బైబిల్లో) | 2728100 | 838330 | 3566430 |
| 6. | వ్రాసినవారు | 32 | 8 | 40 |
| 7. | ఎక్కువ గ్రంథములు వ్రాసినవారు | మోషే (5) | పౌలు (14) | పౌలు (14) |
| 8. | ఎక్కువ అధ్యాయములు వ్రాసినవారు | మోషే (188) | పౌలు (100) | మోషే (188) |
| 9. | పెద్ద గ్రంథము | కీర్తనలు | లూకా సువార్త | కీర్తనలు |
| 10. | మధ్య గ్రంథము | సామెతలు | 2వ థెస్స | మీకా-నహూము |
| 11. | చిన్న గ్రంథము | ఓబద్యా | 2వ యోహాను | 2వ యోహాను |
| 12. | పెద్ద అధ్యాయం | కీర్తన 119 | లూకా 1 అ | కీర్తన 119 |
| 13. | మధ్య అధ్యాయం | యోబు 29 | రోమా 13 లేక 14 | కీర్తన 117 |
| 14. | చిన్న అధ్యాయం | కీర్తన 117 | ప్రకటన 15 అ | కీర్తన 117 |
| 15. | పెద్ద వచనం | ఎస్తేరు 8:5 | ప్రకటన 20:4 | ప్రకటన 20:4 |
| 16. | మధ్య వచనం | 2వ దిన 20:17 | అపో 18:17 | కీర్తన 118:8 |
| 17. | చిన్న వచనం | ద్వితీయ 5:19<br>నిర్గమ. 20:15 | 1 థెస్స 5:19 | ద్వితీయ 15:19<br>నిర్గమ 20:15 |
| 18. | పెద్ద పేరు | మహేరు షాలాల్, హాష్ బజ్ (యెషయా 8:1,3) | | యెషయా 8:1,3 |
| 19. | చిన్న పట్టణం పేరు | నో, యిర్మియా 46:25<br>యెహె 30:16, నహూము 3:8 | | నో,యర్మియా 46:25<br>యెహె 30:16, నహూము 3:8 |
| 20. | చిన్న మనిషి పేరు | సో, 2 రాజులు 17:4 | | సో, 2 రాజులు 17:4 |
| 21. | వాక్యము అను పదము | 894 | 287 | 1181 |
| 22. | ప్రభువు అను పదం | 6107 | 673 | 6780 |
| 23. | ప్రశ్నలు | 2424 | 1020 | 3444 |

పఠించితే జ్ఞానం - నమ్మితే రక్షణ - నడచితే పరిశుద్ధత